ninadam.in

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

గురువారం
13.11.2025
సంపుటి : 22
సంచిక : 52
పేజీలు : 12 + 24
వెల : రూ. 6/-

Published from Hyderabad and Vijayawada Circulated from TS and AP.. Warangal, Nizamabad, Nalgonda, Mahabubnagar, Khammam, Karimnagar, Hyderabad, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Anantapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam


## స్టార్టప్‌లు పెట్టేవారికి ప్రోత్సాహం



- యువత కొత్త ఆలోచనలతో రావాలి
- మంత్రి శ్రీధర్‌బాబు పిలుపు

**హైదరాబాద్, (నినాదం):** యువత సరికొత్త ఆలోచనలతో ముందుకు రావాలని మంత్రి శ్రీధర్‌బాబు పిలుపునిచ్చారు. ఆవిష్కరణలకు శ్రీకారం చుట్టాలని అన్నారు. ఎన్నో అవకాశాలు ఉన్నాయని, వాటిని అందిపుచ్చుకోవాలన్నారు. ➢ 2వ పేజిలో..



# తమది పేదల ప్రభుత్వం

- పేదల సొంతింటి కలను సాకారం చేస్తున్నాం
- దేవగుడిపల్లిలో గృహప్రవేశాల కార్యక్రమంలో చంద్రబాబు
- జగన్ హయాంలో అంతా విధ్వంసమేనని విమర్శలు

**అన్నమయ్య, (నినాదం):** తమది పేదల ప్రభుత్వమని.. వారికి న్యాయం చేసేందుకు పనిచేస్తామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. పేదల సొంతింటి కలను సాకారం చేస్తున్నామని అన్నారు. చిన్నమండెం మండలం దేవగుడిపల్లిలో గృహప్రవేశాల కార్యక్రమంలో సీఎం పాల్గొన్నారు. మూడు లక్షల గృహాలను వర్చువల్‌గా ముఖ్యమంత్రి ప్రారంభించారు. 17 నెలల్లో ఇళ్లు పూర్తిచేసి లబ్దిదారులకు పంపిణీ చేశారు. అనంతరం ప్రసంగించిన సీఎం చంద్రబాబు ఇళ్లు లేని పేదల పేర్లు నమోదు చేస్తున్నామని పేర్కొన్నారు. ఆయా కుటుంబాలను కలిపేందుకు పక్కపక్కనే రెండు ఇళ్లు ఇస్తామని స్పష్టం చేశారు. ఇంటిపై సోలార్ పెట్టుకునేలా ప్రోత్సహిస్తామని ప్రకటించారు. ఇళ్లపై, పొలాల్లో కరెంట్ తయారు చేయిస్తున్నామని వివరించారు. సోలార్, విండ్, వాటర్‌తో విద్యుత్ ఉత్పత్తి చేస్తున్నామని చెప్పుకొచ్చారు. బుధవారం అన్నమయ్య జిల్లాలో సీఎం చంద్రబాబు పర్యటించారు. ఆర్థిక ఇబ్బందులున్నా పథకాలు అమలు చేస్తున్నామని ఉద్ఘాటించారు. ఒక్కరోజే రాష్ట్రంలో మూడులక్షల ఇళ్లకు గృహప్రవేశాలు చేయిస్తున్నామని వివరించారు. మిగిలిన ఇళ్లు కూడా వేగంగా పూర్తి చేసి త్వరలోనే అప్పగిస్తామని స్పష్టం చేశారు. నిన్న(మంగళవారం) కనిగిరిలో 97 పరిశ్రమలు ప్రారంభించామని తెలిపారు. ప్రతి కుటుంబంలో ఒక పారిశ్రామికవేత్త తయారు కావాలని సూచించారు. ప్రతి నియోజకవర్గంలో పార్కులు ఏర్పాటు చేస్తామని ఉద్ఘాటించారు. మహిళలను పారిశ్రామికవేత్తలుగా తయారుచేసే బాధ్యత తనదని పేర్కొన్నారు. 2029 నాటికి పేదలకి సొంతిల్లు ఉండాలనేది తన లక్ష్యమని నొక్కిచెప్పారు. ఇళ్లు అంటే నాలుగు గోడలు కాదని.. భవిష్యత్‌కు భద్రత అని అభివర్ణించారు. జగన్‌పై సీఎం చంద్రబాబు షాకింగ్ కామెంట్స్ చేశారు. జగన్‌రెడ్డి ఐదేళ్లలో ఏపీని నాశనం చేశారని ధ్వజమెత్తారు. వైసీపీ హయాంలో ఆర్థికంగా రాష్ట్రం దివాళా తీసిందని విమర్శించారు. ఏపీని తాకట్టు పెట్టి అప్పులు తెచ్చారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రప్రభుత్వ నిధులను కూడా జగన్ పక్కదారి పట్టించారని దుయ్యబట్టారు. కేంద్ర పథకాల్లో రాష్ట్ర వాటా ఇవ్వకుంటే ఏపీకే నష్టమని చెప్పుకొచ్చారు. వైసీపీ పాలనలో రాష్ట్ర వాటా ఇవ్వక చాలా నష్టపోయామని ఆవేదన వ్యక్తం చేశారు. వైసీపీ హయాంలో 4.73 లక్షల ఇళ్లను రద్దు చేశారని 2



## ఉగ్రకుట్రలో పాల్గొన్న వారంతా వైద్యులే

- టెర్రర్ మాడ్యూల్ వెనక ఇమామ్ ఇర్ఫాన్ అహ్మద్
- పోలీసుల అదుపులో కాశ్మీర్‌కు చెందిన అహ్మద్



**న్యూఢిల్లీ, (నినాదం) :** ఫరీదాబాద్‌లో భద్రతాధికారులు నిర్వహించిన ఆపరేషన్‌లో ఉగ్ర కుట్రల్లో భాగమైనవారు వైద్యులని తేలడం దేశవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తోంది. తాజాగా ఈ టెర్రర్ మాడ్యూల్ వెనక ఉన్న ప్రధాన సూత్రధారిని కూడా అధికారులు గుర్తించారు. అతడే ఇమామ్ ఇర్ఫాన్ అహ్మద్. జమ్మూకశ్మీర్ పోలీసులు ఇప్పటికే ఇర్ఫాన్‌ను అరెస్టు చేశారు. అతడి గురించి ఆరాతీయగా.. కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఇర్ఫాన్‌ది జమ్మూకశ్మీర్‌లోని షోపియాన్ ప్రాంతం. వైద్య విద్యార్థులకు ఉగ్రవాద భావజాలాన్ని నూరిపోయడంలో కీలక పాత్ర పోషించినట్లు తెలుస్తోంది. గతంలో అతడు శ్రీనగర్‌లోని ప్రభుత్వ వైద్యకళాశాలలో పారామెడికల్ సిబ్బందిగా పని చేశాడు. నౌగామ్‌లోని ఓ మసీదులో కలిసిన విద్యార్థులతో సంబంధాలు కొనసాగించాడు. పాక్‌కు చెందిన జైషే మహమ్మద్ ఉగ్ర సంస్థ నుంచి ప్రేరణ పొందిన ఇర్ఫాన్.. ఫరీదాబాద్‌లోని వైద్య విద్యార్థులకు ఉగ్రవాద భావజాలాన్ని నూరిపోసినట్లు తెలుస్తోంది. జైషేకు సంబంధించిన వీడియోలను పదేపదే ➢ మిగతా 2వలో..

## బంగ్లాలో శాంతియుత వాతావరణం రావాలి

- స్వేచ్ఛాయుత, న్యాయమైన ఎన్నికలు జరగాలి
- అప్పుడే స్వదేశానికి వచ్చే విషయం ఆలోచిస్తా
- మాజీప్రధాని షేక్ హసీనా వెల్లడి



**న్యూఢిల్లీ, (నినాదం) :** ప్రస్తుతం బంగ్లాలో అధికారంలో ఉన్న యూనస్ నేతత్వంలోని తాత్కాలిక ప్రభుత్వం తీవ్రవాద శక్తులకు అధికారం ఇస్తూ.. భారత్‌తో ఆ దేశ సంబంధాలను ప్రమాదంలో పడేస్తోందని ఆ దేశ మాజీ ప్రధాని ➢ మిగతా 2వలో..

## మదనపల్లిలో కిడ్నీ రాకెట్... గుట్టురట్టు

- కిడ్నీ ఇచ్చిన మహిళ మృతితో ఫిర్యాదు
- తనిఖీ చేసి ఆస్పత్రిని సీజ్ చేసిన అధికారులు



**అన్నమయ్య, (నినాదం):** అన్నమయ్య జిల్లా మదనపల్లిలో కిడ్నీ రాకెట్ గుట్టు రట్టయింది. మదనపల్లి పట్టణంలోని గ్లోబల్ ఆస్పత్రిలో కిడ్నీల మార్పిడి గోల్‌మాల్ అయింది. కిడ్నీ ఇచ్చిన మహిళ యమున మృతిచెందడంతో ఈ వ్యవహారం వెలుగులోకి వచ్చింది. బాధితురాలి భర్త సూరిబాబు ఈ విషయంపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో గ్లోబల్ ఆస్పత్రిపై తనిఖీలు చేశారు మదనపల్లి పోలీసులు. ఈ కేసులో నలుగురు అనుమానితులను అదుపులోకి తీసుకున్నారు. అన్నమయ్య జిల్లాకు చెందిన డీసీహెచ్‌ఎస్ డాక్టర్ ఆంజనేయులు కోడలు డాక్టర్ శాశ్వతి గ్లోబల్ ఆస్పత్రిని నిర్వహిస్తున్నట్లు ➢ మిగతా 2వలో..

## ఢిల్లీ చేరుకున్న ప్రధాని మోడీ

### ఆస్పత్రిలో క్షతగాత్రులకు పరామర్శ



**న్యూఢిల్లీ, (నినాదం) :** ఢిల్లీ పేలుడు ఘటనలో గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ బుధవారం నాడు పరామర్శించారు. రెండ్రోజుల భూటాన్ పర్యటన ముగించుకుని వచ్చిన ప్రధాని ఆ వెంటనే లోక్‌నాయక్ జయప్రకాష్ ఆసుపత్రికి వెళ్లారు. బాధితులతో నేరుగా మాట్లాడి త్వరగా కోలుకోవాలని అభిలషించారు. వైద్యులు, అధికారులతో మాట్లాడారు. బాధితుల పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ప్రధాని రాక కోసం ఆసుపత్రి ప్రధాన ద్వారం వద్ద మీడియా వేచి ఉండటంతో ఆయన ఆసుపత్రిలో వెనుక వైపునున్న ప్రత్యేక గేటు ద్వారా లోపలకు వెళ్లారు. ఢిల్లీలో పేలుడుకు బాధ్యులైన వారిని విడిచిపెట్టే ప్రసక్తే లేదని, వారిని చట్టం ముందు ఉంచుతామని పేలుడు ఘటన అనంతరం మోదీ స్పష్టం చేశారు. ఢిల్లీ పేలుడు దుర్ఘటనలో 12 మంది ప్రాణాలు కోల్పోగా, 20 మందికి పైగా గాయపడ్డారు. ఈ ఘటనపై ఎన్‌ఐఏ దర్యాప్తు చేపట్టింది. ➢ మిగతా 2వలో..

## తిరుమల కల్తీ నెయ్యి వ్యవహారం

- రెండోరోజు విచారణకు హాజరైన సుబ్బారెడ్డి
- ఆనాటి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి ఆదేశాలతోనే నిర్ణయాలు



**అమరావతి, (నినాదం):** తిరుమల లడ్డూ ప్రసాదానికి కల్తీ నెయ్యి సరఫరా వ్యవహారంలో ప్రత్యేక దర్యాప్తు బృందం సిట్ విచారణ కొనసాగుతోంది. వైకాపా హయాంలో తితిదే ఈవోగా పనిచేసిన ఏవీ ధర్మారెడ్డి వరుసగా రెండో రోజూ విచారణకు హాజరయ్యారు. మంగళవారం జరిగిన విచారణలో పలు ఆసక్తికర విషయాలను ఆయన వెల్లడించినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో మరింత సమాచారం రాబట్టేందుకు రెండో రోజూ ధర్మారెడ్డిని సిట్ అధికారులు విచారిస్తున్నారు. మరోవైపు తిరుమల పరకామణి చోరీ ఘటనపై సిట్ విచారణ కొనసాగుతోంది. సీఐడీ డీజీ రవిశంకర్ అయ్యన్నార్ నేతృత్వంలో ➢ మిగతా 2వలో..

## తిరుమల శ్రీవారితో వైసిపి చెలగాటం

- కల్తీ నెయ్యి వ్యవహారంలో దొరికిన మాజీ ఇవో
- ఇక సుబ్బారెడ్డి, కరుణాకర్ రెడ్డి వంతు
- మాజీమంత్రి దేవినేని విమర్శలు



**అమరావతి, (నినాదం):** వైసీపీ ఐదేళ్ల పాలనలో అఖిలాండ బ్రహ్మాండ నాయకుడి ప్రసాదంలో జరిగిన పాపం కోట్లాది మంది భక్తుల విశ్వాసాన్ని దెబ్బతీశాయని మాజీ మంత్రి దేవినేని ఉమా విమర్శించారు. ఏళ్ల తరబడి ధర్మారెడ్డి.. తాడేపల్లి ప్యాలస్, సుబ్బారెడ్డి, కరుణాకర్ రెడ్డి కనుసన్నల్లో టీటీడీలో పెత్తనం చేశారన్నారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. హైకమాండ్ ఒత్తిడితో కల్తీ నెయ్యికి సహకరించానని, సుబ్బారెడ్డికి అంతా తెలిసే కల్తీ జరిగిందని ధర్మారెడ్డి సిట్ విచారణలో వెల్లడించినట్టు అందరూ చూస్తున్నారని తెలిపారు. శ్రీవారి ప్రసాదాన్ని ➢ మిగతా 2వలో..

## కాళేశ్వరం పునరుద్ధరణపై కసరత్తు

- ఎలా ముందుకు వెళ్లాలన్న దానిపై చర్చలు
- అధికారులతో సచివాలయంలో మంత్రి ఉత్తమ్ సమీక్ష



**హైదరాబాద్, (నినాదం):** కాళేశ్వరం పునరుద్ధరణపై శాస్త్రీయ విధానంలో చేపట్టేందుకు కసరత్తు చేస్తున్నామని నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి తెలిపారు. భారీ వ్యయంతో నిర్మించిన ఆనకట్టల పునరుద్ధరణకు రాష్ట్ర ప్రభుత్వం ➢ మిగతా 2వలో..

## సెంటు స్థలం పేరుతో దోపిడీ



- పేదల పేరుతో జగన్ రాజభోగం
- పేదవాడి సొంతింటి కల సాకారం చేస్తున్న బాబు
- మీడియాతో మంత్రి అనగాని సత్యప్రసాద్

**అమరావతి, (నినాదం):** మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి హయాంలోని గత ఐదేళ్లలో భారీ దోపిడీకి పాల్పడ్డారని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ సంచలన వ్యాఖ్యలు చేశారు. పేదలందరికీ ఇళ్లు ఇస్తానని చెప్పి సెంటు పట్టా పేరుతో జగన్, ఆయన అనుచరులు భారీ దోపిడికి తెర లేపారని ➢ మిగతా 2వలో..

## 26/11 ముంబయి దాడుల తరహాల పేలుళ్లకు కుట్ర

- భారీగా పేలుడు పదార్థాలు సిద్ధం చేస్తున్న ఉగ్రవాదులు
- ఢిల్లీ ఎర్రకోట పేలుడుతో తవ్వుతున్నకొద్దీ పలు విషయాలు వెల్లడి



**న్యూఢిల్లీ, (నినాదం) :** ఎర్రకోట వద్ద పేలుడు ఘటనపై ముమ్మరంగా దర్యాప్తు కొనసాగుతోంది. దిల్లీలోని ఎర్రకోట వద్ద పేలుడు ఘటనలో తవ్వే కొద్దీ సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. పేలుడుకు కారణమైన వైద్యుల టెర్రర్ మాడ్యూల్ వెనక పాక్ కేంద్రంగా పనిచేస్తోన్న జైషే మహ్మద్ ఉగ్ర ముఠా ఉన్నట్లు ప్రాథమికంగా గుర్తించారు. దిల్లీలో వరుస పేలుళ్ల కోసం ఉగ్రవాదులు జనవరి ➢ మిగతా 2వలో..

## తమది పేదల ప్రభుత్వం

మండిపడ్డారు. ఇళ్ల నిర్మాణ వ్యవస్థను పూర్తిగా భ్రష్టుపట్టించారని ÷ర్ అయ్యారు. వైసీపీ పాలనలో నివాస యోగ్యం కాని ప్రాంతంలో ఇళ్ల స్థలాలు ఇచ్చారని ఆరోపించారు. పేదల ఇళ్ల నిర్మాణానికి ఇచ్చే ఇసుకలోనూ జగన్, ఆయన అనుచరులు దోచుకున్నారని ఆక్షేపించారు. ముస్లింలకు కూడా అందరితో సమానంగా ఇళ్లు కేటాయిస్తామని స్పష్టం చేశారు. వచ్చే ఏడాది నాటికి 5.90 లక్షల గృహప్రవేశాలు చేయిస్తామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

## కాళేశ్వరం పునరుద్ధరణపై కసరత్తు

ప్రాధాన్యం ఇస్తుందని తెలిపారు. అయితే ఎలా ముందుకు వెళ్లాలన్న దానిపై కసరత్తు జరుగుతోందన్నారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల ఆనకట్టల పునరుద్ధరణకు శాస్త్రీయ, సాంకేతిక విధానంలో కసరత్తు జరుగుతోందని మంత్రి ఉత్తమ్ తెలిపారు. ఆనకట్టల పునరుద్ధరణ సహా నీటిపారుదలశాఖకు సంబంధించిన వివిధ అంశాలపై ఉన్నతాధికారులు, ఇంజనీర్లతో మంత్రి సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. గత బిఆర్ఎస్ హయాంలో భారీ వ్యయంతో నిర్మించిన ఆనకట్టల పునరుద్ధరణకు రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తుందని తెలిపారు. మేడిగడ్డ ఆనకట్ట దెబ్బతినడానికి.. అన్నారం, సుందిళ్ల ఆనకట్టలో లీకేజీలకు గల కారణాలు, వైఫల్యాలను విజిలెన్స్, ఎన్డీఎస్ఏ, జ్యుడీషియల్ కమిషన్ నివేదికలు పేర్కొన్నాయని తెలిపారు. డిజైన్లు – నిర్మాణం – నిర్వహణలో లోపాలు, సరైన నమూనా అధ్యయనాలు లేకపోవడాన్ని ఎన్డీఎస్ఏ నివేదిక ప్రధానంగా ప్రస్తావించిందని.. ఆర్థికపరమైన అవకతవకలు, ప్రణాళికాలోపాలను జ్యుడీషియల్ కమిషన్ పేర్కొందని తెలిపారు. అవకతవకలు, నిర్లక్ష్యం వహించినందుకు కొందరు అధికారులు, ఏజెన్సీలపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని విజిలెన్స్ సిఫారసు చేసిందని మంత్రి పేర్కొన్నారు. రాజకీయ పరంగా, ఇంజనీర్ల స్థాయిలోనూ లోపాలు ఉన్నాయన్న మంత్రి.. ఆనకట్టలను సాంకేతిక విధానంలో సరిచేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు. సీడీఓ లోపాలను కూడా విచారణ సంస్థలు ఎత్తిచూపినందున నైపుణ్యం కలిగిన సాంకేతిక సంస్థలు, కన్సల్టెంట్ల సేవలు వినియోగించుకోవాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. కన్సల్టెన్సీ సేవల కోసం పలు సంస్థలు ముందుకొచ్చాయని, 3 తుదిదశకు అర్హత సాధించాయన్న మంత్రి.. ఐఐటీ లాంటి సంస్థలతో కలిసి పనిచేసే వాటికి ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు చెప్పారు. కేంద్ర ప్రభుత్వ సంస్థ సీడబ్ల్యూపీఆర్ఎస్ అవసరమైన పరీక్షలు చేస్తోందని, వరద ఉధృతి తగ్గిన వెంటనే మరో 15, 20 రోజుల్లో జియోఫిజికల్, హైడ్రాలిక్ పరీక్షలు ప్రారంభమవుతాయని తెలిపారు.

## స్టార్టప్‌లు పెట్టేవారికి ప్రోత్సాహం

రాయదుర్గం టీ హబ్‌లో నిర్వహించిన ఔత్సాహిక పారిశ్రామికవేత్తల సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. సాహసాలు చేసినప్పుడే విజయం దక్కుతుందని పేర్కొన్నారు. ఉన్నత స్థానానికి చేరుకోవాలనే లక్ష్యం పెట్టుకుని ఆ దిశగా కష్టపడాలన్నారు. చిన్న, మధ్యతరహా పరిశ్ర మలను ప్రోత్సహించేందుకు కొత్త విధానం తెచ్చినట్లు వివరించారు. వీటి ద్వారా స్వయం శక్తులుగా ఎదగాలన్నారు. అంకుర పరిశ్రమలు రూ.వంద కోట్ల టర్నోవర్‌కు చేరుకోవాలి. స్టార్టప్‌లకు సాయం చేసేందుకు మా ప్రభుత్వం సిద్ధంగా ఉంది. ఇవాళ ప్రపంచమంతా మనవైపు చూస్తోంది. వినూత్న ఆలోచనలతో ముందుకొచ్చే వారికి ఉజ్వల భవిష్యత్తు ఉంటుంది. ఇతర దేశాల్లోని అవకాశాల కోసం చూడవద్దు. ఇతర దేశాలు మనపై ఆధారపడే స్థితిక మనం ఎదగాలని శ్రీధర్‌బాబు అన్నారు.

## తిరుమల కల్తీ నెయ్యి వ్యవహారం

అధికారులు విచారిస్తున్నారు. రెండోసారి విచారణకు సీఐ జగన్‌మోహన్‌రెడ్డి హాజరయ్యారు. పరకామణి చోరీ సమయంలో తిరుమల వన్‌టౌన్ పీఎస్‌లో ఆయన పనిచేశారు. విచారణకు పలువురు తితిదే అధికారులు కూడా హాజరయ్యారు. ఇకపోతే టీటీడీ కల్తీ నెయ్యి కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. కల్తీ నెయ్యి కేసులో టీటీడీ మాజీ అదనపు ఈవో ధర్మా రెడ్డి అప్రూవర్‌గా మారారు. కల్తీ నెయ్యి వ్యవహారంలో అప్పట్లో ఏం జరిగిందో సవివరంగా సిట్ ఎదుట వాంగ్మూలం ఇచ్చారు. వైసీపీ పాలనలో టీటీడీ పాలకమండలి చైర్మన్‌గా ఉన్న వైవీ సుబ్బారెడ్డి ఒత్తిడి వల్లే అవన్నీ జరిగినట్టు అంగీకారించారు. కల్తీపై సీబీఐ సిట్‌కు ధర్మారెడ్డి కీలక సమాచారాన్ని అందించారు. టీటీడీ కల్తీ నెయ్యి వ్యవహారంలో రెండవ రోజు సీబీఐ సిట్ విచారణ కొనసాగుతోంది. తిరుపతి అలిపిరి కేంద్రంలో సిట్ కార్యాలయానికి టీటీడీ మాజీ అదనపు ఈవో ఏవి ధర్మారెడ్డి, బోలెబాబా డైరెక్టర్ విపిన్ జైన్, పామిల్ జైన్ వేరువేరుగా విచారణకు హాజరయ్యారు. విచారణలో ధర్మారెడ్డి అప్రూవర్‌గా మారి.. ఈ వ్యవహారానికి సంబంధించి అనేక విషయాలను సిట్‌కు తెలియజేసినట్లు తెలుస్తోంది. టీటీడీ పాలకమండలి చైర్మన్‌గా ఉన్న వైవీ సుబ్బారెడ్డి అప్పట్లో ఈవోగా ఉన్న అనిల్ కుమార్ సింగాల్‌ను ఉపయోగించుకుని కల్తీ నెయ్యికి కారణమైనట్టు ధర్మారెడ్డి బాంబు పేల్చారు.

## బిఆర్ఎస్, కాంగ్రెస్ దొందూదొందే

- ఇరు పార్టీల పాలనలో నల్లగొండకు అన్యాయం
- కృష్ణాజలాలు అందించడంలో రెండు ప్రభుత్వాలు విఫలం
- ఆస్పత్రిలో కనీస వసతులు కల్పించలేక పోయారు
- జాగృతిజనం బాటలో కవిత ఘాటు విమర్శలు

నల్లగొండ : తెలంగాణ వచ్చాక కూడా నల్లగొండ జిల్లాకు కృష్ణా జలాలు అందలేదని నల్లగొండ జిల్లా కేంద్రంలో కల్వకుంట్ల కవిత మీడియాతో మాట్లాడుతూ అన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు నల్లగొండ జిల్లాకు సాగునీరు అందించడంలో విఫలం అయ్యాయి. ప్రభుత్వాలను అడిగేందుకు, నిలదీసేందుకే జాగృతి జనం బాట చేపట్టామని అన్నారు. జాగృతి జనం బాట'లో భాగంగా నల్లగొండ జిల్లాలో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పర్యటిస్తున్నారు. ఈ సందర్భంగా నల్గొండ జిల్లా కేంద్రంలో తన ఫ్లెక్సీలను తొలగించడంపై స్పందించారు. ఫ్లెక్సీలు తొలగించడానికి కవిత తప్పు పట్టారు. కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పెద్ద మంత్రి అనుకున్నా అని విమర్శించారు. ప్రజా సమస్యలు ప్రస్తావిస్తే.. ఫ్లెక్సీలు తొలగిస్తారా? అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజా సమస్యలను తాను ప్రస్తావిస్తున్నా అని, చేతనైతే ప్రభుత్వం సమస్యలను త్వరగా పరిష్కరించాలన్నారు. నల్లగొండకు కల్వకుంట్ల కవిత రానున్న నేపథ్యంలో ఆమె అభిమానులు కటౌట్‌లు, ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. నిబంధనలకు విరుద్ధంగా ఏర్పాటు చేసిన కటౌట్‌లు, ఫ్లెక్సీలను మున్సిపల్ సిబ్బంది తొలగించింది. ? 'సుంకిశాల లిఫ్ట్ ఇరిగేషన్ కాంట్రాక్టర్‌పై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. ఎస్ఎల్‌బీసీ ఘటనపై విచారణ జరగాలి. నాగార్జున సాగర్ ఎడమ కాలువను రాష్ట్ర ప్రభుత్వం తమ అధీనంలోకి తీసుకోవాలి. కృష్ణా జలాలను నల్లగొండకు తీసుకురాకపోతే.. భూ నిర్వసితులతో ముఖ్యమంత్రి ఇల్లు ముట్టడిస్తాం' అని అన్నారు. 'బీఆర్ఎస్‌ను తిట్టి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. అయినా కూడా కాంగ్రెస్ అదే నిర్లక్ష్యం చేస్తుంది. సీఎం ఆదేశాలను కలెక్టర్‌లు పట్టించుకోవడం లేదు. మా ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ ఆసుపత్రిలో ఎపిడ్యూరల్ మెడిసీన్ అందివ్వకపోవడం బాధ అనిపించింది. కాంగ్రెస్ ప్రభుత్వం ఎపిడ్యూరల్ మెడిసీన్‌ను ప్రభుత్వ ఆసుపత్రిలో అందుబాటులో ఉంచాలి. కాంగ్రెస్ ప్రభుత్వం భూదాన్ భూములను స్వాధీనం చేసుకోవాలి. యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ ఎప్పుడు అందుబాటులోకి తీసుకువస్తారో సీఎం చెప్పాలని కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. సుంకిశాల రిటైనింగ్ వాల్ కూలిపోతే కాంట్రాక్టర్‌ను ఒక్క మాట అనలేదని.. ప్రాజెక్టుల పరిశీలనలో తాము వెళ్తే నిర్వాసితులు కన్నీరు పెడుతున్నారన్నారు. ఇదేనా బంగారు తెలంగాణ అని ప్రశ్నించారు. ఐసీయూలో ఒక్కో బెడ్‌కు ఇద్దరిని పడుకోబెడుతున్నారని తెలిపారు.

# మదనపల్లిలో కిడ్నీ రాకెట్ గుట్టురట్టు

పోలీసులు గుర్తించారు. మదనపల్లి డయాలసిస్ కేంద్రం మేనేజర్ బాలు, పుంగనూరు డయాలసిస్ కేంద్రం మేనేజర్ వెంకటేశ్ నాయక్‌లు కూడా కిడ్నీ రాకెట్ వెనుక ఉన్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ ముఠా ద్వారా కిడ్నీల మార్పిడికి డాక్టర్ శాశ్వతి ఎ÷-లాన్ చేసినట్లు ప్రచారం జరుగుతోంది. డయాలసిస్ సెంటర్‌కు వచ్చే ధనికులను డాక్టర్ శాశ్వతి గుర్తించి, డయాలసిస్ పేషెంట్లకు కొత్తగా కిడ్నీలు మార్పిడి చేస్తామని నమ్మబలికి ఈ దందాకు తెరదీశారు. అలాగే, తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా కొందరు బ్రోకర్లని నియమించి, కిడ్నీలు విక్రయించే పేదలను ఆకర్షించి వారిని మదనపల్లికి తీసుకొచ్చి.. ఎలాంటి అనుమతి లేకుండా కిడ్నీల మార్పిడి చేశారనే అభియోగాలు ఉన్నాయి. విశాఖపట్నానికి చెందిన సూరిబాబు భార్య యమున అనే పేద మహిళను కిడ్నీ రాకెట్ బ్రోకర్లు పద్మ, సత్య, వెంకటేష్ కలిశారు. ఈ క్రమంలోనే కిడ్నీ ఇస్తే రూ.8 లక్షలు ఇస్తామని నమ్మబలికి యమునను మదనపల్లికి తీసుకొచ్చారు. ఈ నేపథ్యంలో మంగళవారం ఉదయం యమునకు ఆపరేషన్ చేసి కిడ్నీని బయటకు తీశారు. కిడ్నీ ఇచ్చిన తర్వాత ఒక్కసారిగా ఆమె అస్వస్థతకు గురయ్యారు. అదే సమయంలో యమున ఆరోగ్య పరిస్థితి పూర్తిగా విషమించి మృతి చెందింది. ఆమె మృతిని గుట్టుచప్పుడు కాకుండా గ్లోబల్ ఆస్పత్రి నిర్వాహకులు దాచి పెట్టడానికి ప్రయత్నించారు. యమున మృతదేహాన్ని తిరుపతి మీదుగా విశాఖపట్నానికి తరలించడానికి ఏర్పాట్లు చేశారు. అయితే, యమున భర్త సూరిబాబుకు అనుమానం రావడంతో ఈ విషయంపై తిరుపతి పోలీసులకు ఫోన్ ద్వారా ఫిర్యాదు చేశారు. తిరుపతి పోలీసులు ఇచ్చిన సమాచారం మేరకు మదనపల్లి టూ టౌన్ పోలీసులు, గ్లోబల్ ఆస్పత్రిపై తనిఖీ చేసి అక్కడే ఉన్న మదనపల్లి డయాలసిస్ కేంద్రం మేనేజర్ బాలు, పుంగనూరు డయాలసిస్ కేంద్రం మేనేజర్ వెంకటేశ్ నాయక్‌లను అదుపులోకి తీసుకున్నారు. వీరితోపాటు వైజాగ్‌కు చెందిన ముగ్గురు బ్రోకర్లు సత్య పద్మా వెంకటేశ్వర్లని కూడా పోలీసులు అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. ఈ విషయంపై పోలీసుల సమగ్ర దర్యాప్తు చేస్తే మదనపల్లిలో జరుగుతున్న కిడ్నీ రాకెట్ అసలు గుట్టు బయటపడే అవకాశాలు ఉన్నాయి. ఏపీలో కిడ్నీ రాకెట్ వ్యవహారం ఇప్పుడు సంచలనంగా మారింది.

# సెంటు స్థలం పేరుతో దోపిడీ

ఆరోపించారు. పేదవాడి ఇంటికి సెంటు స్థలం ఇచ్చి తాను మాత్రం విలాసవంతమైన ప్యాలెస్‌లో జగన్ సేదతీరేవారని ఎద్దేవా చేశారు. సెంటు పట్టా పేరుతో జగన్ అండ్ కో రూ.7,500 కోట్లు దోచుకున్నారని ధ్వజమెత్తారు. గత టీడీపీ ప్రభుత్వం పూర్తి చేసిన టిడ్కో ఇళ్లను కూడా పంచకుండా వాటిని తాకట్టు పెట్టి పేదలను అప్పుల ఊబిలోకి జగన్ అండ్ కో నెట్టారని మండిపడ్డారు. బుధవారం సచివాలయంలో అనగాని సత్యప్రసాద్ మీడియాతో మాట్లాడారు. ఈరోజు పేదల సొంతింటి కల సాకారమవుతున్న చారిత్రాత్మక రోజు అని ఉద్ఘాటించారు. ప్రతి ఒక్కరికీ సొంతిళ్లు ఉండాలనేది దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు ఆశయమని.. దీనిని కూటమి ప్రభుత్వం నెరవేరుస్తోందని నొక్కిచెప్పారు. సీఎం చంద్రబాబు దూరదృష్టితో 16 నెలల్లోనే మూడు లక్షల ఇళ్లు పూర్తి చేసి పేదలకు అందిస్తున్నామని వ్యాఖ్యానించారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులున్నా ఇళ్ల నిర్మాణంలో జాప్యం లేకుండా మూడు లక్షల ఇళ్లను పూర్తి చేశామని స్పష్టం చేశారు. 2014 నుంచి 2019లోపు పట్టణాల్లో సెంటున్నర, గ్రామాల్లో 2 సెంట్లు ఇచ్చి పేదల పెన్నిదిగా చంద్రబాబు నిలిచారని పేర్కొన్నారు. కానీ జగన్ మాత్రం దాన్ని సెంటుకు కుదించి పేదల ద్రోహిగా మారారని విమర్శించారు. 2014 నుంచి 2019లో టిడ్కోతో కలిపి 12 లక్షల గృహాలను గత టీడీపీ ప్రభుత్వం పూర్తి చేసి పేదలకు అందించిందని స్పష్టం చేశారు. ఇళ్లు కాదు, ఊళ్లే నిర్మిస్తామని జగన్ చెప్పారని.. కానీ ఎందుకు అమలు చేయలేదని ప్రశ్నల వర్షం కురిపించారు మంత్రి అనగాని సత్యప్రసాద్. పేదలకు ఇళ్లు ఇవ్వకుండా జగన్ హయాంలో రోడ్లు, డ్రైనేజీ, నీరు, విద్యుత్ ఇళ్లకు గృహ ప్రవేశాలు చేసి చేతులు దులుపుకున్నారని విమర్శించారు. సొంత స్థలం ఉండి ఇళ్లు నిర్మించుకోలేని పేదలకి కూడా తమ ప్రభుత్వం సాయం చేస్తోందని భరోసా కల్పించారు. పేద, మధ్య తరగతి వారి కోసం రూ.4 లక్షలు ఇంటి నిర్మాణానికి అందజేస్తామని ప్రకటించారు. ం

2029 నాటికి ప్రతి అర్హుడికి పక్కా ఇల్లు ఇవ్వడమే తమ ప్రభుత్వం లక్ష్యమని అనగాని సత్యప్రసాద్ పేర్కొన్నారు. సొంతిల్లు ఉండాలన్న ఎన్టీఆర్ ఆశయాన్ని కూటమి ప్రభుత్వం నెరవేరుస్తోందని చెప్పారు. సీఎం చంద్రబాబు దూరదృష్టి వల్ల 16 నెలల్లోనే 3 లక్షల ఇళ్లు పూర్తి చేసి అందిస్తున్నట్లు వివరించారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులున్నా నిర్మాణంలో జాప్యం లేకుండా పూర్తి చేసినట్లు చెప్పారు. సొంత స్థలం ఉండి ఇళ్లు నిర్మించుకోలేని వారికి కూడా ఏపీ ప్రభుత్వం సాయం అందజేస్తుందని పేర్కొన్నారు. 2029 నాటికి ప్రతి అర్హుడికి పక్కా ఇల్లు ఇవ్వడం తమ లక్ష్యమని చెప్పారు. పేదలందరికీ ఇళ్లని చెప్పి సెంటు పట్టా పేరుతో జగన్ భారీ దోపిడీకి తెరలేపారని విమర్శించారు. పేదవాడి ఇంటికి సెంటు స్థలమే ఇచ్చి ఆయన మాత్రం విలాసవంతమైన ప్యాలెస్‌లో సేదతీరారని దుయ్యబట్టారు


# బెట్టింగ్ యాప్‌ల కేసు

### సిఐడి విచారణకు హాజరైన ప్రకాశ్ రాజ్ - బెట్టింగ్‌లకు దూరంగా ఉండాలని పిలుపు

హైదరాబాద్: బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేసిన కేసులో సీఐడీ దూకుడుగా వ్యవహరిస్తోంది. ఇప్పటికే హీరో విజయ్ దేవర కొండను విచారించిన సీఐడీ.. బుధవారం మరో నటుడు ప్రకాశ్ రాజ్ ను ప్రశ్నించింది. ప్రకాశ్ రాజ్ రెండోసారి బెట్టింగ్ యాప్స్ కేసులో సీఐడీ ముందుకు విచారణకు వచ్చాడు. ఇందులో సీఐడీ అనేక ప్రశ్నలు వేసింది. బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్ కంటెంట్ ఎలా వచ్చింది, డబ్బులు ఎవరు ఇచ్చారు, ఎలా ఇచ్చారు, వాటిని ఏం చేశారు అనే కోణంలో అధికారులు ప్రశ్నించారు. దీనిపై ప్రకాశ్ రాజ్ స్పందిస్తూ.. తాను 2016లో జంగిల్ రమ్మీ యాప్ ను ప్రమోట్ చేశానని.. 2017లో బెట్టింగ్ యాప్స్ నిషేధిస్తూ చట్టం తెచ్చిన తర్వాత ప్రమోట్ చేయడం ఆపేశానంటూ తెలిపాడు. బెట్టింగ్ యాప్స్ వల్ల ఇంత మంది ఎఫెక్ట్ అవుతారని అప్పుడు తనకు అవగాహన లేక చేశానని.. తెలిసిన తర్వాత ఎవరూ వాటి జోలికి వెళ్లొద్దని జూనియర్లకు చెబుతున్నట్టు ప్రకాశ్ రాజ్ వెల్లడించాడు. విచారణ అనంతరం ప్రకాశ్ రాజ్ మీడియాతో మాట్లాడారు. 2016లో ఓ బెట్టింగ్ యాప్ ప్రమోషన్ చేశా. ఆ యాప్.. 2017లో గేమింగ్ యాప్‌గా రూపాంతరం చెందింది. నా ఒప్పందాన్ని అప్పుడు రద్దు చేసుకున్నా. తెలిసి చేసినా.. తెలియక చేసినా తప్పే కాబట్టి దీనిపై నేను క్షమాపణ కోరుతున్నా. సిట్ అధికారులకు దీనికి సంబంధించిన పూర్తి వివరాలు, డాక్యుమెంట్స్, బ్యాంకు లావాదేవీలు అందజేశా. ఎంతోమంది యువత బెట్టింగ్ యాప్స్, గేమింగ్ యాప్స్‌లో పెట్టుబడులు పెట్టి ఆర్థికంగా నష్టపోతున్నారు. వారి కుటుంబాలు ఇబ్బంది పడుతున్నాయి. కష్టపడితేనే ప్రతిఫలం ఉంటుంది.. కష్టపడితేనే డబ్బులు వస్తాయి కాబట్టి అందరం కష్టపడి పని చేసుకుందాం. ఈ విషయంలో నన్ను క్షమించాలి. భవిష్యత్తులో ఇలాంటి పొరపాటు చేయనని ప్రకాశ్ రాజ్ తెలిపారు. బెట్టింగ్ యాప్‌లకు సినీతారలు, సెలబ్రిటీలు ప్రచారం కల్పించడంతో పలువురు యువకులు వాటికి బానిసలై ప్రాణాలు పోగొట్టుకున్నారంటూ పలు ఠాణాల్లో కేసులు నమోదవడంతో వాటి విచారణకు సీఐడీ అదనపు డీజీపీ నేతృత్వంలో ప్రభుత్వం సిట్‌ను ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. ఆయా కేసుల్లో విజయ్‌తోపాటు సినీనటులు రాణా దగ్గుబాటి, ప్రకాశ్‌రాజ్, మంచు లక్ష్మి సహా మొత్తం 29 మంది నిందితులుగా ఉన్నారు. అయితే సీఐడీ మాత్రం తెలిసి చేసినా, తెలియక చేసినా సరే తప్పే అని.. చర్యలు తప్పవని చెబుతోంది. గతంలో కూడా ప్రకాశ్ ఓ సారి విచారణకు వచ్చాడు. పంజాగుట్ట, మియాపూర్, సైబరాబాద్ లో ఆయనపై కేసులు నమోదయ్యాయి. వాటన్నింటినీ సీఐడీకి బదిలీ చేశారు అధికారులు. త్వరలోనే మంచు లక్ష్మి, రానా కూడా సీఐడీ విచారణకు రాబోతున్నట్టు తెలుస్తోంది.

# ఢిల్లీ పేలుళ్లపై ముమ్మర దర్యాప్తు

### కనిపించకుండా పోయిన కశ్మీర్ డాక్టర్ - డా. నిసార్ ఉల్ హసన్ కోసం ముమ్మర గాలింపు



**న్యూఢిల్లీ:** ఢిల్లీ పేలుళ్ల అనంతరం ఓ కశ్మీరీ డాక్టర్ కనిపించకుండా పోవడం ప్రస్తుతం కలకలం రేపుతోంది. జాతి వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినందుకు డా. నిసార్ ఉల్ హసన్‌ను 2023లో జమ్మూకశ్మీర్ ప్రభుత్వం డిస్మిస్ చేసింది. అయితే, ఢిల్లీ పేలుళ్ల ఘటన తరువాత అతడూ కనిపించకుండా పోవడంతో దర్యాప్తు సంస్థలు అప్రమత్తమయ్యాయి. జాతీయ మీడియా కథనాల ప్రకారం, శ్రీనగర్‌లోని ఎస్ఎమ్‌హెచ్ఎస్ ఆసుపత్రిలో డా. హసన్ అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేశాడు. అయితే, హర్యానాలోని ఫరీదాబాద్ కేంద్రంగా పన్నిన ఉగ్ర కుట్రతో డా. హసన్‌కు కూడా సంబంధం ఉన్నట్టు వెలుగులోకి వచ్చింది. ఫరీదాబాద్‌లోని అల్ ఫలాహ్ యూనివర్సిటీలో పనిచేస్తున్న కొందరు డాక్టర్లు ఈ ఉగ్రకుట్రకు పాల్పడిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో డా. హసన్ కూడా అదృశ్యం కావడంతో దర్యాప్తు ఏజెన్సీలు అప్రమత్తమయ్యాయి. ఇక ఉగ్ర కుట్ర కేసులో తాము పూర్తిగా సహకరిస్తున్నట్టు అల్ ఫలాహ్ యూనివర్సిటీ ఓ ప్రకటనలో తెలిపింది. ఢిల్లీ పేలుళ్లకు వాడిన కారును డా. ఉమర్ ఉన్ నబీ నడిపినట్టు ఇప్పటికే తేలింది. ఈ పేలుడులో అతడు కూడా మృతి చెందాడు. అయితే, అతడి పేరిట మరో కారు కూడా రిజిస్టర్ అయి ఉన్నట్టు పోలీసులు గుర్తించారు. ఢిల్లీ పేలుళ్ల కోసం ఈ కారును కూడా వాడినట్టు అనుమానాలు ఉన్నాయి. నకిలీ అడ్రస్‌తో 2017లో ఈ కారు రిజిస్ట్రేషన్ జరిగినట్టు పోలీసులు గుర్తించారు. ఢిల్లీ పేలుళ్ల వెనుక డాక్టర్‌ల నెట్‌వర్క్ ఉందని ఇప్పటికే బయటపడింది. ఈ నెట్‌వర్క్‌లో 9 లేదా 10 మంది ఉండొచ్చన్న అనుమానాలు ఉన్నాయి. ఎర్రకోట పేలుడు ఘటన తర్వాత హరియాణాలో ఫరీదాబాద్‌లోని అల్-ఫలాహ్ యూనివర్సిటీ వార్తల్లో నిలిచింది. ఇప్పుడు ఆ విద్యాసంస్థకు చెందిన ప్రొఫెసర్ డాక్టర్ నిసార్ ఉల్ హసన్ కనిపించకుండా పోయాడు. గతంలో అతడిపై ఉగ్ర ఆరోపణలు ఉండటం గమనార్హం. దిల్లీ పేలుడు తర్వాత అల్-ఫలాహ్ యూనివర్సిటీలో దర్యాప్తు అధికారులు తనిఖీలు నిర్వహిస్తున్నారు. పలువురిని ప్రశ్నిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఈ విద్యాసంస్థలో నిసార్ పనిచేస్తున్నట్లు గుర్తించారని తెలుస్తోంది. 2023లో అతడిని ఉద్యోగం నుంచి తొలగించారు. అప్పుడు అతడు కశ్మీర్‌లోని ఎస్ఎంహెచ్ఎస్ ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేసేవాడు. ఉగ్రముఠాలతో సంబంధాలు ఉన్నాయనే ఆరోపణలతో ఉద్యోగం నుంచి తీసేశారు. భద్రతకు సంబంధించిన కేసుల్లో శాఖాపరమైన విచారణ లేకుండానే సదరు ఉద్యోగిని విధుల నుంచి తప్పించేందుకు ప్రభుత్వానికి వీలు ఉంటుంది. ఆ తర్వాత అతడికి యూనివర్సిటీలో మెడిసిన్ విభాగంలో ప్రొఫెసర్‌గా ఉద్యోగం లభించినట్లు జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నాయి. ఎర్రకోట పేలుడు తర్వాత అతడు కనిపించకుండా పోయాడని అధికారులు వెల్లడించారు. ప్రస్తుతం అతడి జాడ కోసం గాలిస్తున్నారు. ఇదిలా ఉంటే.. అల్-ఫలాహ్ విశ్వవిద్యాలయం చుట్టూ వినిపిస్తోన్న కథనాల వేళ ఆ విద్యాసంస్థ స్పందించింది. 'మా సంస్థలో విద్యనభ్యసించి, పట్టభద్రులైన వారు భారత్, విదేశాల్లో ప్రముఖ ఆసుపత్రులు, సంస్థల్లో బాధ్యతాయుతమైన పదవుల్లో ఉన్నారు. ప్రస్తుతం జరుగుతోన్న దురదృష్టకర పరిణామాలు మమ్మల్ని బాధించాయి. వాటిని మేం ఖండిస్తున్నాం. యూనివర్సిటీ ప్రతిష్టను దెబ్బతీసేలా కొన్ని ఆన్‌లైన్ సంస్థలు నిరాధార కథనాలు వ్యాప్తి చేయడంపై ఆందోళన చెందుతున్నాం అని ఒక ప్రకటనలో పేర్కొంది.

## ఉగ్రకుట్రలో పాల్గొన్న వారంతా వైద్యులే

విద్యార్థులకు చూపించినట్లు సమాచారం. ఇంటర్నెట్ కాల్స్‌తో అఫ్గానిస్థాన్‌లోని కొంతమందితో సంప్రదింపులు జరిపినట్లు అధికార వర్గాలు తెలిపాయి. ఉగ్రవాద భావజాలాన్ని విద్యార్థుల్లో అణువణువునా నింపినట్లు నిఘా వర్గాలు పేర్కొన్నాయి. డాక్టర్ ముజమ్మిల్, ఉమర్‌లు ఈ మిషన్‌లో చురుగ్గా ఉన్నట్లు తెలుస్తోంది. మొత్తం మాడ్యూల్‌ను ఇర్ఫాన్ రూపొందించినట్లు నిఘా వర్గాలు తెలిపాయి. ఈ మాడ్యూల్ బయటపడిన నేపథ్యంలో భయాందోళనకు గురైన ఉమర్ దిల్లీ పేలుడుకు కారణమైనట్లు తెలుస్తోంది. ఉమర్‌కు ఇర్ఫాన్‌తో ప్రత్యక్ష సంబంధాలు ఉన్నట్లు వెల్లడైంది. ఇక, ఇటీవల అరెస్టయిన డాక్టర్ షాహీన్ ఈ మాడ్యూల్‌కు ఫైనాన్షియర్‌గా ఉన్నట్లు నిఘా వర్గాలు తెలిపాయి.

## తిరుమల శ్రీవారితో వైసిపి చెలగాటం

కల్తీ చేసిన దొంగల్లో ధర్మారెడ్డి దొరికారని... తర్వాత సుబ్బారెడ్డి, కరుణాకర్ రెడ్డి వంతు వస్తుందన్నారు. దేవుడంటే భయం, భక్తి లేని దొంగల ముఠా.. నెయ్యిని ఎలా కల్తీ చేశారో సుప్రీం కోర్టు పరివేక్షణలో సిట్ బయటపెట్టిందన్నారు. రాజశేఖర్ రెడ్డి పాలనలో హైదరాబాద్‌లో వందల కోట్ల భూకబ్జాలు చేసి సీబీఐ, ఈడీ విచారణను ఎదుర్కొంటున్న ఏ6 ముద్దాయి వైవీ సుబ్బారెడ్డి అంటూ వ్యాఖ్యలు చేశారు. హార్ష్ ఫ్రెష్ ఫుడ్స్, హార్ష్ డెయిరీ పేరుతో భోలే బాబా పామాయిల్, తప్పుడు బిల్లులతో 6.5 లక్షల కిలోల మోనోగ్లిసరైడ్, అసిటిక్ యాసిడ్ ఎస్టర్‌లతో నెయ్యి తయారు చేశారని మండిపడ్డారు. పాలు, వెన్న లేకుండా జగన్మోహన్ రెడ్డి బాబాయి సుబ్బారెడ్డి టన్నుల కొద్దీ నెయ్యి తయారు చేయించారని విమర్శించారు. వైసీపీ పాలనలో అన్నదానంలో రేషన్ బియ్యం పెట్టి తిరుమల పవిత్రత దెబ్బతీశారని మండిపడ్డారు. ఏళ్లతరబడి శ్రీవారి పరకామణిలో విదేశీ కరెన్సీని కొల్లగొట్టిన కేసులో నిందితుడైన రవికుమార్‌తో రాజీ చేసుకుని అతని ఆస్తులను టీటీడీ పేరిట రాయించి దొంగలకు పెద్దన్నలాగా జగన్ రెడ్డి నిలిచారంటూ వ్యాఖ్యలు చేశారు. వెంకన్న స్వామితో పెట్టుకున్నారు కాబట్టే చిత్తుగా ఓడి 11 సీట్లకు పడిపోయారని... ఇలాంటి దుర్మార్గులను ఉరి తీసిన పాపం లేదంటూ ÷ర్ అయ్యారు. కలియుగ వెంకన్న స్వామి ప్రసాదాన్ని కల్తీ చేసిందే కాకుండా ఇంకా తప్పుడు వార్తలతో భక్తుల మనోభావాలు దెబ్బతీస్తూ ఇంకా దిగజారుతున్నారన్నారు. ప్రమాదకర రసాయనాలతో తయారైన నెయ్యిని శ్రీవారి ప్రసాదంలో ఉపయోగించి ఇంకా సమర్థించుకుంటారా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. పారదర్శకత అంటున్న వైసీపీ ముఠా.. అజయ్ సుగంధ్ రిమాండ్ రిపోర్టు అంశాలపై ఏం సమాధానం ఇస్తారని దేవినేని ఉమా ప్రశ్నించారు.

## బంగ్లాలో శాంతియుత వాతావరణం రావాలి

షేక్ హసీనా ఆరోపించారు. బంగ్లాదేశ్‌లో తలెత్తిన ఉద్రిక్తతల కారణంగా ఆ దేశ మాజీ ప్రధాని షేక్ హసీనా భారత్‌కు వచ్చి ఆశ్రయం పొందుతున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో ఆమె తిరిగి తన స్వదేశానికి వెళ్లే విషయంలో అక్కడి ప్రభుత్వానికి కొన్ని షరతులు పెట్టారు. స్వేచ్ఛాయుతమైన, న్యాయమైన ఎన్నికలను నిర్వహించినప్పుడే తాను తిరిగి బంగ్లాదేశ్‌కు వస్తానని ఆమె స్పష్టం చేశారు. అలాగే బంగ్లాలో అవామీ లీగ్ పార్టీ పై నిషేధం ఎత్తివేయాలని ఆమె డిమాండ్ చేశారు. స్వేచ్ఛాయుతమైన ఎన్నికలు నిర్వహించాలని అక్కడి ప్రజలు కూడా కోరుకుంటున్నారని ఆమె తాజాగా పీటీఐకీ ఇచ్చిన ఈమెయిల్ ఇంటర్వ్యూలో చెప్పారు. మ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో భారత్‌తో బలమైన సంబంధాలు కొనసాగించామని, యూనస్ తన మూర్ఖత్వంతో వాటిని బలహీనపరుస్తున్నారన్నారని హసీనా విమర్శించారు. కష్ట సమయంలో ఆశ్రయం కల్పించినందుకు మోదీ ప్రభుత్వానికి, భారత ప్రజలకు ఈ సందర్భంగా ఆమె కతజ్ఞతలు తెలిపారు. తాను అధికారంలో ఉన్న సమయంలో విద్యార్థులు చేపట్టిన ఆందోళనలను పరిష్కరించడంలో తమ ప్రభుత్వం విఫలమైందని, అలాంటి భయంకరమైన ఘటనల నుంచి పాఠాలు నేర్చుకున్నానని పేర్కొన్నారు. సమయంలో విద్యార్థి నాయకులు కూడా బాధ్యత తీసుకొని ఉండాల్సిందని అభిప్రాయపడ్డారు. తనపై నమోదైన కేసుల విషయంలో అంతర్జాతీయ క్రిమినల్ కోర్టులో విచారణకు హాజరవడానికి తాను సిద్ధంగా ఉన్నానని షేక్ హసీనా తెలిపారు. యూనస్ ప్రభుత్వం తనపై చేసిన ఆరోపణలను హసీనా ఖండించారు. అవన్నీ రాజకీయంగా తనను బలహీనపరచడానికి చేసిన కుట్రగా పేర్కొన్నారు. విద్యార్థుల ఆందోళనలతో అనూహ్యరీతిన ప్రధాని పీఠం నుంచి దిగిపోయిన షేక్ హసీనా గతేడాది ఆగస్టు 5న బంగ్లాదేశ్‌ను వీడి భారత్‌కు వచ్చారు. నాటి నుంచి ఆమె ఢిల్లీలోని ఓ రహస్య ప్రదేశంలో నివసిస్తున్నారు.

### 26/11 ముంబయి దాడుల

## తరహాల పేలుళ్లకు కుట్ర

నుంచి పథక రచన చేస్తున్నట్లు విచారణలో తేలినట్లు సమాచారం. 26/11 ముంబయి దాడుల తరహాలో దేశ రాజధానిలో వరుస పేలుళ్లకు ఉగ్రవాదులు కుట్ర పన్నినట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. వీరి టార్గెట్ లిస్ట్‌లో ఎర్రకోటతో పాటు ఇండియా గేట్ వంటి ఇతర ప్రముఖ కట్టడాలు ఉన్నట్లు దర్యాప్తు వర్గాలను ఉటంకిస్తూ జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. ఇందుకోసం భారీగా బాంబులను కూడా తయారుచేస్తున్నట్లు పేర్కొన్నాయి. దిల్లీ పేలుడు కేసును ఎన్ఐఏ దర్యాప్తు చేస్తోంది. ఇందుకోసం 10 మంది సభ్యులతో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటుచేసింది. జమ్మూకశ్మీర్, దిల్లీ, హరియాణా పోలీసుల నుంచి కేసు డైరీలను తీసుకొని అన్ని కోణాల్లో దర్యాప్తు చేపడుతోంది. నిందితుల కార్యకలాపాలు, వారికి అందిన ఆర్థిక సహకారం గురించి ఆరా తీస్తోంది. ఇందులోభాగంగానే పలు అనుమానితులు, నిందితులను విచారించి వారి నుంచి కూపీ లాగుతున్నారు. ఈ టెర్రర్ మాడ్యూల్ అత్యంత శక్తిమంతమైన 200 ఐఈడీలను సిద్ధం చేసే పనిలో ఉన్నట్లు దర్యాప్తు వర్గాలు వెల్లడించాయి. దిల్లీలోని ఎర్రకోట, ఇండియా గేట్, కాన్‌స్టిట్యూషన్ క్లబ్, గౌరీశంకర్ ఆలయం సహా దేశవ్యాప్తంగా పలు రైల్వేస్టేషన్లు, షాపింగ్ మాల్స్ వద్ద పేలుళ్లకు పాల్పడాలని వీరు కుట్ర పన్నుతున్నట్లు తెలిపాయి. ఈ టెర్రర్ మాడ్యూల్‌పై ఇటీవల జమ్మూకశ్మీర్, హరియాణా, ఉత్తర్‌ప్రదేశ్, కేంద్ర ఏజెన్సీలు సంయుక్తంగా నిర్వహించిన ఆపరేషన్‌లో అమ్మోనియం నైట్రేట్, పొటాషియం నైట్రేట్ సహా సల్ఫర్‌తో కూడిన 2,900 కిలోల పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకున్న సంగతి తెలిసిందే. ఇక, దిల్లీలో పేలుడు జరిగిన ప్రాంతం నుంచి 40 నమూనాలను ఫోరెన్సిక్ అధికారులు సేకరించారు. ఇందులో కూడా అమ్మోనియం నైట్రేట్ ఆనవాళ్లతో పాటు అత్యంత శక్తిమంతమైన మరో పేలుడు పదార్థం కూడా ఉన్నట్లు అనుమానిస్తున్నారు.

## పేలుడు ఘటనపై ముమ్మర దర్యాప్తు

- అక్టోబర్29న కారును కొన్న డాక్టర్ నబీ
- గత 11 రోజులుగా అండదర్ గ్రౌండ్‌లో కారు

**న్యూఢిల్లీ:** దిల్లీ పేలుడు ఘటనపై ముమ్మర దర్యాప్తు జరుగుతోంది. ఎర్రకోటకు అతి సమీపంలో పేలిన ఐ20 కారును డాక్టర్ ఉమర్ నబీ.. బ్లాస్ట్‌కు పది రోజుల ముందు కొనుగోలు చేశాడని దర్యాప్తు చేస్తున్న వర్గాలు వెల్లడించాయి. అక్టోబర్ 29న దానిని కొనుగోలు చేసిన అతడు.. వెంటనే దానికి కాలుష్య నియంత్రణ ధ్రువపత్రాన్ని తీసుకున్నాడు. ఆ తర్వాత అతడు అండర్‌గ్రౌండ్‌కు వెళ్లిపోయాడని, అప్పటినుంచి కారు ఎక్కడ ఉందో కచ్చితంగా తెలియడం లేదు. సోషల్ మీడియాలో మాత్రం అల్ ఫలాహ్ విశ్వవిద్యాలయం వద్ద ఉన్నట్లు ప్రచారం జరిగింది. కానీ, ఫరీదాబాద్ పోలీసుల వాదన దీనికి భిన్నంగా ఉంది. కారు గత 10-11 రోజులుగా అక్కడలేదని వారు చెబుతున్నారు. ఇక కాలుష్య నియంత్రణ ధ్రువీకరణపత్రం తీసుకునే సమయంలో ముగ్గురు వ్యక్తులు కారు నుంచి బయటకు వచ్చారు. వారు ఎవరనే కోణంలో పోలీసులు ఆరా తీస్తున్నారు. మరోవైపు, వరుసగా తన సహచరులను పోలీసులు అదుపులోకి తీసుకోవడంతో ఆందోళనకు గురైన ఉమర్ నవంబర్ 10న ఆ కారు తీసుకొని, దిల్లీ వైపు వెళ్లాడని ఆ వర్గాలు పేర్కొన్నాయి. జాతీయ దర్యాప్తు సంస్థ, నేషనల్ సెక్యూరిటీ గార్డ్ సహా పలు సంస్థలు ఈ ఘటనపై దర్యాప్తు చేస్తున్నాయి. దీనిలో భాగంగా కారు యజమాని సల్మాన్‌ను గురుగ్రామ్‌లో ఇప్పటికే అదుపులోకి తీసుకున్న సంగతి తెలిసిందే. 2014, మార్చి 18న సల్మాన్ పేరిట దీనిని కొనుగోలు చేశారు. తర్వాత అతడు దానిని దేవేంద్ర అనే వ్యక్తికి అమ్మేశాడు. అనంతరం సోనుకు.. అక్కడి నుంచి పుల్వామాకు చెందిన తారిక్ చేతికి చేరింది.

## LOST CERTIFICATES

I Beenaveni Divya D/o Mondaiah lost my degree original short memos of SATAVAHANA UNIVERSITY I-II-III-IV semesters while travelling from Jammikunta to Sirisedu in bus, if any one found certificates please contact 6303930455


భూ భారతి సాదాబైనామా దరఖాస్తుల

## పరిశీలనలో వేగం పెంచండి

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**



**మహదేవపూర్ నవంబర్ 12 (నినాదం) :** భూభారతి సాదా బైనామా దరఖాస్తుల పరిశీలనలో వేగం పెంచాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మహదేవపూర్ తహసిల్దార్ ను ఆదేశించారు. బుధవారం మహదేవపూర్ తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి భూభారతి సాదా బైనామా దరఖాస్తుల పరిశీలనను ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాటాడుతూ భూభారతి సాదా బైనామా దరఖాస్తులను వేగంగా పరిశీలించి ప్రతి దరఖాస్తు పై స్పష్టమైన పరిశీలన నివేదిక ఉండాలని ,తిరస్కరణ జరిగితే సవివరమైన కారణాలు తప్పనిసరిగా నమోదు చేయాలని సూచించారు. పౌరులకు ఇబ్బందులు లేకుండా పారదర్శకంగా నిష్పక్షపాతంగా వేగంగా పరిష్కరించాలని, పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను త్వరి త గతిన పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని భూ సంబంధిత ప్రజా సేవలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, తహసిల్దార్ రామారావు, డిప్యూటీ తహసిల్దార్ కృష్ణ తోపాటు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## భూ సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలి

**భూ పరిపాలన ప్రధాన కమిషనర్ లోకేష్ కుమార్**



**వనపర్తి ప్రతినిధి, నవంబర్ 12 (నినాదం) :** రెవెన్యూ సదస్సులో వచ్చిన భూ సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని భూ పరిపాలన ప్రధాన కమిషనర్ లోకేష్ కుమార్ ఆదేశించారు. బుధవారం అదనపు కలెక్టర్లు (రెవెన్యూ)లతో భూ సమస్యల పరిష్కారంపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. సాదా బైనామా, భూ భారతీ ద్వారా వచ్చిన దరఖాస్తులను వేగంగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. 60 రోజుల వ్యవధి దాటిన భూభారతి ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎన్. ఖీమ్య నాయక్ వివరిస్తూ వనపర్తి జిల్లాలో రెవెన్యూ సదస్సు ద్వారా 4110 దరఖాస్తులు వచ్చాయని, ఇందులో 30,672 ఎకరాలు కవరేజీ అయినట్లు తెలిపారు. ఇప్పటివరకు 5863 ఎకరాలు అప్డేట్ చేసినట్లు చెప్పారు. సాదా బైనామా 8120 వచ్చాయని, ఇందులో ఆర్డీఓ లాగిన్ ద్వారా 353 దరఖాస్తులు పరిష్కారం అయ్యాయని, వాటిని తహసిల్దార్ లాగిన్ నుండి ఆర్డీఓ లాగిన్ కు త్వరగా పంపే విధంగా ఆదేశాలు ఇస్తామన్నారు. భూభారతి దరఖాస్తులు 1938 వచ్చాయని, 15 రోజుల వ్యవధి దాటిన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. సర్వే ల్యాండ్ ఏడీ బాలకృష్ణ, సెక్షన్ సూపరింటెండెంట్ లు, ఎఒ భాను ప్రకాష్ తదితరులు విసిలో పాల్గొన్నారు

## క్రీడలు విద్యార్థులలో అత్మవిశ్వాసాన్ని పెంచుతాయి

**ప్రిన్సిపాల్ నాగమణి**

**ఉత్సాహంగా కొనసాగుతున్న ఉమ్మడి జిల్లా క్రీడ పోటీలు**



**కల్వకుర్తి, నవంబర్ 12 (నినాదం) :** క్రీడలు విద్యార్థులలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని ప్రిన్సిపల్ నాగమణి అన్నారు. బుధవారం కల్వకుర్తి పట్టణంలోని మహాత్మ జ్యోతిబాపూలే బిసి గురుకుల పాఠశాలలో ఉమ్మడి జిల్లా స్థాయి క్రీడా పోటీలు రెండవ రోజు ఎంతో ఉత్సాహంగా కొనసాగాయి. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ నాగమణి మాట్లాడుతూ ఈ క్రీడ పోటీలలో ఉమ్మడి జిల్లాలోని 16 ఎం జె పి బాలికల గురుకుల పాఠశాలలో, 8 పాఠశాల నుంచి దాదాపు 560 మంది విద్యార్థులు పాల్గొన్నారు అండర్ 14 16 విభాగాలలో క్రీడాకారులకు పలు పోటీలు నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. అలాగే విద్యార్థి దశ నుంచే క్రీడల్లో పాల్గొనడం వల్ల పోటీతత్వం పెరుగుతుందని క్రీడాకారులకు సూచించారు. క్రీడాభ్యాసం ద్వారా క్రీడాకారుల ఆత్మవిశ్వాసాన్ని పెంచి వ్యక్తిత్వ వికాసానికి దోహదం చేస్తుందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో కల్వకుర్తి ఎం జె పి పీడి సింధుజ, ఉమ్మడి జిల్లా వివిధ మండలాల నుంచి విచ్చేసిన పీడీలు, పిఇటీలు, ఇంచార్జ్ టీచర్లు క్రీడాకారిణిలు తదితరులు పాల్గొన్నారు.


## SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

స్ట్రెస్డ్ అసెట్ రికవరీ బ్రాంచ్ (కోడ్ - 05172)

2వ అంతస్తు, TSRTC కమ్యూనిటీ అమినిటీ సెంటర్, బస్ డిపో కాంప్లెక్స్, కోఠి, హైదరాబాద్ - 500095. టి.ఎస్. ఇ-మెయిల్: sbi.05172@sbi.co.in

**స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకపు ప్రకటన**

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) క్రింద)

[illegible] 12.11.2025 నాటికి రూ. 25,48,015/- [illegible] తేది: 18.12.2025న [illegible]

రిజర్వు ధర: రూ. 1,38,50,000/- [illegible]

**తెలిసిన తాకట్టు రుణభారములు ఏవైనా ఉంటే వాటితో కలుపుకొని స్థిరాస్తి సంక్షిప్త వివరణ**

[illegible]

**సెక్యూర్డ్ క్రెడిటార్ కు తెలిసిన తాకట్టు రుణభారములు: లేవు**

రిజర్వు ధర: రూ. 1,38,50,000/-, ఇ.ఎం.డి: రూ. 13,85,000/-, బిడ్ పెంపుదల మొత్తం: రూ. 25,000/-

వేలము తేది: 18.12.2025, వేలము సమయము: మ. 12.00 గం.ల నుండి మ. 3.00 గం.ల వరకు

ఆస్తి ఐడి : SBIN00059870666

గమనిక : [illegible]

1. పై ఆస్తి యొక్క ఇ-వేలంలో పాల్గొనుటకు వేలం తేదీలోగా వెబ్ పోర్టల్ URL: https://baanknet.com లో బిడ్డర్లు తమంతట తాము రిజిస్టర్ కావలెను.
2. [illegible] https://baanknet.com ను సందర్శించి సహాయం పొందగలరు.
3. అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు వెబ్‌సైట్ URL: https://baanknet.com కు ఏర్పాటు చేసిన లింకును రిఫర్ చేయగలరు.

తదుపరి వివరాల కొరకు ముందస్తు అనుమతితో 17.12.2025న సా. 5.00 గం.లలోగా ఏదేని పనిదినమున దిగువ అధికారులను సంప్రదించవచ్చును.

1. శ్రీ సందీప్ పరిదాల, మేనేజర్, మొబైల్ నం. 8985903747,
2. శ్రీ గంజి ప్రసాద్, చీఫ్ మేనేజర్, మొబైల్ నెం.9866986725.

తేది: 12.11.2025, ప్రదేశం: హైదరాబాద్ సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, SARB-1, హైదరాబాద్.



## PUBLIC NOTICE

The general public hereby informed that **RAJIYA BEGUM W/o. MOHAMMED YOUSUF SHARIF,** aged about 46 Years, Occu: House Wife, R/o. H.No. 2-3, Sri Nagar, Borabanda, Balanagar. has approached for obtaining loan from the Shriram Finance Ltd., Kukatpally Branch, Hyderabad by put her documents by way of mortgage in respect of Schedule of Property to secure the future Liability towards Loan amount. If any person or person's having any objections. Right, claim, title, interest over the Schedule of Property shall approach the undersigned with support of their claim within seven days, failing which the loan amount shall be sanctioned to **RAJIYA BEGUM W/o. MOHAMMED YOUSUF SHARIF** and no claim or no objection of any kind thereafter will be entertained.

**SCHEDULE OF THE PROPERTY**

All that the Part and Parcel of the House bearing No. 3-29/Part, PTIN No. 1179100236, admeasuring 53 Sq.Yds., (out of 106.0 Sq.Yds.), with a Plinth are 200 Sft., Situated at Girmapur Village, Medichal Municipality, Medchal Mandal, Medchal-Malkajgiri Dist., and bounded as follows: **BOUNDARIES FOR H.No. 3-29/Part:** North: House of Mohin Sharif, South: House of Yellampet Kistaiah, East: House of Salim, West: G.P. Road.

**R. VENKATESHWAR RAO,** B.A., L.L.B.,
Advocate & Panal Advocate of
SHRIRAM FINANCE LTD.
5-3-29, Near Ramalayam Temple,
Kukatpally, Hyderabad - 72.
Cell: 9391093566/8519985749.



## PUBLIC NOTICE

The general public hereby informed that **THATI BALRAJU S/o. THATI BAL CHANDRAIAH,** aged about 40 Years, Occu: Employee, R/o. H.No. 13-54/4/E, BC Colony, Devarakadra, Mohaboob nagar Dist., has approached for obtaining loan from the Shriram Finance Ltd., Kukatpally Branch, Hyderabad by put her documents by way of mortgage in respect of Schedule of Property to secure the future Liability towards Loan amount. If any person or person's having any objections. Right, claim, title, interest over the Schedule of Property shall approach the undersigned with support of their claim within seven days, failing which the loan amount shall be sanctioned to **THATI BALRAJU S/o. THATI BAL CHANDRAIAH** and no claim or no objection of any kind thereafter will be entertained.

**SCHEDULE OF THE PROPERTY**

All that the Open Plot bearing No. 113/Part, admeasuring 100 Sq.Yds., in Sy.No. 121/B, Situated at Indrakaran Village, Kandi Mandal, Sanga Reddy Dist., and bounded as follows: **BOUNDARIES FOR Open Plot. 113/Part:** North: Plot No. 112, South: Plot No. 113/Part, East: Plot No. 116, West: 33' Road.

**R. VENKATESHWAR RAO,** B.A., L.L.B.,
Advocate & Panal Advocate of
SHRIRAM FINANCE LTD.
5-3-29, Near Ramalayam Temple,
Kukatpally, Hyderabad - 72.
Cell: 9391093566/8519985749.



## హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

HINDUJA HOUSING FINANCE

www.hindujahousingfinanace.com CIN U65922TN2015PLC10093
ప్రధాన కార్యాలయం: నెం. 167-169, 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట, చెన్నై-600015,

**అనుబంధం-4 స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)**

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్ 2002 కింద మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని సెక్షన్ 13(12)తో పాటు రూల్ 3 హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (HHFL) యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు అధికారాలను వినియోగించుకుంటూ, కంపెనీ అధీకృత అధికారి రుణగ్రహీత(లు) / హామీదారు(లు)కి నోటీసు అందిన తేదీ నుండి 60 రోజులలోపు నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించాలని డిమాండ్ నోటీసు(లు) జారీ చేశారు. రుణగ్రహీత మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, దిగువ సంతకందారుడు సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ నియమాలు, 2002లోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (4)తో పాటు చదవబడిన నియమం 8 కింద అతనికి ఇవ్వబడిన అధికారాలను ఉపయోగించి క్రింద వివరించిన ఆస్తిని స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీత(లు) / హామీదారు(లు) మరియు సాధారణ ప్రజలకు తెలియజేయడమైనది. సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి, చట్టంలోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (8)లోని నిబంధనలకు రుణగ్రహీత దృష్టికి తేవడమైనది. ముఖ్యంగా రుణగ్రహీతను మరియు సాధారణంగా ప్రజలను హెచ్చరించడమేమనగా ఆస్తితో వ్యవహరించవద్దని మరియు ఆస్తితో జరిగే ఏవైనా లావాదేవీలు HHFL వారికి దిగువ పేర్కొన్న మొత్తానికి మరియు దానిపై వడ్డీతో & ఛార్జీకి లోబడి ఉంటాయి.

| క్ర. సం. | రుణగ్రహీత(లు)/హామీదారు(లు) పేరు | డిమాండ్ నోటీస్ తేది & మొత్తం | స్వాధీనత తేది |
|---|---|---|---|
| 1 | 1. శ్రీ నంచర్ల నాగరాజు (రుణగ్రహీత), 2. శ్రీమతి నంచర్ల రాజేశ్వరి (సహ-రుణగ్రహీత). ఇరువురి నివాసం: 1-2-34/ఎ, తూర్పువాడ, మల్లియాల్, మల్లియాల్, మల్లియాల్, అర్బన్, మల్లియాల్, తెలంగాణ, భారతదేశం- 505452. రుణ ఖాతా నెం.లు AP/KRM/JGTL/A000000676. | 13/08/2025 Rs.12,31,723/- | 11-11-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి (స్థిరాస్తి) వివరణ: ఆస్తి షెడ్యూల్: రిజిస్ట్రేషన్ జిల్లా కరీంనగర్ మరియు రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా మల్లియాల్ అధికార పరిధిలోని జగిత్యాల జిల్లా, మల్లియాల్ మండలం, మల్లియాల్ శివారు & జిపి వద్ద ఉన్న 500.30 చ.అ.ల ఆర్‌సిసి ప్లింత్ ఏరియా, మొత్తం 129.25 చ.గ.లు లేదా 108.07 చ.మీ.ల విస్తీర్ణము గల ఆర్‌సిసి రూఫ్ ఇంటి ఇం.నెం. 1-2-34/A, సర్వే నెం. 23/A, 23/B & 23/C గల యావదాస్తి. సరిహద్దులు: సరిహద్దులు: తూర్పు: శ్రీపతి మల్లేశం యొక్క ఖాళీ ప్రదేశం, పశ్చిమం- విక్రయదారు ఖాళీ భూమి, ఉత్తరం: 18 అడుగుల వెడల్పు దారి, దక్షిణం- అబ్దుల్ అభినభి ఖాళీ ప్రదేశం | | |
| 2 | 1. శ్రీ కోమల పవన్ (రుణగ్రహీత), 2. శ్రీమతి కోమల వనజ (సహ-రుణగ్రహీత). ఇరువురి నివాసం: 8-4-669/3/1, హనుమాన్ నగర్, కరీంనగర్, 505001, కరీంనగర్, హనుమాన్ టెంపుల్ దగ్గర, అర్బన్, సిద్దిపేట, తెలంగాణ, భారతదేశం- 505001. మరియు నివాసం: ఇం.నెం. 6-1-758, ఫ్లాట్ నెం. 002, గ్రౌండ్ ఫ్లోర్, విఘ్నేశ్వర హెవెన్స్, ఖైరతాబాద్, హైదరాబాద్, 500004, విఘ్నేశ్వర హెవెన్స్, ఖైరతాబాద్, బస్ స్టేషన్ సమీపంలో, అర్బన్, హైదరాబాద్, తెలంగాణ, భారతదేశం- 500004. రుణ ఖాతా నెం.లు RefAP/WGL/SDPH/A000000058 & CO/CPC/CPOF/A000004305. | 13/08/2025 Rs.35,17,940/- | 11-11-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి (స్థిరాస్తి) వివరణ: ఆస్తి షెడ్యూల్: తెలంగాణ రాష్ట్రం, హైదరాబాద్, ఖైరతాబాద్ వద్ద ఉన్న ఇంటి నెం. 6-1-758 నుండి 775 గల ఆవరణములోని (ఓపెన్ ప్లేస్, కారిడార్లు, బాల్కనీలు, కామన్ టెర్రస్, డ్రైనేజీ కనెక్షన్లు, నీటి కనెక్షన్లు మరియు అన్ని ఇతర ఉమ్మడి ప్రయోజనాలపై అన్ని కామన్ హక్కులతో సహా), 36 చ.గ.ల అవిభాజ్య వాటా గల భూమి (మొత్తం 768 చ.గ.ల విస్తీర్ణము గల భూమిలో) 770 చ.అ.ల ప్లింత్ ఏరియాతో "విఘ్నేశ్వర హెవెన్స్" అని పిలువబడే భవనంలోని గ్రౌండ్ ఫ్లోర్‌లో విడి మున్సిపల్ నెం. 6-1-758టి0775/002 (పిటిఐఎన్ నెం.1100606253) గల ఫ్లాట్ నెం.002 యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: స్టెయిర్‌కేస్, దక్షిణం: ఖాళీ ప్రదేశం, తూర్పు: ఫ్లాట్ నెం.001. పశ్చిమం: ఖాళీ ప్రదేశం. | | |
| 3 | 1. శ్రీ బోయిని ప్రవీణ్ (రుణగ్రహీత), 2. శ్రీమతి బోయిని పద్మ (సహ-రుణగ్రహీత). 3. శ్రీ బోయిని యాదగిరి (సహ-రుణగ్రహీత). అందరి నివాసం: ఇం.సం. 27-19, బండ పల్లి, చేర్యాల, సిద్దిపేట, హనుమాన్ దేవాలయం దగ్గర, రూరల్, సిద్దిపేట, తెలంగాణ, భారతదేశం - 502103. మరియు నివాసం: ఇం.నెం. 27-19/0, చేర్యాల, సిద్దిపేట్, 506223, చేర్యాల, హనుమాన్ టెంపుల్ సమీపాన, రూరల్, సిద్దిపేట, తెలంగాణ, భారతదేశం- 506223 రుణ ఖాతా నెం.లు AP/WGL/SDPH/A000000181. | 13/08/2025 Rs.13,31,533/- | 11-11-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి (స్థిరాస్తి) వివరణ: ఆస్తి షెడ్యూల్: ఎస్ఆర్ఓ చేర్యాల పరిధిలోని సిద్దిపేట్ జిల్లా, చేర్యాల మండలం, చేర్యాల గ్రామం & మున్సిపాలిటీ (మండపల్లి) వద్ద ఉన్న 162.22 చ.గ.లు మరియు 135.63 చ.మీ.ల విస్తీర్ణము గల మిగిలిన ఖాళీ ప్రదేశము మరియు మొత్తం విస్తీర్ణం 265.77 చదరపు గజాలు మరియు 222.18 చదరపు మీటర్లు మరియు ఆర్‌సిసి ప్లింత్ ఏరియా 522.50 చదరపు అడుగులు లేదా 58.05 చదరపు గజాలు లేదా 48.52 చదరపు మీటర్లు మరియు బెంగళూరు టైల్ ప్లింత్ ఏరియా 409.50 చదరపు అడుగులు లేదా 45.50 చదరపు గజాలు లేదా 38.03 చదరపు మీటర్లు మరియు 162.22 చదరపు గజాలు మరియు 135.63 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఉన్న బహిరంగ స్థలం, ఇం.నెం. 27-19/0 (పిటిఐ నెం. 1245103980) గల భవనము యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: మున్సిపల్ రోడ్డు, దక్షిణం: బోయిని నారాయణ ఇల్లు, తూర్పు: ముత్యాల యెల్లయ్య ఇల్లు పశ్చిమం: మున్సిపల్ రోడ్డు | | |
| 4 | 1. శ్రీ అక్కరం కృష్ణ (రుణగ్రహీత), 2. శ్రీమతి అక్కరం ఉమా కృష్ణ (సహ-రుణగ్రహీత). ఇరువురి నివాసం: ఇం.నెం. 1-98/ఎ, వీరారెడ్డిపల్లి, సిద్దిపేట, సెమిఅర్బన్, జగదేవ్‌పూర్, తెలంగాణ, భారతదేశం- 502281. రుణ ఖాతా నెం.లు AP/WGL/SDPH/A000000323. | 13/08/2025 Rs.35,87,047/- | 11-11-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి (స్థిరాస్తి) వివరణ: యాదాద్రి భువనగిరి జిల్లా, తుర్కపల్లి మండలం, వీరారెడ్డిపల్లి గ్రామం వద్ద ఉన్న సర్వే నెం. 2/5/1లోని 272.25 చ.గ.లు లేదా 227.62 చ.మీ.ల విస్తీర్ణము గల ఖాళీ భూమిలో నూతనముగా నిర్మిస్తున్న ఆర్‌సిసి ఇం.నెం. 1-98/ఎ/3/1 యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: 33' వెడల్పు రోడ్డు దక్షిణం: ఎ. బాలకిషన్ ఇల్లు తూర్పు: ఎండపల్లి నర్సింహారెడ్డి ఓపెన్ ప్లాట్ పశ్చిమం: ఎండపల్లి అంజి రెడ్డి ఓపెన్ ప్లాట్. | | |
| 5 | 1. శ్రీమతి బొడ్డు లలిత (రుణగ్రహీత), 2. శ్రీ బొడ్డు కనకయ్య (సహ-రుణగ్రహీత). ఇరువురి నివాసం: ఇం.నెం. 11-26, నాగపురి, చేర్యాల, సిద్దిపేట్, ఇం.నెం. 11-26, శభాష్ గూడెం, చేర్యాల, సిద్దిపేట్, రూరల్, చేర్యాల, తెలంగాణ, భారతదేశం- 506223. రుణ ఖాతా నెం.లు AP/WGL/SDPH/A000000499. | 13/08/2025 Rs.11,37,582/- | 11-11-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి (స్థిరాస్తి) వివరణ: ఆస్తి యొక్క షెడ్యూల్: సంగారెడ్డి వద్ద హెడ్‌క్వార్టర్స్, మెదక్ వద్ద జిల్లా రిజిస్ట్రార్ చేర్యాల రిజిస్ట్రేషన్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం పరిధిలోని తెలంగాణ, సిద్దిపేట్ జిల్లా, చేర్యాల మండలం, శభాష్‌గూడెం గ్రామం మరియు జి.పి. రెవెన్యూ గ్రామం నాగపురి వద్ద ఉన్న 100.0 చ.అ.ల ప్లింత్ ఏరియాతో బెంగళూర్ టైల్, 160.00 చ.గ.ల విస్తీర్ణము గల మొత్తం భూమి లో ఇం.నెం. 11-26 గల గృహం యావదాస్తి. సరిహద్దులు ఉత్తరం: గొలుసుల మల్లయ్య ఇల్లు దక్షిణం: గ్రామపంచాయతీ రోడ్డు తూర్పు: మల్లిగారి మల్లయ్య ఇల్లు మరియు ఖాళీ ప్రదేశం పశ్చిమం: చెకోటి భీషపతి ఇల్లు. | | |

ప్రదేశం: తెలంగాణ, తేది: 13-11-2025 సం/- (అధీకృత అధికారి), హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్



## మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్

MANAPPURAM HOME FINANCE LTD.

ఇంతకుముందు మణప్పురం హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్
CIN: U65923KI2010PIC039179, యూనిట్ 301-315, 3వ అంతస్తు, ఎ వింగ్, కనాకియా వాల్ స్ట్రీట్, అంధేరి-కుర్లా రోడ్డు, అంధేరి ఈస్ట్, ముంబయి-400093.

**డిమాండ్ నోటీసు**

భారత ప్రభుత్వం, ఆర్థిక సేవల శాఖ, ఆర్థిక మంత్రిత్వ శాఖ, న్యూ ఢిల్లీ వారిచే జారీ చేయబడిన నోటిఫికేషన్ నెం. S.O. 3466 (E), తేది: 18 డిసెంబర్, 2015తో చదువబడు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (ఇకమీదట సదరు చట్టముగా వ్యవహరించబడును)లోని సెక్షన్ 2 యొక్క సబ్ సెక్షన్ (1)లోని క్లాజ్ (m)లో సబ్-క్లాజ్ (iv) పరిధిలో ఆర్థిక సంస్థగా మరియు కంపెనీల చట్టము 1956 క్రింద నమోదైన కంపెనీగా భారత దేశములోని వివిధ ప్రదేశములలో బ్రాంచ్‌లు కలిగి ఉండి మరియు నమోదిత కార్యాలయము IV/470ఎ (పాతది) w/638ఎ (కొత్తది), మణప్పురం హౌస్, వలపడ్, త్రిస్సూర్, కేరళ-680567 కలిగిన మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఇకమీదట "MAHOFIN"గా వ్యవహరించబడును) వారి అధీకృత అధికారి నివాస యూనిట్‌ల కొనుగోలు మరియు/లేదా నిర్మాణం కొరకు ముందస్తు రుణముల యొక్క వ్యాపారమును చేయుచున్నారు. దిగువ తెలిపిన టేబుల్‌లోని కాలమ్ నెం. 2 లో తెలిపిన రుణగ్రహీత/సహ-రుణగ్రహీతలు MAHOFIN నుండి రుణమును పొందినారు. SARFAESI చట్టము క్రింద సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన MAHOFIN సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 2తో చదువబడు సదరు చట్టములోని సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ నోటీస్‌లలో తెలిపిన మొత్తము మరియు దానిపై తదుపరి వడ్డీతో సదరు నోటీసు తేదీ నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించుమని దిగువ తెలిపిన రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలను కోరుతూ డిమాండ్ నోటీసు జారీ చేసినారు. కానీ అట్టి నోటీసులు వివిధ కారణముల వలన వారిలోని కొందరికి అందజేయబడలేదు. వారి కొరకు మరియు అదనముగా దిగువ తెలిపిన సదరు రుణగ్రహీతల సమాచారం కొరకు ఈ బహిరంగ నోటీసు జారీ చేయడమైనది.

| క్ర. సం. | రుణగ్రహీత/సహ-రుణగ్రహీత పేరు/రుణ ఖాతా నెం./బ్రాంచ్ | ఆసక్తి వ్యక్తీకరించిన సెక్యూర్డ్ ఆస్తి యొక్క వివరణ | ఎన్‌పిఏ తేది | నోటీసు పంపిన తేది & బకాయి మొత్తం |
|---|---|---|---|---|
| 1 | నేరెళ్ల రోహిత్, బండారి రాజ్ కుమార్/NHL01090014581/ కరీంనగర్ | తెలంగాణ-505402, రాజన్న జిల్లా, తంగలపల్లి మం॥, ఆర్ & ఆర్ కాలనీ లోకాలిటీ, చీర్లవంచ గ్రా॥ వద్ద సర్వే నెం. 4, ప్లాట్ నెం. 249, ప్లింత్ ఏరియా: 712.50 చ॥అ॥లు, మొత్తం ఏరియా 242 చ॥గ॥లు దానికి సమానమైన 203.28 చ॥మీ॥ల విస్తీర్ణములోని ఖాళీ స్థలంతో ఆర్‌సిసి రూఫ్‌తో జిపి ఇంటి నెం. 2-2 యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: ప్లాట్ నెం. 241, పడమర: రోడ్డు, దక్షిణం: ప్లాట్ నెం. 248, ఉత్తరం: ప్లాట్ నెం. 250. | 13-10-2025 | 18-10-2025 & రూ. 509721/- |
| 2 | జక్కుల శ్రావ్య, జూపల్లి రఘుపతి/ MHL01090021654/ కరీంనగర్ | తెలంగాణ-505174, పెద్దపల్లి జిల్లా, పెద్దపల్లి మం॥, రాంపల్లి రెవెన్యూ గ్రా॥, హనుమంతునిపేట వద్ద మొత్తం ఏరియా 400.71 చ॥గ॥లు దానికి సమానమైన 335.03 చ॥మీ॥లతో ఎ.సి.సి. రూఫ్ ఇంటి ఆస్తి జిపి ఇంటి నెం. 2-114/1 (అసెస్‌మెంట్ నెం. 316) యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: గన్నమనేని శ్రీనివాస్ రావ్ యొక్క ఖాళీ స్థలం & దారి, పడమర: సురభి మల్లల్ రావ్ యొక్క ఖాళీ స్థలం, దక్షిణం: సి.సి. రోడ్డు, ఉత్తరం: సిద్రాల రాజేశ్వర్ రావ్ యొక్క ఖాళీ స్థలం. | 13-10-2025 | 18-10-2025 & రూ. 410690/- |
| 3 | కొంకటి లత, కొంకటి శ్రీనివాస్/ MHL01090023027/ కరీంనగర్ | తెలంగాణ-505402, రాజన్న సిరిసిల్ల జిల్లా, తంగళ్ళపల్లి మం॥, రాళ్ళపేట గ్రా॥ వద్ద 182.65 చ॥గ॥లు లేదా 152.71 చ॥మీ॥ల విస్తీర్ణముతో ఆర్‌సిసి గృహము నెం. 2-98/1 యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: వీరేశం ఖాళీ స్థలం, పడమర: జిపి రోడ్డు, దక్షిణం: కొంకటి రాములు ఇల్లు, ఉత్తరం: కోలాపురం దేవయ్య ఇల్లు. | 13-10-2025 | 18-10-2025 & రూ. 516961/- |
| 4 | హన్మకొండ విజయ, హన్మకొండ సాంబయ్య /MLAP0072003063/ వరంగల్ | పి.ఓ. సంగెం, పిన్: 506330, తెలంగాణ, వరంగల్, నర్సంపేట్, జయముఖి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ దగ్గర, రిజిస్ట్రేషన్ జిల్లా వరంగల్, సబ్ రిజిస్ట్రార్ నర్సంపేట్, వరంగల్ జిల్లా, నర్సంపేట మం॥, ముగ్దుంపూర్ గ్రా॥ వద్ద వార్డు నెం. 3, 369.39 చ॥గ॥లు లేదా 308.84 చ॥మీ॥ల విస్తీర్ణముతో ఇంటి నెం. 3-48 యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: హన్మకొండ కొమ్మలు & మహేష్ యొక్క ఇతరుల ఇల్లు, పడమర: జిపి రోడ్డు, దక్షిణం: ఇతరుల ఇల్లు & హన్మకొండ శివ ఖాళీ స్థలం, ఉత్తరం: జిపి రోడ్డు. | 13-10-2025 | 18-10-2025 & రూ. 431633/- |
| 5 | కంచం అంజలి, కంచం నర్సిముల్/ MLAP0109016310/ కరీంనగర్ | పి.ఓ. ముస్తాబాద్, పిన్: 505404, తెలంగాణ, కరీంనగర్, కరీంనగర్, మసీద్ రోడ్డు దగ్గర, జిపి ముస్తాబాద్ పరిధి మరియు రాజన్న సిరిసిల్ల జిల్లా, ముస్తాబాద్ ప్రాపర్ మరియు మం॥, హనుమాన్ నగర్ లోకాలిటీ/ముస్లిం ఏరియా వద్ద 92 చ॥గ॥ల విస్తీర్ణముతో టైల్డ్ ఇంటి నెం. 3-46 యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: జి.పి. రోడ్డు, పడమర: ఆరుట్ల ఎల్లా రెడ్డి ఇల్లు, దక్షిణం: ఆరుట్ల మల్లా రెడ్డి ఇల్లు, ఉత్తరం: కంచం శివయ్య ఇల్లు. | 13-10-2025 | 18-10-2025 & రూ. 294109/- |
| 6 | పులి రాధ, కోటేష్ ఆకుల/ MHL01090010435/ కరీంనగర్ | పి.ఓ. గోదావరి ఖని, పిన్: 505209, తెలంగాణ, కరీంనగర్, కరీంనగర్, సబ్‌స్టేషన్ ఎదురుగా, పెద్దపల్లి జిల్లా, రామగుండం మం॥, గోదావరిఖని, కృష్ణానగర్ లోకాలిటీ వద్ద 46.97 చ॥గ॥లు లేదా 39.31 చ॥మీ॥ల విస్తీర్ణముతో ఎసిసి రూఫ్ ఇంటి నెం. 8-6-212 యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: కటకం లింగయ్య ఇంటి నెం. 8-6-213, పడమర: యు. సరోజన ఇంటి నెం. 8-6-211, దక్షిణం: రోడ్డు, ఉత్తరం: రేగల వెంకన్న ఇంటి నెం. 8-6-211/1. | 13-10-2025 | 18-10-2025 & రూ. 283956/- |
| 7 | మంద అరుణ, మంద నవ్య/ MHL00720028075/ వరంగల్ | తెలంగాణ-506002, వరంగల్ సిటీ & జిల్లా, వరంగల్ ఫోర్ట్, మిడిల్ ఫోర్ట్ వద్ద 100.00 చ॥గ॥లు లేదా 83.61 చ॥మీ॥ల విస్తీర్ణముతో డిడబ్ల్యుఎంసి ఇంటి నెం. 20-10-34/1/1/ఎ/1 కలిగిన ఖాళీ స్థలం ఆస్తి ఉన్న గృహము యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: కొత్త కోటి ఇంటి నెం. 20-10-39, పడమర: సిసి రోడ్డు మరియు అమ్మకందారు ఇంటి నెం. 20-10-34/1 (భాగము) యొక్క మిగిలిన ఇంటి భాగము, దక్షిణం: వాయిని అనిల్ ఖాళీ ప్లాటు, ఉత్తరం: కస్తూరి శోభ ఖాళీ ప్లాటు. | 14-10-2025 | 18-10-2025 & రూ. 457406/- |
| 8 | అంతు చంద్రకళ, అంతు లక్ష్మణ్/MHL01090027845/ కరీంనగర్ | తెలంగాణ-505304, రాజన్న సిరిసిల్ల జిల్లా, గంభిరావ్‌పేట్ మం॥, లింగన్నపేట గ్రా॥ వద్ద 191.66 చ॥గ॥ల ఏరియా విస్తీర్ణముతో ఇంటి డోర్ నెం. 5-75/20/1 యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: జిపి రోడ్డు, పడమర: జిపి రోడ్డు, దక్షిణం: బెండె ఎల్లా గౌడ్ ఇల్లు, ఉత్తరం: కుంటెల్లి రాజయ్య ఇల్లు. | 14-10-2025 | 18-10-2025 & రూ. 425579/- |
| 9 | భూక్య లత, భూక్య నవీన్/ MHL01110033161/ తిరుమల టాకీస్ క్రాస్ రోడ్ | పిన్: 503165, తెలంగాణ, నిజామాబాద్, పి.ఓ. చీమన్‌పల్లి బిట, సిర్కొండ, శివాజీ విగ్రహం దగ్గర, నిజామాబాద్ జిల్లా, సిరికొండ మం॥, తోంపల్లి గ్రా॥, గోప్యా నాయక్ తాండ వద్ద 230.24 చ॥గ॥ల విస్తీర్ణముతో డోర్ నెం. (4-59/1/టి) యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: ఖాళీ స్థలం & బదావత్ బాలు ఇల్లు, పడమర: ఖాళీ స్థలం & బదావత్ బాలు ఇల్లు, దక్షిణం: భూక్య నవీన్ యొక్క ఖాళీ స్థలం, ఉత్తరం: ఉమ్మడి దారి, భూక్య రాజు ఖాళీ స్థలం మరియు జిపి రోడ్డు. | 14-10-2025 | 18-10-2025 & రూ. 323530/- |
| 10 | చిలుక రాజేశ్వరి, చిలుక రాఘవేందర్/ MLAP0109031527/ కరీంనగర్ | పి.ఓ. రామగుండం, పిన్: 505208, తెలంగాణ, కరీంనగర్, కరీంనగర్, ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల దగ్గర, కుందన్‌పల్లి జిపి పరిధి, పెద్దపల్లి జిల్లా, అంతర్గాన్ మం॥, కుందన్‌పల్లి గ్రా॥ వద్ద 279.83 చ॥గ॥ల ఏరియా విస్తీర్ణముతో ఇంటి డోర్ నెం. 8-11 యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: చిలుక రాంమూర్తి ఇల్లు, పడమర: సిసి రోడ్డు, దక్షిణం: దొమ్మటి ఎల్లా రెడ్డి ఇల్లు, ఉత్తరం: సిసి రోడ్డు. | 14-10-2025 | 18-10-2025 & రూ. 279785/- |
| 11 | పర్వీన్ సుల్తాన, మొహమద్ యూసుఫ్‌ఖాన్, షేక్ సబీలుద్దీన్/ NLAP0072022726/ వరంగల్ | పి.ఓ. మహాదేవ్‌పూర్, పిన్: 505504, తెలంగాణ, కరీంనగర్, కరీంనగర్, ప్రభుత్వ పాఠశాల దగ్గర, జాయింట్ సబ్ రిజిస్ట్రార్ భూపాలపల్లి, రిజిస్ట్రేషన్ జిల్లా వరంగల్ అధికార పరిధి మరియు జయశంకర్ భూపాలపల్లి జిల్లా, మహదేవ్‌పూర్ మం॥, ఎం జె మహదేవ్‌పూర్ గ్రామ శివారు వద్ద 264.51 చ॥గ॥లు లేదా 221.156 చ॥మీ॥ల విస్తీర్ణములో 180 చ॥అ॥ల ప్లింత్ ఏరియా ఉన్న ఖాళీ స్థలం ఆస్తి కలిగిన ఆర్‌సిసి భవనము యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: మెయిన్ రోడ్, పడమర: ఎండి మస్రాన్ ఇల్లు, దక్షిణం: సమియుద్దీన్ ఇల్లు, ఉత్తరం: కరీం ఖాన్ ఇల్లు. | 15-10-2025 | 18-10-2025 & రూ. 1276780/- |
| 12 | వడ్డే కళావతి, వడ్డే తిరుపతి, చీకట్ల శ్రీనివాస్/CO10CO LONS000005011694/ వరంగల్ | తెలంగాణ-506001, జిల్లా వరంగల్ అర్బన్, కమలాపూర్ మం॥, గునిపర్తి గ్రా॥, 315 చ॥గ॥లు (లేదా) 263.34 చ॥మీ॥ల విస్తీర్ణముతో ఆర్‌సిసి నిర్మాణం ఇంటి నెం. 3-34/బి యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: వడ్డే కోటేశ్వర్ ఇల్లు, పడమర: వడ్డే చిన్న సాంబయ్య ఇల్లు, దక్షిణం: ఎర్రగట్టు నుండి పర్కాల్ రోడ్డు, ఉత్తరం: అతె కొమురయ్య ఇల్లు. | 15-10-2025 | 18-10-2025 & రూ. 980862/- |
| 13 | మారవేన రాజయ్య, మారవేన సరిత, అబ్బనవేని హరీష్/ NHL00720045557/ వరంగల్ | తెలంగాణ-505504, వరంగల్, జయశంకర్ భూపాలపల్లి జిల్లా, మహదేవ్‌పూర్ మం॥, కుదురుపల్లి రెవెన్యూ గ్రా॥ & జి.పి యొక్క గ్రామకంఠం వద్ద 357.77 చ॥గ॥ల విస్తీర్ణముతో ఖాళీ స్థలం ఇంటి నెం. 1-3/19తో ఆర్‌సిసి రూఫ్ గృహము యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: సొల్ల రామయ్య భూమి, పడమర: జిపి రోడ్డు, దక్షిణం: సొల్ల రామయ్య ఇల్లు, ఉత్తరం: మారవేణి ఓదేలు ఖాళీ స్థలం. | 15-10-2025 | 18-10-2025 & రూ. 936083/- |
| 14 | పయ్యావుల సంపత్, పయ్యావుల పావని, కుంట లక్ష్మణ్/NLAP0072010514/ వరంగల్ | తెలంగాణ-506167, రిజిస్ట్రేషన్ జిల్లా వరంగల్, సబ్ రిజిస్ట్రార్ జనగాం, జనగాం మం॥ & మున్సిపాలిటీ & జిల్లా, గిర్నిగడ్డ ఏరియా వద్ద 64 చ॥గ॥లు లేదా 53.50 చ॥మీ॥ల విస్తీర్ణముతో ఆర్.సి.సి. గృహము ఆస్తి ఇంటి నెం. 1-4-142/7 యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: ఎం.సి. రోడ్డు, పడమర: ఎం.సి. రోడ్డు, దక్షిణం: దూసరి లక్ష్మి మిగిలిన ఇల్లు (నెం. 1-4-142/7 భాగము), ఉత్తరం: కె. బాలరాజు ఇల్లు. | 15-10-2025 | 18-10-2025 & రూ. 918729/- |
| 15 | ఉట్నూరి రమేష్, ఉట్నూరి శ్రీకాంత్, ఉట్నూరి గంగారాణి, బొరిగం శ్రీకాంత్/NLAP0109008708/ కరీంనగర్ | తెలంగాణ-505209, పెద్దపల్లి జిల్లా, రామగుండం మం॥, గోదావరిఖని వద్ద మొత్తం ఏరియా 133.33 చ॥గ॥లు, ప్లింత్ ఏరియా 601.65 చ॥అ॥లు కలిగిన ఆర్‌సిసి రూఫ్ గృహము ఆస్తి ఇంటి నెం. 5-3-135/7/4 యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: 8-0 సాధారణ మార్గం, పడమర: రోడ్డు, దక్షిణం: రోడ్డు, ఉత్తరం: ఎస్. నరేష్ ఇంటి నెం. 5-3-135/7/5. | 15-10-2025 | 18-10-2025 & రూ. 830419/- |
| 16 | నేరెళ్ల రోహిత్, బండారి రాజ్ కుమార్/NHL01090014581/ కరీంనగర్ | తెలంగాణ-505402, రాజన్న జిల్లా, తంగళపల్లి మం॥, ఆర్ & ఆర్ కాలనీ లోకాలిటీ, చీర్లవంచ గ్రా॥ వద్ద మొత్తం ఏరియా 242 చ॥గ॥లు దానికి సమానమైన 203.28 చ॥మీ॥లు, సర్వే నెం. 4, ప్లాట్ నెం. 249, ప్లింత్ ఏరియా: 712.50 చ॥అ॥లు కలిగిన ఖాళీ స్థలం జిపి ఇంటి నెం. 2-2లోని ఆర్‌సిసి రూఫ్ గృహము యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: ప్లాట్ నెం. 241, పడమర: రోడ్డు, దక్షిణం: ప్లాట్ నెం. 248, ఉత్తరం: ప్లాట్ నెం. 250. | 13-10-2025 | 18-10-2025 & రూ. 509721/- |

కావున ఈ నోటీసు ద్వారా తెలియజేయునది ఏమనగా ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి 60 రోజులలోగా సంబంధిత రుణగ్రహీత/ సహ-రుణగ్రహీతకు వ్యతిరేకముగా పైన చూపించిన విధముగా రావలసిన పూర్తి బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించమని పైన తెలిపిన రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలను కోరడమైనది. పూర్తి బకాయి మొత్తము మరియు తదుపరి వడ్డీతో సంబంధిత రుణగ్రహీత/సహ-రుణగ్రహీత చెల్లించుటలో విఫలమైతే, MAHOFIN వారు పైన తెలిపిన విధముగా ఆస్తులపై సెక్యూరిటీ ఇంటరెస్ట్ అమలు చేయుట కొరకు సెక్షన్ 13(4) క్రింద ముందుకు సాగెదరు, చట్టము మరియు అందులో ఏర్పడిన రూల్స్ క్రింద పేర్కొన్న విధముగా ఇతర పద్ధతులలో నోటీసు సెర్వీస్ కొరకు చర్యలు తీసుకొనబడును. SARFAESI యాక్ట్‌లోని సెక్షన్ 13(8)లో వివరించిన విధముగా అమ్మకం రూపములో బదిలీ కొరకు ప్రైవేట్ ఒప్పందం లేదా బహిరంగ వేలం కొరకు నోటీసు ప్రచురణ తేదీలోగా ఏ సమయములోనైనా పూర్తి బకాయి మొత్తము మరియు వ్యయాలు, ఛార్జీలు & MAHOFIN వారిచే వెచ్చించిన ఖర్చులతో మీరు చెల్లించినచో సదరు తనఖాను విడిపించుకొనవచ్చునని మీకు ఈ నోటీసు ద్వారా తెలియజేయడమైనది.
SARFAESI యాక్ట్‌లోని సెక్షన్ 13(13) ప్రకారం అమ్మకం, లీజు లేదా వేరే ఇతర పద్ధతులలో సెక్యూర్డ్ ఆస్తులను బదిలీ చేయుట మరియు/లేదా వ్యవహరించుట నుండి మీరు నిషేధించబడినారని గమనించగలరు.

తేది: 13.11.2025, ప్రదేశం: తెలంగాణ సం/- అధీకృత అధికారి, మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్



## శ్రీ హవిషా హాస్పిటాలిటీ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్

నమోదిత కార్యాలయం: వీనస్ ప్లాజా, బేగంపేట, హైదరాబాద్ 500016, భారతదేశం
CIN: L40102TG1993PLC015988, ఫోన్: +91 40 27902929, 27905656,
ఇ-మెయిల్: cs@srihavisha.in, వెబ్‌సైట్: www.srihavisha.in

**సెప్టెంబర్ 30, 2025తో ముగిసిన రెండవ త్రైమాసికపు మరియు అర్ధ సంవత్సరానికి ఆడిట్ కాని స్వతంత్ర ఆర్థిక ఫలితాల ప్రకటన**

ఆడిట్ కమిటీ సిఫార్సుల ఆధారంగా, శ్రీ హవిషా హాస్పిటాలిటీ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ ("కంపెనీ") యొక్క డైరెక్టర్ల బోర్డు నవంబర్ 12, 2025న జరిగిన వారి సమావేశంలో, సెప్టెంబర్ 30, 2025తో ముగిసిన రెండవ త్రైమాసికపు మరియు అర్ధ సంవత్సరానికి ఆడిట్ కాని స్వతంత్ర ఆర్థిక ఫలితాలను ఆమోదించినారు. పైన తెలిపిన ఆర్థిక ఫలితాలు మరియు వాటిపై పరిమితితో కూడిన సమీక్ష నివేదికలు కంపెనీ వెబ్‌సైట్ https://srihavisha.in/integrated-financial-reporting-2/ పై లభ్యమగును మరియు క్రింద ఇవ్వబడిన క్విక్ రెస్పాన్స్ కోడ్‌ను స్కాన్ చేయడం ద్వారా కూడా యాక్సెస్ చేయవచ్చును.

డైరెక్టర్ల బోర్డు కొరకు మరియు తరపున
శ్రీ హవిషా హాస్పిటాలిటీ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్
సం/-
వెంకట్ మనోహర్ దొంతంశెట్టి
మేనేజింగ్ డైరెక్టర్
DIN: 00223342

ప్రదేశం: హైదరాబాద్
తేదీ: 13.11.2025



## DANLAW TECHNOLOGIES INDIA LIMITED

యూనిట్ నెం.లు : 201, 202 & 203, గౌర ఫౌంటైన్‌హెడ్, హుడా టెక్నో ఎన్‌క్లేవ్, మాదాపూర్, హైదరాబాద్- 500081
CIN : L72200TG1992PLC015099 ఇ-మెయిల్ : info@danlawtech.com ఫోన్ +91-40-23542499, ఫ్యాక్స్ +91-40-23541671

**30 సెప్టెంబర్ 2025 తో ముగిసిన త్రైమాసికపు మరియు అర్ధ సంవత్సర కాలానికి ఆడిట్ కాని ఆర్థిక ఫలితాల సారాంశము**

అకౌంటింగ్ స్టాండర్డ్ (Ind AS) కు అనుగుణంగా

రూ. లక్షలలో

| వివరములు | త్రైమాసికపు ముగింపు | | | ఆరు నెలల ముగింపు | | సంవత్సర ముగింపు |
|---|---|---|---|---|---|---|
| | 30-09-2025 | 30-06-2025 | 30-09-2024 | 30-09-2025 | 30-09-2024 | 31-03-2025 |
| (దిగువ గమనికలను రిఫర్ చేయండి) | (ఆడిట్ కానివి) | (ఆడిట్ కానివి) | (ఆడిట్ కానివి) | (ఆడిట్ కానివి) | (ఆడిట్ కానివి) | (ఆడిట్ అయినవి) |
| ఆపరేషన్స్ నుండి ఆదాయం | | | | | | |
| (ఎ) ఆపరేషన్స్ నుండి రెవెన్యూ | 6,558.44 | 5,477.02 | 5,407.68 | 12,035.46 | 10,137.93 | 21,837.92 |
| (బి) ఇతర ఆదాయం | 22.76 | 29.47 | 26.72 | 52.23 | 48.40 | 96.36 |
| మొత్తం రెవెన్యూ | 6,581.20 | 5,506.49 | 5,434.39 | 12,087.68 | 10,186.33 | 21,934.28 |
| పన్నుకు పూర్వము ప్రస్తుత కాలముకు లాభము / (నష్టము) | 738.93 | 468.60 | 590.35 | 1,207.53 | 1,056.60 | 2,539.86 |
| పన్ను తర్వాత ప్రస్తుత కాలముకు లాభము / (నష్టము) | 549.83 | 347.12 | 452.17 | 896.95 | 798.74 | 1,892.03 |
| ప్రస్తుత కాలమునకు మొత్తం సమగ్ర ఆదాయం | 549.83 | 347.12 | 452.17 | 896.95 | 798.74 | 1,886.07 |
| ఈక్విటీ వాటా మూలధనం | 487.07 | 487.07 | 487.07 | 487.07 | 487.07 | 487.07 |
| గత అకౌంటింగ్ సంవత్సరపు బ్యాలెన్స్ షీట్ ప్రకారం రీవాల్యూయేషన్ రిజర్వులు మినహా రిజర్వులు | | | | | | 7,185.80 |
| ఒక వాటాకు ఆదాయములు | | | | | | |
| (ఎ) బేసిక్ | 11.29 | 7.13 | 9.28 | 18.42 | 16.40 | 38.85 |
| (బి) డైల్యూటెడ్ | 11.29 | 7.13 | 9.28 | 18.42 | 16.40 | 38.85 |

**గమనికలు:**
1) పైన తెలిపిన ఫలితములు ఆడిట్ కమిటీచే సమీక్షించబడి మరియు నవంబర్ 12, 2025న జరిగిన వారి సమావేశంలో డైరెక్టర్ల బోర్డుచే ఆమోదించబడినవి.
2) పైన తెలిపిన వివరమైన ఆర్థిక ఫలితాల నమూనా సెబీ (లిస్టింగ్ అండ్ అదర్ డిస్క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్ 2015లోని రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్స్ఛేంజ్ వద్ద దాఖలు చేయబడినవి. త్రైమాసికపు ఆర్థిక ఫలితాల పూర్తి నమూనా కంపెనీ వెబ్‌సైట్ అనగా www.danlawtechnologies.com మరియు స్టాక్‌ఎక్స్ఛేంజ్ వెబ్‌సైట్ అనగా www.bseindia.com లో లభించును.

బోర్డు డైరెక్టర్ల తరపున మరియు కొరకు
రాజు ఎస్ దండు
చైర్మన్
DIN : 00073484

ప్రదేశం: హైదరాబాద్
తేదీ: 12.11.2025

ఫలితాలు చూడడానికి క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి


## గొర్రెల దొంగలను పట్టుకున్న పోలీసులు

**ఒక ఆటో, 25 వేల నగదు ,4 సెల్ ఫోన్‌లు స్వాధీనం**

**ఖానాపురం ఎస్ఐ సిహెచ్.రఘుపతి**




**ఖానాపురం నవంబర్ 12 ( నినాదం ) :** ఖానాపురం మండలంలో గొర్రెలను దొంగిలిస్తున్న నలుగురి వ్యక్తులను పోలీసులు బుధవారం అరెస్ట్ చేశారు. ఈమేరకు ఖానాపురం ఎస్ ఐ సిహెచ్ .రఘుపతి వివరాలు వెల్లడించారు. ఖానాపురం శివారులో హెచ్ పి పెట్రోల్ బంక్ సమీపంలో మంగళవారం సాయంత్రం పోలీసు బృందం వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈక్రమంలో మహబూబాద్ నుండి నర్సంపేట వైపు వెలుతున్న టీఎస్ 28 టీఏ 9622 నెంబరు గల ఆటో లో 41 ఐరన్ సెంట్రింగ్ ప్లైట్ తో నలుగురు అనుమానిత వ్యక్తులు ఉన్నారు. వారిని విచారించగా వారు జల్సాల కోసం దొంగతనాలు చేస్తున్నట్లు ,ఇటివల పెద్దమ్మగడ్డ తండాలో ఐదుగొర్రెలను ఎత్తికెళ్ళినట్లు అంగీకరించారు. నిందితులు నవభారత్ గ్రామం ,పాల్వంమండలం కొత్తగూడెం జిల్లాకు చెందిన మాలోత్ శివ ,భూక్య అభిరాం ,గుడిబండ్ల రాము , మాలబంజార గ్రామానికి చెందిన ద్రాక్ష సుధాకర్ లు పట్టుబడిన వారిలో ఉన్నారు. వరుస దొంగతనాలకు పాల్పడుతున్న నలుగురు అంత 25 ఏళ లోపు వారే . పెద్దమ్మ గడ్డ తండా గొర్రెల షెడ్ లో మూడుసార్లు 5 గొర్రె పొట్టేలను దొంగలించినట్లు, వీటి విలువ రూ. 39 వేల ఉంటుందని, నర్సంపేట పట్టణంలో 41 స్టీల్ ప్లేట్స్ ను దొంగతనం చేసి ఎత్తుకెళ్తూ వాటిని గుర్తు తెలియని వ్యక్తులకు అమ్ముతూ వచ్చిన డబ్బులతో జల్సాలకు పాల్పడుతున్నట్లు తెలిపారు. నిందితుల వద్ద నుండి రూ.25 వేల నగదును రికవరీ చేసినట్లు ఎస్.ఐ తెలిపారు. నిందితుల వద్ద నుండి 4 కేసులకు సంబంధించిన ప్రాపర్టీతో పాటు ఆటో, 4 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. నిందితులను రిమాండ్ నిమిత్తం జ్యుడీషియ కస్టడీకి తరలించినట్లు ఎస్. ఐ రఘుపతి చెప్పారు. ఈ సందర్భంగా చాకచక్యంగా వ్యవహరించి నిందితులను పట్టుకుని సొత్తును రికవరీ చేయడంలో ప్రతిభ కనబరిచిన హెడ్ కానిస్టేబుల్ విజయ్ కుమార్ ,కానిస్టేబుల్ సుమన్ రెడ్డి, సీతారామరాజు, బుర్ర రమేష్, విజయ్, జంపయ్య , రమేష్, హోంగార్డు కందికొండ రాంబాబు ,ఎర్రయ్యలను అభినందించారు.

# ఓటమి భయంతోనే జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో
# కాంగ్రెస్ పార్టీ అరాచకం

### మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు



**మణుగూరు నవంబర్ 12 (నినాదం):** హైదరాబాద్ జూబ్లీహిల్స్ లో జరిగిన ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అరాచకాలు సృష్టించినట్లు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు ఆరోపించారు. బుధవారం మణుగూరు పట్టణంలో మౌనిక రెస్టారెంట్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ....... సీఎం రేవంత్ రెడ్డి పార్లమెంటు వ్యవస్థ పై నమ్మకం లేక ప్రజాస్వామిక వ్యవస్థను ఖూనీ చేయటం జరిగిందని ఆయన ఆరోపించారు. ఓటమి భయంతోనే జూబ్లీహిల్స్ లో ముస్లింలు ఓట్లనుకైవసం చేసుకునే ముందస్తు ప్రయత్నంలో భాగంగానే క్రికెట్ ప్లేయర్ అజారుద్దీన్ కి ఆగమేఘాల మీద మంత్రి పదవి కట్టు పెట్టడం జరిగిందని ఆయనఅన్నారు. అజారుద్దీన్ వరల్డ్ ఛాంపియన్ అని అబద్ధాలు వల్లించిన సీఎం రేవంత్ రెడ్డి నిజంగా అజారుద్దీన్ మ్యాక్స్ ఫిక్సింగ్ లో అడ్డంగా దొరికిపోయిన వ్యక్తిని అని ఆరోపించారు. అటువంటి వ్యక్తికి మంత్రి పదవి ఇచ్చి ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. హైదరాబాద్ పట్నంలో గడిచిన రెండేళ్ల కాలంలో మున్సిపాలిటీ పరిధిలో ఎక్కడ చెత్త అక్కడే పేరుకు పోయిందని దీనిని తీసేందుకు సత్తాలేక ప్రతిపక్షాలపై నెపం మోపుతున్నాడని ఆయన ఆరోపించారు. పదేళ్ల అధికారంలో ఉన్న టిఆర్ఎస్ పార్టీ మున్సిపాలిటీలో చెత్త పేరకపోవడానికి ఈ చెత్త నా కొడుకులు అని సంబోధించడం ప్రజాస్వామ్య విధానంలో ఎంతవరకు సమంజసం అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అక్కడ ప్రజలు అడిగే దానికి సమాధానం చెప్పలేని సీఎం రేవంత్ రెడ్డి ప్రతిపక్ష పార్టీలపై నెపం మోపుతున్నాడని ఆయన ఆరోపించారు. రెండేళ్ల పాలనలో ప్రజా పాలన కుప్పకూలిందని నడ్డి విరిగిపోయిందని ప్రజలే బహిరంగంగా విమర్శిస్తున్నట్లు ఆయన ఆరోపించారు. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో డబ్బు మద్యం వరదల ప్రవహించి ఓటర్స్ ను భయభ్రాంతులకు గురిచేసి గెలుపే లక్ష్యంగా పనిచేసిన కాంగ్రెస్ పార్టీ దుర్మార్గం ప్రజలకు అర్థమైందని ఆయన అన్నారు. అన్ని వీధుల్ల రౌడీ మూకలు అల్లరి మూకలు బజార్లో బహిరంగంగా సంచరిస్తూ బిఆర్ఎస్ పార్టీ నాయకులు పై ప్రత్యక్షంగా పరోక్ష దాడులు దిగుతున్న, ఇటు పోలీసులు, ఎన్నికల సంఘం, కాంగ్రెస్ పార్టీ తీవ్ర వైఫల్యం చెందిందని ఆయన ఆరోపించారు. చివరికి ఎంఐఎం పార్టీ కూడా కాంగ్రెస్ పార్టీతో చేతులు కలిపి బీఆర్ఎస్ ని ఓడించేందుకు కుట్ర చేసిందని అన్నారు. కానీ చివరకు గెలిచేదే న్యాయం విజయం సాధించేదే బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని ఆయన జోస్యం చెప్పారు. చివరి దశలో కాంగ్రెస్ పార్టీ అల్లరి మూకలు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మహిళపై కూడా దాడులు చేయటం అత్యంత దుర్మార్గమని ఆయన ఆరోపించారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు కుంటా లక్ష్మణ్, అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.





## మడుపల్లి బస్తి దవాఖానాకు బెడ్ డొనేషన్

**మధిర, నవంబర్ 12 (నినాదం):** మధిర మున్సిపాలిటీకి సంబంధించిన మడుపల్లి గ్రామానికి చెందిన శీలం వీర వెంకటరెడ్డి (మధిర వ్యవసాయ మార్కెట్ మాజీ వైస్ చైర్మన్) తల్లి గారైన శీలం భద్రమ్మ జ్ఞాపకార్థం బెడ్ ను మడుపల్లి గ్రామంలో కల బస్తీ దవాఖానాకు ఉచితంగా డొనేట్ చేశారు. ఈ కార్యక్రమంలో పీహెచ్సీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పృధ్వి రాజ్ నాయక్, సి హెచ్ ఓ వెంకటేశ్వరరావు, గోవింద్, సరోజినీ, మరియు బస్తీ దవాఖాన మెడికల్ ఆఫీసర్ కుసుమ, స్టాఫ్ నర్స్ వెంకటలక్ష్మి, మరియు సపోర్టింగ్ స్టాప్ విజయకుమార్ పాల్గొన్నారు.





## ఘనంగా ప్రారంభమైన జిల్లాస్థాయి అండర్ 14-17 వాలీబాల్ క్రీడలు

**మధిర, నవంబర్ 12 (నినాదం):** మధిర టీవీఎం స్కూల్లో ఘనంగా ప్రారంభమైన ఖమ్మం జిల్లా పాఠశాలల వాలీబాల్ అండర్ 14-17 క్రీడలను ప్రారంభించిన మధిరతహసిల్దార్ రాంబాబు, మధిర టౌన్ సిఐ రమేష్. క్రీడల ప్రారంభోత్సవ సందర్భంగా సిఐ రమేష్ మాట్లాడుతూ జిల్లాస్థాయి పాఠశాలల వాలీబాల్ క్రీడలు మధిరలో నిర్వహించేందుకు కృషి చేస్తున్న అధికారులకు అభినందనలు తెలియజేశారు. క్రీడాకారులను ఉద్దేశించి క్రీడాకారులు క్రీడా స్ఫూర్తితో క్రీడల్లో పాల్గొనడం ఆనందదాయక మని, విద్యార్థులు కూడా క్రీడా స్ఫూర్తిని పెంపొందించుకోవాలని చెబుతూ క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మధిర మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్, ఎంపీడీవో వెంకటేశ్వర్లు, ఎంఈఓ వై ప్రభాకర్, క్రీడల కన్వీనర్ చిన్ని, మధిర పట్టణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మిర్యాల రమణ గుప్తా, వివిధ పాఠశాలల పీడీలు తదితరులు పాల్గొన్నారు.

## అడవి పందిని వేటాడితే జైలు శిక్ష తప్పదు

### మధిర ఫారెస్ట్ రేంజ్ ఎస్ఐ వెంకటలక్ష్మి



**మధిర, నవంబర్ 12 (నినాదం):** అడవి పందిని వేటాడి చంపటం చట్టపరంగా తీవ్రమైన నేరంగా పరిగణించబడుతుంది భారత ప్రభుత్వం అమలు చేస్తున్న" wildlife (protection) Act ,1972బీ ప్రకారం, వన్యప్రాణులను అనుమతి లేకుండా వేట చేయడం నిషేధం. అడవి శాఖ అధికారులు తెలిపిన వివరాల ప్రకారంఆ చట్టంలోని సెక్షన్ 9 ప్రకారం, షెడ్యూల్లో పేర్కొన్న ఏ వన్యప్రాణి నైనా అనుమతి లేకుండా వేట చేయటం లేదా చంపటం నేరం. ఈ నేరం నిర్ధారణ అయినప్పుడు సెక్షన్ 51 క్రింద కనీసం మూడు సంవత్సరాల జైలు శిక్షతో పాటు రూ.10, 000/-నుంచి లక్ష రూపాయల వరకు జరిమానా విధించబడుతుంది. పునరావృత నేరాలకు శిక్షాకాలం ఏడు సంవత్సరాల వరకు పెరగవచ్చు. అలాగే వేటలో ఉపయోగించిన వాహనాలు, తుపాకులు, పరికరాలు ప్రభుత్వ ఆధీనంలోకి జప్తు చేయబడతాయి. అడవి శాఖ అధికారులు ప్రజలకు హెచ్చరిక జారీ చేస్తూ, ప్రాణాపాయం ఉన్న లేదా పంటలకు నష్టం జరిగిన ముందుగా chief wildlife warden అనుమతి తీసుకోవాలి. స్వయంగా చర్యలు తీసుకుంటే చట్టపరమైన కఠిన చర్యలు తప్పవు అని తెలియపరుస్తూ ప్రకృతిని, వన్యప్రాణులను రక్షించటం ప్రతి పౌరుడి బాధ్యత అని అధికారులు గుర్తు చేశారు.



## తెలంగాణ సమాజాన్ని చైతన్యపరచిన విప్లవ వీరుడు అందెశ్రీ

### జాతీయ బీసీ సంక్షేమ సంఘం నాగర్ కర్నూల్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కుంభం మల్లేష్ గౌడ్

**నాగర్ కర్నూల్, నవంబర్ 12 (నినాదం):** తెలంగాణ ఉద్యమంలో తన పాటల ద్వారా సమాజాన్ని చైతన్యపరిచిన విప్లవ వీరుడు అందెశ్రీ అని జాతీయ బీసీ సంక్షేమ సంఘం నాగర్ కర్నూల్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కుంభం మల్లేష్ గౌడ్ అన్నారు జాతీయ బీసీ సంక్షేమ సంఘం తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ బీసీ సంఘం కార్యాలయంలో అందెశ్రీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కుంభం మల్లేష్ గౌడ్ మాట్లాడుతూ. తెలంగాణ ఉద్యమంలో తన అక్షరాన్ని ఇంధనంగా మలిచి ప్రజల్లో నిత్య చైతన్యాన్ని రగిలింపజేసిన గొప్ప యోధుడు అందెశ్రీ అని కొనియాడారు. మానవీయ విలువలను కూడా తన పాట ద్వారా తెలంగాణ సమాజాన్ని జాగృతం చేశారని. నిత్యం పేదల గొంతుక వినిపించిన నిస్వార్థ మట్టి మనిషి అన్నారు తెలంగాణ రాష్ట్ర గీతం జయ జయ జయహే తెలంగాణ జననీ జయ కేతనం నిత్యం ప్రజల్లో గుండెల్లో మారుమ్రోతుందని గుర్తు చేశారు ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి పాలమూరు జిల్లా అధ్యక్షులు కాళ్ల నిరంజన్ జిల్లా కన్వీనర్ రవీందర్ గౌడ్ బిసి పొలిటికల్ జేఏసీ జిల్లా కన్వీనర్ అరవింద చారి. నేష లక్ష్మయ్య. పబ్బతి శ్రీనివాసులు. సుధాకర్ గౌడ్. నిరంజన్ యాదవ్. సదుర్ల తిరుపతయ్య. కాళ్ల చైతన్య. మధు. లలిత. శివ మౌలానా తదితరులు పాల్గొన్నారు




## సుదర్శన్ రెడ్డి సన్మాన సభను విజయవంతం చేయాలి

### జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి

**నిజామాబాద్ ప్రతినిధి, నవంబర్ 12 (నినాదం) :** ప్రభుత్వ ముఖ్య సలహాదారు సుదర్శన్ రెడ్డి సన్మాన సభను విజయవంతం చేయాలని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి కోరారు. నగరంలోని కాంగ్రెస్ భవన్ లో రాష్ట్ర సహకార యూనియన్ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి బుధవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. జిల్లాను అభివృద్ధిలో ముందుకు తీసుకువెళ్లాలని సుదర్శన్ రెడ్డికి ముఖ్య సలహాదారులుగా నియామకానికి సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గతంలో మంత్రిగా జిల్లాకు ఎన్నో సేవలు సుదర్శన్ రెడ్డి చేసారని అన్నారు. నిరంతరం ప్రజల కోసం ఆలోచించే నాయకుడికి మంత్రి హోదా ఇవ్వడం సంతోషకర విషయం అని తెలిపారు. ముఖ్య సలహాదారులుగా నియమితులైన తర్వాత మొదటి సారీ జిల్లాకు సుదర్శన్ రెడ్డి వస్తున్న సందర్భంగా ఘనంగా స్వాగతం పలకడం జరుగుతుందని అన్నారు. మాధవ్ నగర్ సాయి బాబా మందిరం నుండి బైక్ ర్యాలీ మధ్యాహ్నం 1 అమలకు ప్రారంభం అవుతుందని తెలిపారు. అక్కడి నుండి పాత కలెక్టర్ గ్రౌండ్ చేరుకుని మధ్యాహ్నం 2 గంటలకు భారీ బహిరంగ సభ నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. జిల్లాలో ఉన్న ప్రతి కాంగ్రెస్ కార్యకర్త పాల్గొని సభను విజయవంతం చేయాలని మానాల మోహన్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ విలేకరుల సమావేశంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహేర్ బిన్ హందాన్, పిసిసి ప్రధాన కార్యదర్శి రామ్ భూపాల్, మాజీ పిసిసి ప్రధాన కార్యదర్శి నాగేష్ రెడ్డి, గ్రంథాలయ చైర్మన్ అంతరెడ్డి రాజారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి, శ్రీనివాస్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## ఇందూరు కళాభారతి నిర్మాణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే ధన్ పాల్

**నిజామాబాద్ ప్రతినిధి, నవంబర్ 12 (నినాదం):** నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ బుధవారం ఇందూరు కళాభారతి నిర్మాణ స్థలాన్ని సందర్శించి అక్కడ జరుగుతున్న పనులను పరిశీలించారు. బుధవారం కళా భారతి కాంట్రాక్టర్, ఇంజనీరింగ్ అధికారులు, సంబంధిత విభాగాల ప్రతినిధులతో ఎమ్మెల్యే ధన్ పాల్ చర్చించి ప్రాజెక్టు ప్రగతిపై సమీక్ష నిర్వహించారు. ఇప్పటివరకు పూర్తయిన పనుల వివరాలు, బకాయిలు, పెండింగ్ లో ఉన్న నిర్మాణ భాగాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇందూర్ నగరం అన్న, ఇందూరు జిల్లా అన్న కళాకారుల గడ్డ, ఇక్కడ జిల్లా వ్యాప్తంగా చూస్తే వేలాదిమంది కళాకారులున్నారు. ప్రస్తుతం అద్భుతమైన వర్క్ నడుస్తుందని, కళాభవనానికి బడ్జెట్ 116 కోట్లు కాగా మొదట 50 కోట్ల మంజూరు చేశారన్నారు. దశాబ్దాల నుండి ఎదురుచూస్తున్న కళాకారుల కళ ఏదైతే ఈ కళాభారతి భవన్ ఉందా దాన్ని పూర్తి చేసే విధంగా కాంట్రాక్టర్ల బిల్లులు మంజూరు చేయాలని ముఖ్యమంత్రిని కోరారు. 66 కోట్ల నిధులు మంజూరు చేసి పని ఆటంకం కాకుండా చూడాలని ఎందుకంటే ఇది ఒక్కరి కోసం కాదని ఉమ్మడి నిజామాబాద్ జిల్లాకు కూడా చాలా ఉపయోగపడుతుందన్నారు. స్టేట్ లెవెల్ పోటీలు ఇక్కడ బ్రహ్మాండంగా నిర్వహించుకోవచ్చని, ఇది పూర్తయితే తెలంగాణలోని అత్యాధునిక హంగులతో కళాభారతి భవనాన్ని కళాకారులకు కోసం నిర్మించబడుతుందన్నారు. కాంట్రాక్టర్ కు పెండింగ్ లో ఉన్న బిల్లులను మంజూరు చేస్తే మిగతా వర్క్ స్టార్ట్ అవుతుందని, మళ్లీ బడ్జెట్లో 66 కోట్లు మంజూరు చేస్తే తెలంగాణలోని అత్యాధునిక కాలభారతి భవనం పూర్తి అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి డీఈ ప్రవీణ్ కుమార్, సాయికుమార్, నాయకులు మాజీ కార్పొరేటర్ ప్రభాకర్, మఠం పవన్, మారేవర్ కృష్ణ, బట్టికిరి ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.



## మాడిఫైడ్ సైలెన్సర్లను బిగించుకున్న వాహనదారులపై కఠిన చర్యలు

### అడిషనల్ డీసీపీ బస్వారెడ్డి

**నిజామాబాద్ ప్రతినిధి, నవంబర్ 12 (నినాదం):** మాడిఫైడ్ సైలెన్సర్లను అక్రమంగా బిగించుకున్న వాహనదారులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని అడిషనల్ డీసీపీ బస్వారెడ్డి హెచ్చరించారు. ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహించిన తనిఖీలో పట్టుబడిన 350 మాడిఫైడ్ సైలెన్సర్లను సీజ్ చేసి బుధవారం నగరంలోని రైల్వే స్టేషన్ ముందు అడిషనల్ డీసీపీ ఆధ్వర్యంలో రోడ్డు రోలర్ సహాయంతో ధ్వంసం చేశారు. ఈ సందర్భంగా అడిషనల్ డీసీపీ మాట్లాడుతూ మాడిఫైడ్ సైలెన్సర్లను అక్రమంగా బిగించుకున్న వాహనదారులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకున్నామని, మున్ముందు కఠినంగా వ్యవహరిస్తామని అన్నారు. ఎవరైనా మాడిఫైడ్ సైలెన్సర్ బిగించుకొని ప్రజల ప్రశాంత వాతావరణం, మానసిక స్థితి, ప్రజల ఆరోగ్యం పైన ప్రభావం చూపేటువంటి మాడిఫైడ్ సర్వీస్ పట్ల కఠినంగా వ్యవహరిస్తామని అన్నారు. మోడీఫైడ్ సైలెన్సర్స్ బిగించే వ్యాపారులపైన చట్ట ప్రకారం చర్యలు తప్పవని హెచ్చరించారు. మోటార్ వాహన సవరణ చట్టం 2019 ప్రకారం డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడిన వారికి మొదటిసారి పదివేల రూపాయల జరిమానా లేదా ఆరు నెలల వరకు జైలు శిక్ష లేదా జరిమానాతో పాటు జైలు శిక్ష విధించబడుతుందని అన్నారు. మొదటిసారి పట్టుబడిన తర్వాత మూడు సంవత్సర కాలంలో మరొకసారి పట్టుబడినట్లైతే రెండవసారి పదిహేను వేల రూపాయలు జరిమానా లేదా ఆరు నెలల వరకు జైలు శిక్ష లేదా జరిమానా తో పాటు జైలు శిక్ష విధించబడుతుందని తెలిపారు. వాహనదారులు రోడ్డు నియమాలు పాటించాలని, ప్రజలు రోడ్డు ప్రమాదాల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమం లో ఏసిపి మస్తాన్ అలీ, నిజామాబాద్ డివిజన్ ఏసిపి రాజా వెంకటరెడ్డి, ట్రాఫిక్ సిఐ ప్రసాద్, ఆర్ఐ సురేష్, శ్రీనివాస్, వినోద్, ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.




## మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు

### ఎస్సై మాధవ రెడ్డి



**కల్వకుర్తి, నవంబర్ 12 (నినాదం):** మద్యం సేవించి వాహనాలు నడిపితే జైలు శిక్షతోపాటు జరిమానాలు తప్పవని, వాహనాదారులు జాగ్రత్తగా ఉండాలని ఎస్సై మాధవరెడ్డి అన్నారు. కల్వకుర్తి పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో వాహనాలు తనిఖీలు చేపట్టగా మద్యం సేవించి వాహనాలు నడిపిన 5 మందిని బుధవారం కోర్టులో ప్రవేశపెట్టామ న్నారు. వారికి జరిమానాలు విధిస్తూ మేజిస్ట్రేట్ కావ్య తీర్పు వెల్లడించినట్లు ఎస్సై తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ మద్యం తాగి వాహనాలు నడిపిన ఒక్కరికి ఒకరోజు జైలు శిక్ష, రూ.500 జరిమానా, ఇద్దరికి రెండు రోజులు జైలు శిక్ష, రూ 700 జరిమానా, మరొకరికి మూడు రోజులు జైలు శిక్ష, రూ. 600 జరిమానా, ఇంకొకరికి నాలుగు రోజులు జైలు శిక్ష, రూ 500 జరిమానాలను విధించారన్నారు. ప్రతిరోజు పట్టణ పోలీస్‌స్టేషన్ పరిధిలో డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలను నిర్వహిస్తామని తెలిపారు. మద్యం సేవించి వాహ నాలు నడిపి పట్టుబడిన, ట్రాఫిక్, రోడ్డు భద్రత నియమ నిబంధనలను ఉల్లంఘిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చ రించారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడ్డ నలుగురికి జైలు శిక్ష

**నిజామాబాద్ ప్రతినిధి, నవంబర్ 12 (నినాదం) :** మద్యం తాగి వాహనాలు నడిపిన 12 మందిలో సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ నూర్జహాన్ నలుగురికి జైలు శిక్ష విధించగా, 8 మందికి జరిమానా విధించినట్లు ట్రాఫిక్ ఇన్స్ పెక్టర్ ప్రసాద్ తెలిపారు. ట్రాఫిక్ ఏసీపీ మస్తాన్ అలీ ఆదేశాల ప్రకారం డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడిన 12 మందికి బుధవారం కౌన్సిలింగ్ నిర్వహించినట్లు తెలిపారు. అనంతరం సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ ముందు హాజరుపరచగా నిజామాబాద్ లోని అంబేద్కర్ కాలనికి చెందిన అరుణ్, గాజుల పేట్ కు చెందిన రవి, వీరన్న గుట్టకు చెందిన శ్రీనివాస్ కు మూడు రోజుల జైలు శిక్ష, నిజామాబాద్ కు చెందిన వాగ్మారే గజానన్ కు రెండు రోజుల జైలు శిక్ష విధించినట్లు తెలిపారు.

## టీఎస్ యుటిఎఫ్ ఖమ్మం జిల్లా విస్తృత కార్యవర్గ సమావేశాలు



**మధిర, నవంబర్ 12 (నినాదం):** నవంబర్ 30వ తేదీన కల్లూరు నందు జరుగునున్న తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఖమ్మం జిల్లా విస్తృతస్థాయి కార్యవర్గ సమావేశాన్ని విజయవంతం చేయాలని జిల్లా అధ్యక్షులు షేక్ రంజాన్, జిల్లా కార్యదర్శి షేక్ నాగూర్ వలి లు పిలుపునిచ్చారు. ప్రాంతీయ కార్యాలయం మదిన నందు టీఎస్ యుటిఎఫ్ మండల అధ్యక్షులు బండారు నాగరాజు అధ్యక్షతన జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ వారు మాట్లాడుతూ కల్లూరు కేంద్రంగా జరుగుతున్న విస్తృత కార్యవర్గ సమావేశాల్లో అతిథుల సందేశాలు, సంవత్సర కాలం పాటు సంఘ కార్యక్రమాల నివేదిక, తీర్మానాలు, విద్యారంగ సమీక్ష ఎజెండాగా ఉంటుందని, కావున ఈ సమావేశాలకు జిల్లా కార్యవర్గ సభ్యులంతా తప్పక హాజరు కావాలని కోరారు. జిల్లా విస్తృతస్థాయి కార్యవర్గం విజయవంతం కొరకు పిలుపునిచ్చిన వారిలో ప్రాంతీయ కార్యాలయం కన్వీనర్ ఏ వినోద్ రావు, మధిర మండల ప్రధాన కార్యదర్శి ఈ వీరయ్య, ఉపాధ్యక్షులు షేక్ ఇబ్రహీం లు ఉన్నారు.




## అన్ని శాఖల ఉద్యోగులు టీఎన్జీవో సభ్యత్వాన్ని స్వీకరించాలి

### టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు నాశెట్టి సుమన్ కుమార్

**నిజామాబాద్ ప్రతినిధి, నవంబర్ 12 (నినాదం):** అన్ని శాఖల ఉద్యోగులు టీఎన్జీవో సభ్యత్వాన్ని స్వీకరించాలని ఎంప్లాయిస్ జేఏసీ జిల్లా చైర్మన్, టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు నాశెట్టి సుమన్ కుమార్ కోరారు. బుధవారం టీఎన్జీవో సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా 2025-26 సంవత్సరానికి గాను ఐడీఓసీలోని విద్యాశాఖ కార్యాలయంలో టీఎన్జీవో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టిఎన్జీవో జిల్లా కార్యదర్శి నేతి కుంట శేఖర్, టిఎన్జీవో ఉపాధ్యక్షులు శివకుమార్, సంయుక్త కార్యదర్శి జాఫర్ హుస్సేన్, టిఎన్జీవో అర్బన్ యూనిట్ అధ్యక్ష కార్యదర్శులు జాకీర్ హుస్సేన్, మారుతి, విద్యాశాఖ ఫోరం అధ్యక్ష కార్యదర్శులు అన్వేష్, టీఎన్జీవో సలహాదారులు వనమాల సుధాకర్, ఉద్యోగులు పాల్గొన్నారు.

## జిల్లాలో సైనిక్ స్కూల్ ఏర్పాటుకు క్షేత్రస్థాయిలో పరిశీలన




### దేశవ్యాప్తంగా పిపిపి మోడ్‌లో 100 సైనిక్ స్కూల్స్ ఏర్పాటుకు కేంద్ర నిర్ణయం

### వెలుగుమట్లలోని శ్రీ చైతన్య విస్టా పాఠశాలలో అర్హత పరిశీలించిన కలెక్టర్ అనుదీప్

**ఖమ్మం ప్రతినిధి, నవంబర్ 12: (నినాదం):** కేంద్ర ప్రభుత్వ నిర్ణయం మేరకు ఖమ్మం జిల్లాలో సైనిక్ స్కూల్ ఏర్పాటుకు అర్హత పరిశీలన నిర్వహించామని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. సైనిక్ స్కూల్ అర్హత పరిశీలనలో భాగంగా వెలుగుమట్లలోని శ్రీ చైతన్య విస్టా పాఠశాలను కలెక్టర్ స్వయంగా సందర్శించి పరిశీలిం చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా పబ్లిక్ ప్రైవేట్ పార్ట్‌నర్‌షిప్ (పిపిపి) మోడ్ లో 100 సైనిక్ స్కూళ్లను స్థాపిం చేందుకు కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని తెలిపారు. ఖమ్మం నగరం వెలుగుమట్లలోని శ్రీ చైతన్య విస్టా పాఠశాల ఈ పథకానికి దరఖాస్తు చేసుకుందని, కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శ కాలకు అనుగుణంగా అర్హత పరిశీలన జరిపినట్లు వివరించారు. పరిశీలన అనంతరం కమిటీ తుది నిర్ణయం తీసుకుంటుందని తెలి పారు. ఈ పరిశీలనలో కలెక్టర్‌తో పాటు నవోదయ పాఠశాల ప్రిన్సిపల్ శ్రీనివాసులు, కోరుకొండ సైనిక్ స్కూల్ ప్రిన్సిపల్ లెఫ్టినెంట్ ఎ స్.ఎస్. శాస్త్రి, జిల్లా విద్యాశాఖ అధికారి చైతన్య జైని, విద్యా శాఖ ప్లానింగ్ కోఆర్డినేటర్ సి.హెచ్. రామకృష్ణ తదితర అధికారులు పాల్గొన్నారు

## మహా శివుడికి ఘనంగా అన్నాభిషేకం కార్యక్రమం



**మధిర, నవంబర్ 12 (నినాదం):** మధిర పట్టణంలోని మృత్యుంజయ స్వామి దేవాలయం లో కార్తీక మాసం సందర్భంగా ప్రతిరోజు నిర్వహించే అభిషేక కార్యక్రమాలలో భాగంగా బుధవారం మహాశివుడికి అన్నాభిషేకం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు సత్యనారాయణ శర్మ మాట్లాడుతూ కార్తీక మాసం సందర్భంగా ప్రతిరోజు చేసే అభిషేక కార్యక్రమాలలో భాగంగా బుధవారం నాడు 50 కేజీల బియ్యంతో అన్నాభిషేకం కార్యక్రమాన్ని భక్తులతో స్వామివారికి అలంకరించడం జరిగింది. అదేవిధంగా స్వామివారికి బెల్లం, కూరగాయలు, పండ్లతో అలంకరణ కన్నుల పండుగగా ఉన్నదని భక్తులు తెలిపారు అని అన్నారు. ఈ అన్నాభిషేకం కార్యక్రమానికి భక్తులు తెల్లవారుజామున పాల్గొని విజయవంతం చేయడం ఆనందంగా ఉందని అన్నారు.

# తమది పేదల ప్రభుత్వం

**పేదల సొంతింటి కలను సాకారం చేస్తున్నాం**

**దేవగుడిపల్లిలో గృహప్రవేశాల కార్యక్రమంలో సీఎం చంద్రబాబు**



**అన్నమయ్య, నవంబర్12(నినాదం):** తమది పేదల ప్రభుత్వమని.. వారికి న్యాయం చేసేందుకు పనిచేస్తామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. పేదల సొంతింటి కలను సాకారం చేస్తున్నామని అన్నారు. చిన్నమండెం మండలం దేవగుడిపల్లిలో గృహప్రవేశాల కార్యక్రమంలో సీఎం పాల్గొన్నారు. మూడు లక్షల గృహాలను వర్చువల్‌గా ముఖ్యమంత్రి ప్రారంభించారు. 17 నెలల్లో ఇళ్లు పూర్తిచేసి లబ్దిదారులకు పంపిణీ చేశారు. అనంతరం ప్రసంగించిన సీఎం చంద్రబాబు ఇళ్లు లేని పేదల పేర్లు నమోదు చేస్తున్నామని పేర్కొన్నారు. ఆయా కుటుంబాలను కలిపేందుకు పక్కపక్కనే రెండు ఇళ్లు ఇస్తామని స్పష్టం చేశారు. ఇంటిపై సోలార్ పెట్టుకునేలా ప్రోత్సహిస్తామని ప్రకటించారు. ఇళ్లపై, పొలాల్లో కరెంట్ తయారు చేయిస్తున్నామని వివరించారు. సోలార్, విండ్, వాటర్‌తో విద్యుత్ ఉత్పత్తి చేస్తున్నామని చెప్పుకొచ్చారు. బుధవారం అన్నమయ్య జిల్లాలో సీఎం చంద్రబాబు పర్యటించారు. ఆర్థిక ఇబ్బందులున్నా పథకాలు అమలు చేస్తున్నామని ఉద్ఘాటించారు. ఒక్కరోజే రాష్ట్రంలో మూడులక్షల ఇళ్లకు గృహ ప్రవేశాలు చేయిస్తున్నామని వివరించారు. మిగిలిన ఇళ్లు కూడా వేగంగా పూర్తి చేసి త్వరలోనే అప్పగిస్తామని స్పష్టం చేశారు. నిన్న(మంగళవారం) కనిగిరిలో 97 పరిశ్రమలు ప్రారంభించామని తెలిపారు. ప్రతి కుటుంబంలో ఒక పారిశ్రామికవేత్త తయారుకావాలని సూచించారు. ప్రతి నియోజకవర్గంలో ఓ÷ూఓఇ పార్కులు ఏర్పాటు చేస్తామని ఉద్ఘాటించారు. మహిళలను పారిశ్రామికవేత్తలుగా తయారుచేసే బాధ్యత తనదని పేర్కొన్నారు. 2029 నాటికి పేదలకి సొంతిల్లు ఉండాలనేది తన లక్ష్యమని నొక్కిచెప్పారు. ఇళ్లు అంటే నాలుగు గోడలు కాదని.. భవిష్యత్‌కు భద్రత అని అభివర్ణించారు. జగన్‌పై సీఎం చంద్రబాబు షాకింగ్ కామెంట్స్ చేశారు. జగన్‌రెడ్డి ఐదేళ్లలో ఏపీని నాశనం చేశారని ధ్వజమెత్తారు. వైసీపీ హయాంలో ఆర్థికంగా రాష్ట్రం దివాళా తీసిందని విమర్శించారు. ఏపీని తాకట్టు పెట్టి అప్పులు తెచ్చారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రప్రభుత్వ నిధులను కూడా జగన్ పక్కదారి పట్టించారని దుయ్యబట్టారు. కేంద్ర పథకాల్లో రాష్ట్ర వాటా ఇవ్వకుంటే ఏపీకే నష్టమని చెప్పుకొచ్చారు. వైసీపీ పాలనలో రాష్ట్ర వాటా ఇవ్వక చాలా నష్టపోయామని ఆవేదన వ్యక్తం చేశారు. వైసీపీ హయాంలో 4.73 లక్షల ఇళ్లను రద్దు చేశారని మండిపడ్డారు. ఇళ్ల నిర్మాణ వ్యవస్థను పూర్తిగా భ్రష్టుపట్టించారని ÷ర్ అయ్యారు. వైసీపీ పాలనలో నివాస యోగ్యం కాని ప్రాంతంలో ఇళ్ల స్థలాలు ఇచ్చారని ఆరోపించారు. పేదల ఇళ్ల నిర్మాణానికి ఇచ్చే ఇసుకలోనూ జగన్, ఆయన అనుచరులు దోచుకున్నారని ఆక్షేపించారు. ముస్లింలకు కూడా అందరితో సమానంగా ఇళ్లు కేటాయిస్తామని స్పష్టం చేశారు. వచ్చే ఏడాది నాటికి 5.90 లక్షల గృహప్రవేశాలు చేయిస్తామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

HINDUJA HOUSING FINANCE

**హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్**

CIN U65922TN2015PLC10093, www.hindujahousingfinanace.com

హెడ్ ఆఫీస్: "నెం. 167-169", 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట్, చెన్నై-600015.

**అనుబంధము-IV స్వాధీనత ప్రకటన స్థిరాస్తి కొరకు)**

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధన 2002లోని నిబంధన 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలు వినియోగించుకుంటూ **హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (హెచ్‌హెచ్‌ఎఫ్‌ఎల్)** యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకముదారు దిగువ తెలిపిన రుణగ్రహీత(లు)/హామీదారు(లు)కు డిమాండ్ నోటీసును(లు) జారీచేసి, బకాయి మొత్తమును సదరు నోటీసు స్వీకరణ తేదీ నుంచి 60 రోజులలోపుగా తిరిగి చెల్లించమని వారిని కోరడమైనది. సదరు రుణగ్రహీత బకాయి మొత్తం చెల్లించుటలో విఫలమైనందున సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002లోని రూల్ 8తో చదవబడు సదరు చట్టంలోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ (4) క్రింద అతనికి సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ ఈ క్రింద తెలిపిన ఆస్తిని క్రింది సంతకముదారు స్వాధీనం చేసుకోవడమైనదని రుణగ్రహీత(లు)కు/హామీదారు(లు)కు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేయడమైనది. మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల లభ్యతకు సంబంధించి సదరు చట్టములోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ (8) నిబంధనలు గమనించవలసిందిగా రుణగ్రహీతలను కోరడమైనది. కావున ప్రత్యేకించి రుణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తులతో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదనియు, ఒకవేళ జరిపినట్లయితే హెచ్‌హెచ్‌ఎఫ్‌ఎల్‌గా వారికి చెందవలసినబకాయి మొత్తం మరియు వడ్డీ క్రింద వర్తించును.

| క్ర. సం. | రుణగ్రహీత(లు)/హామీదారు(లు) పేరు | డిమాండ్ నోటీసు తేది మరియు మొత్తం | స్వాధీనతా తేది |
|---|---|---|---|
| 1 | 1. శ్రీ గండ్రెడ్డి జగన్నాధరావు (రుణగ్రహీత), 2. శ్రీమతి గండ్రెడ్డి మీరాబాయి (సహ-రుణగ్రహీత), ఇరువురి నివాసం: హెచ్.ఎస్. నెం. 1-23, తాళ్లవలస, శ్రీనివాసాచార్యులు పేట, శ్రీకాకుళం, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్ - 532185. రుణ ఖాతా నెంబ. AP/VKP/VSKP/A000000558. | 10-07-2025 రూ. 9,54,405/- | 11-11-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి): శ్రీకాకుళం జిల్లా, రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా ఆమదాలవలస ఎస్ఆర్ఓ, ఆమదాలవలస మం॥, టి. జొన్నవలస గ్రామపంచాయతీ, తాళ్లవలస గ్రా॥, సి.సి. రోడ్డు పడమటి వైపు వద్ద సర్వే నెం. 24 భాగము ద్వారా కవర్‌చేయబడి, ఖాళీ స్థలం విస్తీర్ణము 128.77 చ॥గ॥లు లేదా 107.66 చ॥మీ॥లు, ఆర్‌సిసి స్లాబ్ ఇల్లు కలిగి మరియు ప్లింత్ ఏరియా విస్తీర్ణము 874 చ॥అ॥లు, డోర్ నెం. 1-23 యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: 12 అడుగుల వెడల్పు సి.సి. రోడ్డు, దక్షిణం: గండ్రెడ్డి నాయుడు & ఇతరులకు చెందిన స్థలం, పడమర: గండ్రెడ్డి లక్ష్మమ్మకు చెందిన స్లాబ్ ఇల్లులు, ఉత్తరం: కార్యనిర్వాహకుడికి చెందిన ఖాళీ స్థలం. | | |
| 2 | 1. శ్రీ కుక్కల బాలాజీ (రుణగ్రహీత), 2. శ్రీమతి కుక్కల దీపిక (సహ-రుణగ్రహీత), ఇరువురి నివాసం: 72-2-13, అఖిల్ టైల్స్ దగ్గర, స్పిన్నింగ్ మిల్ కాలనీ, రాజమండ్రి, ఆంధ్రప్రదేశ్ - 533101. రుణ ఖాతా నెంబ. AP/RAJ/RJDR/A000000371. | 12-06-2025 రూ. 13,23,615/- | 11-11-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి): పశ్చిమ గోదావరి జిల్లా, భీమవరం సబ్ రిజిస్ట్రార్, భీమవరం మం॥, ఆనకోడేరు శివారు, ఎల్.వి.ఎన్. పురం గ్రామ పంచాయతీ, ఆనకోడేరు, ఆర్.ఎస్. నెం. 812, 217-8 చ॥గ॥ల స్థలం మరియు ఆర్‌సిసి టెర్రస్ ఇంటి డోర్ నెం. 2-215, అసెస్‌మెంట్ నెం. 328 యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: దాత సందు రోడ్డు, దక్షిణం: బొక్కా శ్రీనివాసరావు భవనం, పడమర: పంచాయతీ సిసి రోడ్డు, ఉత్తరం: కుక్కల లక్ష్మణరావు భవనం. విస్తీర్ణం: 217-8 చ॥గ॥ల స్థలంతో పాటు ఆర్‌సిసి భవనంతో పాటు అన్ని సౌలభ్యం హక్కులు. | | |

ప్రదేశం: ఆంధ్రప్రదేశ్, తేది: 13.11.2025 సం/- (అధీకృత అధికారి), హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

## తిరుమల శ్రీవారితో వైసిపి చెలగాటం

**కల్తీ నెయ్యి వ్యవహారంలో దొరికిన మాజీ ఇవో**

**ఇక సుబ్బారెడ్డి, కరుణాకర్ రెడ్డి వంతు**

**మాజీమంత్రి దేవినేని ఉమా విమర్శలు**



**అమరావతి, నవంబర్12(నినాదం):** వైసీపీ ఐదేళ్ల పాలనలో అఖిలాండ బ్రహ్మాండ నాయకుడి ప్రసాదంలో జరిగిన పాపం కోట్లాది మంది భక్తుల విశ్వాసాన్ని దెబ్బతీశాయని మాజీ మంత్రి దేవినేని ఉమా విమర్శించారు. ఏళ్ల తరబడి ధర్మారెడ్డి.. తాడేపల్లి ప్యాలస్, సుబ్బారెడ్డి, కరుణాకర్ రెడ్డి కనుసన్నల్లో టీటీడీలో పెత్తనం చేశారన్నారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. హైకమాండ్ ఒత్తిడితో కల్తీ నెయ్యికి సహకరించానని, సుబ్బారెడ్డికి అంతా తెలిసే కల్తీ జరిగిందని ధర్మారెడ్డి సిట్ విచారణలో వెల్లడించినట్టు అందరూ చూస్తున్నారని తెలిపారు. శ్రీవారి ప్రసాదాన్ని కల్తీ చేసిన దొంగల్లో ధర్మారెడ్డి దొరికారని... తర్వాత సుబ్బారెడ్డి, కరుణాకర్ రెడ్డి వంతు వస్తుందన్నారు. దేవుడంటే భయం, భక్తి లేని దొంగల ముఠా.. నెయ్యిని ఎలా కల్తీ చేశారో సుప్రీం కోర్టు పరివేక్షణలో సిట్ బయటపెట్టిందన్నారు. రాజశేఖర్ రెడ్డి పాలనలో హైదరాబాద్‌లో వందల కోట్ల భూకబ్జాలు చేసి సీబీఐ, ఈడీ విచారణను ఎదుర్కొంటున్న ఏ6 ముద్దాయి వైవీ సుబ్బారెడ్డి అంటూ వ్యాఖ్యలు చేశారు. హర్ష్ ఫ్రెష్ ఫుడ్స్, హర్ష్ డెయిరీ పేరుతో భోలే బాబా పామాయిల్, తప్పుడు బిల్లులతో 6.5 లక్షల కిలోల మోనోగ్లిసరైడ్, అసిటిక్ యాసిడ్ ఎస్టర్‌లతో నెయ్యి తయారు చేశారని మండిపడ్డారు. పాలు, వెన్న లేకుండా జగన్మోహన్ రెడ్డి బాబాయి సుబ్బారెడ్డి టన్నుల కొద్దీ నెయ్యి తయారు చేయించారని విమర్శించారు. వైసీపీ పాలనలో అన్నదానంలో రేషన్ బియ్యం పెట్టి తిరుమల పవిత్రత దెబ్బతీశారని మండిపడ్డారు. ఏళ్లతరబడి శ్రీవారి పరకామణిలో విదేశీ కరెన్సీని కొల్లగొట్టిన కేసులో నిందితుడైన రవికుమార్‌తో రాజీ చేసుకుని అతని ఆస్తులను టీటీడీ పేరిట రాయించి దొంగలకు పెద్దన్నలాగా జగన్ రెడ్డి నిలిచారంటూ వ్యాఖ్యలు చేశారు. వెంకన్న స్వామితో పెట్టుకున్నారు కాబట్టే చిత్తుగా ఓడి 11 సీట్లకు పడిపోయారని... ఇలాంటి దుర్మార్గులను ఉరి తీసిన పాపం లేదంటూ÷ర్ అయ్యారు. కలియుగ వెంకన్న స్వామి ప్రసాదాన్ని కల్తీ చేసిందే కాకుండా ఇంకా తప్పుడు వార్తలతో భక్తుల మనోభావాలు దెబ్బతీస్తూ ఇంకా దిగజారుతున్నారన్నారు. ప్రమాదకర రసాయనాలతో తయారైన నెయ్యిని శ్రీవారి ప్రసాదంలో ఉపయోగించి ఇంకా సమర్థించుకుంటారా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. పారదర్శకత అంటున్న వైసీపీ ముఠా.. అజయ్ సుగంధ్ రిమాండ్ రిపోర్టు అంశాలపై ఏం సమాధానం ఇస్తారని దేవినేని ఉమా ప్రశ్నించారు.

# సెంటు స్థలం పేరుతో దోపిడీ

**పేదల పేరుతో జగన్ రాజభోగం**

**పేదవాడి సొంతింటి కల సాకారం చేస్తున్న బాబు**

**మీడియాతో మంత్రి అనగాని సత్యప్రసాద్**



**అమరావతి, నవంబర్12(నినాదం):** మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి హయాంలోని గత ఐదేళ్లలో భారీ దోపిడీకి పాల్పడ్డారని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ సంచలన వ్యాఖ్యలు చేశారు. పేదలందరికీ ఇళ్లు ఇస్తానని చెప్పి సెంటు పట్టా పేరుతో జగన్, ఆయన అనుచరులు భారీ దోపిడికి తెర లేపారని ఆరోపించారు. పేదవాడి ఇంటికి సెంటు స్థలం ఇచ్చి తాను మాత్రం విలాసవంతమైన ప్యాలెస్‌లో జగన్ సేదతీరేవారని ఎద్దేవా చేశారు. సెంటు పట్టా పేరుతో జగన్ అండ్ కో రూ.7,500 కోట్లు దోచుకున్నారని ధ్వజమెత్తారు. గత టీడీపీ ప్రభుత్వం పూర్తి చేసిన టిడ్కో ఇళ్లను కూడా పంచకుండా వాటిని తాకట్టు పెట్టి పేదలను అప్పుల ఊబిలోకి జగన్ అండ్ కో నెట్టారని మండిపడ్డారు. బుధవారం సచివాలయంలో అనగాని సత్యప్రసాద్ మీడియాతో మాట్లాడారు. ఈరోజు పేదల సొంతింటి కల సాకారమవుతున్న చారిత్రాత్మక రోజు అని ఉద్ఘాటించారు. ప్రతి ఒక్కరికీ సొంతిళ్లు ఉండాలనేది దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు ఆశయమని.. దీనిని కూటమి ప్రభుత్వం నెరవేరుస్తోందని నొక్కిచెప్పారు. సీఎం చంద్రబాబు దూరదృష్టితో 16 నెలల్లోనే మూడు లక్షల ఇళ్లు పూర్తి చేసి పేదలకు అందిస్తున్నామని వ్యాఖ్యానించారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులున్నా ఇళ్ల నిర్మాణంలో జాప్యం లేకుండా మూడు లక్షల ఇళ్లను పూర్తి చేశామని స్పష్టం చేశారు. 2014 నుంచి 2019లోపు పట్టణాల్లో సెంటున్నర, గ్రామాల్లో 2 సెంట్లు ఇచ్చి పేదల పెన్నిదిగా చంద్రబాబు నిలిచారని పేర్కొన్నారు. కానీ జగన్ మాత్రం దాన్ని సెంటుకు కుదించి పేదల ద్రోహిగా మారారని విమర్శించారు. 2014 నుంచి 2019లో టిడ్కోతో కలిపి 12 లక్షల గృహాలను గత టీడీపీ ప్రభుత్వం పూర్తి చేసి పేదలకు అందించిందని స్పష్టం చేశారు. ఇళ్లు కాదు, ఊళ్లే నిర్మిస్తామని జగన్ చెప్పారని.. కానీ ఎందుకు అమలు చేయలేదని ప్రశ్నల వర్షం కురిపించారు మంత్రి అనగాని సత్యప్రసాద్. పేదలకు ఇళ్లు ఇవ్వకుండా జగన్ హయాంలో రోడ్లు, డ్రైనేజీ, నీరు, విద్యుత్ ఇళ్లకు గృహ ప్రవేశాలు చేసి చేతులు దులుపుకున్నారని విమర్శించారు. సొంత స్థలం ఉండి ఇళ్లు నిర్మించుకోలేని పేదలకి కూడా తమ ప్రభుత్వం సాయం చేస్తోందని భరోసా కల్పించారు. పేద, మధ్య తరగతి వారి కోసం రూ.4 లక్షలు ఇంటి నిర్మాణానికి అందజేస్తామని ప్రకటించారు. 2029 నాటికి ప్రతి అర్హుడికి పక్కా ఇల్లు ఇవ్వడమే తమ ప్రభుత్వం లక్ష్యమని అనగాని సత్యప్రసాద్ పేర్కొన్నారు. సొంతిల్లు ఉండాలన్న ఎన్టీఆర్ ఆశయాన్ని కూటమి ప్రభుత్వం నెరవేరుస్తోందని చెప్పారు. సీఎం చంద్రబాబు దూరదృష్టి వల్ల 16 నెలల్లోనే 3 లక్షల ఇళ్లు పూర్తి చేసి అందిస్తున్నట్లు వివరించారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులున్నా నిర్మాణంలో జాప్యం లేకుండా పూర్తి చేసినట్లు చెప్పారు. సొంత స్థలం ఉండి ఇళ్లు నిర్మించుకోలేని వారికి కూడా ఏపీ ప్రభుత్వం సాయం అందజేస్తుందని పేర్కొన్నారు. 2029 నాటికి ప్రతి అర్హుడికి పక్కా ఇల్లు ఇవ్వడం తమ లక్ష్యమని చెప్పారు. పేదలందరికీ ఇళ్లని చెప్పి సెంటు పట్టా పేరుతో జగన్ భారీ దోపిడీకి తెరలేపారని విమర్శించారు. పేదవాడి ఇంటికి సెంటు స్థలమే ఇచ్చి ఆయన మాత్రం విలాసవంతమైన ప్యాలెస్‌లో సేదతీరారని దుయ్యబట్టారు.

## ఎపికి మరో పెద్ద కంపెనీ రాక

**ఎక్స్ వేదికగా మంత్రి లోకేశ్ వెల్లడి**



**అమరావతి, నవంబర్12(నినాదం):** ఏపీలో కూటమి ప్రభుత్వ పాలన ప్రారంభమైనప్పటి నుంచి విదేశీ పెట్టుబడులు క్యూ కడుతున్నాయి. తాజాగా మరో పెద్ద ప్రాజెక్ట్ రాష్ట్రాని రానుందని ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ 'ఎక్స్' వేదికగా వెల్లడించారు. 2019లో కొత్త కంపెనీలను ఆపేసిన ఆ ప్రాజెక్ట్.. ఈసారి తుపాన్‌లా భారీ పెట్టుబడులతో రాష్ట్రానికి రాబోతోందని ఆయన అన్నారు. దీనిపై గురువారం ఉదయం 9 గంటలకు మరిన్ని వివరాలు వెల్లడిస్తామని లోకేశ్ తెలిపారు. ÷శాఖపట్నంలో ఈ నెల 14, 15 తేదీలలో భారత పరిశ్రమల సమాఖ్య సదస్సు నిర్వహించనున్నట్టు మంత్రి లోకేశ్ చెప్పారు. పెట్టుబడులకు ఏపీ ఎంతో అనుకూలం అన్న మంత్రి.. ఈ సదస్సుకు పెట్టుబడిదారులను ఆహ్వానించామన్నారు. ఇందుకోసం విదేశీ సంస్థల ప్రతినిధులు హాజరవుతున్నారని ఆయన వెల్లడించారు. ఈ నేపథ్యంలో రాష్ట్రానికి పెద్దఎత్తున పరిశ్రమలు వస్తున్నాయని స్పష్టం చేశారు. టీసీఎస్, కాగ్నిజెంట్ వంటి సంస్థలు రాష్ట్రానికి రానున్నాయని ఈ సందర్భంగా లోకేశ్ తెలిపారు. అయితే.. రాబోయే పెట్టుబడులకు త్వరితగతిన వసతులు కల్పించడం ఎంతో ముఖ్యమన్నారు. ఇందుకోసం తగిన లక్ష్యాలు నిర్దేశిరచుకుని ముందుకెళ్తున్నామని ఆయన చెప్పుకొచ్చారు. రాష్ట్రానికి రాబోతున్న వాటిలో ఐటీ, తయారీ, సేవలు, పర్యాటక రంగాలు కీలకమని మంత్రి అన్నారు.

## కర్నూలు చేరుకున్న గవర్నర్‌కు ఘనస్వాగతం

**కర్నూలు, నవంబర్12(నినాదం):** కర్నూలు జిల్లా పర్యటనలో భాగంగా ఓర్వకల్లు ఎయిర్‌పోర్ట్ కి విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ కి బుధవారం ప్రజా ప్రతినిధులు ఆత్మీయ స్వాగతం పలికారు. విజయవాడ ఇంటర్నేషనల్ ఎయిర్పోర్ట్ నుండి ప్రత్యేక విమానంలో బయలుదేరి కర్నూలు ఎయిర్పోర్ట్ కి ఉదయం 11 గంటలకు విచ్చేసిన గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ కి రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్, కర్నూలు ఎంపి బస్తిపాటి నాగరాజు, జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి, జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత, కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి లు కర్నూలు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం గవర్నర్ కర్నూలు ఎయిర్పోర్ట్ నుండి రాయలసీమ యూనివర్సిటీకి బయలుదేరారు..

# మదనపల్లిలో కిడ్నీ రాకెట్ గుట్టురట్టు

**కిడ్నీ ఇచ్చిన మహిళ మృతితో ఫిర్యాదు**

**తనిఖీ చేసి ఆస్పత్రిని సీజ్‌చేసిన అధికారులు**




**అన్నమయ్య, నవంబర్12(నినాదం):** అన్నమయ్య జిల్లా మదనపల్లిలో కిడ్నీ రాకెట్ గుట్టురట్టయింది. మదనపల్లి పట్టణంలోని గ్లోబల్ ఆస్పత్రిలో కిడ్నీల మార్పిడి గోల్‌మాల్ అయింది. కిడ్నీ ఇచ్చిన మహిళ యమున మృతిచెందడంతో ఈ వ్యవహారం వెలుగులోకి వచ్చింది. బాధితురాలి భర్త సూరిబాబు ఈ విషయంపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో గ్లోబల్ ఆస్పత్రిపై తనిఖీలు చేశారు మదనపల్లి పోలీసులు. ఈ కేసులో నలుగురు అనుమానితులను అదుపులోకి తీసుకున్నారు. అన్నమయ్య జిల్లాకు చెందిన డీసీహెచ్ఎస్ డాక్టర్ ఆంజనేయులు కోడలు డాక్టర్ శాశ్వతి గ్లోబల్ ఆస్పత్రిని నిర్వహిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. మదనపల్లి డయాలసిస్ కేంద్రం మేనేజర్ బాలు, పుంగనూరు డయాలసిస్ కేంద్రం మేనేజర్ వెంకటేశ్ నాయక్‌లు కూడా కిడ్నీ రాకెట్ వెనుక ఉన్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ ముఠా ద్వారా కిడ్నీల మార్పిడికి డాక్టర్ శాశ్వతి ఎ÷-లాన్ చేసినట్లు ప్రచారం జరుగుతోంది. డయాలసిస్ సెంటర్‌కు వచ్చే ధనికులను డాక్టర్ శాశ్వతి గుర్తించి, డయాలసిస్ పేషెంట్లకు కొత్తగా కిడ్నీలు మార్పిడి చేస్తామని నమ్మబలికి ఈ దందాకు తెరదీశారు. అలాగే, తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా కొందరు బ్రోకర్లని నియమించి, కిడ్నీలు విక్రయించే పేదలను ఆకర్షించి వారిని మదనపల్లికి తీసుకొచ్చి.. ఎలాంటి అనుమతి లేకుండా కిడ్నీల మార్పిడి చేశారనే అభియోగాలు ఉన్నాయి. విశాఖపట్నానికి చెందిన సూరిబాబు భార్య యమున అనే పేద మహిళను కిడ్నీ రాకెట్ బ్రోకర్లు పద్మ, సత్య, వెంకటేష్ కలిశారు. ఈ క్రమంలోనే కిడ్నీ ఇస్తే రూ.8 లక్షలు ఇస్తామని నమ్మబలికి యమునను మదనపల్లికి తీసుకొచ్చారు. ఈ నేపథ్యంలో మంగళవారం ఉదయం యమునకు ఆపరేషన్ చేసి కిడ్నీని బయటకు తీశారు. కిడ్నీ ఇచ్చిన తర్వాత ఒక్కసారిగా ఆమె అస్వస్థతకు గురయ్యారు. అదే సమయంలో యమున ఆరోగ్య పరిస్థితి పూర్తిగా విషమించి మృతి చెందింది. ఆమె మృతిని గుట్టుచప్పుడు కాకుండా గ్లోబల్ ఆస్పత్రి నిర్వాహకులు దాచి పెట్టడానికి ప్రయత్నించారు. యమున మృతదేహాన్ని తిరుపతి మీదుగా విశాఖపట్నానికి తరలించండానికి ఏర్పాట్లు చేశారు. అయితే, యమున భర్త సూరిబాబుకు అనుమానం రావడంతో ఈ విషయంపై తిరుపతి పోలీసులకు ఫోన్ ద్వారా ఫిర్యాదు చేశారు. తిరుపతి పోలీసులు ఇచ్చిన సమాచారం మేరకు మదనపల్లి టూ టౌన్ పోలీసులు, గ్లోబల్ ఆస్పత్రిపై తనిఖీ చేసి అక్కడే ఉన్న మదనపల్లి డయాలసిస్ కేంద్రం మేనేజర్ బాలు, పుంగనూరు డయాలసిస్ కేంద్రం మేనేజర్ వెంకటేశ్ నాయక్‌లను అదుపులోకి తీసుకున్నారు. వీరితోపాటు వైజాగ్‌కు చెందిన ముగ్గురు బ్రోకర్లు సత్య పద్మా వెంకటేశ్వర్లని కూడా పోలీసులు అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. ఈ విషయంపై పోలీసుల సమగ్ర దర్యాప్తు చేస్తే మదనపల్లిలో జరుగుతున్న కిడ్నీ రాకెట్ అసలు గుట్టు బయటపడే అవకాశాలు ఉన్నాయి. ఏపీలో కిడ్నీ రాకెట్ వ్యవహారం ఇప్పుడు సంచలనంగా మారింది.

## ఆచార్య కొలకలూరి ఇనాక్‌కి గురజాడ పురస్కారం

**30న ప్రదానం చేయనున్నట్లు**

**కమిటీ నేతల వెల్లడి**



**విజయనగరం, నవంబర్12(నినాదం):** ప్రముఖ సాహితీవేత్త పద్మశ్రీ అవార్డు గ్రహీత ఆచార్య కొలకలూరి ఇనాక్ కి ఈ సంవత్సర గురజాడ విశిష్ట పురస్కారాన్ని అందజేస్తున్నామని గురజాడ సాంస్కృతిక సమైక్య అధ్యక్ష కార్యదర్శులు వెంకటేశ్వరరావు, కాపుగంటి ప్రకాష్ తెలిపారు. బుధవారం ఉదయం గురజాడ స్వగృహంలో ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో వారు మాట్లాడుతూ నవంబర్ 30 వ తేదీన హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ మానవేంద్ర రాయ్ చేతుల మీదుగా పురస్కారం అందచేస్తామని అన్నారు. మహాకవి గురజాడకు సమున్నత రీతిలో నివాళులు అర్పిద్దామనే సదుద్దేశం తో 2000 సంవత్సరంలో ప్రారంభించిన గురజాడ సాంస్కృతిక సమాఖ్య ప్రతి సంవత్సరం నవంబరు 30 వ తేదిన గురజాడ సాహితి చైతన్యోత్సవాన్ని నిర్వహిస్తుందన్నారు. అందులో భాగంగా సాంస్కృతిక రంగానికి చెందిన ప్రముఖులను గురజాడ విశిష్ట పురస్కారం తో గౌరవించుకోవడం ఆనవాయితీ గా వస్తుందన్నారు. ఇప్పటివరకు ఈ పురస్కారం తో జే వి సోమయాయులు, గొల్లపూడి మారుతి రావు, డా సి. నారాయణ రెడ్డి, కే. విశ్వనాద్, గుమ్మడి, షావుకార్ జానకి, మ్లలెమాల, అంజలి దేవి, రావి కొండల రావు, వంశి, భరణి, చాట్ల, మొదలి నాగభూషణ శర్మ, సుద్దాల, డా.. యార్లగడ్డ లక్ష్మి ప్రసాద్, శ్రీ గరికపాటి నరశింహారావు రావు, పద్మ విభూషణ్, డా ఎస్.పి.బాలసుబ్రహ్మణ్యం, డైరెక్టర్ క్రిష్, గేయ రచయిత శ్రీ రామజోగయ్య శాస్త్రి , చాగంటి కోటేశ్వరరావు, ఆస్కార్ అవార్డు గ్రహీత చంద్ర బోస్, 28 నంది బహుమతుల గ్రహీత రంగస్థల నటులు మీగడ రామలింగ స్వామి గార్లను సత్కరించుకున్నామన్నారు. ఈ సంవత్సరం గురజాడ విశిష్ట పురస్కారాన్ని ప్రముఖ సాహితీవేత్త పద్మశ్రీ ఆచార్య కొలకలూరి ఇనాక్ కి అందజేస్తున్నామని ప్రకటించారు. నవంబరు 30 న జరిగే ఉత్సవం లో తెలుగు సాహిత్య రంగంలో వర్ధమాన కవులను గురజాడ ఉత్తమ సాహితీ పురస్కారం తో గౌరవించడం జరుగుతుంది. ఇందుకు గాను జాతీయ స్థాయిలో కవితలను ఆహ్వానించి అందులో 5గురిని ఎంపిక చేసి ఈ పురస్కారాన్ని అందజేస్తామని వివరించారు. ఆచార్య కొలకలూరి ఇనాక్ గురించి తెలిపారు. వెంకటేశ్వర విశ్వ విద్యాలయం వైస్ ఛాన్సలర్ గా, ఆంధ్ర సాహిత్య అకాడమి అధ్యక్షులు గా వివిధ విశ్వ విద్యాలయాల వైస్ ఛాన్సలర్ లను ఎంపిక చేసే యుజిసి కమిటి సభ్యులు గా, 11 యూనివర్సిటీలకు బోర్డు అఫ్ స్టడీస్ చైర్మన్ గా, ఎన్నో యూనివర్సిటీ లకు సెనేట్ సభ్యునిగా, డీమ్డ్ విశ్వ యూనివర్సిటీ లను పరిశీలించే కమిటి చైర్మన్ గా విద్యారంగం లో ఎన్నో ఉన్నతమైన పదవులు నిర్వహించారు. పద్మశ్రీ , కళా ప్రపూర్ణ, మహా మహోపాధ్యాయ, భాషా విశిష్ట, కళా రత్న వంటి రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వ గౌరవ గుర్తింపులు, సాహిత్య అకాడమి మూర్తి దేవి, డా.వైఎస్ఆర్ లైఫ్ టైం పురస్కారం, అజో విభో పురస్కారం, ప్రపంచ తెలుగు మహాసభల లో 5 సార్లు సాహితి పురస్కారాలు, బోమిడాల ఫౌండేషన్ వారి సువర్ణ కంకణం ధారణం, వంటి జాతీయ, అంతర్జాతీయ స్థాయి లో 100 కు పైగా సత్కారాలు, పురస్కారాలు స్వీకరించారు.

## భర్త పోయిన రోజే ఇల్లు దగ్ధం

**పుట్టెడు దుఃఖంలో వీధిన పడ్డ గిరిజన మహిళ**



**అల్లూరి, నవంబర్12(నినాదం):** కట్టుబట్టలతో గిరిజన మహిళ వీధినపడింది. రాజవొమ్మంగి మండలంలోని చెరుకుంపాలెం పంచాయతీ, మిరియాలవీధి గ్రామానికి చెందిన కుంజం సత్యవతి అనే గిరిజన మహిళ సత్యవతి భర్త పెద్దకాపు (58) అనారోగ్యంతో మంగళవారం మరణించారు. భర్త దహన సంస్కారాలను నిర్వహించి తీవ్ర విషాదంలో ఉన్న సమయంలోనే ఆ మరణ బాధ నుండి కోలుకోక ముందే అదే రోజు తెల్లవారుజామున అగ్ని ప్రమాదంలో తాటాకు ఇల్లు దగ్ధమైంది. ఇంట్లో వస్తువులు, డబ్బులు, బంగారం సర్వస్వం కాలిపోయి బూడిదవ్వడంతో గిరిజన మహిళ కట్టుబట్టలతో వీధిన పడింది. సత్యవతి ఇద్దరు పిల్లలు వివాహాలు చేసుకొని వేర్వేరు ప్రాంతాల్లో ఉంటున్నారు. 11 తేదీ మంగళవారం భర్త పెదకాపు మరణించగా తెల్లవారుజామున సుమారు 2 గంటల సమయంలో తాటాకు ఇల్లు అగ్నికి ఆహుతి అవడంతో ఆ కుటుంబానికి తీవ్ర బాధ ఏర్పడిందని గ్రామ సర్పంచ్ దాసరి నాగేశ్వరరావు వివరించారు. ఒకే రోజు రెండు దుర్ఘటనలతో జీర్ణించుకోలేకపోతున్నానని గిరిజన మహిళ సత్యవతి రోదిస్తున్న తీరు చూపరులను కలచివేసింది. బాధిత కుటుంబాన్ని జడ్డంగి పీహెచ్సీ వైద్యాధికారి పావని, పరామర్శించి ధైర్యంగా ఉండాలన్నారు. గ్రామ సర్పంచ్ దాసరి నాగు సత్యవతి కి ప్రభుత్వం తరఫున 25 కేజీల బియ్యం, పంచదార, నూనె, నిత్యావసర సరుకులు అందజేశామన్నారు. సత్యవతికి పంచాయతీ తరఫున సహకారం అందిస్తామని సర్పంచ్ నాగు తెలిపారు.

## తిరుమల కల్తీ నెయ్యి వ్యవహారం

**రెండోరోజు విచారణకు హాజరైన సుబ్బారెడ్డి**

**ఆనాటి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి ఆదేశాలతోనే నిర్ణయాలు**



**తిరుపతి, నవంబర్12(నినాదం):** తిరుమల లడ్డూ ప్రసాదానికి కల్తీ నెయ్యి సరఫరా వ్యవహారంలో ప్రత్యేక దర్యాప్తు బృందం సిట్ విచారణ కొనసాగుతోంది. వైకాపా హయాంలో తితిదే ఈవోగా పనిచేసిన ఏవీ ధర్మారెడ్డి వరుసగా రెండో రోజూ విచారణకు హాజరయ్యారు. మంగళవారం జరిగిన విచారణలో పలు ఆసక్తికర విషయాలను ఆయన వెల్లడించినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో మరింత సమాచారం రాబట్టేందుకు రెండో రోజూ ధర్మారెడ్డిని సిట్ అధికారులు విచారిస్తున్నారు. మరోవైపు తిరుమల పరకామణి చోరీ ఘటనపై సిట్ విచారణ కొనసాగుతోంది. సీఐడీ డీజీ రవిశంకర్ అయ్యన్నార్ నేతృత్వంలో అధికారులు విచారిస్తున్నారు. రెండోసారి విచారణకు సీఐ జగన్‌మోహన్‌రెడ్డి హాజరయ్యారు. పరకామణి చోరీ సమయంలో తిరుమల వన్‌టౌన్ పీఎస్‌లో ఆయన పనిచేశారు. విచారణకు పలువురు తితిదే అధికారులు కూడా హాజరయ్యారు. ఇకపోతే టీటీడీ కల్తీ నెయ్యి కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. కల్తీ నెయ్యి కేసులో టీటీడీ మాజీ అదనపు ఈవో ధర్మా రెడ్డి అప్రూవర్‌గా మారారు. కల్తీ నెయ్యి వ్యవహారంలో అప్పట్లో ఏం జరిగిందో సవివరంగా సిట్ ఎదుట వాంగ్మూలం ఇచ్చారు. వైసీపీ పాలనలో టీటీడీ పాలకమండలి చైర్మన్‌గా ఉన్న వైవీ సుబ్బారెడ్డి ఒత్తిడి వల్లే అవన్నీ జరిగినట్టు అంగీకారించారు. కల్తీపై సీబీఐ సిట్‌కు ధర్మారెడ్డి కీలక సమాచారాన్ని అందించారు. టీటీడీ కల్తీ నెయ్యి వ్యవహారంలో రెండవ రోజు సీబీఐ సిట్ విచారణ కొనసాగుతోంది. తిరుపతి అలిపిరి కేంద్రంలో సిట్ కార్యాలయానికి టీటీడీ మాజీ అదనపు ఈవో ఏవి ధర్మారెడ్డి, బోలేబాబా డైరెక్టర్ విపిన్ జైన్, పామిల్ జైన్ వేరువేరుగా విచారణకు హాజరయ్యారు. విచారణలో ధర్మారెడ్డి అప్రూవర్‌గా మారి.. ఈ వ్యవహారానికి సంబంధించి అనేక విషయాలను సిట్‌కు తెలియజేసినట్లు తెలుస్తోంది. టీటీడీ పాలకమండలి చైర్మన్‌గా ఉన్న వైవీ సుబ్బారెడ్డి అప్పట్లో ఈవోగా ఉన్న అనిల్ కుమార్ సింగాల్‌ను ఉపయోగించుకుని కల్తీ నెయ్యికి కారణమైనట్టు ధర్మారెడ్డి బాంబు పేల్చారు.

# గుంటూరులో ఉద్రికత్త..

**అంబటితో సీఐ ఓవరాక్షన్**



**గుంటూరు, నవంబర్12(నినాదం):** ఏపీలో ప్రభుత్వ కొత్త మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను నిరసిస్తూ రాష్ట్రవ్యాప్తంగా 175 నియోజకవర్గాల్లో వైఎస్సార్‌సీపీ నిర్వహిస్తున్న ర్యాలీల్లో అన్ని వర్గాల ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు కదిలారు. వైఎస్సార్‌సీపీ ర్యాలీని అడ్డుకునేందుకు పోలీసులు.. అడ్డంకులను సృష్టించారు. ఈ క్రమంలో గుంటూరులో ఉద్రిక్తత చోటుచేసుకుంది. మాజీ మంత్రి అంబటి రాంబాబుతో పోలీసులు వాగ్వాదానికి దిగారు. వివరాల ప్రకారం.. మాజీ మంత్రి అంబటి రాంబాబు గుంటూరులోని తన నివాసం నుంచి ర్యాలీగా ముందుకు సాగారు. వైఎస్సార్‌సీపీ ర్యాలీ.. స్వామి థియేటర్ వద్ద రాగానే పోలీసులు ర్యాలీని అడ్డుకున్నారు. బారికేడ్లు పెట్టి ర్యాలీని అడ్డుకునే ప్రయత్నం చేశారు. దీంతో, మాజీ మంత్రి అంబటి రాంబాబు, పోలీసులకు మధ్య వాగ్వివాదం జరిగింది. ఈ క్రమంలో పట్టాభిపురం సీఐ గంగా వెంకటేశ్వర్లు ఓవరాక్షన్‌కు దిగారు. అనుచిత వ్యాఖ్యలు చేశారు. అంబటి రాంబాబుకు వేలు చూపిస్తూ సీఐ గంగా వెంకటేశ్వర్లు దుర్భాషలాడుతూ దౌర్జన్యానికి దిగారు. దీంతో, సీఐపై అంబటి రాంబాబు మండిపడ్డారు. అక్కడే ఉన్న వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు పోలీసుల వైఖరి నిరసిస్తూఆందోళనకు దిగారు. ఇక, గతంలోనూ అంబటి రాంబాబు పట్ల పట్టాభిపురం సీఐ గంగా వెంకటేశ్వర్లు దురుసుగా ప్రవర్తించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో మాజీ మంత్రి అంబటి రాంబాబు మాట్లాడుతూ..'మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరే కంగా 175 నియోజకవర్గాలలో ర్యాలీలు నిర్వహిం చాం. రెవెన్యూ అధికారులకు మెమోరాండం అందించాం. 17 మెడికల్ కాలేజీల నిర్మాణం మొదలుపెట్టామని చెప్పాం. ఐదు కాలేజీల నిర్మాణం పూర్తయ్యింది. మిగతా కాలేజీలను పీపీపీ పద్ధతిలో ప్రైవేటు వ్యక్తులకు అప్పగించే ప్రయత్నం మొదలుపెట్టారు. ప్రైవేటు కాలేజీలు భారీస్థాయిలో ఫీజులు వసూలు చేస్తున్నాయి. పేదలకు అన్యాయం చేసే పీపీపీ పద్ధతిని వద్దని చంద్రబాబుకు సూచిస్తున్నాం. పీపీపీ పద్ధతిపై కొన్ని రాష్ట్రాలలో ప్రజలు వ్యతిరేకించడంతో ప్రభుత్వాలు వెనక్కితగ్గాయి. పీపీపీ పద్ధతి వద్దంటూ కోటి సంతకాలు సేకరించాం. చంద్రబాబు, కూటమి ప్రభుత్వం మెడికల్ కాలే జీలను బడా బాబులకు అప్పగించి లోకేష్ జేబులు నింపుతున్నారని మేం ఆరోపిస్తున్నాం. మేం ర్యాలీ చేస్తుంటే పోలీ సులు అడ్డుకుంటున్నారు. మమ్మల్ని రెచ్చగొట్టే విధంగా పోలీసులు ప్రవర్తిస్తున్నారు. బారికేడ్లు పెట్టి అడ్డుకోవాలని చూస్తున్నారు. లోకేష్ మెప్పుకోసం కొందరు పోలీసులు ప్రవర్తిస్తున్నారు. పోలీసుల భాష మాట్లాడుతున్నారు.. మాకు రాదా పోలీసు భాష. మెడి కల్ కాలేజీల ప్రైవేటీకరణ ఆగే వరకూ ఉద్యమం ఆగదు. పట్టాభిపురం సీఐ వెంకటేశ్వర్లు లోకేష్ బంధువు. ఎక్కడా ఆపని పోలీసులు ఇక్కడ ఎందుకు ఆపుతున్నారు. మేం తగ్గేది లేదు.. చిత్తశుద్ధితో పనిచేస్తున్నాం. పోలీసులతో అణిచి పెట్టాలని చూస్తున్నారు.. లోపల వేయాలని చూస్తున్నారు. మేం దేనికైనా సిద్ధం' అంటూ వ్యాఖ్యలు చేశారు.

# ఉగ్రకుట్రలో పాల్గొన్న వారంతా వైద్యులే

## టెర్రర్ మాడ్యూల్ వెనక ఇమామ్ ఇర్ఫాన్ అహ్మద్

### పోలీసుల అదుపులో కాశ్మీర్‌కు చెందిన అహ్మద్



న్యూఢిల్లీ,నవంబర్12(నినాదం): ఫరీదాబాద్‌లో భద్రతాధికారులు నిర్వహించిన ఆపరేషన్‌లో ఉగ్ర కుట్రల్లో భాగమైనవారు వైద్యులని తేలడం దేశ వ్యాప్తంగా సంచలనం సృష్టిస్తోంది. తాజాగా ఈ టెర్రర్ మాడ్యూల్ వెనక ఉన్న ప్రధాన సూత్రధా రిని కూడా అధికారులు గుర్తించారు. అతడే ఇమామ్ ఇర్ఫాన్ అహ్మద్. జమ్మూకశ్మీర్ పోలీ సులు ఇప్పటికే ఇర్ఫాన్‌ను అరెస్టు చేశారు. అతడి గురించి ఆరాతీయగా.. కీలక విషయాలు వెలుగు లోకి వచ్చాయి. ఇర్ఫాన్‌ది జమ్మూకశ్మీర్‌లోని షోపి యాన్ ప్రాంతం. వైద్య విద్యార్థులకు ఉగ్రవాద భావజాలాన్ని నూరిపోయడంలో కీలక పాత్ర పోషించినట్లు తెలుస్తోంది. గతంలో అతడు శ్రీన గర్‌లోని ప్రభుత్వ వైద్యకళాశాలలో పారామెడికల్ సిబ్బందిగా పని చేశాడు. నౌగామ్‌లోని ఓ మస దులో కలిసిన విద్యార్థులతో సంబంధాలు కొనసా గించాడు. పాక్‌కు చెందిన జైషే మహమ్మద్ ఉగ్ర సంస్థ నుంచి ప్రేరణ పొందిన ఇర్ఫాన్.. ఫరీదాబాద్‌లోని వైద్య విద్యార్థులకు ఉగ్రవాద భావజాలాన్ని నూరిపోసినట్లు తెలుస్తోంది. జైషేకు సంబంధించిన వీడియోలను పదేపదే విద్యార్థు లకు చూపించినట్లు సమాచారం. ఇంటర్నెట్ కాల్స్‌తో అఫ్గానిస్థాన్‌లోని కొంత మందితో సంప్రదింపులు జరిపినట్లు అధికార వర్గాలు తెలిపాయి. ఉగ్రవాద భావజాలాన్ని విద్యార్థుల్లో అణువణువునా నింపినట్లు నిఘా వర్గాలు పేర్కొన్నాయి. డాక్టర్ ముజమ్మిల్, ఉమ ర్‌లు ఈ మిషన్‌లో చురుగ్గా ఉన్నట్లు తెలుస్తోంది. మొత్తం మాడ్యూల్‌ను ఇర్ఫాన్ రూపొందించినట్లు నిఘా వర్గాలు తెలిపాయి. ఈ మాడ్యూల్ బయ టపడిన నేపథ్యంలో భయాందోళనకు గురైన ఉమర్ ఢిల్లీ పేలుడుకు కారణమైనట్లు తెలుస్తోంది. ఉమర్‌కు ఇర్ఫాన్‌తో ప్రత్యక్ష సంబంధాలు ఉన్నట్లు వెల్ల డైంది. ఇక, ఇటీవల అరెస్టయిన డాక్టర్ షాహీన్ ఈ మాడ్యూల్‌కు ఫైనాన్షియర్‌గా ఉన్నట్లు నిఘా వర్గాలు తెలిపాయి.

# మా సోదరుడు అమయాకుడు

## ఎవరో అతడిని ఉగ్రకుట్రలో ఇరికించారు
## డాక్టర్ సయ్యద్ అహ్మద్ మొహియుద్దీన్ సోదరుడి వెల్లడి

హైదరాబాద్, నవంబర్12 (నినాదం): దేశంలో పెను విధ్వంసం సృష్టించేందుకు కుట్ర పన్నారనే ఆరోపణలపై హైదరాబాద్‌కు చెందిన డాక్టర్ సయ్యద్ అహ్మద్ మొహియుద్దీన్‌ను గుజరాత్ యాంటీ టెర్రరిస్ట్ స్క్వాడ్ ఏటీఎస్ పోలీసులు ఆది వారం గుజరాత్‌లోని బనస్కాంత జిల్లాలో అరెస్టు చేసారు. మొహియుద్దీన్ అరెస్టుపై కుటుంబ సభ్యులు స్పందించారు. మొహియుద్దీన్ సోదరుడు ఒమర్ ఫారూఖీ మాట్లాడుతూ.. తన సోదరుడు మంచోడని, ఎవరో కావాలనే కుట్రలో ఇరికిం చారని ఆవేదన వ్యక్తం చేశాడు. తన సోదరుడికి ఉగ్రవాద కార్యకలాపాలతో లింక్స్ ఉన్నట్లు తెలియదని చెప్పాడు. ఒకవేళ తమ సోదరుడు తప్పు చేస్తే కఠినంగా శిక్షించండని ఒమర్ ఫారూఖీ అన్నాడు. చార్మినార్‌లోని రెహామానియా మదర్సాలో మౌలనాగా పనిచేస్తున్న ఒమర్ ఫారూఖీ మాట్లాడుతూ 'మా సోదరుడు మొహి యుద్దీన్ ఎవరో ట్రాప్ చేసి ఈ కుట్రలో ఇరికిం చారు. మా బ్రదర్‌కు ఉగ్రవాద కార్యకలాపాలతో లింక్స్ ఉన్నట్లు మాకు తెలియదు. నవంబర్ 5న బిజినెస్ డీల్ ఉందని చెప్పి ఇంట్లో నుంచి



గుజరాత్ బయల్దేరాడు. 9వ తేదీన ఏటీఎస్ వారు నాకు ఫోన్ చేసి మీ సోదరుడికి ఉగ్రవాదులతో సంబంధాలు ఉన్నాయని, అరెస్ట్ చేశాం అని చెప్పారు. మొహియుద్దీన్ నివాసాన్ని ముట్టొద్దు, 2 రోజుల్లో వచ్చి ఆయన రూమ్‌లో ఉన్న సామగ్రి స్వాధీనం చేసుకుంటాం అని ఏటీఎస్ పోలీస్ చెప్పారు. ఇంటికి ఏటీఎస్ పోలీసులు వచ్చారు, సామాన్లు సీజ్ చేసి తీసుకువెళ్లారు. ఏటీఎస్ అరెస్టు చేసినవారిలో మరో ఇద్దరు ఆజాద్ సులేమాన్ షేక్, మొహమ్మద్ సుహైల్ వారితో మాకు ఎలాంటి లింక్స్ లేవు' అని అన్నాడు. మొహియుద్దీన్ ఆముదం గింజల నుంచి రెసిన్ విషం తయారు చేసినట్లు నిఘా వర్గాల అనుమా నించాయి. అందులో వాస్తవం ఏంటో మాకు తెలియదు. ఈ విషాన్ని మంచినీటి వ్యవస్థ, దేవాలయ ప్రసాద నీటిలో కలపాలని కుట్ర జరిగిందని ఆరోపణలు ఉన్నాయి. పాకిస్తాన్ హ్యాండ్లర్ అబూ ఖదీజా నుంచి టెలిగ్రాంలో ఆదే శాలు అందినట్లు ఏటీఎస్ వారు కనుగొన్నట్లుగా తెలుస్తుంది. మొహియుద్దీన్ ఫోన్లో లొకేషన్ ఆఫ్ చేసి, చాటింగ్ టెలిగ్రామ్ ద్వారా మాత్రమే ఇదం తా చేశాడా అన్నది మాకు తెలియదు. ఇంట్లోనే రెసిన్ తయారీ ల్యాబ్ ఏర్పాటు చేసినట్లు ఏటీఎస్ పోలీస్ తెలిపారు. సీసీటీవీ ఫుటేజీల ఆధారంగా మొయినుద్దీన్ తిరిగిన మార్గాలపై పోలీస్ ఫోకస్ పెట్టారేమో. కేంద్ర ప్రభుత్వం పూర్తి విచారణజర పాలన్నాడు. మొహియుద్దీన్ 2007- 2013 మధ్య చైనాలో మెడిసిన్ చదివాడు. 2021లో వివాహం అయింది. కొంతకాలం అమెరికాలో ఉద్యోగం చేశాడు. రాజేంద్రనగర్ అసద్ మంజిల్, పోర్టఫ్యా కాలనీలో నివాసం ఉంటున్నాం. వీరి స్వస్థలం ఖమ్మం. 20 ఏళ్లుగా కుటుంబం హైదరాబాద్‌లో నివాసం ఉంటోంది.

### పాటల పూదోట - అందెశ్రీ

పుట్టినప్పుడు నువ్వు అనాథవేమో..!
పెరుగుతున్నప్పుడూ నువ్వు అనాథవేమో..!
అమ్మ కడుపులో తొమ్మిది నెలలు ఉండి
భూమిమీద పడ్డప్పుడు నువ్వు అనాథవేమో..!
కానీ నేడు పుడమి తల్లి ఒడిలో ఒదిగిన
నువ్వు
అనాథవు కాదు..
కోట్ల ప్రజలకు ఆప్తుడివి..
కోట్ల గళాల వెలుగై పాడే పాటవి..
నిన్ను తనలో దాచుకున్న పుడమి తల్లి ఎదపై
నీకై పరచిన పుష్పగుచ్ఛాలు చెబుతున్నాయి
అందరమూ నీ వాళ్లమని..!
నివాళులర్పిస్తున్న కవి కులమంతా నీ కులమే
అని..
ఓ కవీ.. ప్రకృతి కవీ.. ప్రజాకవీ.. లోకకవీ..
కీర్తి కిరీటాన్ని తొడిగిన నువ్వు
అజరామరుడివి
అందుకో మా అక్షర నివాళి............

- కందాళ పద్మావతి

# మా బూడిద మాకేనని మాటమార్చిండు

## తిరుపతిపై కోపంతో మా బతుకులు కొడుతుండు

ఒకే కుటుంబాన్ని చూపి ఊరోళ్లంటూ డ్రామాలు
ఎమ్మెల్యే గారు మాబూడిదను వదిలేయండి





గోదావరిఖని, నవంబరు12 (నినాదం): ఎన్నికల సమయంలో మీ ఊరి బూడిద మీకేనని గెలిచాక ఎమ్మెల్యే మాటమార్చిండని ఎన్టీపీసీ బూడిద చెరువుకు భూములిచ్చిన నిర్వాసితులు ఆరోపించారు. అన్నీ కోల్పోయిన మీరే మీ బూడిదను అమ్ముకునేలా చూస్తానని, అవసరం తీరాక బినామీలను పెట్టి ఆయనే అమ్ముకుంటు న్నాడని అక్కడి మహిళలు ప్రశ్నించారు. బుధవారం కుందనపల్లి గ్రామంలో నిర్వాసితులు పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు స్థానిక ఎమ్మెల్యేపై తీవ్ర విమ ర్శలు చేశారు. తమ గ్రామానికి చెందిన ఒక కుటుంబాన్ని తెరపైన చూపుతూ కోట్ల విలువైన మా బూడిదను ఎత్తుకెలుతున్నాడన్నారు. తాము ఊరి వాళ్లమంతా కలిసి అధికారకంగా టెండర్లు వేసుకుని దక్కించుకుంటే తమని బూడిద తియ్యని వ్వటం లేదన్నారు. తన అనుచరులు, పోలీసులను వాడి తమని భయ భ్రాంతులకు గురిచేస్తున్నాడని ఆరోపించారు.

**బూడిద జోలికొస్తే ఎస్సై కేసుల్లో ఇరికిస్తానంటుండు...**

అదేవిధంగా తమ బూడిద తమకే చెందాలని రోడ్డెక్కితే, మా పిల్లల్ని పాత కేసుల్లో ఇరికిస్తానని అంతర్గాం ఎస్సై ఫోన్లు చేసి మరీ బెదిరిస్తున్నాడని ఆరోపించారు. తాము ఈసారి నిలదీసేసరికి ఇంత కాలం కోట్లు గడించిన వాళ్ల బూడిద దొంగలు బయటికొస్తున్నారని తెలిపారు. మా పొట్ట గొట్టి మీరెక్కడ సంపాదిం చుకుంటే ఏట్టి పరిస్థితుల్లో అది సాగనివ్వ మన్నారు. ఊరు మొత్తం ఉప్పెనలా మారుతామని హెచ్చరించారు.

# ఢిల్లీ పేలుడులో కీలక మలుపు

## వెలుగులోకి వచ్చిన సిసి టివి దృశ్యాలు

న్యూఢిల్లీ,నవంబర్12(నినాదం): ఢిల్లీ బాంబ్ పేలుడు యావత్తు దేశాన్ని కలవరపాటుకు గురి చేసింది. ప్రశాంతంగా ఉన్న దేశం ఒక్కసారిగా ఉలిక్కిపడింది. ఎర్రకోట ట్రాఫిక్ సిగ్నల్ దగ్గర కారు బ్లాస్ట్ అయింది. పెద్ద ఎత్తున విస్ఫోటనం జరగడంతో ఒక్కసారిగా ఏం జరిగిందో తెలియక ప్రజలు అయోమయానికి గురయ్యారు. అక్కడి కక్కడే కొందరు ప్రాణాలు కోల్పోగా.. ఇంకొం దరు గాయపడ్డారు. మరికొందరు ప్రాణభయం తో పరుగులు తీశారు. తాజాగా బాంబ్ బ్లాస్ట్‌కు సంబంధించిన సిసి టివి దృశ్యాలు వెలుగులోకి వచ్చాయి. సోమవారం సాయంత్రం 6:50 గంటల ప్రాంతంలో ఎర్రకోట మెట్రో స్టేషన్ గేట్ నెంబర్-1 సమీపంలో ట్రాఫిక్ సిగ్నల్ ఉంది. దీంతో వాహనాలు నెమ్మదిగా కదులుతున్నాయి. ఇందులో హ్యుందాయ్ ఐ20 కారు ఒక్కసారిగా పేలిపోయింది. అధిక తీవ్రతతో కూడిన పేలుడు సంభవించింది. ఇందుకు సంబంధించిన దృశ్యా లు సీసీటీవీ ఫుటేజ్‌లో రికార్డు అయ్యింది. సీసీటీవీ ఫుటేజ్ ఈరోజు వెలుగులోకి వచ్చింది. ఇక ఈ పేలుడులో ఇప్పటి వరకు 12 మంది చనిపోగా.. పలువురు గాయపడ్డారు. ప్రస్తుతం దర్యాప్తు సంస్థలు తీవ్రంగా విచారణ జరుపుతు న్నారు. ఇదిలా ఉంటే ఫరీదాబాద్‌లో అరెస్టైన డాక్టర్ ముజమ్మిల్ నుంచి కీలక విషయాలను రాబట్టాయి.ఎర్రకోట దగ్గర జరిగిన దాడి దీపా వళి నాడు ప్లాన్ చేసినట్లుగా వర్గాలు పేర్కొ



న్నాయి. దీపావళి నాడు రద్దీగా ఉన్న ప్రాం తాల్లో దాడి చేయాలని ప్లాన్ చేశామని.. అనంతరం ఆప్లాన్ రద్దు చేసుకున్నట్లుగా ముజ మ్మిల్ దర్యాప్తు అధికారులకు చెప్పినట్లుగా సమా చారం. ఇక ఈ పలాన్‌ను జనవరి 26, 2026న అమలు చేయాలని ప్రణాళిక వేసుకు న్నామని.. ఇందులో భాగంగానే ఎర్రకోట చుట్టు పక్కల ప్రాంతాలను గుర్తించినట్లుగా ముజమ్మిల్ పోలీసు లకు తెలియజేసినట్లుగా వర్గాలు పేర్కొన్నాయి.

# వరుస దాడులతో ఉక్కిరి బిక్కిరి

## ఒత్తిడి తట్టుకోలేకే ఎర్రకోట వద్ద పేలుళ్లు
## విచారణలో ఆసక్తికర విషయాలు వెల్లడి

న్యూఢిల్లీ,నవంబర్12(నినాదం): ఢిల్లీలోని ఎర్రకోట సమీపంలో జరిగిన పేలుడు ఘటనపై ప్రాథమిక దర్యాప్తులో కీలక అంశాలు వెలుగులోకి వచ్చాయి. ఢిల్లీ-ఎన్సీఆర్, జమ్మూకశ్మీర్ పుల్వామాలోని పలు ప్రాంతాలలో భద్రతా సంస్థలు ఇటీవల దాడులు జరిపి భారీఎత్తున పేలుడు పదార్థాలను పట్టుకున్నాయి. దీంతో ఉగ్రవాదుల్లో ఒత్తిడి మరింత అధికమైంది. ఈ ఒత్తిడిని ఎదుర్కోలేకనే అనుమానితుడు తొందరపడి బ్లాస్టర్ చేశారని అధికారులు వెల్లడించారు. హరియాణాలోని ఫరీదాబాద్‌లో ఈ నెల 9, 10 తేదీల్లో అధికారులు విస్తృతంగా దాడులు నిర్వహించారు. ఈ సోదాల్లో దాదాపు 3000 కిలోల పేలుడు పదార్థాలు, డిటోనేటర్లు, టైమర్లు సహా పలు బాంబు తయారీ సామగ్రినీ స్వాధీనం చేసుకున్నారు అధికారులు. భద్రతా సంస్థలు వాటిని పట్టుకోవడానికి జరిపిన దాడుల కారణంగా భయాందోళన, నిరాశ కారణంగా పేలుడు సంభవించిందని నిఘా వర్గాలు ప్రాథమికంగా అంచనా వేశాయి. ఈ నేపథ్యంలో బాంబును పూర్తిగా తయారు చేయకుండానే పేలుడుకు పాల్పడినట్టు నిర్ధారణ అవుతోంది. అయితే.. ఈ ఘటనలో పేలుడులో వినియోగించిన పదార్థాలేవో ఇంకా గుర్తించలేదని పోలీసులు తెలిపారు. అనుమానిత మాడ్యూళ్లపై నిఘా వర్గాలు దృష్టి సారించి అరెస్ట్ చేయడం వల్ల ఓ పెద్ద పెను ప్రమాదం తప్పిందంటూ అంచనా వేశారు.

# ఆదర్శవంతంగా దానవాయి గూడెం గురుకులం...

## గురుకుల పాఠశాల అభివృద్ధికి 3 కోట్ల 80 లక్షలు మంజూరు

### దానవాయిగూడెం పాఠశాల, కళాశాల భవన మరమ్మతు పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి పొంగులేటి

ఖమ్మం ప్రతినిధి, నవంబర్ 12 (నినాదం): దానవాయి గూడెం గురుకులాన్ని ఆదర్శ వంతంగా తయారు చేస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు.మంత్రి, ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ పరిధి దానవాయిగూ డెంలో టి.జి.ఎస్.డబ్ల్యు.ఆర్. పాఠశాల, జూనియర్ కళాశాల (బాలికలు) భవన మరమ్మతు పనులకు బుధవారం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, పోలీస్ కమిషనర్ సునీల్ దత్ లతో కలిసి శంకుస్థాపన చేశారు.మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ గత సంవత్సరం మున్నేరు నదికి వచ్చిన భారీ వరదల కారణంగా ఈ పాఠశాలలోని విద్యార్థులు బిక్కు బిక్కు మంటూ గడిపారని, అప్పుడు పిల్లలకు ఇచ్చిన మాట మేరకు 3 కోట్ల 80 లక్షల రూపాయలను కేటాయించడం జరిగిందని అన్నారు.లో లెవల్ పాఠశాలకు ఎర్త్ ఫిల్లింగ్ చేయడం, అంతర్గత సిసి రోడ్ల నిర్మాణం, కాంపౌండ్ వాల్ పూర్తి చేయడం, వెయిటింగ్ హాల్, జనరేటర్ ఏర్పాటుకు 3 కోట్ల 80 లక్షల రూపాయలువినియోగించుకోవాలని, యుద్ధ ప్రాతిపదికన కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులు పూర్తి చేయాలని అన్నారు. కాంపౌండ్ లోపల లో లెవెల్ ఉన్న భూమి అయితే ఫిల్లింగ్ పనులు సమాం తరంగా చేపట్టాలని మంత్రి తెలిపారు. క్రీడలను ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని, ఇటీవలే మహిళా క్రికెట్ టీమ్ ప్రపంచ చాంపియన్ గా నిలిచిందని, బాలికలు క్రీడలలో రాణించాలని ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని, దానికి అనుగుణంగా ఇక్కడ అవసరమైన క్రీడా ఇన్ ఫ్రా ఏర్పాటుకు అవసర మైన ప్రతిపాదనలు అందించాలని మంత్రి అన్నారు. బాలికలు కోరితే ఇక్కడ స్థానికంగా క్రికెట్ గ్రౌండ్ ఏర్పాటుకు అవకాశాలు పరిశీలిం చాలని మంత్రి కలెక్టర్ కు సూచిం చారు. ప్రతి ఒక్క రూపాయి బాలికలకు ఉపయోగపడే విధంగా అభివృద్ధి కార్యక్రమాలు డిజైన్



చేసుకోవాలని అన్నారు. పిఎస్ఆర్ ట్రస్ట్ నుంచి పాఠశాలకు గతంలో అవసరమైన ఫర్నిచర్ పంపిణీ చేశామని అన్నారు దానవాయి గూడెం గురుకుల పాఠశాలను ఆదర్శవంతంగా తయారు చేసే బాధ్యత తీసుకుంటామని అన్నారు.పిల్లలు, తల్లిదండ్రుల కష్టాన్ని గమనించి జీవితంలో ఎదగాలని అమ్మ, నాన్న లను బాగా చూసుకోవాలని అన్నారు. ప్రతి బాలిక జీవితంలో ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకొని దాని సాధన దిశగా కృషి చేయాలని మంత్రి సూచించారు.జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ మంత్రి చొరవతో బాలికల గురు కుల పాఠశాలకు నిధులు మంజూ రు అయ్యాయని అన్నారు.ప్రభు త్వం మంజూరు చేసిన నిధులను వినియోగించు కుంటూ ఆదర్శంగా గురుకులం తీర్చిదిద్దాలని అన్నా రు.గురుకులంలో చేపట్టే పనులు పూర్తి స్థాయి నాణ్యతతో ఉండాల ని, ప్రిన్సిపల్ పనులను ఎప్పటిక ప్పుడు పర్యవేక్షించాలని కలెక్టర్



సూచించారు. బాలికల క్రీడలను ప్రోత్సహిస్తూ అవసరమైన వాలీ బాల్ కోర్టు ఏర్పాటుకు ప్రతిపాద నలు సైతం సిద్ధం చేయాలని అన్నారు. ల్యాబ్ పరికరాలు అవస రమైనవి చేపట్టాలని అన్నా రు.ఖమ్మం పోలీస్ కమీషనర్ సునీల్ దత్ మాట్లాడుతూ గురు కుల పాఠశాలలను ఉన్నతాధి కారులు రెగ్యులర్ గా తనిఖీ చేస్తూ పిల్లలకు అందించే ఆహారం నాణ్యతను పరిశీలించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, జిల్లా పౌరసరఫరాల అధికారి చందన్ కుమార్, జిల్లా వ్యవసాయ అధికా రి పుల్లయ్య, జిల్లా సహకార అధికా రి గంగాధర్, జిల్లా ఉద్యానవన అధికారి మధుసూ దన్, ఇర్రిగేషన్ ఎస్ఇ వెంకటేశ్వర్లు, ఆర్ అండ్ బి ఎస్ఇ యాకోబ్, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, కళాశాల ప్రిన్సిపాల్ విజయ దుర్గ, విద్యాశాఖ ఇఇ బుగ్గయ్య, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతి నిధులు తదితరులు పాల్గొన్నారు.

# బాబు నాయక్‌కు ప్రాణహాని జరిగితే
# పోలీసులే బాధ్యత వహించాలి

## అధికార పార్టీకి వత్తాసు పలుకుతున్న పోలీసులపై చర్యలు తీసుకోవాలి

### మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి

వనపర్తి ప్రతినిధి, నవంబర్ 12(నినాదం) కొల్లాపూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఆగడాలు మితిపోరుతున్నా యని, పోలీస్ అధికారులు కూడాఅధికార పార్టీకి వత్తాసు పలుకుతూ బీఆర్ఎస్ నాయకులను, కార్యకర్తలనువేధిస్తున్నారని కొల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డిమండిపడ్డారు. బుధవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని మాజీ మంత్రిసింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి నివాసంలో ఆయన విలేకరుల



సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా తెల్లరాళ్ళపల్లి తాండలో బాబు నాయక్ కుటుంబంపై జరిగిన దాడినిఆయన తీవ్రంగా ఖండించారు. జిల్లా ఎస్పీని కలసి పానగల్ ఎస్ ఐ శ్రీనివాస్ పైచర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాబునాయక్ ఆత్మహత్య ప్రయత్నం చేసుకున్నారని, వనపర్తి ప్రభుత్వ ఆసుపత్రిలోచికిత్స పొందుతున్నారని చెప్పారు. వారికి ఏమైనా జరిగితే ప్రభుత్వం బాధ్యతవహించాలని అన్నారు.కొల్లాపూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు ఎద్దేచ్ఛగా ఇసుక అక్రమ రవాణా చేస్తున్నారని, వారిపైచట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో మాజీ ఎంపిపిశ్రీధర్ రెడ్డి,జిల్లా ఎస్.టి.సెల్ అధ్యక్షులు చంద్రశేఖర్ నాయక్, జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్, మండల అధ్యక్షులు వీర సాగర్, కో-కన్వీనర్తిలక్ గౌడ్, సుధాకర్ యాదవ్, రాజేశ్వర్ రెడ్డి తదితరులు ఉన్నారు

# నల్లగొండ భూ బాధితులతో కలిసి సీఎం ఇంటిని ముట్టడిస్తాం

## జాగృతి అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

నల్లగొండ ప్రతినిధి నవంబర్12(నినాదం) నల్లగొండ జి ల్లా కిష్టరాయినిపల్లె, నెల్లికల్ ప్రాం తాల్లో భూసేకరణ చేసిన 17 ఏళు అవుతోందని, భూమి ఇచ్చిన వారి పరిస్థితి దయనీయంగా ఉందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవిత ధ్వజమెత్తారు. బుధవారం నల్లగొండలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నిర్వాసితుల బాధ వర్ణనాతీ తంగా ఉంది. ఏడ్చేందుకు కన్నీళ్లు కూడా లేనంత దయనీయంగా ఉంది వాళ్ల పరిస్థితి.నల్గొండ జిల్లా అంటేనే ఎంతో చరిత్ర కలిగిన జిల్లా, రాజ్యాలు, ప్రజా ఉ ద్యమాలు, విప్లవాత్మక ఆలోచనలు కలిగిన ప్రాంతం. ఉమ్మడి నల్గొండ జిల్లా అంటే ఒకప్పుడు బౌద్ధం, జై నం తో పాటు అద్భుతమైన ఆలోచ న సరళి కలిగిన జిల్లా. ఉమ్మడి రా ష్ట్రంలో మా ఇక్కడి చరిత్రను గుంటూరుకు తీసుకెళ్లారు. ఉద్యమం స మయంలో దీనిపై మేము పోరాటం చేశాం. నాగార్జున కొండ వద్ద ఉన్న స్థూపా న్ని కూడా గుంటూరు కు తీసుకెళ్లా రు. పానగళ్ లో ఉన్న ఎన్నో విగ్రహా లను అక్కడకు తీసుకెళ్లారు. తెలం గాణ వచ్చాక కూడా అవన్నీ రిటర్న్ రాలే. జాగృతి ఆధ్వర్యంలో తె లం గాణ చరిత్ర కాపాడుకునే ప్రయత్నం జరుగుతుంది. మేము ఇక్కడి చరి త్ర తెలుసుకునే క్రమంలో 60 వేల ఏళ్ల చరిత్ర ఈ ప్రాంతానికి ఉందని తెలిసింది. పచ్చల, ఛాయ సోమే శ్వరం ఆలయాలు ఇక్కడ ఉన్నా యి. ఇంకో పక్క సాయుధ రైతాంగ పోరాటం జరిగింది. సాయుధ రై తాంగ పోరాటం చేయని ఇళ్లు ఇక్క డ లేదు.ఆనాటి ఉద్యమ కారులు మల్లు స్వరాజ్యం ఇటీవలే మనం కోల్పోయాం. కానీ ఇప్పటికీ కూడా జిల్లాలో అదే చైతన్యం ఉంది. ఆలో చనపరులు, చైతన్య వంతులు కలి గిన జిల్లా ఇది. తెలంగాణ ఉద్యమ సమయంలో ప్రతి నియోజకవ ర్గం లో అన్ని ప్రాంతాలు తిరిగాను. ప్రతి మండల కేంద్రంలో బతుకమ్మ ఎత్తుకొని నేను తిరిగాను. అలాంటి ఈ జిల్లాకు ఇ ప్పుడు జాగృతి జనం బాట కార్య క్ర మంలో భాగంగా వచ్చాను.నేను ఇక్కడకు ఎందుకు వచ్చానో ఈ జిల్లా ప్రజలకు చెప్పాల్సిన బా ధ్యత నాపై ఉంది. నీళు, నిధులు, నియామాకాలు అనే నినాదంతో తెలంగాణ



తెచ్చుకున్నాం. గత ప దే ళ్లలో చాలా విజయాలు సాధించాం. కానీ ఇంకా సాధించాల్సింది చాలా ఉంది. తెలంగాణ వచ్చాక మన నీ ళ్లు మనకు వస్తాయని అందరం అ నుకున్నాం. కానీ నల్గొండ జిల్లాకు కృష్ణా నీళ్లు పూర్తి స్థాయిలో వచ్చా యో లేదో అందరం ఆలోచించాలి.మాధవ రెడ్డి ప్రాజెక్ట్, కృష్ణా, మూసీ, దిండి, ఎస్ఎల్బీసీ ప్రాజెక్ట్ లతో జిల్లాకు నీళ్లు రావాలి. మూడున్నర లక్షలు , అదే విధంగా ఎస్సారెస్పీ తో కొంత కాళేశ్వరం, దేవాదుల ద్వా రా కొంత నీళ్లు రావాలి. కానీ జిల్లా కు నీళ్లు అంటే కృష్ణానది మీదనే ఎ క్కువ ఆధారపడాల్సిన పరిస్థితి.మరి బీఆర్ఎస్ పదేళ్లు, కాంగ్రెస్ రెం డేళ్లు పన్నెండేళ్లలో కృష్ణానది నీళ్లు తెచ్చుకున్నామా ఆలోచన పరులు ఆలోచించాలి.నాగార్జున సాగర్ డ్యామ్ ఇక్కడే కనబడుతుంది. కానీ చుట్టు ఉన్న ఐదు మండలాలకు నీళ్లు రావు.నెల్లికల్లు ప్రాజెక్ట్ పూర్తైతే 5 మండ లాలకు నీళ్లు వస్తాయి. కానీ ఇప్పటి వరకు ఎవరు పూర్తి చేయలేదు. బీఆర్ఎస్ ను ఇదే అంశంలో విమ ర్శించి కాంగ్రెస్ అధికారంలోకి వ చ్చింది. మరి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండేళ్లైనా ఎందుకు పనులు చేయటం లేదు.బీఆర్ఎస్ ఉన్నా, కాంగ్రెస్ ఉన్నా సరే సమస్యలు మాత్రం అలాగే ఉ న్నాయి. అందుకే ప్రభుత్వాన్ని అ డి గే వాళ్లు ఉండాలి. వారిపై ఒత్తిడి పె ట్టినప్పుడే పనులు అవుతాయి. ఇక్కడి సుంకిశాలను హైదరాబాద్ నీటి అవసరాలకు సెకండ్ అల్టర్ నే ట్ అని గతంలో కేటీఆర్ ప్రా రంభించారు. ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత రిటైనింగ్ వాల్ కొట్టుకు పో యిన పరిస్థితి. కనీసం ఆ విషయా న్నిబయటకు కూడా చెప్పలేదు.ఎంప్లాయిస్ తీసిన వీడియో ద్వారా ఆ విషయం బయటకు తెలిసింది.ఆగమేఘాల మీద అధికారు లను తీసేశారు. ఎంక్వైరీ వేశామ న్నారు. విచారణ కమిటీ కాంట్రాక్ట్ సంస్థను బ్లాక్ లిస్ట్ లో పెట్టాలని సూచించింది. కానీ కాంట్రాక్టర్ ను ఏ మీ చేయలే. మంత్రులు ఉత్తమ్ కు మార్ రెడ్డి, వెంకట్ రెడ్డి ఒక్క మాట అనలే. ఇక మేఘాతో సీఎం ఫెవికల్ బంధం తెలిసింది. ఆయన ఒక్క మాట మాట్లాడలేదు. ఇలాగే ఎన్ని ఏళ్లు పనులు చేసుకుంటూ పోతా రు.

యాదాద్రి పవర్ ప్లాంట్‌లో ఐదు యూనిట్లు నడవాలి. అం దుకు అనేక మార్గాల్లో పోరాటం చేయాల్సి ఉంటుంది. బీసీలకు 42 శాతం స్థానిక సంస్థల్లోనే కాదు చట్ట సభల్లోనూ రిజర్వేషన్లు రావాలి.ఎస్సీ, ఎస్టీ లకు రాజ్యాంగ బద్ధ రక్ష ణ ఉండటంతో కొంతమంది ఎమ్మె ల్యేలు, ఎంపీలు అవుతున్నారు.లేదంటే కొత్త నాయకత్వం రావటం కష్టం. కొత్త వాళ్లు రావాలంటే స్టూ డెంట్ యూనియన్ ఎన్నికలు ఉండాలి. కొత్త నాయకత్వం లేకపో వ టంతో ఇప్పుడున్న నాయకుల వారసులు, బంధువులే రాజకీయాల్లో కి వస్తున్నారు. నియోజికవర్గాల పు నర్విభజన అయితే రాష్ట్రంలో 65 నుంచి 69 మంది ఆడబిడ్డలు చట్ట సభల్లోకి వస్తారు. గతంలో మేము లీడర్ అనే ప్రొగ్రామ్ చేశాం. ఇప్పుడు కూడా నాయకత్వా నికి సంబం ధించి ఆడబిడ్డలకు ట్రైయినింగ్ ఇ స్తాం.జిల్లాల్లో నాయకులను తయా రు.ప్రజా సమస్యలు ప్రభుత్వం దృష్టికి తేవటమే మా లక్ష్యం. ప్రాజెక్ట్ ల వ ద్ద నిర్వాసితుల పరిస్థితి దయనీ యంగా ఉంది. మీ ఉమ్మడి జిల్లా మంత్రులు ప్రజల వద్దకు వెళ్లి వారి దుఖాన్ని చూడాలని కోరుతున్నా.

తప్పు బీఆర్ఎస్ చేసినా, కాంగ్రెస్ చేసినా తప్పు తప్పే. బీఆర్ఎస్ త ప్పు చేస్తేనే కాంగ్రెస్ ను గెలిపించా రు. మీరు తప్పు చేస్తే వేరే వాళ్లను గెలిపిస్తారు. అందుకే ప్రభుత్వం తక్ష ణం ప్రజా సమస్యలపై స్పందిం చా లి. జూబ్లీహిల్స్ ఎన్నికలు రెఫరెం డం అని సీఎం చెప్పుకున్నారుఈ ప్రాంతంలో చాలా సమస్యలు మా దృష్టి వచ్చాయి.వాటి పరిష్కారం కోసం మా నా య కులంతా పనిచేస్తాం. ఇక పత్తి రైతు పరిస్థితి దయనీయంగా ఉంది. సీనియర్ జర్నలిస్ట్, తెలంగాణ జా గృతి నాయకులు సయ్యద్ ఇస్మా యిల్, నవీన్ తదితరులు ఆమె తో ఉన్నారు.

# నాణ్యతలో రాజీ లేదు... తేడా వస్తే ఉపేక్షించేది లేదు

నాయక్ లతో కలిసి మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ అమ్మవార్లను, దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం శ్రీ సమ్మక్క సారలమ్మ దేవాలయం అభివృద్ధి పనులను మంత్రులు క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. అనంతరం మంత్రులు మేడారం హరిత కాకతీయ హోటల్ లో మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ లతో కలసి సంబంధిత శాఖల ఉన్నత స్థాయి అధికారులు, గుత్తేదార్లతో మేడారం జాతర అభివృద్ధి పనుల పురోగతి, మాస్టర్ ప్లాన్ రూపకల్పన పై కూలంకషంగా సమీక్షించి సమర్ధవంతంగా నిర్వహించుటకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ మేడారంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులపై, ప్రాకారం లోపల,సివిల్ పనులు, గద్దెల ఎత్తు పెంచడం, నిర్మాణం , ప్రధాన ద్వారాలు, ఆర్చ్, 4 వాచ్ టవర్లు, ప్రాకారనికి చుట్టూ సిసి రోడ్డు పనులను సమాంతరంగా చేపట్టి నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలన్నారు. దీనికితోడుగా గ్రీనరీ, ప్లాంటేషన్ చేయాలన్నారు. కావలసిన గ్రానైట్ వేగవంతంగా తెప్పించుకోవాలని అన్నారు. మెన్ మెటీరియల్ పెంచి 24 గంటలు పనులు జరగాలన్నారు. మేడారం లో రోడ్డు నిర్మాణ పనులు డివైడర్లు, ప్లాంటేషన్ తో సహా నెల రోజుల్లో పూర్తి కావాలి. మాస్టర్ ప్లాన్ లో భాగంగా మొదటి విడతలో క్యూ లైన్ షేడ్స్, 4 రోడ్డు లైన్ల విస్తరణ, టెంపర్ అభివృద్ధి, గద్దెల వద్ద భక్తుల కెపాసిటీ 3 వేల నుండి 10 వేలకు పెంచనున్నట్లు తెలిపారు. 19 ఎకరాలు భూ సేకరణ ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ముఖ్యమంత్రి కోరిన విధంగా జంపన్నవాగు పై చెక్ డ్యామ్ ల ఏర్పాటుకు ఇరిగేషన్ అధికారులు తక్షణమే ప్రతిపాదనలు రూపొందించాలన్నారు. శాశ్వత బస్టేషన్ ఏర్పాటుకు ప్రతిపాదించాలని, పర్యాటక శాఖ ద్వారా జంపన్నవాగు అభివృద్ధి, సుందరికరణ ప్రతిపాదనలు సిద్ధం చెయాలన్నారు. పశు సంవర్ధక శాఖ ద్వారా 4 అధునాతన పశు వధశాలల ఏర్పాటు చేయాలని తెలిపారు. మేడారం చుట్టుప్రక్కల రహదారులకు మరమ్మతులు చేయాలి. మేడారం కు వచ్చే ప్రధాన రహదారిలో ఎలాంటి అడ్డంకులు ఉండకుండా ప్రధాన రహదారిలో అక్కడక్కడ మిగిలి ఉన్న పనులతో పాటు మల్లంపల్లి బ్రిడ్జి, కటాక్షపూర్ బ్రిడ్జి పై ప్రత్యేక శ్రద్ధ చూపి డిసెంబర్ 15 లోగా పూర్తి కావాలని నేషనల్ హై వే అధికారులను ఆదేశించారు. అభివృద్ధి పనుల ప్రగతిని పరిశీలించేందుకు ఈ నెల 22 న వస్తామని, నిర్దేశిత ఆయా పనులు పూర్తి కావాలని అన్నారు. నాణ్యతతో రాజీపడేది లేదని, తేడా వస్తే ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో చీఫ్ మినిస్టర్ ప్రిన్సిపల్ సెక్రెటరీ కేవస్ శ్రీనివాసరాజు,దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్యర్, దేవాదాయ శాఖ కమిషనర్ ఎస్.హారీష్, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఎస్ పి శబరిష్, డి ఎఫ్ ఓ రాహూల్ కిషన్ జాదవ్, అదనపు కలెక్టర్లు (రెవెన్యూ) సి హెచ్ మహేందర్ జి, (స్థానిక సంస్థలు) సంపత్ రావు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, ఆర్ అండ్ బి, పి ఆర్ ఈ ఎన్ సి, ఆర్డీఓ వెంకటేష్, ప్రజా ప్రతినిధులు, పూజారులు, జిల్లా అధికారులు, ఆర్కిటెక్చర్, గుత్తేదారులు, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.ముఖ్యమంత్రి ఆలోచనలకు అనుగుణంగా...

ముఖ్యమంత్రి ఆలోచనలకు అనుగుణంగా మేడారంలో జరుగుతున్న అభివృద్ధి పనులను జాతరకు పక్షం రోజుల ముందుగానే అన్ని పనులను పూర్తి చేస్తామని, గిరిజన పూజార్ల సూచన మేరకే పునరుద్ధరణ పనులు చేపడుతున్నామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మేడారంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముందస్తు మొక్కులు చెల్లించుకునే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పనులను పూర్తి చేస్తామని అన్నారు. వచ్చే రెండు వందల సంవత్సరాల కాలం పాటు శాశ్వతంగా నిలిచిపోయే విధంగా అభివృద్ధి పనులను చేపట్టడం జరుగుతుందని, 25 రోజుల క్రితం పనులు ప్రారంభం కాగా ఆయా పనులు వేగవంతంగా జరుగుతున్నాయని స్పష్టం చేశారు. ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసుకుని అభివృద్ధి పనులను చేపట్టడం జరిగిందని, భవిష్యత్ లో 10 కోట్ల మంది భక్తులకు సరిపోయే విధంగా అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నా మని తెలిపారు. మేడారంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్ర మాలు, మేడారం మాస్టర్ ప్లాన్ పై త్వరలో ముఖ్యమంత్రి సమక్షంలో సమీక్ష సమావేశం నిర్వహించడం జరుగుతుం దని, ఎంత డబ్బు ఖర్చు అయినా అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగిస్తూనే పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. గిరిజనుల సాంప్రదాయాలకు అనుగుణంగా అమ్మవార్ల గద్దెల ప్రాంతాన్ని తీర్చిదిద్దుతామని, అన్ని పనులను పూర్తి చేసి రానున్న మేడారం మహా జాతరను విజయవంతం చేస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు అభివృద్ధి కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతున్నాయని, గతంలో జరగని అభివృద్ధి కార్యక్రమాలను నేటి ప్రజా ప్రభుత్వం చేస్తున్నదని వివరించారు. చరిత్రలో నిలిచిపోయే విధంగా అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని, రాష్ట్ర పండుగగా గుర్తించిన మేడారం సమ్మక్క సారలమ్మ జాతరను జాతీయ పండుగ గుర్తించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. అభివృద్ధి కార్యక్రమాలను సంబంధిత అధికారులు నిర్లక్ష్యం చేయకుండా నిర్దేశించిన సమయంలో సమన్వయంతో పూర్తి చేయాలని సూచించారు. రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి ఏ. లక్ష్మణ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమ్మ వాళ్ళను దర్శించుకుని అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారని అన్నారు. చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని ఆయన కోరారు. రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ, గ్రామీణ అభివృద్ధి గ్రామీణ నీటి సరఫరా మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క మాట్లాడుతూ దేవుళ్ళ ప్రాంతాలలో గిరిజనుల సాంప్రదాయ పద్ధతి ప్రకారమే గద్దెల పునరుద్ధరణ పనులు కొనసాగుతున్నాయని, గిరిజనుల అస్తిత్వం, ఆత్మగౌరవానికి విలువలు ఇస్తూనే పనులు చేపడుతున్నట్లు , మరో వారం రోజుల్లో గా గద్దెల ప్రాంతం ఒక రూపానికి వస్తుందని వివరించారు. భక్తులు విశ్వాసం నమ్మకంతో అమ్మవార్లను దర్శించుకోవడానికి వస్తున్నారని, వారి విశ్వాసం దెబ్బ తినకుండా ఆదివాసీల అస్తిత్వం కాపాడుకుంటూ పనులు పూర్తి చేస్తామని అన్నారు. మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ మాట్లాడుతూ అభివృద్ధి పనులను ప్రణాళికాబద్ధంగా చేపట్టి అనుకున్న సమయంలోగా పూర్తి చేయాలన్నారు. ముఖ్యంగా ట్రాఫిక్ నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు.

# తెలుగుపై ఆంగ్లభాషా ప్రభావం-ఫలితాలు

**తెలుగు భాషా చరిత్రను ఒకసారి పరిశీలించినట్లయితే తెలుగు భాషపై సంస్కృత, ప్రాకృత, ఉర్దూ, ఇంగ్లీషు భాషల ప్రభావం ఉన్నట్లు తెలుస్తుంది. ఆయా కాలాల్లో ఈ భాషల నుంచి మనం ఎన్నో పదాలు, సమాసాలు, ప్రత్యయాలు, వాక్యనిర్మాణాలు తెలుగులోకి తెచ్చుకున్నాం. ఇటీవల కాలంలో ఇంగ్లీషు నుంచి కూడా అనేక పదాలను ఆదానం చేసుకుంటున్నాం. అయితే, నేడు ఇలా ఆంగ్లభాషా పదాలను ఆదానం చేసుకోవడం వల్ల తెలుగు భాషకు నష్టం జరుగుతున్నదనీ, తెలుగుదనం నశించిపోతున్నదనీ, తెలుగు భాషే నశించిపోయే ప్రమాదం ఉన్నదనీ కొందరు సభలలోనూ, పత్రికలలోనూ, వ్యాసాలలోనూ పదే పదే తమ బాధను వ్యక్తం చేస్తున్నారు. వీళ్ళు అనేది నిజమేనా? వీళ్ళన్నట్లు తెలుగు భాషకు ఆంగ్ల భాషా ప్రభావం వల్ల ముప్పు రానుందా? తెలుగు భాష నష్టపోవడానికి అసలు కారణాలు ఏమిటి? అసలు కారకులు ఎవరు? ఈ ప్రశ్నలకు జవాబులు వెతకడమే ఈ వ్యాసం లక్ష్యం. ఆంగ్ల భాషవల్ల తెలుగుకు రానున్న ప్రమాదాన్ని అంచనావేసే ముందు ఒకసారి మళ్ళీ తెలుగు భాషా చరిత్రలోకి వెళ్దాం...**

## తెలుగుపై సంస్కృత, ప్రాకృత భాషల ప్రభావం...

శాతవాహన రాజుల కాలం నుండీ కాకతీయ రాజుల వరకు సంస్కృత, ప్రాకృత భాషల నుంచి వేలకొద్దీ పదాలను ఆదానం చేసుకున్నాం. (ఇలా ఆదానం చేసుకున్న పదాలు ఏవి సంస్కృత పదాలో, ఏవి ప్రాకృత పదాలో, ఏవి తెలుగు పదాలో గుర్తించలేనంతగా తెలుగు పదాల్లో కలిసిపోయాయి). సంస్కృత పదాలతో పాటు, 19 సంస్కృత వర్ణాలను (Phonemes) కూడా మన భాషలోకి తెచ్చుకున్నాం. 'అస్మదాదులు' లాంటి వాటిలో అస్మత్, భవత్ వంటి సంస్కృత సర్వనామాలను తెలుగు పదాలతో కలిపి వాడాం. సంస్కృత, తెలుగు పదాలను కలిపి మణిప్రవాళ శైలిని సృష్టించుకున్నాం. సంస్కృత వృత్తాలను తెలుగులోకి ప్రవేశ పెట్టుకున్నాం. సంస్కృత కావ్యాలనూ, అలంకారశాస్త్ర గ్రంథాలనూ తెలుగులోకి అనువదించుకున్నాం. తెలుగు వ్యాకరణాన్ని సంస్కృతంలో రాసుకున్నాం. సంస్కృత వ్యాకరణాలను అనుసరించి తెలుగు భాషకు వ్యాకరణాలు రాసుకున్నాం. సంస్కృత వ్యాకరణాలను అనుసరించే క్రమంలో కొన్నిసార్లు తెలుగు భాషను వక్రీకరించాం. (ఉదా: బాల వ్యాకరణంలో చిన్నయసూరి సంస్కృతంలోని 'చోరాత్ భయం' అనే కారకాన్ని అనుసరించి తెలుగులో 'దొంగ వలన భయం' అని రాశారు. తెలుగువారెవరూ 'దొంగ వలన భయం' అని అనరు. 'వాడు పిల్లికి కూడా భయపడతాడు' అని అంటారుగాని వాడు పిల్లి వలన భయపడతాడు అని ఎవరూ అనరు). ఈ వక్రీకరించుకున్న భాషనే ఇప్పటికీ విద్యార్థులకు బోధిస్తున్నాం. ఇంత జరిగినా సంస్కృత, ప్రాకృత భాషలవల్ల తెలుగు భాష పరిపుష్టమైందే కానీ భ్రష్టం కాలేదని భావిస్తూ వచ్చాం.

## తెలుగుపై ఉర్దూ, అరబ్బీ, ఫారసీ భాషల ప్రభావం...

అలాగే, మహమ్మదీయ రాజుల కాలంలో ఉర్దూ. అరబ్బీ, ఫారసీ భాషల నుంచి కూడా మనం ఎన్నో పదాలనూ, పదబంధాలనూ, నుడికారాలనూ స్వీకరించాం. ఒకటి రెండు ప్రత్యయాలను కూడా ఆ భాషల నుంచి తీసుకున్నాం. ఉదాహరణకు, జమీందారులోని – దార్ అనే ప్రత్యయాన్ని తీసుకొని తెలుగులో కొనుగొలుదారు, అమ్మకందారు, వినియోగదారు, తిరుగుబాటుదారు, లబ్ధిదారు, చొరబాటుదారు లాంటి పదాలను కల్పించుకున్నాం. కరారునామాలోని నామా ప్రత్యయాన్ని గ్రహించి 'వీలునామా' సృష్టించుకున్నాం (స్వరాజ్యలక్ష్మి 1989: 334). తెలుగు పదాలతో ఉర్దూ, అరబ్బీ, ఫారసీ పదాలను కలిపి "దమాక్ ఖరాబ్ అయిందా?" "నల్లా బంద్చెయ్యి" లాంటి వాక్యాలను వాడుతున్నాం. ఈ వాక్యాల్లోని రెండు పదాలు అన్యదేశ్యాలే. ఒక పదమే తెలుగు అయినా ఇవి తెలుగు వాక్యాలేగానీ ఉర్దూ వాక్యాలు కావు. ఈ భాషల ప్రభావంవల్ల తెలుగు భాష బలపడిందేగాని బలహీనం కాలేదని భావిస్తూ వచ్చాం.

## తెలుగుపై ఆంగ్ల భాషా ప్రభావం...

బ్రీటీషు పాలకుల కాలం నుండి ఇప్పటికీ మనం నిత్యం ఎన్నో పదాలను ఇంగ్లీషు నుండి తెలుగులోకి తెచ్చుకుంటున్నాం. రెడ్ హాండెడ్‌గా పట్టుకొను, రెడ్ అలర్ట్ ప్రకటించు, బ్లాక్ మెయిల్ చేయు, బ్లాక్ లిస్టులో పెట్టు, క్లీన్ చిట్ ఇచ్చు, హాట్ కేక్ లా అమ్ముడుపోవు లాంటి ఆంగ్ల నుడికారాలను తెలుగులో వాడుతున్నాం. నగ్నసత్యం, శ్వేతపత్రం, కంటితుడుపు చర్య, పచ్చజండా ఊపు, కుంటిసాకులు చెప్పు, మొసలి కన్నీరు కార్చు, బాల్చీతన్నివేయు మొదలైన ఆంగ్ల నుడికారాల అనువాదాలను ఉపయోగిస్తున్నాం. విరామ చిహ్నాలను కూడా ఆంగ్లం నుంచి మన భాషలోకి తెచ్చుకొని మన భాషకు స్పష్టతను చేకూర్చుకున్నాం. తెలుగు పదాలతో ఇంగ్లీషు పదాలను కలిపి వాక్యాలను నిర్మిస్తున్నాం. తెలుగువ్యాకరణాలను ఆంగ్లంలో రాసుకున్నాం. ఆంగ్ల వ్యాకరణాల పద్ధతిలో తెలుగు వ్యాకరణాలు రాసుకున్నాం. రాసుకుంటున్నాం. తెలుగు వాక్యాన్ని ఆంగ్ల భాషా పద్ధతిలోనే విశ్లేషించుకుంటున్నాం. ఆంగ్ల భాషా చరిత్ర పద్ధతిలోనే తెలుగు భాషా చరిత్రను నిర్మించుకున్నాం. ఆంగ్ల వచనాన్ని అనుసరించి తెలుగు వచనాన్ని పదును పెట్టుకున్నాం. వీటన్నింటివల్ల తెలుగు భాషా వ్యక్తీకరణ సామర్థ్యం ఇనుమడించిందేగాని తగ్గలేదు. ఇతర భాషాపదాలను విరివిగా వాడటంవల్ల తెలుగు భాష నశించిపోయేటట్లయితే ఈ పాటికి తెలుగు భాష ఎప్పుడో నశించిపోవాలి. అలా జరగలేదు సరికదా ఇతర భాషల ప్రభావంవల్లనే తెలుగు భాష సుసంపన్నమైంది. సంస్కృత, ప్రాకృత, ఉర్దూ, ఆంగ్ల పదాలులేని తెలుగు భాషను ఊహించండి. మన తెలుగు భాష స్థాయి ఏమిటో తెలుస్తుంది. ఇతర భాషల నుంచి ఆదానం చేసుకున్న పదాలు ఇక ఎంత మాత్రం ఆ మూల భాషా పదాలు కావు. అవి మన సొంతం. ఆదాన పదాలు మన భాషలో చేరిన కొత్తలో అవి పరభాషా పదాలనిపించినా కొన్ని వందల ఏళ్ళ తరువాత అవి వాడుకలో అరిగిపోయి, నలిగిపోయి అవి మన భాషా పదాల్లాగే అనిపిస్తాయి. అవి ఏ భాషా పదాలో గుర్తించిడం కొన్నిసార్లు భాషావేత్తలకు కూడా సాధ్యం కాకపోవచ్చు. ఇక సాధారణ వ్యవహర్తలు వాటిని అస్సలు గుర్తించలేరు. వాటిని గుర్తించాల్సిన అవసరమూ వారికి లేదు. ఇతర భాషల నుంచి ఆదానం చేసుకున్న పదాలయినా, మనం సృష్టించిన పదాలయినా మన భాషలో నిలిచిపోతాయన్న గ్యారంటీలేదు. సాధారణంగా, ఏ పదాలయితే ఉచ్చారణ సౌలభ్యం కలిగి ఉంటాయో, ఏవైతే సంక్షిప్తంగా ఉంటాయో అవి నిలుస్తాయి అవి ఏ భాషా పదాలయినా. (ఉదాహరణకు, ఉర్దూ పదాలు: జమ, దఫా, కబ్జా, ఖాతా, హోదా, గూండా, అర్జీ, గస్తీ, కుస్తీ, బస్తీ, కూపీ, మాఫీ, హామీ, లాఠీ, బాకీ, పేచీ, రద్దు, బంద్, జప్తు, షురూ మొదలైనవి. ఆంగ్లపదాలు: కోర్టు, కోచ్, రౌడీ, ర్యాలీ, జడ్జీ, ఫీజు, టైం, కారు, లారీ, బస్సు, రోడ్డు, లైటు మొదలైనవి.) అచ్చ తెలుగు కవులు సృష్టించిన పదాలూ, సమాసాలూ అడ్రసు లేకుండా పోయాయి. ఆధునికులు సృష్టించిన "రక్షకభట నిలయం" పోలీస్ స్టేషన్ బోర్డులకే పరిమితమైంది. ధూమశకటం అనే పదం ఎక్కడా కనపడ్డం లేదు. వినపడ్డం లేదు. అలాగని మనం నూతన పదాలను సృష్టించడం మానుకోనక్కరలేదు. మన ప్రయత్నం మనం తప్పకుండా చెయ్యాలి. ఈ సందర్భంలో జార్జ్ కోస్టిక్ (Djordje Kostic) అనే భాషావేత్త అన్న మాటలు గుర్తుంచుకోదగ్గవి" On the one hand, it is essential to enrich and perfect one's mother tongue in order to modernize it and to preserve its core, its very nature. But at the same time it is also essential not to imprison it, or to alienate it from other languages and thereby build a wall around it. (krisnamurti 1984:1) అన్న మాటలు మనకు కర్తవ్యాన్ని నిర్దేశిస్తున్నాయి.

"పరిపాలనలోనూ న్యాయస్థానాల్లోనూ తెలుగును ప్రవేశ పెట్టాలంటే ద్విభాషా శైలి వాడటం మొదటిమెట్టు. అంటే ఇంగ్లీషు మాటలు, పదబంధాలు అవసరమైన చోట కలిపి తెలుగు వాక్యాల్లో మాట్లాడటం. క్రమంగా తెలుగులో ఆలోచించి రాయటం సాధ్యపడ్డప్పుడు అన్యదేశ్యాల స్థానంలో దేశ్య శబ్దాలు వస్తాయిబీ లేదా అన్యదేశ్యాలు మన భాషలో కలిసిపో తాయి" అన్న భద్రిరాజు కృష్ణమూర్తి (మే 1995: 9) గారి మాటలు ఈ సందర్భంలో గుర్తించుకోదగినవి. ఆంగ్ల భాషా పదాలకు సమా నార్థకాలు మన భాషలో ఉన్నప్పటికీ వాటిని వాడకుండా ఆంగ్ల పదాలను వాడడం వల్ల మన భాషా పదాలు నశిస్తాయి. నిజమే. కాని, కొన్నిసార్లు ఆదానపదం, తెలు గుపదం రెండూ వాడుకలో నిలిచిపోవచ్చు అర్థచ్ఛాయ లతోనూ, సమా నార్థంలోనూ. ఆదానపదాలు కొన్నిసార్లు సభ్యోక్తులుగా ఉప యోగపడతాయి. ఉదాహరణకు, ఒకప్పుడు 'ఉచ్చ' అనడం కంటే మూత్రం అనడం సభ్యత. ఇప్పుడు మూత్రం అనడం కంటే పాస్ అనడం సభ్యత. ఆదానపదాల వల్ల పర్యాయ పదాల సంఖ్య పెరిగి అవి భాషలో శైలీభేదాలు ఏర్పడడానికి ఉప యోగపడతాయి. కాబట్టి ఆదానపదాలకు(loan words) కూడా కొన్ని ప్రత్యే క ప్రయోజనాలు ఉన్నాయి.

ఆంగ్ల పదాలను ఆదానం చేసుకోవడం వల్ల ఎన్నో తెలుగుపదాలు వాడుకలోంచి పోయాయి. వాస్తవమే. కానీ, ఇది మన భాషకు కొత్తమీ కాదు. సంస్కృత భాషా ప్రభావం వల్ల మన తెలుగుపదాలు ఎన్నో నశించిపోయాయి. మాంసం అనే సంస్కృత పదం వాడుకలోకి వచ్చిన తరువాత ఎఱచి, పొలసు, నంజుడు, చియ్య అనే తెలుగు పదాలు నశిం చాయి. ప్రేమ అనే సంస్కృత పదం తెలుగులో చేరిన తరువాత తెలుగు పదా లయిన నెనరు, నెమ్మి, కూరిమి, పావురం వాడుకలోంచి పోయాయి. (ఈ విషయం లో మరిన్ని వివరాలకు డా. కె. శారద గారి "తెలుగుభాషలో తరుగు దల" అనే వ్యాసం చూడండి). తెలుగు పదాలు నశించిపోతున్నాయనీ, తెలు గుదనం నశించిపోతున్నదనీ ఇతర భాషా పదాలను ఆదానం చేసుకోవడాన్ని మన పూర్వులు నిషేధించారా? లేదే. ఒక వేళ నిషేధించి వుంటే మన భాష పరిస్థితి ఏమయ్యేది? తెలుగువాడు 'పంచె' పారేసి 'ప్యాంట్' వేసుకున్నప్పుడే తెలుగుదనం నశించింది. తెలుగు అమ్మాయి లంగా, ఓణీ వదిలేసి 'పంజాబీ డ్రెస్సు' వేసుకున్నప్పుడే తెలుగుదనం నశిం చింది. దీన్ని మనం ఆధునికతగా, నాగరికతగా భావించాం. కట్టెలపోయ్యిని కాదని "గ్యాస్ స్టవ్"ల మీద వండుకున్నప్పుడూ, కుండల్నీ, అటికెల్నీ కాదని ప్రెషర్ కుక్కర్లలో, ఎలక్ట్రిక్ కుక్కర్లలో వండుకున్నప్పుడూ తెలుగుదనం నశించింది. దీన్ని మనం అభివృద్ధిగా భావించాం. ఇవన్నీ మన భాషలో ప్రవేశిస్తే అది ఆధునికత, అభివృద్ధి కాదా? జీవితంలో తెలుగుదనాన్ని వదిలేస్తూ భాషలో నిలుపుకోవాలనుకోవడం సరైనదేనా? కాబట్టి అన్యభాషా పదాలను ఆదానం చేసుకోవడాన్ని ఆపనక్కరలేదు. అయితే 'అతి సర్వత్ర వర్జయేత్' అనేది గుర్తుంచుకోవాలి. ఆంగ్ల భాష నేడు అంతర్జాతీయ భాషగా గుర్తింపు పొందడానికి గల కారణాల్లో ఒకటి–అది ఇతర భాషల నుంచి అనేక పదాలను ఆదానం చేసుకోవడమే. ఆంగ్ల భాషా చరిత్రకారుడు సి.ఎల్.రెన్ (C. L. Wrenn) అన్న ఈ మాటలు చూడండి. The English language is spoken or read by the largest number of people in the world, for historical, political and economic reasons; but it may also be true that it owes something of its wide appeal to qualities and characteristic features which outstand in making the English language what it is, which give it its individuality and make it of this worldwide significance. Some of the more obvious of these are the following. First and most important is its extraordinary receptive and adaptable heterogeneousness- the varied ease and readiness with which it has taken to itself material from almost everywhere in the world and has made the new elements of language its own. English, which when the Anglo-Saxons first conquered England in the fifth and sixth centuries was almost a "pure" or unmixed language-which could make new words for new ideas from its own compounded elements and had hardly any foreign words has become the most "mixed" of languages, having received throughout its history all kinds of foreign elements with ease and assimilated them all to its own character. Through its copiousness of vocabulary is outstanding, it is its amazing variety and heterogeneousness which is even more striking: and this general receptiveness of new elements has contributed to making it a suitable and attractive vehicle in so many parts of the world" (Wrenn 1949: 6,7). ప్రఖ్యాత అమెరికా తత్వవేత్త Ralph Waldo Emerson ఆంగ్ల భాష అనే సముద్రం ప్రపంచంలోని అన్ని ప్రాంతాల కాలువల నుండి నీటిని పొందిందన్నారు.

The great metropolitan English speech, the sea which receives tributaries from every region under heaven (Quoted by Ridout 1976:104).అన్యదేశ పదాలను ఆదానం చేసుకోవడం గురించి Randalf Quirk అనే ఆంగ్ల భాషావేత్త భాషా ఏమన్నాడో చూడండి In Mulacaster's time, when the prestige of English was low, many people felt the urgent need to enrich the language by adopting foreign Words, and today English has many thousands of originally foreign words in its vocabulary... It is now the turn of English to supply words to other languages (Quirk p% .27). ఆయనే మరో చోట Over the past Millennium English has adopted many of thousands of words and expressions from many languages. It can in fact be argued that being receptive to foreign linguistic influence does not mean that a language is decadent and impure, its speakers weak and losing their identity: but rather that the members of the speech community are keenly alive to what is going on in the world and eager to keep pace with cultural developments elsewhere (Quirk p.36) . Quirk అన్న ఈ మాటలు వాస్తవాన్ని చెబుతున్నాయి.

## తెలుగు భాషకు ముప్పు దేనినుంచి?...

1.మన రాష్ట్ర ప్రభుత్వం తెలుగును అధికార భాషగా అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో అమలు చేయకపోవడమే తెలుగు భాష క్షీణతకు ప్రధాన కారణం.

2. ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల్లో ప్రాథమిక, ఉన్నత విద్యా బోధన ఆంగ్ల మాధ్యమం ద్వారా జరగటం వల్ల భవిష్యత్తులో తెలుగు నేర్చుకునేవారు, మాట్లాడేవారు ఉండకపోవచ్చు. ఎందుకంటే, ఆంగ్ల మాధ్యమంలో చదువుకునేవారి పిల్లలు, వారి పిల్లలు కూడా ఇంగ్లీషే మాట్లాడుతారు అందువల్ల తెలుగు భాష నశించే ప్రమాదం ఉంది.

3. ఇంటర్మీడియట్ లోనూ, డిగ్రీలోనూ ద్వితీయ భాషగా హిందీ, ఫ్రెంచ్, సంస్కృతం మెదలైన భాషలను ప్రవేశపెట్టడం వల్ల తెలుగు భాషకు అవకాశం లేకుండా పోతున్నది. ఇటు పాఠశాల స్థాయిలోనూ, అటు కళాశాల స్థాయిలోనూ తెలుగు బోధనకు అవకాశం లేకపోవడం వల్ల తెలుగును బోధించే ఉద్యోగాలు (తెలుగు అధ్యాపకులు)ఉండవు–ఉద్యోగాలు లేని తెలుగును ఎవరూ చదవరు. కాబట్టి తెలుగు నశించిపోయే అవకాశం ఉంది. మనం ఇప్పుడు ఇంగ్లీషు నేర్చుకోనేది ఎక్కువగా మంచి ఉద్యోగాలకోసమే అనేది వాస్తవం.

### తెలుగు భాషాభివృద్ధికి కొన్ని సూచనలు...

- పాఠశాల విద్యను తెలుగుమాధ్యమం ద్వారానే బోధించాలి.
- ప్రయివేట్ పాఠశాలలతో సహా. మాతృభాష సరిగ్గా వస్తేనే పరాయి భాషను సరిగ్గా నేర్చుకోగలుగుతారు. ఎందుకంటే, పరాయి భాషా పదాలకు పరాయి భాషలోనే అర్థాలు చెప్పలేం గదా!
- ఇంటర్మీడియెట్ లోనూ, డిగ్రీలోనూ తెలుగు ఐచ్ఛికంగా ద్వితీయ భాషగా ఉండాలి. ఉద్యోగ అవకాశాలకోసమో, విజ్ఞానం కోసమో ఆంగ్లం మొదలైన ఇతర భాషలను నేర్చుకోవాలని అనుకునేవాళ్ళు, నేర్చుకోవాల్సిన అవసరం ఉన్నవాళ్ళు ప్రత్యేక కోర్సుల ద్వారానూ, స్వయంకృషితోనూ వాటిని నేర్చుకుంటారు.
- త్రిభాషా సూత్రం ప్రకారం మనం తప్పనిసరిగా హిందీ నేర్చుకునేట్టయితే హిందీ మాట్లాడే రాష్ట్రాల్లో తెలుగు (ఇతర ద్రావిడ భాషలతో పాటు) ద్వితీయ భాషగా ఐచ్ఛికంగా ఉండాలి.
- ఇతర దేశాల్లోని విశ్వవిద్యాలయాల్లో తెలుగు పీఠాలు నెలకొల్పాలి.
- తెలుగు నేర్చుకోవాలనుకునే ప్రవాసాంధ్రులకు చేయూత నివ్వాలి.
- తెలుగు నేర్చుకోవాలనుకునే ఇతర భాషీయులకోసం మన భాష నేర్పే సి.డిలనూ, ఎలక్ట్రానిక్ నిఘంటువులనూ తయారు చేయాలి. ఈ నిఘంటు వులను ఇంటర్నెట్‌లో ఉంచాలి.
- తెలుగు రచనలను జాతీయ, అంతర్జాతీయ భాషలోకి అనువాదం చెయ్యాలి.
- ఇతర భాషల శాస్త్ర, సాహిత్య రచనలను మన భాషలోకి అనువాదం చెయ్యాలి.
- మన రాష్ట్రంలో పనిచేసే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వోద్యోగు లందరికీ తెలుగు వచ్చి ఉండాలి అనే నిబంధనను కచ్చితంగా పాటించాలి –తమిళనాడులో లాగా.

### ఉపయుక్త గ్రంథసూచి : తెలుగు:

- కృష్ణమూర్తి, భద్రిరాజు. 1995. "తెలుగు భాష: నాడు, నేడు, రేపు" తెలుగు సాహిత్య మాస పత్రిక. హైదరాబాదు : తెలుగు అకాడమి. పుటలు 2 – 10
- శారద, కె. 2005.తెలుగు భాషలో తరుగుదల. తెలుగు (త్రైమాసిక వైజ్ఞానిక పత్రిక), తెలుగుభాష వాడకం – అభివృద్ధి సదస్సు ప్రత్యేక సంచిక. సంపా. ఎ. మంజులత, సంపుటి 34. సంచిక 2. పుటలు 11 – 18
- స్వరాజ్యలక్ష్మి, వి. 1989. తెలుగులో అన్యదేశ్యాలు. తెలుగు భాషా చరిత్ర. సం. భద్రిరాజు కృష్ణమూర్తి. హైదరాబాదు: తెలుగు విశ్వవిద్యాలయం. పుటలు: 326 – 342.

ఇంగ్లీషు:

- Kostic, Djordje. 1984. "Problems of Modernization of News Media Language" in Krishnamurti, Bh. and Aditi Mukherjee. (Eds.) Modernization of Indian Languages in News Media. Hyderabad: Osmania University.
- Quirk, Randalf. 1990. The Use of English. Delhi: Orient Longman Ridout, Ronald & Clifford Witting. 1976. The Facts of English London: Pan books. - Wrenn, C. L. 1949. The English Language. Methuen & CO. Ltd.


డా.బాణాల భుజంగరెడ్డి
అసోసియేట్ ప్రొఫెసర్
తెలుగుశాఖ,
హైదరాబాద్ విశ్వవిద్యాలయం
హైదరాబాద్ - 500046
సెల్: 72178 72141



# మార్కెట్

## భారీ లాభాల్లో సూచీలు.. ?

దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు వరుసగా మూడో రోజూ లాభాల్లో ముగిశాయి. భారత్- అమెరికాతో త్వరలో వాణిజ్య ఒప్పందం కుదురుతుందన్న అంచనాలు మార్కెట్‌ను ముందుకు నడిపించాయి. త్వరలో వాణిజ్య ఒప్పందం కుదరబోతోందని, భారత్‌పై సుంకాలు తగ్గించనున్నామంటూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన వ్యాఖ్యలు ఊతమిచ్చాయి. దీనికితోడు అమెరికా ప్రభుత్వ షట్‌డౌన్ త్వరలో ముగియనుందన్న వార్తలూ కలిసొచ్చాయి. దేశీయంగా చూస్తే బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో మరోసారి ఎన్డీయే అధికారం చేపట్టబోతోందన్న ఎగ్జిట్‌పోల్స్ అంచనాలు జతకలిశాయి. ముఖ్యంగా ఐటీ, ఆటో స్టాక్స్‌లో కొనుగోళ్లు సూచీలకు కలిసొచ్చాయి. ఈ క్రమంలో సెన్సెక్స్ దాదాపు 600 పాయింట్లు లాభపడింది. మదుపర్ల సంపదగా భావించే బీఎస్‌ఈలో నమోదిత కంపెనీల మొత్తం విలువ ఒక్క సెషన్‌లో రూ.5 లక్షల కోట్లు పెరిగి రూ.473.6 లక్షలకు చేరింది. సెన్సెక్స్ ఉదయం 84,238.86 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 83,871.32) లాభాల్లో ప్రారంభమైంది. రోజంతా లాభాల్లోనే కదలాడింది. ఇంట్రాడేలో 84,652.01 వద్ద గరిష్ఠాన్ని తాకిన సూచీ.. చివరికి 595.19 పాయింట్ల లాభంతో 84,466.51 వద్ద ముగిసింది. నిఫ్టీ 180.85 పాయింట్ల లాభంతో 25,875.80 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 88.64గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో ఏషియన్ పెయింట్స్, టెక్ మహీంద్రా, టీసీఎస్, బజాజ్ ఫిన్‌సర్వ్, అదానీ పోర్ట్స్ షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. టాటా స్టీల్, టాటా మోటార్స్ ప్యాసింజర్ వెహికల్స్, టాటా మోటార్స్ కమర్షియల్ వెహికల్స్, బీఈఎల్, కోటక్ మహీంద్రా బ్యాంక్ షేర్లు నష్టాలు చవిచూశాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 64.60 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం ఔన్సు 4123 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.




## ఎగ్జిట్ పోల్స్ అంచనాలు...
# సెన్సెక్స్ 595 పాయింట్లు జంప్..!

వరుసగా మూడో సెషన్‌లో స్టాక్ మార్కెట్ లాభాల్లో ముగిశాయి. ఇంట్రాడేలో 25,900 పాయింట్లు దాటింది. రియాలిటీ మినహా అన్నిరంగాల్లో కొనుగోళ్లు జరిగాయి. ప్రపంచ మార్కెట్లలోని సానుకూల పవనాలతో మార్కెట్లు లాభాల్లో మొదలయ్యాయి. బిహార్ ఎగ్జిట్ పోల్స్‌లో ఎన్డీయే స్పష్టమైన విజయం సాధిస్తుందన్న అంచనాలు.. భారత్–యూఎస్ వాణిజ్య చర్చల్లో పురోగతితో పాటు భారత్‌పై సుంకాలను తగ్గిస్తామన్న ట్రంప్ వ్యాఖ్యలతో మార్కెట్లు లాభాల్లో కొనసాగాయి. క్రితం సెషన్‌తో పోలిస్తే సెన్సెక్స్ 84,238.86 పాయింట్ల వద్ద ప్రారంభమైంది. ఇంట్రాడేలో 84,166.75 కనిష్టానికి చేరిన సెన్సెక్స్.. అత్యధికంగా 84,652.01 పాయింట్లకు పెరిగింది. చివరకు 595.19 పాయింట్లు పెరిగి 84,466.51 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 180.85 పాయింట్లు పెరిగి 25,875.80 వద్ద ముగిసింది. నిఫ్టీ మిడ్‌క్యాప్ తాజా 52 వారాల గరిష్ట స్థాయి 61,011ని తాకింది, స్మాల్‌క్యాప్ ఇండెక్స్ 0.8 శాతం పెరిగింది. నిఫ్టీలో ఏషియన్ పెయింట్స్, అదానీ ఎంటర్‌ప్రైజెస్, టెక్ మహీంద్రా, టీసీఎస్, హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్, అదానీ పోర్ట్స్, బజాజ్ ఫైనాన్స్, ఓఎన్‌జీసీ అత్యధికంగా లాభప డ్డాయి. ఇక టాటా స్టీల్, టీఎంపీవీ, భారత్ ఎలక్ట్రానిక్స్, శ్రీరామ్ ఫైనాన్స్, గ్రాసిమ్ ఇండస్ట్రీస్ నష్టపో యాయి. రియల్టీ మినహా, మిగతా అన్ని రంగాల సూచీలు మీడియా, ఆటో, టెలికాం, ఐటీ, కన్స్యూమర్ డ్యూరబుల్స్ ఒకటి నుంచి రెండు శాతం వరకు పెరిగాయి. క్యూ2 లాభం 61శాతం పెరిగిన తర్వాత బీఎస్‌ఈలో షేర్లు 5శాతం.. ఆటోడెస్క్‌తో భాగస్వామ్యంతో ఎల్ అండ్ టీ టెక్నాలజీ సర్వీసెస్ షేర్లు 1.5శాతం వృద్ధి చెందాయి. ఆవాస్ ఫైనాన్షియర్స్ షేర్లు 5శాతం, క్యూ 2 లాభం 48శాతం, గుజరాత్ ఫ్లోరోకెమికల్స్ షేర్ ధర 5శాతం పెరగ్గా.. లాభాలు తగ్గిన తర్వాత థర్మాక్స్ షేర్ ధర 3శాతం తగ్గింది. జీఈ షిప్పింగ్, మాక్స్ ఫైనాన్షియల్, అదానీ పోర్ట్స్, కెనరా బ్యాంక్, టైటాన్ కంపెనీ, యూపీఎల్, అదానీ ఎనర్జీ, ఆల్కెమ్ ల్యాబ్, హిటాచి ఎనర్జీ, బ్యాంక్ ఆఫ్ ఇండి యా, ఆసియన్ పెయింట్స్, నాల్కో, భేల్, అసాహి ఇండియా, కెన్ ఫిన్ హోమ్స్, మహీంద్రా అండ్ మహీంద్రా, హెచ్‌పీసీఎల్, ఐఓసీ, భారత్ ఫోర్జ్, అశోక్ లేలాండ్, ఇతర స్టాక్స్ బీఎస్‌ఈలో 52వారాల గరిష్ట స్థాయిని తాకాయి.



## 28% ప్రీమియంతో టాటా మోటార్స్ కమర్షియల్ వెహికల్స్ ఎంట్రీ

టాటా మోటార్స్ కమర్షియల్ వెహికల్స్ షేర్లు బుధవారం శుభారంభం చేశాయి. టాటా మోటార్స్ తన పాసింజర్, కమర్షియల్ వాహన విభాగాలను విభజించిన నేపథ్యంలో నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజీలో 28 శాతం ప్రీమియంతో కమర్షియల్ వాహన విభాగం ఎంట్రీ ఇచ్చింది. డిస్కవర్ ప్రైస్‌తో పోలిస్తే 28.48 శాతం ప్రీమియంతో రూ.335 వద్ద షేర్లు లిస్టయ్యాయి. బీఎస్‌ఈలో 26.09 శాతం ప్రీమియంతో రూ.330.25 వద్ద లిస్ట్ అయ్యాయి. ఎన్ఎస్ఈలో కంపెనీ మార్కెట్ విలువ రూ.1.22 లక్షల కోట్లుగా తేలింది. టాటా మోటార్స్ 2024లోనే తన ఆటోమొబైల్ విభాగాన్ని రెండు వేర్వేరు సంస్థలుగా డీమెర్జ్ చేస్తున్నట్లు ప్రకటించింది. కమర్షియల్ వాహన వ్యాపారం, దానికి సంబంధించిన పెట్టుబడులు ఒక కంపెనీగాబీ ప్రయాణికుల వాహనాలు, ఎలక్ట్రిక్ వాహనాలు, జాగ్వార్ ల్యాండ్‌రోవర్, వీటికి సంబంధించిన పెట్టుబడులను ఇంకో కంపెనీగా ఏర్పాటు చేసింది. ఈ డీమెర్జర్ ఈ ఏడాది అక్టోబర్ 1న అమల్లోకి వచ్చింది. అక్టోబర్ 14 నుంచి టాటా మోటార్స్ ప్యాసింజర్ వెహికల్స్ విభాగం వేరేగా ట్రేడవుతోంది. షేర్ల విభజన తర్వాత అదేరోజు వాణిజ్య విభాగం స్టాక్ ప్రైస్ విలువను కనుగొనేందుకు



ప్రత్యేక సెషన్‌ను నిర్వహించారు. అప్పట్లో కనుగొన్న ధరతో పోలిస్తే మంచి లాభంతో తాజాగా స్టాక్ ఎక్స్ఛేంజీల్లోకి ఎంట్రీ ఇచ్చింది. బుధవారం మధ్యాహ్నం ఒంటి గంట సమయానికి ఎన్ఎస్ఈలో టీఎంసీవీ షేర్లు రూ.321 వద్ద ట్రేడవుతుండగా.. టీఎంపీవీ షేర్లు 404.45 వద్ద కొనసాగుతున్నాయి.

## ప్రపంచంలోనే అతిపెద్ద బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్




బ్యాటరీ ఎనర్జీ స్టోరేజీ సిస్టమ్స్ (బీఈఎస్ఎస్) రంగంలోకి అడుగుపెడుతున్నట్లు అదానీ గ్రూప్ మంగళవారం ప్రకటించింది. గుజరాత్‌లోని ఖవ్డాలో 1,126 మెగావాట్/3,530 మెగావాట్ అవర్ సామర్థ్యంతో ఏర్పాటు కాబోతున్న ఈ ప్రాజెక్టు 2026 మార్చికి అందుబాటులోకి రానుంది. ఈ ప్రాజెక్టులో 700కు పైగా బీఈఎస్ఎస్ కంటెయినర్లు ఏర్పాటు చేస్తున్నారు. దేశంలో ఒకే చోట ఏర్పాటవుతున్న అతి పెద్ద ఇంధన స్టోరేజీ ప్రాజెక్టు ఇదని, ప్రపంచంలోని అతి పెద్ద ప్రాజెక్టుల్లో ఇదీ ఒకటని సంస్థ వివరించింది. లిథియం అయాన్ బ్యాటరీ టెక్నాలజీ, అత్యాధునిక ఎనర్జీ మేనేజ్‌మెంట్ సిస్టమ్‌తో ఈ ప్లాంటును ఏర్పాటు చేస్తున్నారు. 2027 మార్చి నాటికి 15 గిగావాట్ అవర్ సామర్థ్యాన్ని, అయిదేళ్లలో 50 గిగావాట్ అవర్ సామర్థ్యానికి చేరుకోవాలన్నది సంస్థ లక్ష్యం. దేశ ఇంధన రంగంలో సుస్థిరత: సౌర, పవన వ్యవస్థల ద్వారా ఉత్పత్తి అయ్యే విద్యుత్తును నిల్వ ఉంచి, అవసరమైనప్పుడు వాడుకునేలా ప్రపంచ స్థాయి ప్రమాణాలతో చేపడుతున్న ఈ ప్రాజెక్టు ద్వారా దేశ ఇంధన రంగానికి స్వావలంబన, సుస్థిరత లభిస్తుందని అదానీ గ్రూప్ ఛైర్మన్ గౌతమ్ అదానీ పేర్కొన్నారు. దీనివల్ల నమ్మకమైన, స్వచ్ఛమైన, అందుబాటు ధరలో విద్యుత్ లభిస్తుందని వెల్లడించారు. దేశ ఇంధన భద్రత కోసం 24 గంటలూ కర్బన ఉద్గారాల్లేని స్వచ్ఛమైన ఇంధనాన్ని అందించడం ఈ ప్రాజెక్టు ఉద్దేశమని కంపెనీ తెలిపింది. సరఫరా వృథాను తగ్గించడం, సూర్యుడు అందుబాటులో లేని సమయంలో గ్రిడ్‌పై ఒత్తిడి పడకుండా ఇంధన సామర్థ్యం పెంచడం వంటివి ఈ ప్రాజెక్టు ముఖ్య ఉద్దేశమని పేర్కొంది. 2031 కల్లా మరిన్ని కంపెనీలు స్టాక్ ఎక్స్ఛేంజీల్లో నమోదు: 2031 కల్లా తమ గ్రూప్‌లోని ప్రధాన వ్యాపారాలను స్టాక్ మార్కెట్‌లో నమోదు చేయాలని అదానీ ఎంటర్‌ప్రైజెస్ భావిస్తోంది. విమానాశ్రయాలు, లోహాలు, డేటా కేంద్రాలు, రహదారి విభాగాలు ఇందులో ఉన్నాయి. 2027–31 మధ్య వీటిని నమోదు చేయనున్నట్లు సంస్థ పేర్కొంది. వచ్చే దశాబ్దంలో వాటాదార్ల సంపద పెంచడానికి కొత్త విభాగాలు దోహదం చేస్తాయని వెల్లడించింది.

## ఢిల్లీలో కారు పేలుడు ప్రమాదంతో హైఅల్టర్



**అల్వాల్, నవంబర్ 12(నినాదం):** దేశ రాజధాని ఢిల్లీలో కారు పేలుడు ప్రభావం దృష్ట్యా హైదరాబాదులో కూడా హై అలర్ట్ ప్రకటించారు. ఈ నేపథ్యంలో పోలీసులు రద్దీ ప్రాంతాలలో విస్తృత తనిఖీలు వాహనాలను ఆపి నిశితంగా చెక్ చేస్తున్నారు. అల్వాల్ పోలీసు వర్గాలు అత్యంత సున్నితమైన ప్రాంతాలను తనిఖీలు ఏర్పాటు చేశామని తెలిపారు. మెయిన్ ప్రాంతాలలో నాకాబందీ నీ చేపట్టండం జరిగిందని పోలీసులు తెలిపారు.

## రూ.30 లక్షలతో బ్రిడ్జి నిర్మాణ పనులకు ఏర్పాట్లు

### కొలను హనుమంతరెడ్డి చొరవతో నిధులు మంజూరు



**కుత్బుల్లాపూర్, నవంబర్ 12 (నినాదం) :** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాజులరామారం 125 డివిజన్ లెలిన్ నగర్ లాస్ట్ రోడ్ లో ప్రజల సౌకర్యార్థం నాలాపై షిరిడి హిల్స్ కు వెళ్లే కార్లు, ద్విచక్ర వాహనదారులు కాలినడకన వెళ్లే వారికి ఇబ్బందులు కలగకుండా బ్రిడ్జి నిర్మించుటకు కుత్బుల్లాపూర్ నియోజక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలను హనుమంత రెడ్డి ప్రత్యేక చెరువుతో కావలసిన నిధులు మంజూరు చేయించారని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సిద్ధనోళ్ల సంజీవరెడ్డి తెలిపారు. ఎస్ డి ఎఫ్ నిధులనుండి 15 లక్షలు మంజూరు కాగా జిహెచ్ఎంసి నిధుల ద్వారా మరో 15 లక్షలు మంజూరు చేయించి మొత్తం 30 లక్షలతో బ్రిడ్జి నిర్మించుటకు కావలసిన ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన ప్రకటనలో పేర్కొన్నారు. ఈ బ్రిడ్జి నిర్మాణం పూర్తయితే లెనిన్ నగర్ నుండి వెళ్లే ప్రజలకు వాహనదారులకు ఎంతో సౌకర్యవంతంగా ఉంటుందని ఈ సందర్భంగా ఆయన వివరించారు.

## ముదిరాజ్ నూతన కమిటీ చెల్లుబాటు కాదు



**అల్వాల్, నవంబర్ 12( నినాదం):** ఆత్మీయ సమ్మేళనం పేరుతో సమావేశం ఏర్పాటు చేసి ప్రస్తుతం నడుస్తున్న కమిటీ ఆమోదం లేకుండానే ఎన్నుకున్న కొత్త కమిటీ చెల్లుబాటు కాదని ప్రస్తుతం కొనసాగుతున్న ముదిరాజ్ సంఘం జనరల్ సెక్రెటరీ లక్ష్మినారాయణ ముదిరాజ్ అన్నారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూమల్కాజిగిరి ముదిరాజ్ సంఘం ఆత్మీయ సమ్మేళనం అనే పేరుతో వారికి అనుకూలమున్న వారితో సమావేశము ఏర్పాటు చేసి పాత కమిటీ ఆమోదం లేకుండా కొత్త కమిటీ ఏర్పాటు చేసుకోవడం చెల్లుబాటు కాదని సంగం సభ్యులు గమనించగలరని మీడియా ద్వారా సంఘం సభ్యులకు తెలిపారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అల్పాహారం పంపిణీ



**అల్వాల్, నవంబర్ 12 (నినాదం):** మేడ్చల్ లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం విజయ గణపతి దేవాలయం మెయిన్ రోడ్డులో సేవా దృక్పథంతో పాదచారులకు అల్పాహారం పంపిణీ చేశారు ప్రతి నెల ఈ కార్యక్రమం ఉంటుందని నిర్వాహకులు తెలిపారు ఈ కార్యక్రమంలో లయన్ బాలసుధన్, లయన్ సిమర్జిత్ సింగ్, లయన్ శ్రీధర్ రెడ్డి, అరవింద్, తేజేందర్, కౌర్, దయాకర్ గుప్తా ,తదితరులు పాల్గొన్నారు.

# ప్రాణాలను బలిగొంటున్న రోడ్లు

### రోడ్ల అభివృద్ధికి నిధులు మంజురు చేయాలి

### సీఎంను కోరిన ఎమ్మెల్యే కాలె యాదయ్య





**వికారాబాద్, నవంబర్ 12(నినాదం):** రోడ్డు భద్రత వారోత్సవాలు జరుపుకుంటాం. అవగాహన కార్యక్రమాలు నిర్వహించుకొంటాం అయినా ప్రదాలు జరుగుతూనే ఉన్నాయి. అందుకు ప్రధాన కారణం పాడై పోయినా రోడ్లని తేలిపోయింది. గుంతల మయమైన రోడ్లు ప్రయాణంతో విలువైన ప్రాణాలు బలవుతున్నాయి. ఇటీవల రంగారెడ్డి జిల్లా మీర్జా గూడ వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాదం 19 మందిని బలితిసుకుంది. రోడ్డు ప్రమాదానికి పాడై రోడ్డు కారణమని ప్రజలు విశ్వశించారు. ఈ నేపథ్యంలో అధికారులను, ప్రజా ప్రతినిధులపై భాదిత కుటుంబ సభ్యులు బహాటంగా దుమ్మెత్తి పోశారు. జిల్లాలో 953 కిలోమీటర్లు ఆర్ అండ్ బి రోడ్లు,135 కిలోమీటర్లు జాతీయ రహదారులు ఉన్నాయి,1.342 కిలోమీటర్లు పంచాయతీ రోడ్లు ఉన్నాయి. 891కిలోమీటర్లు బి టి రోడ్లు, 95 కిలోమీటర్లు సీ సీ రోడ్లు, 456కిలోమీటర్లు కంకర రోడ్లు,1.343 కిలోమీటర్లు మట్టి రోడ్లు ఉన్నాయి. ఈ రోడ్లల్లో కొన్ని రోడ్లు మినహా పాక్షికంగా పాడైనవి, యాభై శాతం పాడైనవి 70 శాతం పాడైన రోడ్లు ఉన్నాయి. ఈ రోడ్లపైనే నిత్యం వేలాది వాహనాలు రాకపోకలను కష్టంగా సాగిస్తూ రోజులు వెళ్ళదీస్తున్నారు. నరకానికి రహదారులుగా మారిన ఈ రోడ్లను పునరనిర్మాణం చేయడానికి ప్రభుత్వం 1000 కోట్లు మంజూరీ చేసిందని ఉకదంపుడు ఉపన్యాసాలు ఇవ్వడమే తప్ప పనులు చేపట్టిన దాఖాలు కనిపించడం లేదని జిల్లా ప్రజలు నిట్టూరుస్తున్నారు. స్పష్టత లేని ప్రకటనలతో పబ్బం గడుపుతున్న అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రజల ప్రాణాలను బలితీసుకుంటున్నారని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అభివృద్ధికి సోపానాలు రోడ్లని వాటిని నిర్లక్ష్యం చేయడంతో అభివృద్ధి కుంటుపడుతుందని ప్రాణాలు పోతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మంగళవారం చేవెళ్ళ ఎమ్మెల్యే కాలె యాదయ్య సీ ఎం రేవంత్ రెడ్డిని కలిసి రోడ్ల పునర్నిర్మాణా నికి నిధులు అంధించాలని కోరారు. అదే విధంగా తరుచు ప్రమాదాలు జరుగుతున్న బీజపూర్ జాతీయ రహదారి పనుల్లో వేగం పెంచేవిధంగా చూడాలని ఆయన విజ్ఞప్తి చేశారు. నియోజకవర్గం లో సీ సీ రోడ్లు, బిటి రోడ్ల నిర్మాణానికి అదనంగా నిధులు ఇవ్వాలని కోరారు. అందుకు సీ ఎం సా నుకూలంగా స్పందించినట్లు వివరించారు. ఇదిలా ఉండగా రోడ్ల నిర్మాణంలో నాణ్యత ఉండదని నిర్మించిన సంవత్సరానికి శిథిలమై పోతున్న తీరు సంవత్సరాలనుండి కొనాగుతున్నాదని నాణ్యత ప్రమాణాలు పాటించే విధంగా సంబంధిత అధికారులు చొరవ తీసుకోవాలని కోరుతున్నారు. గతంలో రోడ్ల సంరక్షణ కోసం గ్యాంగ్ మెన్ వ్యవస్థ ఉండేది. ఈ నేపథ్యంలో రోడ్డు కొద్దిగా పాడవుతుందన్న సమయంలో మరమ్మతులు చేయడంతో రోడ్ల ఆయుస్సు పెరిగేదని ప్రభుత్వం ఈ వ్యవస్థను రద్దు చేయడంతో రోడ్ల పరిస్థితి అద్వానంగా తయారైయిందని పట్టించుకునే నాథుడులేక రోడ్లు ధ్వంసమై ప్రజలకు ఇబ్బందిని కలిగిస్తున్నాని ప్రజలు భావిస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం రోడ్ల విషయంలో తగిన విధంగా చర్యలు తీసుకుని ప్రజల ప్రాణాలు కాపాడాలని కోరుతున్నారు. ఎన్నడు లేని విధంగా రోడ్ల నిర్మానాలకోసం ప్రజలు నిరసనలు చేస్తున్న సంస్కృతిని తీసుకువచ్చారని ఇది ముమ్మాటికీ పాలకుల నిర్లక్ష్యమేమని ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. జిల్లాలో ఆయా రోడ్లపై నిర్మించిన కల్వర్టులు కుంగిపోయి ప్రమాదాలు జరిగే విధంగా తయారైయ్యాయని ఆయా గ్రామాల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కొన్ని ప్రాంతాల్లో సంవత్సరాల క్రితం వంతెనలు నిర్మాణం చేయించి వాటిని బి టి రోడ్డుగా నిర్మాణం చేయని వంతెనలు ఉన్నాయని ఏళ్ళ తరబడి పూర్తి నిర్మాణం చేయించక పోవడంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వంతెన వద్ద దుమ్ము రేగటం, గుంతలుగా మారి కాకపోకలకు అంతరాయంగా మారిన అధికారులు నిమ్మకు నీరెత్తి నట్లు వ్యవహరించడం విడ్డూరమని అన్నారు. ప్రజలు అగ్రహాం కట్టలు తెంచుకోక ముందే అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయా ప్రాంతాల ప్రజలు హెచ్చరిస్తున్నారు.

## కాలనీ అభివృద్ధిలో సహాయ సహకారాలు ఉంటాయి

### ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



**కుత్బుల్లాపూర్, నవంబర్ 12 (నినాదం) :** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం 128 - చింతల్ డివిజన్ భగత్ సింగ్ నగర్ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గ సభ్యులు పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ భగత్ సింగ్ నగర్ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గ సభ్యులు కలిసి కట్టుగా ఉంటూ కాలనీ లోని సమస్యలను పరిష్కరించుకుంటూ కాలనీ ప్రగతి వైపుగా పనిచేయాలన్నారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ రషీదా మహమ్మద్ రఫీ, నూతన అధ్యక్షులు నరేందర్ గౌడ్, కార్యదర్శి ప్రతాప్ రెడ్డి, బిసు వెంకటేష్, రామకృష్ణ, వెంకట్ రెడ్డి, శ్రీధర్, నాగభూషణం,శివ పాటిల్, నర్సింహా, కృష్ణ రెడ్డి,ముప్పిడి నర్సింహా, మల్లేష్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన



**కాప్రా, నవంబర్ 12 (నినాదం) :** మల్లాపూర్ డివిజన్ పరిధిలోని గ్రీన్ హిల్స్ కాలనీ ఫేస్ 2 లో 73 లక్షల రూపాయలతో డ్రైనేజి లైను పనులకు మరియు మల్లాపూర్ సర్వే నెం 110 లో, జిమ్ సెంటర్ అనుకోని ఉన్న ఖాళీ స్థలానికి 8.5 లక్షల రూపాయలతో ప్రహరి గోడ నిర్మాణ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డిలు. ఈ సందర్భంగా గ్రీన్ హిల్స్ కాలనీ ఫేస్ 2 నెలకొన్న పలు సమస్యలను పరిశీలించారు.వాటిని దశల వారిగా పరిష్కరిస్తానని కాలనీ వాసులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిఈ రూపా, ఏఈ శ్రవంతి స్థానిక కాలనీ వాసులు సుదర్శన్, రాజేష్, అల్తాఫ్, విజయ్ గౌడ్, నిరంజన్, నాగరాజు నాయకులు, రాపోలు సతీష్, తండా వాసుగౌడ్, కుంటి కృష్ణ, ఉస్మాన్, అల్లాడి కృష్ణయాదవ్, మల్లేష్, రాములు నాయక్, రఘు, శ్రీశైలం, శ్రీనివాస్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

### రేపు జరిగే మానవహారాన్ని..

## జయప్రదం చేద్దాం

### గంజాయి వ్యతిరేక కమిటీ నాయకుల పిలుపు



**కుత్బుల్లాపూర్, నవంబర్ 12 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం జగద్గిరిగుట్ట డివిజన్ లో మంగళవారం నిర్వహించిన అఖిల పక్షాలు,అన్ని బస్తిల కమిటీల సభ్యులు గంజాయి వ్యతిరేక సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను జాగతగిరిగుట్ట పోలీస్ ఇన్స్పెక్టర్ బి వెంకటేష్ కు నేడు గంజాయి వ్యతిరేక కమిటీ సభ్యులు కలిసి వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోలీస్ అధికారులు,స్థానిక బస్తి కమిటీల ఆధ్వర్యంలో అన్ని బస్తిలలో గంజాయి వ్యతిరేక సమావేశాలు నిర్వహించాలని, ఈ నెల బాలల దినోత్సవం సందర్భంగా అన్ని బస్తిల కమిటీల నాయకులు,అన్ని రాజకీయ పార్టీల నాయకులు,ప్రజలు,విద్యార్థులతో మానవహారాన్ని నిర్వహిచాలని నిర్ణయించిన్నట్లు పేర్కొన్నారు. ఆ కార్యక్రమానికి హాజరై అందరికి ఐక్య సందేశం ఇవ్వాలని కోరారు. జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ సీఐ, సిబ్బంది పాల్గొంటుందని అదే విదంగా సమావేశాలు నిర్వహిస్తామని సిఐ వెంకటేష్ సభ్యులకు భరోసా ఇచ్చారు.ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్, సహాయ కార్యదర్శులు హరినాథ్, రాములు, కాంగ్రెస్ నాయకులు సాయి పంతులు, బిర్ ఎస్ నాయకుడు సాజిద్, జనసేన నాయకులు సతీష్, లేనిన్ నగర్ నాయకులు సాయిలు, రాజు,రవీందర్,శ్రీనివాస్ నగర్ ఖాయుమ్,మైసమ్మ నగర్ బ్రహ్మానంద చారీ,కృష్ణ,వెంకటేష్, సోమయ్య నగర్ కుమార స్వామి,శ్రీనివాస్, ప్రజానాట్యమండాలి బాబు,ట్రాన్స్పోర్ట్ యూనియన్అధ్యక్షులు శ్రీనివాస్ చారీ బీరప్ప నగర్ చారీ దేవమ్మ బస్తి వంశీ తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు పనులను పరిశీలించిన కార్పొరేటర్



**కాప్రా, నవంబర్ 12 (నినాదం) :** చర్లపల్లి డివిజన్లోని నాగార్జున కాలనీ రోడ్ నం. 2లో సీసీ రోడ్డు పనులను పరిశీలించిన జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యురాలు, చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ కాలనీలో రోడ్ల సమస్యలు తొలగించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రజలకు సౌకర్యవంతమైన రహదారులు, మంచి మౌలిక వసతులు అందించడం తమ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. నాగార్జున కాలనీ అభివృద్ధి దిశగా ఇది ఒక కీలక అడుగని, భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి పనులు చేపడతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఈ అభిషేక్, కాలనీ అధ్యక్షుడు యావపురం రవి, ప్రధాన కార్యదర్శి కరుణాకర్ రెడ్డి, కాలనీ సభ్యులు గోపాల్ యాదవ్, శ్రీశైలం, సాదిక్, సాయి వివేక్, రాములు యాదవ్, రామబ్రహ్మం, మనోహర్, తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టు సోమయ్యకు ఘన నివాళులు

### రూ.25000 ఆర్థిక సాయం అందజేసిన

### వెల్దండ సింగల్‌విండో చైర్మెన్ జూపల్లి భాస్కర్‌రావు




**మహేశ్వరం నవంబర్ 12 (నినాదం):** వెల్దండ మండలం లింగారెడ్డిపల్లి గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్టు సోమయ్య మంగళవారం మృతి చెందాడు.. దీంతో బుధవారం వెల్దండ సింగల్ విండో చైర్మెన్ జూపల్లి భాస్కర్ రావు గారు మాజీ వైస్ ఎంపీపి వెంకటయ్య గౌడ్, రంగినేని కమలాకర్ రావు,ఎర్రవల్లి మాజీ సర్పంచ్ సాయి కుమార్,చారకొండ మండల్ మాజీ కో ఆప్షన్ షేక్ సలీమ్, గండికోట రాజు, పోతేపల్లి కొండల్ యాదవ్,ప్రసాద్,యూత్ అధ్యక్షుడు జంగిలి యాదవ్,మాజీ ఉప సర్పంచ్ జగపతి, సిరాజ్,ప్రశాంత్ తదితరులు పరామర్శించారు.. ఈ సందర్భంగా సోమయ్య మృతదేహానికి పూలమాలని వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా.25000. ఆర్థిక సహాయాన్ని సోమయ్య కుటుంబ సభ్యులకి అందజేశారు. సోమయ్య కుటుంబాన్నీ పార్టీ తరఫున అన్ని విధాల ఆదుకుంటామని బాధిత కుటుంబ సభ్యులకు భరోసా కల్పించారు.

## ఘనంగా యువజన కాంగ్రెస్ నాయకుల కిషోర్ రెడ్డి జన్మదిన వేడుకలు

### కిషోర్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు

### తెలిపిన కొలను హనుమంత రెడ్డి



**కుత్బుల్లాపూర్, నవంబర్ 12 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం యువజన కాంగ్రెస్ నాయకులు బొంగునూరి కిషోర్ రెడ్డి జన్మదిన వేడుకలు కుటుంబ సభ్యులు ఆత్మీయులు అభిమానులు పార్టీ ముఖ్య నేతల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. కిషోర్ రెడ్డి జన్మదిన వేడుకల సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కిషోర్ రెడ్డి కి శాలువా కప్పి కేక్ కట్ చేయించి మిఠాయిలు తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కిషోర్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వారిలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు అవిజె జేమ్స్, డీసీసీ ఉపాధ్యక్షులు దమ్మని శ్రవణ్ కుమార్, బహదురుపల్లి మాజీ సర్పంచ్ మైసిగారి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి (గోపాల్) పద్మ రావు, అమరా ముత్యం రెడ్డి, 128 డివిజన్ అధ్యక్షులు పందరి రావు, 129 డివిజన్ అధ్యక్షులు సంతోష్ ముదిరాజ్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యుదాఘాతంతో విద్యార్థికి గాయాలు



**వికారాబాద్, నవంబర్ 12(నినాదం):** పాఠశాల ప్రాంగణంలో రక్షణ కవచం లేని ట్రాన్స్ ఫార్మర్ ద్వారా విద్యార్థి విద్యుదా ఘాతానికి గురైన సంఘటన బుధవారం జిల్లా కేంద్రం పరిధిలో ని గంగారం ప్రాథమిక పాఠశాల లో చోటుచేసుకుంది. ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం పాఠశాలలో మూడవ తరగతి చదువుతున్న వంశీ మధ్యాహ్నం సమయంలో భోజనం చేయడానికి పాఠశాల నుండి బయట వస్తున్నప్పుడు ప్రహరీ గోడకు అనుకుని ఉన్న 33 కెవి ట్రాన్స్ ఫార్మర్ తీగలు విద్యార్థి విద్యుదా ఘాతానికి గురై చేతులకు కాళ్ళకు గాయాలైయ్యాయి. ముక్కునుండి రక్త శ్రావ్యం మొదలైయింది. ఈ ఘటనను పసిఘట్టిన పాఠశాల సిబ్బంది, స్థానికులు వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స అందించడానికి అందుభాటులో వైద్యులు లేకపోవడం, పిల్లలకు చికిత్స చేసే సదుపాయాలు లేకపోవడంతో మండల అధికారులను సంప్రదించి అందుబాటులో ఉన్న ప్రయివేట్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. ప్రస్తుతం విద్యార్థి ఆరోగ్యం నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు. ఉన్నత అధికారులు స్పందించి మెరుగైన వైద్యం అందించే విధంగా చూడాలని తల్లీ తండ్రులు, స్థానికులు కోరారు.

## ఎస్ఐ వీరబాబుకు ఘన సన్మానం



**మహేశ్వరం, నవంబర్ 12 (నినాదం):** అచ్చంపేట నియోజకవర్గం చారకొండ మండలం ఎల్‌హెచ్‌పిఎస్ ( లంబాడా హక్కుల పోరాట సమితి) ఆధ్వర్యంలో చారకొండ మండలం నూతన ఎస్సైగా పి వీరబాబుకు మర్యాదపూర్వకంగా కలిసి చారకొండ మండలం ఎస్సైగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఆయనను ప్రత్యేక శుభాకాంక్షలు తెలుపుతూ, పూలమాలలు వేసి, మెమొంటో అందజేస్తూ, మిఠాయిలు తినిపిస్తూ, శాలువతో ఘనంగా సన్మానించారు. ఇక్కడ పనిచేస్తున్న ఎస్ఐ శంసుద్దీన్ ఎస్పీ కార్యాలయానికి బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా ఎస్ ఐ మాట్లాడుతూ, శాంతి భద్రతల పర్యవేక్షణలో ప్రజలు పోలీసులకు సహకారం అందించాలన్నారు. నేరాల నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. శాంతి భద్రతల పరిరక్షణకు విఘతం కలిగిస్తే సహించేది లేదని సూచించారు. కాలనీ సభ్యులందరికీ ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రామావత్ సాయికుమార్, కృష్ణ నాయక్, ఫుల్ సింగ్ నాయక్, సరిరామ్ నాయక్, పవన్ నాయక్, గోపి నాయక్, బిమ్లా నాయక్, నూర్ పాల్ నాయక్, బలరాం నాయక్, జమ్లా నాయక్, మున్న నాయక్, ప్రకాష్, హరినాయక్, రూప్ సింగ్ నాయక్, హనుమంతు, రమేష్, బిందాస్, సురేష్ అభిమానులు తెలంగాణ రాష్ట్ర జర్నలిస్ట్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## గిరిప్రదక్షణలో పాల్గొనండి



**వికారాబాద్, నవంబర్ 12(నినాదం):** వికారాబాద్ జిల్లా పరిధిలోని అనంతగిరి కొండల్లో కొలువు దీరిన అనంతపద్మా నాభ స్వామీ ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ నేపథ్యంలో నిర్వహించే గిరి ప్రదక్షణ కార్యక్రమం ప్రతి ఏటా అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించనున్నారని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని హిందూ జనశక్తి అనంతగిరి జిల్లా అధ్యక్షుడు సార జగన్ బుధవారం ఒక ప్రకటనలో కోరారు. హిందువులకు గిరి ప్రదక్షణ కు గొప్ప ప్రాధాన్యత ఉన్నదని అన్నారు. గిరి ప్రదక్షణ చేయడం తో యాగాలు, హెూమాలు చేసిన పుణ్యం లభిస్తుందని చెప్పారు. 25 కిలోమీటర్లు కొనసాగే గిరి ప్రదక్షణ లో భాగస్వాములు కావాలని కోరారు. హిందు జనశక్తి ఆధ్వర్యంలో 2019లో రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాస్, అప్పటి జిల్లా అధ్యక్షుడు సాధానంద రెడ్డి, ఉపాధ్యాయ సంఘం అధ్యక్షుడు అంజిరెడ్డి, ప్రధాన కార్యదర్శి నర్సింలు ల ఆధ్వర్యంలో గిరి ప్రదక్షణ ప్రారంభమైయిందని చెప్పారు. ఈ కార్యక్రమం పర్యావరణాన్ని కాపాడలన్న సంకల్పంతో గిరి ప్రదక్షణ కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు చెప్పారు. ఈ కార్యమానికి ముఖ్య అతిథిగా మాణిక్ ప్రభు సంస్థాన్ పిఠాధిపతి మహారాజ్ హాజరు కానున్నారని చెప్పారు. గిరి ప్రదక్షణ లో పాల్గొనే వారికి సౌకర్యాలను పరిసర గ్రామాల వారు సమాకూర్చునున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో వేలాదిగా భక్తులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# న్యాయస్థానంపై గౌరవం లేదు..!

## కోర్టు తీర్పును తప్పు పట్టిన జగిత్యాల ఎమ్మెల్యే!

**జగిత్యాల ప్రతినిధి నవంబర్ 12 నినాదం:** ప్రజలు ఓట్లేసి గెలిపించి చట్టసభలకు పంపితే ప్రజా ప్రతినిధులు చట్టంపై విలువలేదు న్యాయస్థానంపై గౌరవం లేకుండా వ్యవహరిస్తున్నారు... జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ గత రెండు రోజుల క్రితం 100 కోట్ల కబ్జా వివాదంలో కోర్టు తీర్పును సవాల్ చేస్తూ ఏ ఆధారాలు లేకుండా ఓ తీర్పు ఇచ్చారు. 100 కోట్ల కబ్జా ఆస్తి తాత ముత్తాతలకు సంబంధించినదని చెప్పుకొచ్చారు. 70 సంవత్సరాల నుంచి ఈ స్థలం పై వివాదం నడుస్తుంది. కబ్జాదారుడు ఇప్పటివరకు యాజమాన్య హక్కులు పొందలేక రిట్పి టిషన్లు.. స్టే ఆర్డర్లతో నెట్టుకొస్తున్నారు. ఎమ్మెల్యే సంజయ్ కుమార్ గత రెండు రోజుల క్రితం ఈ ఆస్తి తాత ముత్తాతలు కొనుగోలు చేశారని తీర్పు చెప్పారు. బాధ్యతగల ఎమ్మెల్యే ప్రజల పక్షం వైపు ఉండి స్థల వివాదాన్ని పరిష్కరించాలి కానీ ఒక ఏజెంట్ లాగా కబ్జాదారుల వైపు మాట్లాడడం నియోజకవర్గ ప్రజలను ఆశ్చర్యాన్ని గురిచేసింది. పైగా ఈ స్థలం పై విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే తన లెటర్ హెడ్ పై కలెక్టర్కు వినతిపత్రం సమర్పించారు. ఎమ్మెల్యే ఈ 100 కోట్ల కబ్జా వెనుక ఉన్నట్లు స్పష్టంగా తెలిసిపోయింది. ప్రభుత్వ భూములను కాపాడాల్సిన బాధ్యతగల ఎమ్మెల్యే ఒక కబ్జాదారిని వైపు నిలబడి ఈ ఆస్తి వారిదేనని ఘంటాపదంగా



చెప్పడం జగిత్యాల జిల్లా వ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ఆధారాలు లేకుండానే ఏ కోర్టు తీర్పు చెప్పకుండానే ఎమ్మెల్యే ఆస్తి ప్రైవేట్ అని చెప్పడం వెనుక ఆంతర్యం ఏమిటని చర్చ నడుస్తుంది. జగిత్యాల మాజీ మున్సిపల్ చైర్ ర్సన్ భోగ శ్రావణి కూడా ఎమ్మెల్యే తీరును ఎండగట్టారు. ఈ కబ్జా పక్క నుంచి డివైడర్ నిర్మించే సమయంలో పెట్రోల్ పంప్ విషయం బయటకు పోకుండా డివైడర్ను ఆర్ అండ్ బి కార్యాలయం వైపు ఐదు ఫీట్లు జరిపి పట్టుబట్టి డివైడర్ నిర్మించినట్లు శ్రావణి చెప్పారు. ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పత్రిక సమావేశంలో ఈ ఆస్తి ప్రైవేట్ అని చెప్పడం చూస్తుంటే మాజీ చైర్ పర్సన్ శ్రావణి చెప్పిన మాటలు నిజమనిపిస్తోంది. గత పది రోజుల క్రితం జిల్లా కలెక్టర్ ఈ స్థల వివాదంపై రిపోర్టు ఇవ్వాలని అధికారులను కోరిన ఇప్పటివరకు ఈ రిపోర్ట్ అంశం వివాదాస్పదంగా మారింది. ఎమ్మెల్యేని ఈ కబ్జాపై ప్రైవేటు పక్షాన ఉండి నియోజకవర్గ ప్రజలకు ద్రోహం చేస్తున్నాడని స్పష్టం అయిపోయింది. బాధ్యత మరిచిన ఎమ్మెల్యే 100 కోట్ల కబ్జా భూమిని ప్రైవేటుదని తాత ముత్తాతలు కొనుగోలు చేశారని విలేకరుల సమావేశంలో చెప్పడం ఆశ్చర్యాన్ని గురిచేస్తుంది. ఎమ్మెల్యే అండదండలతోనే రెవెన్యూ రికార్డుల్లో అడ్డగోలు మార్పులు జరిగినట్లు తెలుస్తోంది. మున్సిపల్ కార్యాలయంలో ఈ స్థలంపై డాక్యుమెంట్లు మాయమైనట్లు తెలుస్తుంది. ప్రజల చేత ఎన్నుకోబడిన ఒక ఎమ్మెల్యే ఇలా వివరించడంపై సర్వత్ర విమర్శలు వెలువెత్తుతున్నాయి. చట్టంపై గౌరవం లేదు న్యాయస్థానాలకు విలువ లేకుండా దిగజారుడు మాటలు మాట్లాడిన ఎమ్మెల్యే న్యాయస్థానాలకు కచ్చితంగా క్షమాపణ చెప్పాలని ఈ కబ్జా విషయాన్ని అధికారులు నిష్పక్షపాతంగా నిగ్గు తేల్చాలని జిల్లా ప్రజలు కోరుతున్నారు.



# సమాజ సేవలో మేము సైతం!

## తెలంగాణ రిటైర్డ్ ఉద్యోగుల కొత్త సంఘం!

**జగిత్యాల ప్రతినిధి నవంబర్ 12 (నినాదం):** సమాజ సేవలో మేము కూడా పాలుపంచుకుంటామని తెలంగాణ రిటైర్డ్ ఉద్యోగుల కొత్త సంఘం అధ్యక్షులు కర్బుజా రవీందర్ అన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని రిటైర్డ్ ఉద్యోగుల సంఘ భవనంలో బుధవారం మధ్యాహ్నం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘ ఎన్నికలలో నూతనంగా ఎన్నికైన జిల్లా అధ్యక్షుడు కర్బుజా రవీందర్ మాట్లాడుతూ సమాజ హితం కోరుతూ ఇకపై మేము కూడా కార్యక్రమాల్లో ఉంటామని తెలిపారు అనంతరం కార్యవర్గ ప్రధాన కార్యదర్శి కొలిచల రవీందర్ ఫైనాన్స్ సెక్రటరీ గుండేటి గంగాధర్ అసోసియేట్ ప్రెసిడెంట్ అశోక్ రావు లను మరియు కార్యవర్గ సభ్యులను భారత్ సురక్ష సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏసీఎస్ రాజు ఆధ్వర్యంలో జిల్లా శాఖ ఆధ్వర్యంలో శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారుఈ కార్యక్రమంలో జగిత్యాల్ సిటీ కేబుల్ అధినేత టీవీ సూర్యం తపస్ జిల్లా అధ్యక్షులు బోనగిరి దేవయ్య ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు వీరితోపాటు సమరసతా వేదిక జిల్లా అధ్యక్షుడు చిట్ల గంగాధర్ బీసీ సంక్షేమ సంఘం జిల్లా మహిళ అధ్యక్షురాలు అరవ లక్ష్మి భారత్ సురక్ష సమితి నాయకులు కార్యదర్శి సింగం గంగాధర్ ఉపాధ్యక్షుడు వేముల పోచమల్లు మాజీ కౌన్సిలర్ బండారు మల్లికార్జున్ కొత్తకొండ బాలన్న గాదాసు భూమన్న అర్బన్ బ్యాంక్ మాజీ వైస్ చైర్మన్ శమీయుద్దీన్ కురిషిద్ అలీ నరేందుల శ్రీనివాస్ ఎడమల వెంకటరెడ్డి బొందుకూరి శ్రీనివాస్ పుప్పాల సత్యనారాయణ గణపతి నరేందర్ రాజు తదితరులు పాల్గొన్నారు

# ఆస్తి కోసం వృద్ధ దంపతులకు వేధింపులు

## కొడుకు కోడలు నుండి రక్షించాలని ఆర్డీవోకు వినతి



**జమ్మికుంట, నవంబర్ 12 (నినాదం):** ఆస్తికోసం నవ మాసాలు మోసి కనిపించిన పెద్ద కొడుకు తో పాటు కోడలు తెల్ల కాగితం మీద సంతకం చేయించుకొని ఆస్తి కాజేయాలని ప్రయత్నిస్తున్నారని హుజురా బాద్ ఆర్డిఓ కార్యాలయంలో ఫిర్యాదు చేసిన జమ్మికుంట పట్టణంలో చోటుచేసుకుంది. జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని 22వ వార్డుకు చెందిన గుల్లి లక్ష్మీ -మొగిలి లకు ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నది. పెద్ద కొడుకు కోడలు గుల్లి సంపత్ - స్వరూప లు మాకు ఉన్న ఆస్తి రాసి ఇవ్వాలని తెల్ల కాగితం మీద సంతకాలు చేయించుకు న్నారని వారు ఆర్డీవోకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ, వ్యవసాయ కూలీ పనులు చేసుకుంటూ జీవిస్తున్న మాకు మొగిలి 2017 సంవత్సరంలో రెండు కాళ్లు కోల్పోయాడని అప్పటినుంచి కనీసం మా బాగోగులు కూడా చూడని పెద్ద కొడుకు కోడలు ఇప్పుడు ఆస్తి కోసం మాతోపాటు మా చిన్న కొడుకును వేధింపులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మా పెద్ద కోడలు స్వరూప అంగన్వాడి టీచర్ గా విధులు నిర్వహిస్తూ ఆర్థికంగా ఉన్నప్పటికీ ఆస్తి కోసం మమ్మల్ని వేధిస్తున్నారని గుల్లి లక్ష్మి ఆవేదన వ్యక్తం చేశారు. మా పెద్ద కొడుకు కోడలు గత పది సంవత్సరాలుగా వేధింపులకు గురి చేసినప్పటికీ ఓపికతో ఉన్నామని అధికారులు విచారణ చేసి మాకు న్యాయం చేయాలని హుజురాబాద్ ఆర్డీవో ను కలిసినట్లు తెలిపారు. గతంలో ఇదే విషయంపై జమ్మికుంట పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినప్పటికీ మాకు న్యాయం జరగలేదని ఆమె పేర్కొన్నారు. మాకు ఉన్న ఆస్తిపాస్తులు ముగ్గురు పిల్లలకు సమానంగా పంచుతామని చెప్పినప్పటికీ, మొత్తం ఆస్తి నాకే కావాలని పెద్ద కొడుకు కోడలు నరకం చూపిస్తున్నారని ఈ విషయంలో అధికారులు స్పందించి మాకు న్యాయం చేయాలని ఆమె కోరారు. ఇటీవలే కూతురు రమాదేవి తన భర్తను కోల్పోయి హైదరాబాదులో జీవిస్తుందని మాకు ఉన్న ఆస్తి లో ఆమెకు కూడా భాగం ఇస్తామని తెలిపారు.



# అల్ఫోర్స్ పాఠశాలలో ఘనంగా ఖేల్ ఉత్సవ్

**కరీంనగర్, నవంబర్ 12(నినాదం):** విద్యార్థులకు క్రీడల పట్ల ఆసక్తిని పెంపొందించాలని, వాటిలో పాల్గొనేందుకు ప్రోత్సాహం అందించాలని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి. నరేందర్ రెడ్డి, స్థానిక కొత్తపల్లి లోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో నిర్వహించినటువంటి ఖేల్ ఉత్సవ్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, విద్యార్థులకు ఇష్టమైన క్రీడలలో శిక్షణ ఇప్పించాలని, నైపుణ్యం సాధించే విధంగా ప్రోత్సాహం అందించాలని తెలిపారు. పాఠశాలలో విద్యార్థులకు నిపుణులైన వ్యాయామ ఉపాధ్యాయులచే శిక్షణ ఇప్పిస్తూ వివిధ స్థాయిలలో నిర్వహింపబడేటువంటి పోటీలకు ఎంపిక చేయడం జరుగుతుందని చెప్పారు. ప్రాథమిక శిక్షణలో ఇచ్చినటువంటి ప్రోత్సాహాన్ని కొనసాగిస్తూ, విద్యార్థుల్లో దాగిన ప్రతిభను వెలికి తీస్తున్నామని చెప్పారు. ప్రాథమికంగా పాఠశాల స్థాయిలో నిర్వహించి పోటీలకు ఎంపిక చేయడం జరుగుతుందని చెప్పారు. వార్షిక ప్రణాళికలో భాగంగా విద్యార్థులకు వివిధ రకాల క్రీడల పోటీలను నిర్వహించడం జరిగిందని, అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బాలల దినోత్సవాన్ని బహుమతి ప్రధానం చేయడం జరుగుతుందని వారు చెప్పారు. ఉత్సవాలలో భాగంగా ఫుట్బాల్, బాస్కెట్ బాల్, త్రో బాల్, నెట్బాల్, ఖోఖో, కబడ్డి, బ్యాడ్మింటన్, టేబుల్ టెన్నిస్, చెస్ తదితర క్రీడలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, వ్యాయామ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మంత్రి ఉత్తమ్‌ను విమర్శించి దిగజారిన అరవింద్

## కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు



**కోరుట్ల, నవంబర్ 12(నినాదం):** సంపన్న కుటుంబంలో జన్మించిన దేశ రక్షణ కోసం భారత వాయిసేన లో సైనికుడిగా చేరి దేశానికి సేవలందించిన తెలంగాణ రాష్ట్ర పౌర సరఫరాలు, భారీ నీటిపారుదల శాఖ మంత్రి కెప్టెన్ ఉత్తంకుమార్ రెడ్డిని అవినీతి పరుడని నిజామాబాద్ పార్లమెంట్ సభ్యుడు ధర్మపురి అరవింద్ విమర్శించడం దయ్యాలు వేదాలు వల్లించినట్టుగా ఉందని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు అన్నారు. బుధవారం కోరుట్లలో పత్రిక విలేకరులతో జువ్వాడి మాట్లాడుతూ ధర్మపురి అరవింద్ నిజామాబాద్ పార్లమెంటు పరిధిలోని ప్రజలకు ఏం ఒరగబెట్టావని నిలదీశారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు కేంద్రం నుండి రావాల్సిన నిధుల కోసం ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, ఇతర కేంద్ర మంత్రులను కలిసి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి పనులు సాధిస్తున్నారని కానీ నిజామాబాద్ పార్లమెంట్ సభ్యుడు ధర్మపురి అరవింద్ అధికార పార్టీ ఎంపీగా కేంద్రం నుంచి నిధులు సాధించడంలో పూర్తిగా విఫలమయ్యాడని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని, మంత్రులను కానీ కలిసి నియోజకవర్గ సమస్యలు రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తేవడంలో పూర్తిగా విఫలమై రెచ్చగొట్టే పత్రిక ప్రకటనలతో కాలం గడుపుతున్నాడన్నారు. గతంలో డబ్బు సూట్ కేసులు మోసిన చరిత్ర అరవింద్ దని ఇలాంటివ్యక్తి నిజాయితీ పరుడైన మంత్రి కెప్టెన్ ఉత్తమ్ కుమార్ రెడ్డిని విమర్శిస్తే సహించబోమని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు హెచ్చరించారు.

# ప్రజల ఆశీర్వాదంతో కాంగ్రెస్ పార్టీ విజయపరంపర కొనసాగుతోంది

**ఇక్కడ అర్బన్ బ్యాంక్ ఎన్నికలు అక్కడ జూబ్లీ హిల్స్ ఎన్నికలలో విజయం**

**రాబోయే రోజుల్లో అన్ని స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇదే విజయ పరంపర కొనసాగుతది**

**సుడా నిధులతో పలు అభివృద్ధి పనులు నగర సుందరీకరణ పనులు చేపడుతున్నాం**

**సుడా చైర్మన్, నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి**



**కరీంనగర్, నవంబర్ 12(నినాదం):** ముందే తెలిపినట్టు అర్బన్ బ్యాంక్ ఎన్నికల్లో బ్యాంక్ సభ్యులు కాంగ్రెస్ నాయకులను గెలిపించారని చైర్మన్ ఎన్నికతో అర్బన్ బ్యాంక్ కాంగ్రెస్ ఖాతాలోకి వచ్చిందని అర్బన్ బ్యాంక్ కాంగ్రెస్ దే అని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. ఆర్ అండ్ బి గెస్ట్ హౌజ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జూబ్లీ హిల్స్ ఎన్నికలలో కూడా భారీ మెజారిటీతో కాంగ్రెస్ గెలుస్తుందని రాబోయే రోజుల్లో అన్ని స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇదే విజయ పరంపర కొనసాగుతుందని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. ఇక్కడి నుండి వెళ్లి జూబ్లీ హిల్స్ ఎన్నికలలో పనిచేసిన ప్రతి నాయకునికి కార్యకర్తకు కృతజ్ఞతలు తెలియజేశారు. గ్రామాలతో పాటు నగర ప్రజలు కూడా కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల సంతృప్తితో ఉన్నారని రాబోయే రోజుల్లో మంత్రులు శ్రీధర్ బాబు,పొన్నం ప్రభాకర్,లక్ష్మణ్ కుమార్ ల, శాసన సభ్యులు కవ్వంపల్లి సత్యనారాయణ, మేడిపల్లి సత్యం ల సహకారంతో కాంగ్రెస్ పార్టీ నాయకులం,కార్యకర్తలం మరింత రెట్టింపు ఉత్సాహంతో పని చేస్తామని నరేందర్ రెడ్డి అన్నారు. సుడా నిధులతో పలు అభివృద్ధి, సుందరీకరణ పనులు చేపట్టామని రాజీవ్ చౌక్ సుందరీకరణతో పాటు రాజీవ్ గాంధీ కాంస్య విగ్రహం ఏర్పాటు చేస్తున్నామని,వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ముందు కూడలి సుందరీకరణ చేస్తున్నామని,ప్రధాన రహదార్లలోని డ్రైనేజీలపై వర్టికల్ గార్డెన్లు ఏర్పాటు చేస్తామని అల్గునూర్ బ్రిడ్జి పై గార్డెన్ ఏర్పాటు చేస్తామని వీటితో పాటుగా అవసరమైన ప్రాంతాలలో అభివృద్ధి పనులు చేపట్టి అన్ని స్థానిక సంస్థల ఎన్నికలలో విజయ పరంపర కొనసాగిస్తామని నరేందర్ రెడ్డి అన్నారు. ఈ విలేఖరుల సమావేశంలో ఎండి తాజ్,కొరివి అరుణ్ కుమార్,కుర్ర పోచయ్య,ఎండి చాంద్,అస్థపురం రమేష్,అనిల్ కూమార్, మిరాజ్, బషీర్, భారీ,ఆంజనేయులు, అష్రఫ్,హనీఫ్ తదితరులు పాల్గొన్నారు.


# ఉద్యోగులకు పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలి

**విద్యుత్ రంగంలో అహర్నిశలు పనిచేస్తున్నా 1104 యూనియన్ పాత్ర అనిర్వచనీయం.**

**తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ జి. సాయి బాబు రాష్ట్ర జనరల్ సెక్రటరీ**



**కరీంనగర్, నవంబర్ 12(నినాదం):** తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ 1104 జిల్లా సర్వ సభ్య సమావేశం. ఎన్నికలు బుధవారం రోజున గోపి కృష్ణ ఫంక్షన్ హాల్ లో నిర్వహించినట్లు ప్రాంతీయ అధ్యక్షులు ఆకుల వీరయ్య తెలిపారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర అధ్యక్షుడు వేమునూరి వెంకటేశ్వర్లు, సాయి బాబు రాష్ట్ర జనరల్ సెక్రటరీ, కంటే రాజేందర్ కార్య నిర్వాహక అధ్యక్షులు,డిస్కం అధ్యక్షుడు బి. రఘునందన్ , సాల్వాజి వెంకట రమణ రావు డిస్కమ్ కార్యదర్శి, బొమ్మ సత్తి రెడ్డి, కార్య నిర్వాహక అధ్యక్షులు హరిఫుదిన్ అదనపు కార్యదర్శి , సిహెచ్.భాస్కర్ ప్రాంతీయ కార్యదర్శి కే. నర్సింగ రావు , ప్రాంతీయ కార్య నిర్వహక అధ్యక్షుడు ఎన్ వి. రమణ రెడ్డి అదనపు కార్యదర్శి డివిజన్ నాయకులు సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జి. సాయి బాబు రాష్ట్ర జనరల్ సెక్రటరీ మాట్లాడుతూ, విద్యుత్ రంగంలో అహర్నిశలు పని చేస్తున్న ఉద్యోగులలో 1104 సభ్యుల పాత్ర అనిర్వచనీయం. అందరికీ పాత పెన్షన్ ఇవ్వాలని, ప్రమోషన్ లు అందించాలని,జయ ఓ రిక్రూట్మెంట్ లో ఇచ్చిన వన్ టైం ఎక్సంప్షన్ రద్దు చేయాలని, ఆర్టిసన్ లకు ఏపిసెబీ సర్వీస్ రెగ్యులేషన్స్ ప్రకటించాలని, గ్రేడ్ చేంజ్ చేయాలని, ఏంఆర్టీ లో ప్రమోషన్ కోసం రాజి లేని పోరాటం చేస్తానని, అపరిష్కృత సమస్యలను సాధించటం కోసం సమ్మె కైన సిద్ధం గా ఉండాలని త్వరలోనే పిఆర్సి కమిటీ ఏర్పాటు చేయాలని, అన్మాన్డ్ లను ఆర్టిసన్ గా చేయాలని డిమాండ్ చేశారు. ఉచిత డిస్కం నిర్ణయాన్ని వెనుకకు తీసుకోవాలని కోరారు. అనంతరం జరిగిన ఎన్నికలలో టీ.మహేందర్ రావు ప్రాంతీయ అధ్యక్షులుగా టీ. రాములు ప్రాంతీయ కార్య నిర్వాహక అధ్యక్షులు, రంగు వెంకటనారాయణ ప్రాంతీయ కార్యదర్శి గా, కన్నం నర్సింగ రావు ప్రాంతీయ అదనపు కార్యదర్శి గా ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు సాల్వాజి వెంకట రమణ రావు డిస్కమ్ కార్యదర్శి తెలిపారు. ఇట్టి కార్యక్రమానికి మేక రమేష్ బాబుఎస్ఈ, జై. రాజం, తిరుపతి, లక్ష్మారెడ్డి డిఈ లు, రాజేంద్ర ప్రసాద్ ఎస్ఏఓ, జిల్లాలోని రాష్ట్ర నాయకులు, డిస్కం నాయకులు అన్ని డివిజన్ల నాయకులు, మహిళలు, సభ్యులు, ఆర్టిసన్స్, అన్మాన్డ్ అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమం దిగ్విజయం చేశారని తెలిపారు.



# ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ బోర్డు అధికారుల విచారణ

**జమ్మికుంట, నవంబర్ 12 (నినాదం):** జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం ఇంటర్ బోర్డ్ అధికారులు విచారణ చేపట్టారు. జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇటీవల కాలంలో లెక్చరర్ల మధ్య తలెత్తిన సమస్యతో పాటు విద్యార్థుల పట్ల లెక్చరర్లు ప్రవర్తిస్తున్న తీరును నిరసిస్తూ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో విద్యార్థులు పోలీస్ స్టేషన్ మెట్లు ఎక్కడం జరిగింది. కళాశాలలో ఉన్న ఓ లెక్చరర్ విద్యార్థులను ఫీజు కట్టనివ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తుందంటూ వారు వాపోవడంతో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరుగుతున్న అంశాలను గురించి కమిషనర్ ఆదేశాల మేరకు స్పెషల్ ఆఫీసర్ రమణారావు విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా అధికారులు విద్యార్థులతో మాట్లాడడంతో పాటు కళాశాలలో పనిచేస్తున్న లెక్చరర్లతో విడివిడిగా మాట్లాడి పూర్తి సమాచారాన్ని తీసుకున్నారు. విద్యార్థులు కళాశాలకు సరిగా వస్తున్నారా లేదా అనే విషయాలతో పాటు బోధన విషయాలకు సంబంధించిన అంశాలను పరిగణలోకి తీసుకొని పూర్తిస్థాయిలో విచారణ చేపట్టారు. కళాశాలలో నెలకొన్న సమస్యలను గురించి విద్యార్థులు లెక్చరర్లు ఇచ్చిన సమాచారం మేరకు తుది నివేదికను తయారుచేసి కమిషనర్ దృష్టికి తీసుకొని వెళ్తామని వారు పేర్కొన్నారు. ఈ విచారణలో డి ఐ ఈ ఓ గంగాధర్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.


# పారమిత విద్యార్థినికి జిల్లా కలెక్టర్ అభినందనలు



**కరీంనగర్, నవంబర్ 12(నినాదం):** జాతీయస్థాయి ఆర్చరీ ఛాంపియ న్షిప్ పోటీలకు ఎంపికైన పారమిత విద్యార్థిని,అభినందించిన జిల్లా పాలనాధికారి ఇటీవల తెలంగాణ ఆర్చరీ అసోసియేషన్ ఆధ్వర్యంలో తెల్లాపూర్, హైదరాబాద్ లో జరిగిన రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ అండర్-18 బాల బాలికల ఆర్చరీ ఛాంపియన్ షిప్ పోటీలలో స్థానిక పద్మనగర్ పారమిత హెరిటేజ్ పాఠశాలకు చెందిన 10 వ తరగతి విద్యార్థిని తాడూరి హరిణి రెడ్డి అత్యుత్తమ ప్రతిభను కనబరిచి కాంస్య పతకం సాధించి జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యారని పాఠశాల డైరెకర్ హన్మంత రావు తెలిపారు. ఈ నెల 25 వ తేదీ నుండి 30 వ తేదీవరకు అరుణాచల్ ప్రదేశ్ రాష్ట్రం ఈటానగర్ లో జరగబోయే జాతీయస్థాయి ఆర్చరీ అసోసియేషన్ వారి ఆద్వర్యంలో జరగనున్న 24 వ జాతీయస్థాయి సబ్ జూనియర్ ఆర్చరీ బాలబాలికల అండర్-18 ఛాంపియన్షిప్ పోటీలలో పాల్గొననుంది. జాతీయస్థాయికి ఎంపికైన విద్యార్థిని ని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి స్థానిక కలెక్టర్ కార్యాలయంలో ప్రత్యేకంగా అభినందించారు. ఈ సంధర్భంగా పాఠశాల చైర్మన్ డా ఇ. ప్రసాదరావు, డైరెక్టర్స్ ప్రసూన, అనూకర్ రావు, రశ్మిత, వి.యు. యం. ప్రసాద్, వినోద్ రావు, హన్మంతరావు, ప్రధానోపాధ్యాయుడు గోపికృష్ణ, సమన్వయ కర్త రబీంద్ర పాత్రో, వ్యాయామ ఉపాధ్యాయులు యస్.రాజు, రాజబాపు, శ్రీనాథ్, గోలి సుధాకర్ లు అభినందించారు.

# 17న హైదరాబాదులో పెన్షనర్ల మహా ధర్నా..

## విశ్రాంత ఉద్యోగుల రాష్ట్ర కన్వీనర్ కోహెడ చంద్రమౌళి పిలుపు



**జమ్మికుంట, నవంబర్ 12 (నినాదం):** పెన్షనర్ల బకాయిలు చెల్లించకుండా, పెన్షనర్ల ఉసురు తీస్తున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పెన్షనర్ల పట్ల పక్షపాత ధోరణి,ఇచ్చిన హామీలు మరిచి మొండి చేయి చూపటం, నిర్లక్ష్య ధోరణి వహించడం పట్ల నిరసన వ్యక్తం చేస్తూ ఈనెల 17న తెలంగాణ ప్రభుత్వ పెన్షన్దారుల సంయుక్త కార్యాచరణ సమితి ఆధ్వర్యంలో హైదరాబాదులోని ఇందిరాపార్క్ దగ్గర పెద్ద ఎత్తున మహా ధర్నా నిర్వహిస్తున్నామని రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ కోహెడ చంద్రమౌళి పిలుపునిచ్చారు. రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా కార్యవర్గ సమావేశం జిల్లా ఉపాధ్యక్షులు గద్దె జగదీశ్వర చారి అధ్యక్షతన బుధవారం రోజు స్థానిక ప్రైవేట్ కాలేజీలో సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర కన్వీనర్ కోహెడ చంద్రమౌళి మాట్లాడుతూ 2024 మార్చి నుండి ఇప్పటివరకు ఉద్యోగ విరమణ చెందిన ఉద్యోగులు,ఉపాధ్యాయుల బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఏడాదిన్నర కాలంగా ఉద్యోగ విరమణ చెందిన ఉద్యోగులకు రావలసిన జిపిఎఫ్, జిఐఎస్, లీవ్ ఎన్కాష్మెంట్, కమ్యూటేషన్ మరియు గ్రాట్యూటీ అందలేదని అన్నారు. ఉద్యోగ విరమణ పొందిన తర్వాత వెంటనే రావాల్సిన బకాయిలు అందక పెన్షనర్లు నానా ఇబ్బందులు పడుతున్నారని, గతంలో ఇలాంటి పరిస్థితి ఉండేది కాదని అన్నారు. ఈ విషయమై ప్రభుత్వానికి ఎన్నిసార్లు విన్నవించిన పెడచెవిన పెడుతున్నందున ఈ మహా ధర్నా కార్యక్రమం చేపడుతున్నామని తెలిపారు. ఉద్యోగ విరమణ బకాయిలు వచ్చేంతవరకు పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం ధర్నా కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి సుంకేశాల ప్రభాకర్ రావు మాట్లాడుతూ ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుండి జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల మరియు కరీంనగర్ నుండి దాదాపు 400 మందిని తరలించనున్నామని తెలిపారు. పెన్షనర్ల పట్ల ప్రభుత్వం అనుసరిస్తున్న నిర్లక్ష్య ధోరణి ఎండగట్టేందుకుగాను ఉద్యోగ విరమణ చెందిన ఉద్యోగులు, ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు. ఈ సమావేశంలో కోశాధికారి కనపర్తి దివాకర్,రాజన్న సిరిసిల్ల జిల్లా ఉపాధ్యక్షులు వంగ సుధాకర్, పాలోజు రవీందర్, రవీంద్ర కుమార్, నరసయ్య రవీందర్, శ్రీనివాసరెడ్డి తదితరులు ప్రసంగించారు.

# శాతవాహన ఆచార్యునికి జీవిత సాఫల్య బహుమతి



**కరీంనగర్, నవంబర్ 13(నినాదం):** రాష్ట్ర మైనారిటీ సంక్షేమ శాఖ, తెలంగాణ ఉర్దూ అకాడమీ ఆధ్వర్యంలో రాష్ట్రంలోని విశ్వ విద్యాలయాలలో ఉర్దూ పరిశోధనలో అత్యుత్తమ ప్రతిభ చూపించిన ఆచార్యులకు బహుమతులు ప్రధానం చేసింది. మన శాతవాహన విశ్వవిద్యాలయ ఉర్దూ విభాగ సహాయ ఆచార్యులు డాక్టర్ నజీముద్దీన్ మునవర్ ఉర్దూలో చేసిన పరిశోధనలకుగాను జీవిత సాఫల్య పురస్కార బహుమతికి ఎంపిక చేసి ప్రశంసా పత్రంతో పాటు 50 వేల రూపాయల నగదు బహుమతిని రవీంద్ర భారతిలో రాష్ట్ర మైనారిటీ శాఖామాత్యులు మహమ్మద్ అజారుద్దీన్ చేతుల మీదుగా అందజేశారు. జగిత్యాల వాసైన డాక్టర్ నజీముద్దీన్ మునావర్ ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఎం. ఏ ఉర్దూ, పిహెచ్డి పూర్తి చేసి 2008లో ఉర్దూ విభాగంలో చేరారు. దాదాపు 21 సంవత్సరాల బోధన అనుభవం కలిగి ఉన్న ఆయన గతంలో ఉర్దూ శాఖాధిపతిగా వ్యవహరించారు. ప్రస్తుతం ఉర్దూ విభాగ బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్మన్‌గా స్పోర్ట్స్ బోర్డుకు సెక్రెటరీగా, విశ్వవిద్యాలయాల వసతి గృహాల చీఫ్ వార్డెన్గా వ్యవహరిస్తున్నారు. ఆయన మూడు పుస్తకాలు రచించి నాలుగు పుస్తకాలకు సంపాదకుడిగా పని చేశారు. మూడు జాతీయ, ఒక అంతర్జాతీయ సదస్సును నిర్వహించారు. దాదాపు 15 పరిశోధన పత్రాలను వివిధ సెమినార్లలో సమర్పించారు. 25 పత్రాలను వివిధ పుస్తకాలలో రాశారు. ఆయన రాసిన మూడు పుస్తకాలకు ఉత్తమ పుస్తకాలుగా బహుమతి పొందారు. ఆయన మూడు రెఫ్రెషర్ కోర్సులు ఓరియంటల్ లాంగ్వేజ్,మల్టీ లాంగ్వేజ్, ఎడ్యుకేషనల్ సైకాలజీలలో పూర్తి చేశారు. ఈయన ఇంతకుముందు 2023 24 సంవత్సరానికి ఉర్దూ అకాడమీ నుంచి ఉత్తమ టీచర్ బహుమతిని కూడా అందుకున్నారు. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య యు ఉమేష్ కుమార్, రిజిస్ట్రార్ ఆచార్య జాస్తి రవికుమార్‌తో కలిసి శాలువతో విశ్వవిద్యాలయ పరిపాలనా భవనంలో సత్కరించి అధ్యాపకులు మేలైన పరిశోధనలతో విశ్వవిద్యాలయాలకు పేరు తీసుకురావాలని వీటి వలన నాక్ అక్రిడేషన్ సులువు అవుతుందని అధ్యాపకులు మేలైన పరిశోధనలతో విశ్వవిద్యాలయాలకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాలలో ప్రిన్సిపల్ ఆచార్య సుజాత,ఉర్దూ విభాగాధిపతి డాక్టర్ అబ్రారుల్ బాఖీ, డాక్టర్ జాఫర్, డాక్టర్ హుమేరా తస్లీమ్, వివిధ శాఖధిపతులు విద్యార్థిని విద్యార్థులు అభినందించారు.

# లబ్ధిదారుల వివరాలు ఆన్లైన్ పోర్టల్‌లో అప్లోడ్ చేయాలి

**కలెక్టర్ ఆదర్శ్ సురభి ఎంపీడీవోలకు ఆదేశం**




**వనపర్తి ప్రతినిధి, నవంబర్ 12 (నినాదం):** ప్రధానమంత్రి ఆవాస్ యోజన లబ్ధిదారుల వివరాలు ఆన్లైన్ పోర్టల్ లో అప్లోడ్ చేసే ప్రక్రియ వారం లోపు పూర్తిచేయించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఎంపీడీఓ లను ఆదేశించారు.బుధవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఎంపీడీవోలతో పీఎంఏవై, ఇందిరమ్మ ఇల్లు, రెండు పడకల ఇళ్లు, ఉపాధి హామీ పనులపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.ప్రధానమంత్రి ఆవాస్ యోజన లబ్ధిదారుల వివరాలు ఆన్లైన్ పోర్టల్ లో అప్లోడ్ చేసే ప్రక్రియ వనపర్తి జిల్లాలో చాలా మందకొడిగా సాగుతుందని, అందులో చిన్నంబావి మండలం చాలా వెనకబడి ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆన్లైన్ అప్లోడ్ చేసే ప్రక్రియను వేగవంతం చేసి ఈ వారాంతం లోపు పూర్తి చేయించాలని ఎంపీడీఓ లను ఆదేశించారు.అదే విధంగా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసి ఇంకా గ్రౌండింగ్ కానీ వాటిపై దృష్టి పెట్టి వెంటనే గ్రౌండింగ్ చేయడమా లేదా రద్దు చేయడమో చేయాలని ఆదేశించారు.డబ్బుల ఇబ్బందుల వల్ల నిర్మాణం ప్రారంభించని వారికి మహిళా సంఘాలు, బ్యాంకర్లతో మాట్లాడి రుణాలు ఇప్పించాలని సూచించారు.వెంటనే గ్రామస్థాయిలో సమావేశాలు నిర్వహించి గ్రౌండింగ్ చేయని వారితో మాట్లాడి నిర్మాణ పనులు ప్రారంభించే విధంగా చూడాలన్నారు. ఇప్పటి వరకు గ్రౌండింగ్ అయిన ఇందిరమ్మ ఇళ్లకు ఉపాధి హామీ పథకం కింద వ్యక్తిగత మరుగుదొడ్లు మంజూరు చేయాలని సూచించారు.జిల్లాలో ఇప్పటికే నిర్మాణం పూర్తి చేసి ఉన్న రెండు పడకల ఇళ్లు 524 ఎవరికి కేటాయించకుండా ఉన్నాయని, వాటిని త్రిసభ్య కమిటీ, ఇందిరమ్మ కమిటీ సమన్వయంతో పనిచేసి ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తుదారుల్లో ఎల్ 1, ఎల్ 2 జాబితా నుండి అర్హులైన వారిని గుర్తించి రెండు పడకల ఇళ్ల కేటాయింపు ప్రక్రియ పూర్తి చేయాలని సూచించారు. ఉపాధి హామీ పథకం కింద విద్యాలయాలకు మరుగుదొడ్లు, కిచెన్ షెడ్, ప్రహరీ గోడ మంజూరు చేసేందుకు అవకాశం ఉందని, అందువల్ల అన్ని విద్యాలయాలను పరిశీలించి ఏ పాఠశాలకు మరుగుదొడ్లు అవసరం ఉన్నాయి, కిచెన్ షెడ్, ప్రహరీ ఎవరికి అవసరం ఉందో పూర్తి నివేదికను శుక్రవారం లోగా నిర్ణీత ప్రొఫార్మా లో అందజేయాలని ఆదేశించారు.ఉపాధి హామీ కింద పనుల రోజుల సంఖ్య పెంచాలని, పనులు మంజూరు చేసినా లేబర్ తో పనులు చేయించకపోవడం సరికాదని చెప్పారు.అదేవిధంగా ఉపాధిహామీ కూలీల ఇకెవైసి ప్రక్రియ వంద శాతం పూర్తి చేయించాలని సూచించారు. అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) యాదయ్య, డి ఆర్ డి ఓ పిడి ఉమాదేవి, పంచాయతీ రాజ్ ఈఈ మల్లయ్య, హౌసింగ్ పీడీ విటోభ, డిపిఓ తరుణ్ చక్రవర్తి, డిప్యూటీ సీఈవో రామమహేశ్వర రావు, ఎంపీడీఓ లు, ఎంపీఓ లు తదితరులు వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు.

## తల్లికి తలకొరివి పెట్టిన కూతురు



**మునుగోడు నవంబర్ (నినాదం)** :మునుగోడు మండల కేంద్రంలో రజక కాలనీలో రేవేల్లి కోటమ్మ (భర్త) ఫక్కీర్ (80) మంగళవారం మధ్యాహ్నం మరణించింది.వారికి ఇద్దరు కూతుళ్లు బుధవారం అంత్యక్రియలు జరగగ చిన్న కూతురు తల్లికి తలకొరివి పెట్టడం జరిగింది. తల్లికి తలకొరివి పెట్టిన తీరుని చూసి, వచ్చిన వారందరూ కన్నీరు పెడుతూ, శోకసముద్రంలో మునిగారు.

## మహిళలు రుణాలు సద్వినియోగం చేసుకోవాలి



**నూతనకల్ నవంబర్ 12నినాదం :**సెర్ప్ ద్వారా అందించే స్వయం ఉపాధి రుణాలను మహిళలు సంయోగం చేసుకోవాలని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి అప్పారావు అన్నారు.మండల కేంద్రంలో టీ స్టాల్, కిరాణం షాప్, పాలకేంద్రం యూనిట్లు బుధవారం పరిశీలించారు. యూనిట్ల నిర్వహణ పట్ల సంతృప్తి వ్యక్తపరిచారు.మండలం ఆదర్శంగా నిలిచేలా యూనిట్లను నడిపించుకోవాలన్నారు.అందుకు స్థానిక అధికారులు ఎప్పటికప్పుడు లబ్ధిదారులకు సలహాలు,సూచనలు ఇవ్వాలని సూచించారు.మహిళా అభ్యున్నతికి,కుటుంబం ఆర్థికంగా బలోపేతం కావడానికి సెర్ప్ రుణాలు ఉపయోగపడుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీఆర్డీఓ సురేష్, డిపిఎం లక్ష్మీనారాయణ,అరవింద్ కుమార్,ఏపిఎం వెంకట్ రెడ్డి,నగేష్,సీసీ సునీత, లబ్ధిదారులు భాగ్యలక్ష్మి,నఫీసా తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణం కోసం స్థల పరిశీలన



**చింతపల్లి ,నవంబర్ 12 ( నినాదం)** :మండలంలోని కుర్మేడు గ్రామంలో 98వ సర్వే నెంబర్ లో 33/11 కేవీ సబ్ స్టేషన్ నిర్మాణం కోసం కేటాయించిన స్థలాన్ని విద్యుత్ అధికారులతో పాటు మాజీ ఎంపీటీసీ ఉప్పు శ్రీశైలం ఆధ్వర్యంలో బుధవారం స్థలాన్ని పరిశీలించారు. సబ్ స్టేషన్ నిర్మాణం కోసం స్థల పరిశీలన చేసిన డి విద్యాసాగర్ మాట్లాడుతూ ఈ ప్రాంతంలో విద్యుత్ సబ్స్టేషన్ ఏర్పాటుతో రైతులకు ఎలాంటి అంతరాయం కలగకుండా విద్యుత్ పంపిణీ జరుగుతుందని తెలిపారు. అనంతరం మాజీ ఎంపిటిసి ఉప్పు శ్రీశైలం మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ కృషితో మంజూరైన విద్యుత్ సబ్స్టేషన్ పట్ల ప్రజలు, రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. సబ్ స్టేషన్ నిర్మాణం జరిగినట్లయితే ఈ ప్రాంతంలో ఎలాంటి లో వోల్టేజీ సమస్య ఉండబోదని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఏ ఈ మురళీకృష్ణ, మాజీ సర్పంచ్ బజార్ తదితరులు పాల్గొన్నారు.

## వివోఏలకు కాంగ్రెస్ ఇచ్చిన ఎన్నికల వాగ్దానాలు అమలు చేయాలి

**పని భారం తగ్గించాలి**

**జిల్లా గౌరవ అధ్యక్షులు సిహెచ్ లక్ష్మి నారాయణ**



**నల్లగొండ ప్రతినిధి నవంబర్ 12( నినాదం )** :తెలంగాణ ఐకెపి వివోఏ ఉద్యోగులకు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు వచ్చిన వాగ్దానాలను వెంటనే అమలు చేయాలని తెలంగాణ ఐకెపి వివో ఏ ఉద్యోగుల సంఘం (సిఐటియు) జిల్లా గౌరవ అధ్యక్షులు సిహెచ్ లక్ష్మీనారాయణ డిమాండ్ చేశారు.బుధవారం యూనియన్ జిల్లా జనరల్ బాడీ సమావేశం జిల్లా అధ్యక్షుడు సిహెచ్ దుర్గయ్య అధ్యక్షతన దొడ్డి కొమరయ్య భవన్ లో జరిగింది. అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని డిఆర్ డి ఏ పిడి శేఖర్ రెడ్డి కి అందజేశారుఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన మాట్లాడుతూ కాంగ్రెస్ మేం అధికారంలోకి వస్తే 18 వేల కనీస వేతనాన్ని అమలు చేస్తామని హామీ ఇచ్చి రెండు సంవత్సరాలు గడుస్తున్నా ఇంతవరకు అమలు చేయలేదని విమర్శించారు. చాలీచాలని వేతనాలతో అర్ధాకలతో వివోఏలు పనిచేయాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. వివోలకు సంబంధంలేని బుధవారం రివ్యూ మీటింగ్స్, ఉల్లాస్ యాప్ లో పని ఆపాలని, ఆన్లైన్ పని ఆపాలని కోరారు.ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సిహెచ్ దుర్గయ్య పొడిచేటి సులోచన,జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఏ వెంకన్న, జిల్లా ఉపాధ్యక్షులు అనిమల్ల శేఖర్, కోశాధికారి ఆర్ రాజు నాయక్, నాయకులు రేణుక, ఎం మంగమ్మ, పడిశల సైదులు, నగేష్ తదితరులు పాల్గొన్నారు

## ప్రాథమిక పాఠశాలకు ప్యూరిఫైడ్ వాటర్ ప్లాంట్ బహుకరణ

**సూర్యాపేట ప్రతినిధి నవంబర్ 12 (నినాదం) :**నూతనకల్ మండలం అలుగునూరు ప్రాథమిక పాఠశాలకు దాత పట్టేటి వెంకటయ్య కుమారుడు పట్టేటి రవి కిరణ్ బుధవారం ప్యూరిఫైడ్ వాటర్ ప్లాంట్ బహూకరించారు .ఈ సందర్భంగా దాతలు మాట్లాడుతూ విద్యార్థులకు స్వచ్ఛమైన మంచినీరు అందించే లక్ష్యంతో వాటర్ ప్లాంట్ బహూకరించామని తెలిపారు .విద్యార్థులు బాగా చదువుకొని పాఠశాలకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆకాంక్షించారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఉప్పు నాగయ్య మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి సహకరిస్తున్న దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. నూతనకల్ మండలంలో ఉత్తమ ప్రాథమిక పాఠశాలగా అవార్డు లభించిందని గుర్తు చేశారు. దాతల సహకారంతో పాఠశాలను మరింత అభివృద్ధి చేస్తామని అన్నారు . ఈ కార్యక్రమంలో గ్రామ సెక్రెటరీ రమేష్, ఉపాధ్యాయులు నాగేశ్వరరావు, శ్రీనివాస్ ,రేణుక ,రవీందర్, ముత్తయ్య, లక్ష్మయ్య, పాల్గొన్నారు.



## రాష్ట్ర స్థాయి స్విమ్మింగ్ పోటీలకు ఎంపికైన జిల్లా పరిషత్ బాలుర పాఠశాల విద్యార్థులు

**మహాదేవపూర్ నవంబర్ 12, (నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ జిల్లా పరిషత్ బాలుర పాఠశాల కు చెందిన విద్యార్థులు జీడి కైలాష్ , రంజిత్ లు రాష్ట్రస్థాయి స్విమ్మింగ్ మరియు వాలీబాల్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు తెలిపారు. ఈనెల 13 నుండి 15వ తేదీలలో మేడ్చల్ జిల్లాలో రాష్ట్ర స్థాయి స్విమ్మింగ్ మరియు వాలీబాల్ పోటీలలో పాల్గొన్నట్లు ఆయన తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను జిల్లా విద్యాధికారి రాజేందర్ అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక కావడం సంతోషకరమైన విషయమని మరి కాస్త కష్టపడి జాతీయస్థాయిలో రాణించాలని ఆటలతో పాటు చదువులో కూడా పట్టుదలతో కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అనిల్ కుమార్, ఉపాధ్యాయులు రాజిరెడ్డి, ప్రభాకర్ రెడ్డి, తిరుపతి రెడ్డి, రాజయ్య, దేవేందర్ రెడ్డి, లచ్చయ్య, ఫిజికల్ డైరెక్టర్ రమేష్, అనిల్, సమ్మయ్య, అనిత, షాజహా, కవిత తో పాటు పలువురు ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## బొగ్గు ఉత్పత్తి నిరాటకంగా కొనసాగేలా చర్యలు తీసుకోవాలి

**రాష్ట్ర ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ నవీన్ మిట్టల్**



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** విద్యుత్, బొగ్గు ఉత్పత్తి నిరాటకంగా జరిగేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ నవీన్ మిట్టల్ అధికారులకు సూచించారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కెటిపిపి 1, 2 యూనిట్లను మంగళవారం రాత్రి జెన్కో సిఎండి హరీష్, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మలతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యుత్ ఉత్పత్తి స్థితిగతులు, యూనిట్ల పనితీరు, బొగ్గు సరఫరా, యంత్రాంగ నిర్వహణపై అధికారులు వివరాలు తెలిపారు. భద్రతా ప్రమాణాలు, నిర్వహణ ప్రణాళిక, యంత్రాల పనితీరును పర్యవేక్షించి సిబ్బందికి పలు ఆదేశాలు జారీ చేశారు. అనంతరం బొగ్గు నిల్వలు, బాయిలర్ సెక్షన్, కంట్రోల్ రూమ్‌ను పరిశీలించిన అధికారులు మెరుగుదలకు సంబంధించి పలు సూచనలు చేశారు. విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచాలని సూచించారు. ఈ సందర్భంగా అధికారులు సిబ్బందిని ప్రశంసిస్తూ, యూనిట్లు నిరంతరాయంగా నాణ్యమైన విద్యుత్ ఉత్పత్తి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో థర్మల్ డైరెక్టర్ రాజశేఖర్ రెడ్డి, ఈడి లక్ష్మయ్య, సిఈ శ్రీ ప్రకాష్, ఎస్ ఈ ముత్యాలరావు తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం తేమశాతం వచ్చిన వెంటనే మిల్లులకు తరలించాలి

**జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశం**



**వనపర్తి ప్రతినిధి, నవంబర్ 12 (నినాదం)** :వరి కొనుగోలు కేంద్రాలకు రైతులు తెచ్చిన ధాన్యంలో నిర్దేశించిన తేమ శాతం వచ్చిన వెంటనే కేటాయించిన మిల్లుకు ధాన్యాన్ని లోడ్ చేసి తరలించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టర్ వనపర్తి మండలం పెద్దగూడెం తండా పరిధిలో ఏర్పాటు చేసిన ఐకెపి వరి కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. అక్కడ రైతులు ఆర పోసుకున్న వరి ధాన్యం యొక్క తేమ శాతాన్ని కలెక్టర్ పరిశీలించారు. పీపీసీ కేంద్రానికి ధాన్యం తెచ్చిన రైతుల రిజిస్టర్ ను పరిశీలించిన కలెక్టర్ ఎంతమంది రైతులు వచ్చారు, ఎంతమంది ధాన్యంలో నిర్దేశించిన తేమ వచ్చిందని పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతులు తెచ్చిన ధాన్యంలో నిర్దేశించిన తేమ శాతం రావడంతో కేటాయించిన మిల్లుకు లోడ్ చేసి పంపించాలని సూచించారు. కొనుగోలు కేంద్రం నిర్వాహకులు నిబంధనల ప్రకారమే ధాన్యాన్ని కొనుగోలు చేయాలని ఆదేశించారు. కాలిపర్స్ ద్వారా సన్నధాన్యం, దొడ్డు రకం వరి ధాన్యాన్ని పకడ్బందీగా గుర్తించాలని నిర్వాహకులకు సూచించారు. కొనుగోలు కేంద్రానికి వచ్చే రైతులకు ఇబ్బందులు కలగకుండా చూడాలని ఆదేశించారు.ఈ సందర్భంగా అక్కడే ఉన్న పలువురు రైతులు గత సీజన్ కు సంబంధించిన వరి ధాన్యం బోనస్ డబ్బులు ఇంకా రాలేదని కలెక్టర్ ను కోరగా త్వరలోనే బోనస్ డబ్బులు ప్రభుత్వం రైతుల ఖాతాల్లో వేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. డి సి ఎస్ కాశి విశ్వనాథ్, డిపిఎం ప్రభాకర్, తహసిల్దార్ రమేష్ రెడ్డి, ఎంపీడీవో, ఇతర అధికారులు కలెక్టర్ వెంట ఉన్నారు

## ప్రసవాల నిర్వహణలో రాష్ట్రంలోనే జిల్లా మొదటి స్థానంలో ఉండాలి

**రాష్ట్ర రోడ్డు,భవనాలు, సినిమాటోగ్రాఫ్, శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**



**నల్లగొండ ప్రతినిధి నవంబర్ 12 (నినాదం):** ప్రసవాల నిర్వహణలో నల్గొండ జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి రాష్ట్రంలోనే ముందుందని అని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు.బుధవారం ఆయన నల్గొండ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో 30 లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా నిర్మించిన ప్రత్యేక వైకల్య గుర్తింపు కార్డుల జారీ కేంద్రాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ రాష్ట్రంలో ఉస్మానియా, గాంధీ తర్వాత ఎక్కువగా ప్రసవాలు నిర్వహించే అతిపెద్ద ఆస్పత్రిగా నల్గొండ జిజిహెచ్ పేరుపొందిందని, ప్రతినెల 700 నుండి 800 వరకు ప్రసవాలు చేయడం జరుగుతున్నదని ఆయన తెలిపారు.గతంలో ఉన్న సదరం శిబిరం కేంద్రంలో ఎలాంటి సౌకర్యాలు ఉండేవి కాదని, సౌకర్యాల లేమితో వైకల్యం కలిగిన వారు అనేక ఇబ్బందులను ఎదుర్కోవడాన్ని దృష్టిలో ఉంచుకొని 30 లక్షల రూపాయల వ్యయంతో నూతన భవనాన్ని నిర్మించి వికలాంగులకు కొత్త భవనంలో తాగునీరు, టాయిలెట్స్, ర్యాంపు,ఇతర అన్ని రకాల సౌకర్యాలను ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పారు. వైకల్యం కలిగిన వారు ఇక ప్రతివారం ఎలాంటి ఇబ్బంది లేకుండా సర్టిఫికెట్లు పొందవచ్చని అన్నారు. నల్గొండ ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో ఉన్న సౌకర్యాలు ఏ ఇతర ఆస్పత్రిలో లేవని , ఆసుపత్రిలో అన్ని అధునాతన సౌకర్యాలు ఏర్పాటు చేస్తున్నామని, ఇందులో భాగంగా ఇటీవలే బేబీ వార్డ్, లాప్రోస్కోపిక్ మిషన్ వంటివి ఏర్పాటు చేయడం జరిగిందని, రెండు, మూడు లక్షల రూపాయల విలువ చేసే ఆపరేషన్లు సైతం ఉచితంగా ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో చేస్తున్నామని,ఇవి సద్వినియోగం చేసుకోవాలని కోరారు .ఇంకా ఆసుపత్రికి అవసరమైన సౌకర్యాలను కల్పిస్తామని,అవసరమైతే ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా సహకారం అందిస్తామని చెప్పారు. ప్రసవాల కోసం ప్రజలు ప్రైవేట్ ఆస్పత్రులకు వెళ్లకుండా ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రికి రావాలని, ఇందుకు ఆశ, అంగన్వాడీ, ఆస్పత్రికి సిబ్బంది, అంబులెన్స్ వాహనాల డ్రైవర్లు, డాక్టర్లు కృషి చేయాలని మంత్రి అన్నారు. వైద్య సేవలలో నల్గొండ ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిని రాష్ట్రం లోనే నంబర్ వన్ గా నిలపాలన్నదే తమ లక్ష్యమని అన్నారు.జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, డి ఆర్ డి ఓ శేఖర్ రెడ్డి, ఆర్ డి ఓ వై.అశోక్ రెడ్డి,జిల్లా ఆస్పత్రి సూపరింటిండెంట్ అరుణ కుమారి, ఆర్ఎంవో ఇతర అధికారులు, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## దుబ్బ రూప కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి కోమటిరెడ్డి



**నల్గొండ ప్రతినిధి నవంబర్ 12 (నినాదం):** కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనే దుబ్బ రూప అకాల మృతి బాధాకరమని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. ఇటీవల మృతి చెందిన మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు దుబ్బ రూప కుటుంబాన్ని బుధవారం మంత్రి పరామర్శించారు. కుటుంబాన్ని ఓదార్చి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూదుబ్బ రూప కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి ప్రజా సేవలో అహర్నిశలు కృషి చేశారని మంత్రి గుర్తు చేశారు.ఆమె మృతి పార్టీకి, ఆమె కుటుంబానికి తీరనిలోటని పేర్కొన్నారు.ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నల్గొండ మాజీ మున్సి పల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహ న్ రెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకురి రమేష్, నల్గొండ మాజీ జెడ్పీటిసి వంగూరి లక్ష్మయ్య, డిసిసిబి డైరెక్టర్ పాశం సంపత్ రెడ్డి, పలువురు మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు

## మిర్యాలగూడ పోస్ట్ఆఫీస్‌లో ఏటిఎం సదుపాయం



**మిర్యాలగూడ నవంబర్ 12 (నినాదం ):**మిర్యాలగూడ హెడ్ పోస్ట్ ఆఫీస్ నందు ఏటిఎం సదుపాయం ఉన్నదని పోస్ట్ ఆఫీస్ పోస్ట్ మాస్టర్ బాణావత్ ప్రతాప్ నాయక్ తెలిపారు. బుధవారం స్థానిక పోస్ట్ ఆఫీస్ లో విలేకర్లతో మాట్లాడుతూ పోస్ట్ ఆఫీస్ ఖాతాదారులు, వివిధ బ్యాంకులా ఖాతదారులు ఏటీఎంను సద్విని యోగం చేసుకోవచ్చని సూచించారు. ఇతర బ్యాంకుల ఏటిఎం ఏ విధంగా ఉపయోగపడుతుందో పోస్ట్ ఆఫీస్ ఏటిఎం కూడా అదేవిదంగా ఉపయోగపడుతుందని తెలిపారు. ఏటిఎం కార్డును బట్టి రోజుకు రూ.20,000 నుండి రూ.40,000 వరకు డబ్బులు తీసుకోవచ్చని చెప్పారు. ఈ అవకాశాన్ని మిర్యాలగూడ పట్టణ, పరిసర ప్రాంత ప్రజలు ప్రతి ఒక్కరూ వినియోగించుకోలని కోరారు.

## లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి : ఎస్సై వి.గోవర్ధన్




**నల్లబెల్లి, నవంబర్ 12(నినాదం ):** వరంగల్ జిల్లా నల్లబెల్లి నర్సంపేట కోర్టులో ఈ నెల 15న నిర్వహించనున్న లోక్ అదాలత్‌ను ప్రజలు తప్పక సద్వినియోగం చేసుకోవాలని నల్లబెల్లి పోలీస్ స్టేషన్ ఎస్సై వి. గోవర్ధన్ సూచించారు. బుధవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో మీడియాతో మాట్లాడుతూ, లోక్ అదాలత్ ద్వారా రాజీకి వచ్చే కేసులు తక్షణ పరిష్కారం పొందే అవకాశం ఉంటుందని తెలిపారు.క్రిమినల్ కంపౌండబుల్ కేసులు, సివిల్ వివాదాలు, ఆస్తి తగాదాలు, కుటుంబ సంబంధిత వైవాహిక జీవితం మీద ఏర్పడిన రాజీ పడదగిన కేసుల్లో లోక్ అదాలత్ ద్వారా త్వరిత పరిష్కారం పొందవచ్చని వివరించారు. ఇరు వర్గాలు రాజీకి వస్తే, సమస్యలు న్యాయపరంగా పరిష్కారమవడమే కాకుండా, కక్షిదారుల విలువైనసమ యం, డబ్బు, మానసిక ఒత్తిడి తగ్గుతాయని ఎస్సై గోవర్ధన్ పేర్కొన్నారు.ప్రజలు కోర్టు వ్యవహారాలపై ఎక్కువ కాలం వెచ్చించకుండా, ఈ లోక్ అదాలత్ ద్వారా త్వరితగతిన సమస్యలు పరిష్కరించుకోవాలని పిలుపునిచ్చారు.

## మిషన్ భగీరథ పైప్ లైన్ లీకేజి పట్టించుకోని అధికారులు



**మల్హర్ నవంబర్ 12 (నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హార్ మండలం వల్లెంకుంట ఎస్సీ కాలనీలో గత 10 నెలలుగా మిషన్ భగీరథ నీరు పైప్ లైన్ లీకేజి అయ్యి భారీ స్థాయిలో నీరు వృధా అవుతున్న అధికారులు పట్టించుకోవడం లేదు అని గ్రామ ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. భగీరథ నీరు లీకేజి వల్ల రోడ్ పై భారీ గుంత ఏర్పడి వాహనదారులు ప్రమాదాల బారిన పడి గాయాల పాలవుతున్నారు అని, లీకేజి వాటర్ సమీప పంట పొలాల్లో కి చేరి పంట నాశనం అవుతుంది అని ఇప్పటికైనా అధికారులు స్పందించి పైప్ లైన్ లీకేజి సరి చేసి రోడ్ పై ఏర్పడిన గుంత ని పూడ్చి వేయాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## పేదల తిరుపతి కలియుగదైవం కురుమూర్తిస్వామి

**కొలిచిన వారికి కొంగుబంగారం కురుమూర్తి రాయుడు**

**మాజీమంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి**



**వనపర్తి ప్రతినిధి, నవంబర్ 12 (నినాదం) :** పేదల తిరుపతిగా ప్రసిద్ధికెక్కిన కలియుగ దైవం కురుమూర్తి స్వామి అని, కొలిచిన వారికి కొంగు బంగారం ఆ కురుమూర్తి రాయుడని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. కురుమూర్తి స్వామి జాతర బ్రహ్మోత్సవాల సందర్భంగా మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి బుధవారం స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆయనకు ఆలయ మర్యాదలతో అధికారులు, అర్చకులు స్వాగతం పలికి స్వామి వారి తీర్థప్రసాదాలు అందజేసి ఆశీర్వదించారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రజల పాలిట ఆరాధ్యదైవం కురుమూర్తి స్వామి అని, వారిని దర్శించుకోవడం సంతోషంగా ఉందని ఆయన అన్నారు.కెసిఆర్ హయాంలో ఆలయ అభివృద్ధి కోసం కృషి చేశారని, ఇంకా అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. నిరంజన్ రెడ్డి వెంట మిత్రులు, బిఆర్ఎస్ నాయకులు తదితరులు ఉన్నారు

## రోడ్డు ప్రమాదంలో లారీ డ్రైవర్ మృతి

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):**జయశంకర్ భూపాలపల్లి జిల్లా రాంపుర్ %-%కమలాపూర్ గ్రామాల మధ్య జరిగిన రోడ్డు ప్రమాదంలో పంచగిరి రాజేందర్ అనే లారీ డ్రైవర్ మృతి చెందాడు, భూపాలపల్లి ఇన్‌స్పెక్టర్ నరేష్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం....భూపాలపల్లి మండలం రాంపూర్ గ్రామానికి చెందిన పంచగిరి రాజేందర్ (38) లారీ డ్రైవర్‌గా పని చేస్తున్నాడు, మంగళవారం భూపాలపల్లిలో తన పని ముగించుకొని బైక్ పై ఇంటికి తిరుగు వస్తుండగా కమలాపూర్ స్మశానవాటిక సమీపంలో గుర్తు తెలియని వ్యక్తి అతివేగంగా అజాగ్రత్తగా నడిపిన వాహనం ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో రాజేందర్ కింద పడిపోయి తీవ్ర గాయాలు కాగా తక్షణమే 108 అంబులెన్స్ ద్వారా 100 పడకల ఆసుపత్రికి తరలించగా, అక్కడ వైద్యులు రాజేందర్ మృతి చెందినట్లు ప్రకటించారు. ఈ మేరకు మృతుడి భార్య పంచగిరి స్వర్ణలత ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.



# ప్రభుత్వం అందించే ప్రతి పైసా ప్రజల ప్రయోజనార్థం వినియోగించాలి

**రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య**



**నిర్మల్ ప్రతినిధి, నవంబర్ 12.(నినాదం):** ఆదిలాబాద్ కలెక్టరేట్ సమావేశ మందిరంలో బుధవారం కమిషన్ చైర్మన్ అధ్యక్షతన జరిగిన సమీక్షా సమావేశంలో కమిషన్ సభ్యులు రమేష్, కార్యదర్శి కాత్యాయిని దేవి, జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, ఉమ్మడి ఆదిలా బాద్ జిల్లా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, స్థానిక సంస్థల ప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ, గ్రామీణాభివృద్ధి వేగవంతం కావాలంటే స్థానిక సంస్థల ఆర్థిక స్థితి బలోపేతం కావడం అత్యవసరమని తెలి పారు. నిధుల వినియోగం పారదర్శకంగా, సమర్థవంతంగా ఉండా లని, పంచాయతీలు, మున్సిపాలిటీలు ప్రజల ప్రాథమిక అవసరా లపై దృష్టి పెట్టి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారు. కేంద్ర, రాష్ట్ర నిధుల ద్వారా గ్రామ పంచాయతీలను బలోపేతం చేయాలన్నారు. ప్రజాస్వామ్యం ఫలాలు సామాన్య ప్రజలకు చేరేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి రూపాయి ప్రజా ప్రయో జనానికి వినియోగించబడాలని పేర్కొన్నారు. వ్యవసాయం, పశుసంవర్ధక, మత్స్య పరిశ్రమ, అటవీ, చిన్న తరహా పరిశ్రమలు, విద్య, ఆరోగ్యం, మహిళా, శిశు సంక్షేమం వంటి రంగాలు గ్రామీణ ఆర్థికాభివృద్ధికి పునాదులని తెలిపారు. అన్ని శాఖలు సమన్వ యంతో, సమగ్ర ప్రణాళికతో పనిచేస్తే స్థిరమైన గ్రామీణాభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ మార్గ దర్శకాల ప్రకారం స్థానిక సంస్థల ఆర్థిక స్థితిగతులను బలోపేతం చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని చైర్మన్ సూచిం చారు. అనంతరం ఉమ్మడి జిల్లా పరిధిలోని పంచాయతీల ఆదాయం, వ్యయాల స్థితి, పన్నుల వసూళ్లు, నిధుల వినియోగం, పేదరిక నిర్మూలన, గ్రామీణ గృహనిర్మాణం, విద్యుత్, తాగునీటి సరఫరా, రహదారులు, పారిశుద్ధ్యం వంటి అంశాలపై ఆయా జిల్లాల కలెక్టర్లు పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సమగ్ర వివరాలు అందజేశారు. ఈ సమావేశంలో భాగంగా జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, నిర్మల్ జిల్లాకు వివిధ శాఖలకు ఆయా రూపాలలో వచ్చిన నిధులు, ఆదాయ వివరాలను ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ కు వివరించారు. సమకూరుతున్న ప్రతి రూపాయిని ప్రజాప్రయోజనార్థం వినియోగిస్తున్నట్లు తెలిపారు. జిల్లా గ్రామ పంచాయతీ, మున్సిపాలిటీలలో వివిధ మార్గాలలో ఆదాయ పెంపునకు చర్యలు చేపట్టినట్లు వివరించారు. ప్రజా ప్రయోజనార్థం వినియోగిస్తున్న నిధులకు సంబంధించి, సంబంధిత అధికారులతో ఎప్పటికప్పుడు సమీక్ష నిర్వహిస్తూ నిధుల వినియోగం పారదర్శకంగా జరిగేలా చర్యలు చేపట్టామని అన్నారు. తెలిపారు. అనంతరం రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, సభ్యులు రమేష్, కార్యదర్శి కాత్యాయిని దేవిలను అధికారులు శాలువాలు, జ్ఞాపికలతో సత్కరించారు. ఈ సమావేశంలో ఉమ్మడి జిల్లా కలెక్టర్లు రాజర్షి షా, కుమార్ దీపక్, వెంకటేష్ దోత్రే, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్లు సోమ రాజేశ్వర్, ఫైజాన్ అహ్మద్, దీపక్ తివారి, పంచాయతీ రాజ్, శాఖ అధికారులు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న అన్ని కేటగిరీల సిబ్బందికి ప్రతినెల వారి పనితీరు ఆధారంగా ఒక్కరికి స్టార్ పెర్ఫార్మర్ అవార్డు ఇవ్వడం జరుగుతుంది. నవంబర్ నెలకు గాను మౌనిక అని స్టాఫ్ నర్స్ కి ఈ అవార్డు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్, ఆర్.ఎం.ఓ.,నర్సింగ్ సూపరింటెండెంట్ మరియు మిగతా సిబ్బంది పాల్గొన్నారు.
పెద్దపల్లి ప్రతినిధి నవంబర్ 12 (నినాదం)

## పోలీసుల దౌర్జన్యంపై న్యాయవాదుల నిరసన



**నిర్మల్ ప్రతినిధి, నవంబర్ 12. (నినాదం):** కోర్టులో సరెండర్ చేసేందుకు ముద్దాయితో కలిసి వస్తున్న లాయర్ కారుపై పోలీసులు దౌర్జన్యం చేశారంటూ నిర్మల్ జిల్లా కేంద్రంలో న్యాయవాదుల ఆందోళన. జిల్లా సివిల్ జడ్జి కోర్టు ముందు నిరసన వ్యక్తం చేశారు. లాయర్ పై దాడికి యత్నించిన పోలీసులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పోలీసుల తీరును నిరసిస్తూ సోమవారం వరకు తమ విధులను బహిష్కరిస్తున్నట్లు ప్రకటించారు.

# నాణ్యమైన ధాన్యం కొనుగోలు త్వరగా పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**
**ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేసిన పర్యటించిన కలెక్టర్**



**సుల్తానాబాద్, నవంబర్ 12 (నినాదం):** ధాన్యం కొనుగోలు కేంద్రాలకి వచ్చిన ధాన్యం నా ణ్యత ప్రమాణాలు రాగానే త్వరగా కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. బు ధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సుల్తానాబాద్ మండలం చిన్న బొంకూరుగ్రామంలో ప్రాథమిక వ్య వసాయ సహకార సంఘం ద్వారా ఏర్పాటు చేసి న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడు తూ కొనుగోలు కేంద్రాలలో నాణ్యత ప్రమాణాల ను పరీక్షించి నాణ్యమైన ధాన్యాన్ని వెంటనే కొను గోలు చేయాలని,కొనుగోలు చేసిన ధాన్యాన్ని అదే రోజు రైస్ మిల్లులకు తరలించాలని కలెక్టర్ అధికా రులను ఆదేశించారు. కొనుగోలు చేసిన ధాన్యం వివరాలు ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో నమోదు చేయాలని, రైతులకు 48 గంటల లోగా చెల్లింపు లు జరిగేలా చూడాలని కలెక్టర్ అధికా రులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు అవసరమైన వసతులు కల్పించాలని అన్నారు. సన్న రకం ధాన్యం కొనుగోలు ప్రక్రియను కలెక్టర్ పరిశీలించారు. రైస్ మిల్లుల వద్ద ఎటువంటి జా ప్యం లేకుం డా దిగుమతి అయ్యేలా చూడాలని అన్నా రు. హమాలీల సమస్య లేకుండా జాగ్రత్త వహించాలని కలెక్టర్ అధికారులకు సూచించా రు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి కే. శ్రీనాథ్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# అయ్యప్ప ఆలయంలో ఘనంగా గోపూజ



**ధర్మారం నవంబర్ 12 (నినాదం):** మండల కేంద్రంలో కొలువైన హరిహర అయ్యప్ప స్వామి ఆలయంలో ఈరోజు గోపూజ కార్యక్రమం ఆలయ వ్యవస్థాపకులు తాటిపల్లి ఈశ్వర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా గోమాతకు పసుపు కుంకుమలతో పూల దండలతో,అలంకరించి నూతన వస్త్రాలంకరణ చేసి, ఆలయ పూజారి మంత్రోచ్ఛనులతో భక్తులు గోమాతకు వివిధ రకాల పూజలు నిర్వహించి ఆశీర్వచనాలు పొందారు. 33 కోట్ల దేవతలు కొలువై ఉన్న గోమాతను పూజించడం వలన మానవ జన్మ ధన్యమవుతుందని, ప్రతి హిందువు గుర్తించాలని ఆలయ వ్యవస్థాపకులు తాటిపల్లి ఈశ్వర్ అన్నారు. ఈ కార్యక్రమంలో చుట్టుపక్కల గ్రామాల భక్తులు మరియు స్థానిక మండల కేంద్రంలో ఉన్న భక్తులు పాల్గొన్నారు.

## తెలంగాణ బుక్ ఆఫ్ రికార్డు అవార్డును
# అందుకోనున్న పీవీ కృష్ణారావు



**సుల్తానాబాద్, నవంబర్ 12 (నినాదం):** ఐకాన్ తెలంగాణ బుక్ ఆఫ్ రికార్డు అవార్డుకు పి వి కృష్ణా రావు ఎంపికయ్యారు. ఈనెల14 తేదీ శు క్రవారం చిక్కడపల్లి హైదరాబాద్ లో తెలంగాణ బుక్ ఆఫ్ అవార్డ్స్ 14 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఐకాన్ తెలుగు బుక్ ఆఫ్ రికా ర్డ్ అవార్డుల మహోత్సవంలో సుల్తానాబాద్ మం డలం కాట్నపల్లి గ్రామానికి చెందిన పీవీ కృష్ణారా వు(తెలంగాణ సంఘమిత్ర, స్టేట్ బుక్ ఆఫ్ గ్రహీ త) రెండు వేలకు పైగా వాస్తు ప్లానింగ్ లు పూర్తి అయిన సందర్భంగా అవార్డును కృష్ణారావు అం దుకోనున్నాడు.

# వేడెక్కిన సిర్పూర్ పేపర్ మిల్లు గుర్తింపు సంఘం ఎన్నికల వివాదం




**ఎన్నికలపై హై కోర్ట్ నోటీసులు**

**కాగజ్‌నగర్, నినాదం నవంబర్ 12 :** ఎప్పుడో తెలంగాణ పరిశ్రమలకు ప్రతీకగా నిలిచిన సిర్పూర్ పేపర్ మిల్ ఇప్పుడు న్యాయం కోసం పోరాడు తున్న కార్మికుల భిక్షాటన వేదికగా మారింది. సిర్పూర్ పేపర్ మిల్లు కార్మికులు మళ్లీ వీధుల్లోకి దిగారు. ఎన్నాళ్లకో ఎదురుచూసిన గుర్తింపు ఎన్నికలు అడ్డంకులు ఎదుర్కొంటుండటంతో వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. యాజమాన్యం మొండి వైఖరితో హైకోర్టును ఆశ్రయించడంతో, కార్మికుల ఆశలు మరోసారి నీరసించాయి. హైకోర్టు నుంచి కార్మిక సంఘాలకు నోటీసులు రావడంతో మిల్లు పరిసరాల్లో ఉద్రిక్తత నెలకొంది. ఎన్నికల అధికారి, లేబర్ శాఖ డీసీఎల్ రాజేశ్వరి నవంబర్ 3లోగా కార్మికుల జాబితా పంపిస్తామని హామీ ఇవ్వడంతో కార్మికుల్లో సంతోషం నెలకొంది. కానీ మూడు నెలలకే యాజమాన్యం మారిన ధోరణి వారిలో నిరాశను కలిగించింది. ప్రస్తుతం మిల్లు కార్మికులు నెలకు రూ.15,000 నుండి రూ.17,000 వేతనాలతో జీవితాన్ని నెట్టుకొస్తున్నారు. అయితే ఎన్నికల వ్యవహారం కోర్టులోకి వెళ్లడంతో వేతనాల చెల్లింపులో జాప్యం తలెత్తిందని కార్మిక సంఘాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నాయి. తమ హక్కుల కోసం తాము సమకూర్చుకున్న చందాలతోనే కోర్టు వ్యయాలు భరిస్తున్నామని, న్యాయం కోసం చివరి వరకు పోరాడుతామని సంఘ నాయకులు స్పష్టం చేశారు. కోర్టు తమకు న్యాయం చేస్తుందనే నమ్మకం ఉందని తెలిపారు. నిరసనకు గాను కార్మిక సంఘాలు బుధవారం వర్కర్స్ గేట్ ఎదుట భిక్షాటన కార్యక్రమం నిర్వహించారు. కార్మికుల కష్టాలు, హక్కుల కోసం ఈ పోరాటం కొనసాగుతుందని నాయకులు తెలిపారు.ప్రభుత్వం, యాజమాన్యం, లేబర్ శాఖ మూడూ నిశ్శబ్దంగా ఉండటం పట్ల కార్మికులు విసుగెత్తుతున్నారు. ఎన్నికలు, హక్కులు, వేతనాలు అన్నీ కోర్టు చుట్టూ తిరుగుతున్న ఈ పరిస్థితిని కాగజ్ నగర్ చరిత్రలో మరో మచ్చగా కార్మికులు అభివర్ణిస్తున్నారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు ఈర్ల, సతీష్, నగరం గణపతి, శ్యామ్ రావు, రాజేష్ యాదవ్, రాజమోగాలి, శంకర్, కార్మికులు పాల్గొన్నారు

# తెలంగాణ సాహితీ లోకానికి తీరని లోటు

**పెద్దపల్లి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రజా కవి అందెశ్రీకి ఘన నివాళి**

**పెద్దపల్లి ప్రతినిధి,నవంబర్ 12 (నినాదం):** ప్రజా కవిగా కీర్తి అందుకున్న అందె శ్రీ అకాల మరణం తెలంగాణ సమాజానికి తీరని లోటని బుధవారం ప్రెస్ క్లబ్ లో జర్నలిస్టులు అందె శ్రీ కి ఘన నివాళిలు అర్పించారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుడ్ల శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శి కొల్లూరి గోపి మాట్లాడుతూ,తెలంగాణ రాష్ట్ర సాధన కోసం సాగిన సాంస్కృతిక ఉద్యమంలో కవిగా తన పాటలతో, సాహిత్యంతో అందె శ్రీ కీలక పాత్ర పోషించడన్నారు. అందె శ్రీ తెలంగాణ ఉద్యమ భావజాలాన్ని జయ జయ హే తెలంగాణ గేయ రూపంలో రచించిన గీతం యావత్ తెలంగాణ ప్రజల్లో చిరస్థాయిగా ఉంటుందన్నారు. నివాళులు అర్పిస్తూ అందెశ్రీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతున్ని ప్రార్థిస్తూ దుఃఖ సాగరంలో ఉన్న వారి కుటుంబ సభ్యులకు ప్రెస్ క్లబ్ తరపున ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు తిర్రి తిరుపతి గౌడ్,కోశాధికారి అరెల్లి మల్లేష్,కాల్వ రమేష్,లైశెట్టి రాజు, రాజమల్లు,సుధాకర్ గౌడ్,వంశీ కృష్ణ, నాగపూరి తిరుపతి,తోట సతీష్, అనకట్ల ప్రసా ద్,మాచర్ల వంశీ, అడ్డగుంట రాజేందర్,మారుపాక అంజి, మేకల సంతోష్,నాగిశెట్టి శ్రీనివాస్,కత్తర్ల తిరుపతి,ఉమేష్, సాబీర్ పాషా,ఆర్.తిరుపతి,జీ.సాయి వంశీ,షెకిల్ తదితరులు పాల్గొన్నారు.



## గోవాలో తెలంగాణ పేరు నిలబెట్టి
# నిర్మల్ ఐరన్ మ్యాన్ డా.బీఎల్‌ఎన్‌రెడ్డి



**నిర్మల్ ప్రతినిధి, నవంబర్ 12,( నినాదం) :** ఐరన్ మ్యాన్ గా ఎంపికైన ప్రముఖ న్యూరో ఫిజీషియన్ డాక్టర్ బి ఎల్ ఎన్ రెడ్డిని బుధవారం ఎండి డాక్టర్ల సంఘం నిర్మల్ శాఖ తరపున ఘనంగా సన్మానించారు. తెలంగాణ రాష్ట్రం నుంచి గోవాలో జరిగిన పోటీలో మన నిర్మల్ కు చెందిన డాక్టర్ బి ఎల్ ఎన్ రెడ్డి విజేతగా నిలవడం మన తెలంగాణతో పాటు నిర్మల్ జిల్లా ప్రజలకు గర్వకారణమని వైద్యులు కొనియాడారు. విద్యార్థులకు, ఔత్సాహికులకు స్ఫూర్తి దాయకమని, ఇంకా ముసు ముందు ఎన్నో పథకాలు సాధించాలని తాము ఆకాంక్షిస్తున్నా మని నిర్మల్ ఎండి డాక్టర్ల సంఘం, సి.రవికుమార్ ఎండి , డా దామెర రాములు ఎండి అన్నారు.

# సీఐటీయూ జిల్లా మహా సభలను జయప్రదం చేయండి

**సీఐటీయూ మండల కన్వీనర్ తాండ్ర అంజయ్య**
**జిల్లా మహాసభల కరపత్రాన్ని ఆవిష్కరించిన తాండ్ర**



**సుల్తానాబాద్, నవంబర్ 12(నినాదం):** సిఐటియు పెద్దపల్లి జిల్లా సభలను జయప్రదం చే యాలని సుల్తానాబాద్ సిఐటియు మండల కన్వీ నర్ తాండ్ర అంజయ్య పిలుపునిచ్చారు. బుధవా రం సుల్తానాబాద్ మున్సిపల్ కేంద్రంలోని రైస్ మి ల్ ఓనర్స్ అసోసియేషన్ ఆవరణలో జిల్లా సభలు విజయవంతం చేయాలని కరపత్రాన్ని ఆవిష్కరిం చారు. అనంతరం మండల కన్వీనర్ తాండ్ర అంజ య్య మాట్లాడుతూ ,పెద్దపల్లి జిల్లా 4వ మహాసభ లు నవంబర్ 16న పెద్దపల్లి ఎంబి గార్డెన్స్ లో జ రుగుతున్నాయని, ఈ మహాసభలకు ముఖ్య అతి థులుగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భా స్కర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్, వీరయ్య, భూపా ల్, తుమ్మల రాజారెడ్డి లు పాల్గొంటారని చెప్పారు .ఈ మహాసభల్లో జిల్లాలోని వివిధ రంగాల కార్మి కులు, ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను చర్చించి వాటి పరిష్కారానికి పోరాట కార్యాచర ణ రూపొందించడం జరుగుతుందని, ఈ మహాస భల్లో జిల్లాలోని అన్ని రంగాల ఉద్యోగులు, కార్మికు లు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కా ర్యక్రమంలో రైస్ మిల్ గుమస్తాల సంఘం అధ్య క్షులు మాతంగి రాజమల్లు, రైస్ మిల్ ఆపరేటర్ల సంఘం ప్రధాన కార్యదర్శి నౌవుండ్ల బ్రహ్మచారి, పూసాల సంపత్, శంకర్, వేగోళం అనిల్ గౌడ్, ఉస్తె ప్రశాంత్, స్వామి, శీను, కనకయ్య, అంజయ్య, కొ ల్లూరి రాజు, సతీష్, కుమార్, రఘుపతి రెడ్డి, స దానందం, రవి, మహేష్, వేణు, రాజేశం, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ విద్యార్థి ఆత్మహత్య



**పెద్దపల్లి ప్రతినిధి,నవంబర్ 12 (నినాదం) :** ఇంటర్ చదువు తున్న విద్యార్థి ఆత్మహత్య చేసుకున్న సంఘటన పెద్దపల్లి మున్సి పల్ పరిధిలోని భందం పల్లి గ్రామంలో బుధవారం చోటుచేసు కుంది. వివరాల లోకి వెళితే పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఈర్ల స్వరూప,సురేందర్ దంపతుల కుమారుడు విశ్వతేజ (17) కరీంనగర్ లోని ఓ ప్రైవేట్ కళా శాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడు. అయి తే మం గళవారం రాత్రి హాస్టల్ కు వెళ్లనని తల్లిదండ్రుల కు చెప్పి కోపంతో ఇంటి నుంచి బయటకు వెళ్లిపోయాడు. ఉద యం భందంపల్లి బావి వద్ద చెప్పులు,సెల్ ఫోన్ ఉండడం తో కుటుం బ సభ్యులు ఆందోళన చెందారు. సమాచారం తెలుసుకు న్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని రెండు గంటల కు పైగా బావిలో వెతికారు చివరికి విశ్వతేజ మృత దేహం లభ్యం కావడంతో తల్లిదండ్రులు కన్నీరు మున్నీరుగా విలపించారు.

# ప్రమాదవశాత్తు గుడిసె దగ్ధం

**కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి**



**మునుగోడు నవంబర్ 12 (నినాదం) :** మునుగోడు మండలం జమస్థాన్ పల్లి గ్రామంలో, ప్రమాదవశాత్తు గుడిసె దగ్ధమై సర్వం కోల్పోయి రోడ్డునుపడ్డ చెక్క లింగరాజు, లక్ష్మి దంపతుల కుటుంబానికి, ఉమ్మడి నల్గొండ జిల్లా డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి 10 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని పంపించారు. అట్టి రూపాయలు బుధవారం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు బాధిత కుటుంబానికి అందజేశారు. ఇంట్లో సామాగ్రి అగ్నికి ఆహుతి కావడం వలన కట్టు బట్టలతో రోడ్డున పడ్డ బాధిత కుటుంబానికి డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి ఆర్థిక సాయం అందజేయడం పట్ల గ్రామస్తులు కృతజ్ఞతలు తెలియజేశారు. గ్రామంలో ఏ సమస్య వచ్చినా ఆర్థిక సాయం చేసి ఆదుకుంటున్న శ్రీనివాస్ రెడ్డి కి గ్రామస్తులు ఎల్లప్పుడూ రుణపడి ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో, మాజీ సర్పంచులు పంతంగి పద్మ స్వామి, ముంత యాదగిరి, సీనియర్ జర్నలిస్ట్ జాజుల స్వామి గౌడ్, నాయకులు అందుగుల భాస్కర్, జాజుల శంకర్, అందుగుల శ్రీను, పగిళ్ల సైదులు, ముంత హేమంత్, జిసుకుంట్ల ముత్యాలు, అందుగుల నరసింహ, పంతంగి వెంకన్న, జాజుల రవి, ముంత మీరన్ కుమార్, అందుగుల పరమేష్, జాజుల కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా డీసీఆర్బీ డీఎస్పీగా బాలాజీ నాయక్

**సేవాధర్మం సమయపాలనతో ప్రజల గుండెల్లో స్థానం**
**జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ వెల్లడి**




**వనపర్తి ప్రతినిధి, నవంబర్ 12(నినాదం) :** వనపర్తి జిల్లా డిసిఆర్బీ డీఎస్పీగా బాలాజీ నాయక్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ను మర్యాదపూ ర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీసు వృత్తి ఒక సేవాధర్మమని, ప్రజల సమస్యలను శ్రద్ధగా విని సానుభూతితో పరిష్కరించడమే నిజమైన పోలీసు ధర్మమన్నారు. విధుల్లో నిజాయితీ, క్రమశిక్షణ, సమయపాలనతో వ్యవహరిస్తే ప్రజల గుండెల్లో శాశ్వత స్థానం సంపాదించవచ్చని, మీరు పనిచేసే ప్రతి రోజు ఒక ప్రేరణగా ఉండాలని, ప్రజల నోట ఒక మంచి మాట వినిపించాలని, అదే మీకు లభించే గొప్ప బహుమతి అని సూచించారు. బాలాజీ నాయక్ ఇంతకు ముందు రంగారెడ్డి జిల్లా రాజేందర్ నగర్ ట్రాఫిక్ ఏసీపీగా విధులు నిర్వహించి వనపర్తి జిల్లాకు బదిలీపై వచ్చి అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. వనపర్తి డిసిఆర్బీ డీఎస్పీ ఉమా మహేశ్వరరావు డీజీపీ కార్యాలయానికి బదిలీ అయ్యారు.

## టీజీవోల కేంద్ర సంఘం ఆధ్వర్యంలో
# ప్రసవించిన నిరుపేద తల్లులకు కిట్ల పంపిణీ



**కీసర, నవంబర్ 12, (నినాదం) :** గెజిటెడ్ అధికారులు దాతృత్వ సేవలో ముందున్నారు అని తెలంగాణా గెజిటెడ్ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఏలూరి శ్రీనివాస రావు అన్నారు. ఈ సందర్భంగా గెజిటెడ్ అధికారుల సంఘ సభ్యురాలు టిజిఓలు కేంద్ర సంఘం మహిళా విభాగం కోశాధికారి శాంతిశ్రీ, ఆమె స్నేహితులు కలిసి టిజిఓలు సంఘం అధ్యక్ష కార్యదర్శి డాక్టర్ కె. రామారావు, శ్రీనేష్ కుమార్ నోరి వారి ద్వారా ప్రభుత్వ ఆసుపత్రిలోని ప్రసవించిన నిరుపేద తల్లులకు మొదటి దశలో 100 కిట్లను,60 వేల రూపాయల విలువైనవి, పంపిణీ చేయిటకు విరాళంగా ఇచ్చారు. ఈ కిట్లో భాగంగా 50 శానిటరీ ప్యాడ్‌లు, నైటీకి ఆహారం ఇవ్వడం, లోదుస్తులు, బ్రష్, చిక్కీ బిస్కెట్లు, డైపర్, తెలంగాణా గెజిటెడ్ అధికారుల సంఘం, రంగారెడ్డి జిల్లా సభ్యుడు టిజిఓల కేంద్ర సంఘం ఆధ్వర్యంలో ప్రసవించిన నిరుపేద తల్లులకు ఈ కిట్ల ను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏరియా హాస్పిటల్, వనస్థలిపురం సూపరింటెండెంట్ డాక్టర్ కృష్ణ, డాక్టర్ నాగేందర్, డాక్టర్ వినయ్ కుమార్, డాక్టర్ అనురాగిణి, ఇతర సిబ్బంది సహకారంతో ఈ కార్యమాన్ని దిగ్విజయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏలూరి శ్రీనివాస్ రావు, తెలంగాణా గెజిటెడ్ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ముఖ్య అతిదిగా పాల్గొని మాట్లాడుతూ ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయడం నిరుపేదలకు చాలా ఉపయోగం అని స్వచ్చంద సంస్థలు కూడా ముందుకు రావాలని, రంగారెడ్డి జిల్లా గెజిటెడ్ అధికారుల సంఘం ను ఆదర్శంగా తీసుకోవాలని సంఘం సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ, అసోసియేట్ ప్రెసిడెంట్ శ్యామ్ అతిధిలుగా ఈ కార్యక్రమంలో పాల్గొని ఈ కిట్స్ ను ఉచితంగా పంపిణీ చేసిన వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా గెజిటెడ్ అధికారుల సంఘం సభ్యులు శాంతి శ్రీ, ఉపాధ్యక్షులు నూతనకంటి వెంకట్, కోశాధికారి శ్రీనివాస్, జాయింట్ సెక్రటరీ లక్ష్మణ స్వామి, సైదమ్మ, సఖి సెంటర్ ఇంచార్జి జ్యోత్స్న, మహమూద్ అలీ, డాక్టర్ కిరణ్, డాక్టర్ రామరావు, ప్రెసిడెంట్ శ్రీనేష్ కుమార్ నోరి, తదితరులు పాల్గొన్నారు.

# మహా మృత్యుంజయ యాగం



**సూర్యాపేట ప్రతినిధి నవంబర్ 12 (నినాదం) :** పరిధిలోని పిల్లలమర్రి లో బుధవారం కార్తీకమాస ఉత్సవాల్లో భాగంగా బుధాష్టమి సందర్భంగా చారిత్రాత్మకమైన ఎరకేశ్వరస్వామి దేవాలయంలో మహా మృత్యుంజయ అమృత పాశుపతం యాగాన్ని భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ముందుగా స్వామివారికి పంచామృతాలతో రుద్రాభిషేకం చేసి యాగాన్ని చేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ గవ్వ వెంకటకృష్ణారెడ్డి, డైరెక్టర్లు, భక్తులు పాల్గొన్నారు.

### ఆర్థిక మద్దతు పథకాల లక్ష్య సాధనకు
# బ్యాంకర్లు సహకరించాలి

**ఆర్బీఐ నిబంధనలు కచ్చితంగా పాటించాలి..**

**ఈ ఆర్థిక సంవత్సరంలో ఏప్రిల్ 2025 నుండి సెప్టెంబర్ వరకు రూ.7821.19 కోట్ల రుణాలు మంజూరు**

**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**




**కరీంనగర్, నవంబర్ 12(నినాదం):** ఆర్థిక మద్దతు పథకాల లక్ష్య సాధనకు బ్యాంకర్లు సహకరించాలనీ, కచ్చితంగా ఆర్బిఐ నిబంధనలు పాటించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. బుధవారం కలెక్టరేట్ కలెక్టరేట్ సమావేశం మందిరంలో బ్యాంకర్లు , జిల్లా అధికారులతో రైతులకు రుణాల పంపిణీ, స్వయం సహాయక సంఘాల రుణాలు, రికవరీ, పీఎం జి.పి.వై. రుణాలు, ఎస్సీ, బిసి, ఎస్టీ, మైనారిటీ సంక్షేమ శాఖల పథకాలకు సంబంధించి రుణ లక్ష్య పురోగతి పై డి.సి.సి, డి.ఎల్.ఆర్.సి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,జిల్లాలో వివిధ ఆర్థిక మద్దతు పథకాల లక్ష్యసాధనకు రుణాలు అందించడంలో బ్యాంకర్లు పూర్తిస్థాయిలో సహకరించాలని సూచించారు. వివిధ ఆర్థిక మద్దతు పథకాలకు సంబంధించి వంద శాతం లక్ష్యసాధనకు బ్యాంకర్లు, ఆయా శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.

రైతులు తమ రుణాలను రెన్యూవల్ చేసుకునే అంశం పై వారికి అవగాహన కల్పించాలని, జిల్లాలో వ్యవసాయ శాఖ అధికారులతో సమన్వయం చేసుకుంటూ బ్యాంకర్లు ప్రత్యేక క్యాంపులు నిర్వహించాలని తెలిపారు.2025-26 ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ 2025 నుండి సెప్టెంబర్ 2025 నెల వరకు రూ. 7821.19 కోట్ల రుణాలను మంజూరు చేసినట్లు తెలిపారు. ఇందులో భాగంగా వ్యవసాయం, అనుబంధ రంగాలకు గాను రూ. 3239.73 కోట్లు, ఎంఎస్ఎంఈ రంగంలో రూ. 1761.41 కోట్లు, విద్యా రుణాలకు రూ. 9.70 కోట్లు, హౌసింగ్ లోన్స్ రూ. 99.89 కోట్లు మహిళా సంఘాలకు రూ.614.36 కోట్లు మరియు ఇతర రంగాలకు సంబంధించి రూ.2096.10 కోట్లు రుణాలను మంజూరు చేసినట్లు తెలిపారు. అర్హులైన రైతులు అందరికీ రుణాలు మంజూరు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఉన్న లక్ష్యాల్లో 30.09.2025 వరకు 58.22 శాతం పూర్తయిందని, పెండింగ్ లో ఉన్న రుణాల ప్రతిపాదనలు సైతం బ్యాంకర్లు అందించి త్వరగా మంజూరు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వివిధ పథకాలలో రుణాలు మంజూరి అయిన లబ్ధిదారులు, స్వయం సహాయక సంఘాలు తిరిగి సకాలంలో బ్యాంకులకు చెల్లించేలా ఆయా శాఖల అధికారులు జిల్లాలో రుణాల రికవరీ పై శ్రద్ధ వహించాలని ఆదేశించారు. యువతకు ఉపాధి అందించే విషయంలో అధికారులు చొరవ చూపాలని బ్యాంకర్లకు సూచించారు. జిల్లాలో ప్రధానమంత్రి స్వానిది కింద మొదటి, రెండవ, మూడవసారి రుణం దరఖాస్తు చేసుకున్న వారి పెండింగ్ దరఖాస్తులను మరియు పీఎంఈజీపి పీఎం విశ్వకర్మ యోజన పథకాలకు సంబంధించి దరఖాస్తులను సత్వరం క్లియర్ చేసి పరిష్కరించాలని బ్యాంకర్లకి సూచించారు.

భారత ప్రభుత్వ ఆర్థిక మంత్రిత్వ శాఖలోని ఆర్థిక సేవల విభాగం ఆదేశాలకు అనుగుణంగా 01.10. 2025 నుండి 31.12.2025 వరకు "మీ డబ్బు మీ హక్కు" అనే శీర్షికతో ఆర్థిక రంగంలో క్లైమ్ చేయని ఆస్తుల పరిష్కారం కోసం జిల్లా స్థాయి ప్రచారం జరుగుతున్నదని తెలియచేసారు.ఈ సందర్భంగా కలెక్టర్ గారు మాట్లాడుతూ క్లైమ్ చేయని ఆర్థిక ఆస్తులకు హక్కుదారులు అవసరమైన పత్రాలతో తమ బ్యాంకులను లేదా ఇతర సంస్థలను సంప్రదించి నిధులను తిరిగి పొందాలని,ఈ ప్రచారాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, ఎల్డిఎం ఆంజనేయులు జెడ్పి సీఈవో శ్రీనివాస్, డిఆర్డిఓ శ్రీధర్, ఆర్.బి.ఐ అధికారి శ్రీనివాస్ నాబార్డ్ డిడిఎం జయే ప్రకాష్ ఎస్బిఐ ఏజీఎం వెంకటేష్ టీజీబీ ఆర్ ఎం బాల నాగు, కెడీసీసీబీ సీఈవో, అన్ని బ్యాంకుల కంట్రోలర్స్, కరీంనగర్ లోకల్ బ్రాంచ్ మేనేజర్స్, డిఎఓ , జిల్లా పరిశ్రమల కేంద్రం జిఎమ్ , డిడబ్ల్యూఓ సరస్వతి పిడి మెప్మా సునీత, తదితరులు పాల్గొన్నారు.

# మత్స్యకారుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

**శ్రీశైలం బ్యాక్ వాటర్‌లో చేప పిల్లలను వదిలిన మంత్రి**

**పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు**





**నాగర్ కర్నూల్, నవంబర్ 12(నినాదం):** మత్స్యకారుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. బుధవారం జిల్లాలోని కేంద్ర మత్స్యశాఖ సంయుక్త కార్యదర్శి నీతూ కుమారి ప్రసాద్, తెలంగాణ రాష్ట్ర మత్స్య శాఖ కమిషనర్ నిఖిల, నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, తో కలిసి మంత్రి జూపల్లి కృష్ణారావు సోమశిల వద్ద శ్రీశైలం బ్యాక్ వాటర్ కృష్ణ నదిలో లక్ష చేప పిల్లలను వదిలారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు, మాట్లాడుతూ.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మత్స్యకారుల అభివృద్ధిని ప్రధాన లక్ష్యంగా పెట్టుకుని చేప పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని 100 శాతం సబ్సిడీతో అమలు చేస్తు రాష్ట్రవ్యాప్తంగా నాణ్యమైన చేప పిల్లల పంపిణీ ప్రారంభమైందని మంత్రి తెలిపారు. మత్స్యకారులకు రాష్ట్ర ప్రభుత్వం అనేక పథకాలు ప్రవేశపెట్టి వారిని ఆర్థికంగా బలోపేతం చేసేందుకు సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. మత్స్యకారుల జీవనోపాధి మెరుగుపరచడం, ఆదాయాన్ని పెంచడం లక్ష్యంగా చేప పిల్లల పంపిణీ చేపట్టినట్లు తెలిపారు. వంద శాతం సబ్సిడీతో మత్స్యకారులకు చేప పిల్లలను పంపిణీ చేస్తున్నామని చెప్పారు. జిల్లాలో 2.50 కోట్ల చేప పిల్లల పంపిణీకి ఏర్పాట్లు చేశామని అన్నారు. మత్స్యకారులు అలవి వలలను ఉపయోగించరాదని మంత్రి హెచ్చరించారు. అలవి వలలతో చిన్న చేప పిల్లలు పడిపోవడం వలన మత్స్య సంపదకు తీవ్ర నష్టం కలుగుతోందని, అటువంటి చర్యలకు కఠిన శిక్షలు విధిస్తామని ఆయన స్పష్టం చేశారు. చేప పిల్లల సైజు బాగుండేలా, నాణ్యమైన చేప పిల్లలనే మత్స్యశాఖ అధికారులు పంపిణీ చేయాలని మంత్రి సూచించారు. మత్స్యకారుల అభివృద్ధి కోసం ప్రభుత్వం అన్ని విధాలా కృషి చేస్తోందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం జిల్లాను బాల్య వివాహ రహిత జిల్లాగా మార్చుదాం..!



**కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**ఖమ్మం ప్రతినిధి, నవంబర్ 12 :(నినాదం)** ఖమ్మం జిల్లాను బాల్య వివాహ రహిత జిల్లాగా మార్చడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పిలుపునిచ్చారు. యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ (ఎయిడ్ )సంస్థ ఆధ్వర్యంలో బాల్యవివా హాల నిర్మూలనకై వందరోజుల ప్రచార ఉద్యమ గోడ పత్రికను బుధవారం ఆయన తన చాంబర్లో ఆవిష్కరించారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బాల్యవివా హాలు లేని తెలంగాణ లక్ష్యం లో భాగంగా ఖమ్మం జిల్లాను బాల్య వివాహ రహిత మొట్టమొదటి జిల్లా గా తెలంగాణలో కీర్తికెక్కెలా అధికారులు, స్వచ్ఛంద సంస్థలు, జిల్లా ప్రజలు, ప్రతి ఒక్కరూ భాగ స్వాములు కావాలని పిలుపుని చ్చారు. ఆడపిల్లల సర్వతోముఖా భివృద్ధికి బాల్య వివాహాలు అడ్డుగోడలు కాకూడదని వారిని పుట్టనిద్దాం.. చదవనిద్దాం.. ఎదగనిద్దాం.. అని తెలిపారు. ఎవరైనా బాల్యవివాహాలను చేయడానికి ప్రయత్నించిన, సహకరించిన చట్ట ప్రకారం శిక్ష అర్హులవుతారని హెచ్చరించారు. బాలల యొక్క సమస్యలను 24 గంటలు పని చేసే చైల్డ్ లైన్ 1098 కి ఫోన్ చేసి తెలపాలని కోరారు. ఈ కార్యక్రమం నందు జిల్లా బాలల సంక్షేమ అధికారి రాంగోపాల్ రెడ్డి, ఎయిడ్ సంస్థ జిల్లా కోఆర్డినేటర్ కె శ్రీనివాస్, వి రాజేష్, డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ చందు నాయక్, ఉమెన్ హబ్ బాధ్యులు సమీన్ తదితరులు పాల్గొన్నారు.

## వార్తా కథనానికి స్పందన

### పాముల దడ..
# పందుల బెడద



**నాగర్ కర్నూల్ ప్రతినిధి నవంబర్ 12 (నినాదం):** నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో పారిశుద్ధంపై నినాదం దినపత్రికలో అక్టోబర్ 31న పాముల దడ పందుల బెడద అనే వార్త శీర్షికన ప్రచురితమైంది. స్పందించిన మునిసిపల్ అధికారులు పట్టణంలో పారిశుద్ధ్య పనులను చేపట్టి పందుల యజమానులతో సమావేశం ఏర్పాటు చేసి పట్టణానికి దూరంగా పందుల కొట్టాలు కట్టుకోవాలని సూచించారు వెయ్యి గజాల స్థలంలో చిట్టడివిని తలపిస్తున్న చెట్లను పొదలను జెసిబి తో తొలగించారు. కాలనీవాసులు ఆనందం వ్యక్తం చేశారు.

### బెడ్ సీన్స్ చేసేప్పుడు
# నలిగిపోక తప్పదు

**మళయాల బ్యూటీ దివ్య స్వీయానుభవం**

ఇప్పటి సినిమాలు, వెబ్ సిరీస్‌ల్లో రొమాన్స్‌కి బదులుగా లిప్‌లాక్‌లు, బెడ్‌సీన్స్ ఎక్కువవుతున్నాయి. ప్రేక్షకులు ఏమి కోరుకుంటే అదే చూపిస్తున్నామని మేకర్స్ అంటున్నారు. అయితే ఇవి నటించడం అంత ఈజీ కాదని నటి దివ్య పిళ్లై స్పష్టం చేసింది. ఎయిర్‌లైన్స్ జాబ్ నుంచి సినిమా రంగంలోకి అడుగుపెట్టిన ఈ మలయాళ బ్యూటీ, తెలుగు ప్రేక్షకులకు 'తగ్గేదేలే' సినిమాలో హీరోయిన్‌గా గుర్తుంది. ఆ సినిమాలో లిప్‌లాక్ సీన్ చేసిన దివ్య, తాజాగా ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆ అనుభవం గురించి చెప్పింది. తాను మొదటగా మలయాళంలో 'కళాపురుష్' సినిమాలో టొవినో థామస్‌తో ఇంటిమేట్ సీన్ చేశా. ఫస్ట్ నో చెప్పా చుట్టూ కెమెరాలు, జనం ఉన్నప్పుడు అసౌకర్యంగా అనిపించింది. కానీ దర్శకుడు కట్ చెప్పే వరకు నటించాల్సిందే. ఆ సమయంలో ఏం చేసినా భరించాల్సిందే.. కెమెరా ఆన్ అయిన తర్వాత నటుడు, నటి ఇద్దరూ క్యారెక్టర్‌లో లీనం కావాలి. లిప్‌లాక్ లేదా బెడ్‌సీన్ చేస్తున్నప్పుడు మనకు ఇబ్బంది అనిపించినా, ఆ ఫీలింగ్ ఫేస్‌లో కనిపించకూడదు. సీన్ పూర్తయ్యేవరకు సహ నటుడు ఏం చేసినా కూల్‌గా ఉండాలి. ఎందుకంటే ప్రేక్షకుడు చూస్తే అది ఫేక్‌గా కాకుండా నేచురల్‌గా కనిపించాలని చెప్పుకొచ్చింది దివ్య. అలాగే, 'నేను గ్లామర్ రోల్స్ చేసినా, స్క్రిప్ట్‌కి తగ్గట్టు చేస్తాను. ఎప్పుడూ లిమిట్స్ దాటను. ప్రేక్షకులు నన్ను నటిగా మాత్రమే చూడాలని కోరుకుంటానని తెలిపింది. కాగా ఈ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ అవుతుండటంతో.. కొందరు నెటిజన్లు ఆమె ప్రొఫెషనలిజాన్ని ప్రశంసిస్తుంటే, మరికొందరు ఇలాంటి సీన్స్ అవసరమా అంటూ కామెంట్స్ చేస్తున్నారు. దివ్య ప్రస్తుతం రెండు మలయాళ సినిమాలు, ఒక తెలుగు వెబ్‌సిరీస్‌లో నటిస్తోంది.



# తిరిగి ప్రొఫెషనల్ లైఫ్‌లోకి సమంత

NINADAM CINEMA




టాలీవుడ్ స్టార్ హీరోయిన్ సమంత ప్రస్తుతం సినిమాలతో పాటు వ్యాపార రంగంలో కూడా తనదైన ముద్ర వేస్తోంది. కొంతకాలం ఆరోగ్య సమస్యలు, వ్యక్తిగత కారణాలతో సినిమాలకు దూరంగా ఉన్న ఆమె, ఇప్పుడు మళ్లీ పూర్తి స్థాయిలో ప్రొఫెషనల్ లైఫ్‌లోకి తిరిగి వచ్చింది. వరుసగా కొత్త సినిమాలు, వెబ్ సిరీస్‌లు చేస్తూ, నిర్మాతగా కూడా కొత్త ప్రయోగాలు చేస్తోంది. తాజాగా సమంత తన సొంత బ్యానర్ 'ట్రాలాలా మూవింగ్ పిక్చర్స్' కింద 'మా ఇంటి బంగారం' అనే సినిమాను నిర్మిస్తోంది. ఈ సినిమా పూజా కార్యక్రమం ఇటీవలే ఘనంగా జరిగింది. ఇందులో సమంతతో పాటు దిగంత్, గుల్షన్ దేవయ్య ప్రధాన పాత్రల్లో నటించగా, సీనియర్ నటి గౌతమి, మంజుషా కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ఈ సినిమాను రాజ్ నిడుమోరు, హిమాంక్ దువ్వూరుతో కలిసి సమంత నిర్మిస్తున్నారు. ఇక సినిమాలతో పాటు సమంత వ్యాపార రంగంలో కూడా వేగంగా దూసుకెళ్తోంది. ఇప్పటికే ఆమె క్లాతింగ్ బ్రాండ్‌ను విజయవంతంగా నడుపుతోంది. ఆ తర్వాత పెర్ఫ్యూమ్ బిజినెస్‌లో అడుగు పెట్టిన సామ్, ఇప్పుడు మరోసారి కొత్త వెంచర్‌ను ప్రారంభించింది. తాజాగా సమంత మరో కొత్త క్లాతింగ్ బ్రాండ్‌ను లాంచ్ చేసింది. ఈ సందర్భంగా ఆమె తన ఇన్‌స్టాగ్రామ్‌లో ఓ ప్రమో వీడియోను షేర్ చేసింది. వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. అభిమానులు, సినీ ప్రముఖులు సమంతకు శుభాకాంక్షలు తెలుపుతూ .. 'సామ్ ఎంటర్‌ప్రెన్యూర్‌గా కూడా సక్సెస్ అవ్వాలి,ఎప్పుడూ యూనిక్‌గా ఉంటుంది' అంటూ కామెంట్లు చేస్తున్నారు. కొత్త వ్యాపార ప్రయాణం మొదలెట్టిన సమంత ఇప్పుడు నిజంగానే ఒక హ్యాపీ మోడ్‌లో ఉన్నట్టుంది!

### ఆర్ట్ డైరెక్టర్ తోట తరణికి
# ఫ్రెంచ్ అవార్డు



భారత సినీ రంగానికి మరో గర్వకారణం. ప్రఖ్యాత ఆర్ట్ డైరెక్టర్ తోట తరణికి అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు లభించింది. ఫ్రాన్స్ ప్రభుత్వం ప్రదానం చేసే అత్యున్నత సత్కారం 'చెవాలియర్' కు ఆయనను ఎంపిక చేసింది. చెన్నైలోని ఫ్రెంచ్ కాన్సులేట్ కార్యాలయంలో గురువారం ఈ ప్రతిష్టాత్మక పురస్కారం ఆయనకు అందజేయనున్నారు. ఈ సందర్భంగా తమిళనాడు ముఖ్యమంత్రి ఎం.కే. స్టాలిన్ తోట తరణికి అభినందనలు తెలిపారు. గత నాలుగు దశాబ్దాలుగా తెలుగు, తమిళ, హిందీ సినిమాల్లో అద్భుతమైన సెట్ డిజైన్‌లతో మాయ చూపించారు. 'నాయకుడు', 'ఇంద్ర', 'దసరథి', 'జనతా గ్యారేజ్', 'తలపతి' వంటి సినిమాల్లో ఆయన సృష్టించిన సెట్లు ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశాయి తోట తరణి గారు, అని స్టాలిన్ పేర్కొన్నారు. ఇక ఆయనకు ఇప్పటికే మూడు నేషనల్ అవార్డులు, అనేక రాష్ట్ర అవార్డులు లభించాయి. ఇప్పుడు అంతర్జాతీయ స్థాయిలో 'చెవాలియర్' అవార్డు పొందడం ఆయన కెరీర్‌లో మరో మైలురాయిగా నిలిచింది. సినీ, కళా రంగానికి ఆయన చేసిన విశిష్ట సేవలను గుర్తించి ఈ గౌరవం అందజేస్తున్నట్లు ఫ్రెంచ్ అధికారులు తెలిపారు.

# నాని ప్యారడైజ్ కోసం భారీ సెట్



టాలీవుడ్ స్టార్ యాక్టర్ నాని దసరా డైరెక్టర్‌తో ది ప్యారడైజ్ సినిమా చేస్తున్నాడని తెలిసిందే. ఈ మూవీలో మోహన్ బాబు కీలక పాత్రలో నటిస్తున్నాడు. ఇప్పటికే లాంచ్ చేసిన నాని లుక్‌తోపాటు మోహన్ బాబు పోస్టర్ నెట్టింట హల్‌చల్ చేస్తున్నాయి. ది ప్యారడైజ్‌లో నేషనల్ అవార్డ్ విన్నింగ్ నటి సోనాలి కులకర్ణి కీ రోల్ పోషిస్తోంది. సోనాలి కులకర్ణి ఈ చిత్రంలో నాని తల్లిగా కనిపించనుంది. కాగా ది ప్యారడైజ్ షూటింగ్ ప్రస్తుతం హైదరాబాద్‌లో కొనసాగుతోంది. ఇప్పుడొక ఆసక్తికర వార్త నాని అభిమానుల్లో క్యూరియాసిటీ పెంచుతోంది. ఇంతకీ విషయమేంటంటే ది ప్యారడైజ్ కోసం హైదరాబాద్‌లో ఏకంగా రూ.7.5 కోట్లతో హౌస్ సెట్ వేస్తున్నారట. ఫలక్‌నుమా ప్యాలెస్‌ను గుర్తుకుతెచ్చేలా ఉండబోతున్న ఈ ఇంటిని అల్యూమినియం ఫ్యాక్టరీలో నిర్మిస్తున్నారని ఇన్‌సైడ్ టాక్. ఈ వార్తతో నాని టీం ఈ సారి ఏదో పెద్ద ప్లానే వేసిందని తెగ చర్చించుకుంటున్నారు. ఇక డిసెంబర్ చివరికల్లా లేదా జనవరి మొదట్లో ఈ మూవీ నుంచి మరో గ్లింప్స్ లాంచ్ చేసేందుకు సన్నాహాలు చేస్తుందట. మరి దీనిపై రాబోయే రోజుల్లో మేకర్స్ ఏదైనా క్లారిటీ ఇస్తారేమో చూడాలి. ఈ మూవీలో కిల్ ఫేం రాఘవ్ జుయల్ కీలక పాత్రలో నటిస్తున్నాడు. ఈ మూవీని ఎస్ఎల్‌వీ సినిమాస్ బ్యానర్‌లో దసరా ఫేం సుధాకర్ చెరుకూరి తెరకెక్కిస్తున్నారు.

Printed, Published & Owned by B.Srinivas, Printed at Sree Seshasai Enterprises Plot no.98/1, Co-operative Industrial Estate, Gandhi Nagar, Near Balanagar Medchel, Malkajgiri Dist. Hyderabad 500037 (T.S)
Published at Plot S11, 3rd Floor, Ballard Estate Margadarshi Building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B.Srinivas, PRGI.REGN.NO. APTEL /2003/11288, CELL : +91 8333068787